www.andhrajyothy.com

ఆంధ్రజ్యోతి

మంగళవారం | 22-8-2017 | పేజీలు: 16 + 20 | వెల: రూ.5.00 | సంపుటి: 14 సంచిక: 44 | శ్రీహేవళంబినామ సంవత్సరం, దక్షిణాయనం, వర్షరుతువు, భాద్రపదమాసం, శుక్లపక్షం; తిథి: పాడ్యమి రా. 10.16 తదుపరి విదియ; నక్షత్రం: మఖ మ. 2.43 తదుపరి పుబ్బ; వర్జ్యం: రా.10.30-12.03; దుర్ముహూర్తం: ఉ.8.34-9.24, రా.10.19-11.04; అమృతఘడియలు: మ.12.26-1.58; రాహుకాలం: మ.3.00-4.30; సూర్యోదయం: 6.04; సూర్యాస్తమయం: 6.33 | నిజామాబాద్ సిటీ*

Nizamabad | Hyderabad | Mahaboobnagar | Vijayawada | Tirupathi | Visakhapatnam | Anantapur | Karimnagar | Tanuku | Warangal | Guntur | Kurnool | Nellore | Srikakulam | Kakinada | Khammam | Kadapa | Ongole | Nallagonda | Bangalore and Chennai

గులాబీ 'గుడ్డు'



సాధారణంగా కోడిగుడ్డు తెల్లగా ఉంటుంది. కానీ ఈ ఊరి కోడి గుడ్డు మాత్రం గులాబీ రంగులో ఉంది. కానీ, హయత్‌నగర్‌లోని శుభోదయనగర్ కాలనీకి చెందిన సింగిరెడ్డి శ్రీనివాస్‌రెడ్డి కోడి పెట్టే గుడ్డు మాత్రం గులాబీ రంగులో ఉంది. తాను ఈ కోడిని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొమురవెల్లి మల్లన్న దేవాలయం వద్ద రూ.300కు కొనుగోలు చేశానని శ్రీనివాసరెడ్డి చెప్పారు. పైగా ఈ కోడి ఏడాది ప్రతి రోజూ ఒక గుడ్డును పెడుతోందని వెల్లడించారు.

- హయత్‌నగర్/హైదరాబాద్

'ఏదైనా అమ్మేజాన్' లింకు గాయబ్

- 'ఆంధ్రజ్యోతి' కథనంతో అమెజాన్ అప్రమత్తం

హైదరాబాద్ సిటీ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): వయాగ్రా తరహా ఔషధాన్ని వైద్యుల ప్రిస్క్రిప్షన్ లేకుండా ఆన్‌లైన్‌లో యథేచ్ఛగా అమ్ముతున్న 'అమెజాన్' వెబ్‌సైట్ నిర్వాకంపై.. 'ఏదైనా అమ్మేజాన్' శీర్షికతో సోమవారం 'ఆంధ్రజ్యోతి' ప్రధాన సంచికలో వచ్చిన కథనం కలకలం సృష్టించింది. సిల్డెనాఫిల్ సిట్రేట్ ట్యాబ్లెట్లను విక్రయించే లింకును తన సైట్ నుంచి తొలగించింది. ఆ లింకును ఇప్పటికే సేవ్ చేసుకున్నవారు తెరిచే ప్రయత్నం చేసినా.. 404 ఎర్రర్ రావడం గమనార్హం. మరోవైపు.. ఔషధ శాఖ కూడా ఈ కథనంతో స్పందించింది. వైద్యుల పర్యవేక్షణ లేకుండా వాడితే హృద్రోగులు, బీపీ బాధితులకు తీవ్ర ముప్పు కలిగించే సిల్డెనాఫిల్ టాబ్లెట్లను ఆ వెబ్‌సైట్ ఆన్‌లైన్‌లో విక్రయించి, డోర్ డెలివరీ చేయడంపై ఔషధ శాఖ అధికారులు ఆరాతీశారు. ఆన్‌లైన్‌లో ఔషధాల అమ్మకాలపై ప్రత్యేక నిఘా పెట్టనున్నట్లు ఆ శాఖకు చెందిన ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. తమ ఉన్నతాధికారులు క్యాంపులో ఉన్నారని, వారు రాగానే ఆన్‌లైన్‌లో అమ్మకాలు జరిపే సంస్థల్లో తనిఖీలు చేస్తామని, చట్టవిరుద్ధంగా మందులు అమ్మే సంస్థలపై చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా అలాంటి ఔషధాలను విక్రయించడం చట్టరీత్యా నేరమని ఆయన వెల్లడించారు.

ఆంధ్రజ్యోతి ఎఫెక్ట్

లోకం తీరు



నడి వాగులో ప్రాణాలు!

గర్భిణిని ఎడ్లబండిపై వాగు దాటించిన గ్రామస్థులు

నేరడిగొండ (ఆదిలాబాద్), ఆగస్టు 21: వానొస్తే ఆ ఊరు వణుకుతుంది. ఆ వాగువైపే చూస్తుంటుంది. ఏమో.. ఎప్పుడు ఆ వాగు పొంగుతుందో! పొంగిందా అంతే సంగతులు! ఊరి నుంచి కదల్లేం. ప్రాణాల మీదికొస్తే దేవుడిపైనే భారం! ఇది ఆదిలాబాద్ జిల్లా నేరడిగొండ మండలం బోరిగాం గ్రామ పంచాయతీ పరిధిలోని సేవదాస్ నగర్ దయనీయ స్థితి. కొన్ని రోజులుగా కురుస్తున్న ర్షాలకు వాగు పొంగడంతో ఆ గ్రామానికి బయటి ప్రపంచంతో సంబంధాలు తెగిపోయాయి. గ్రామానికి చెందిన ఆడే లతకు సోమవారం పురిటి నొప్పులు రావడంతో గ్రామస్థులు అరచేతిలో ప్రాణాలు పెట్టుకుని ఎడ్లబండిపై వాగు దాటించి ఆసుపత్రికి తీసుకెళ్లారు. గత నెలలో సేవదాస్ నగర్‌కు చెందిన యువ రైతు రాథోడ్ మనోజ్‌కుమార్ పురుగుల మందు తాగగా ఎడ్ల బండిపై వాగు దాటించి ఆసుపత్రికి తీసుకెళ్లారు. అయితే ఆలస్యమవడంతో అతను మృతిచెందాడు. .

ప్రాజెక్టులకు జలకళ

మూడు రోజులుగా కురుస్తున్న వర్షాలతో నిర్మల్ జిల్లాలోని కడెం ప్రాజెక్టు నీటి మట్టం 697.575 అడుగులకు చేరింది. స్వర్ణ ప్రాజెక్టు నీటిమట్టం 1178 అడుగులకు చేరుకుంది. బాసర మండలంలో పత్తి చేలకు తీవ్ర నష్టం వాటిల్లింది. బాసర-కిర్గుల్ మధ్య రోడ్డు కొట్టుకుపోవడంతో రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. ఆదిలాబాద్ జిల్లా బోథ్, నేరడిగొండ మండలాల్లో పత్తి, సోయాబీన్ పంటలు ధ్వంసమయ్యాయి. చేతికి వచ్చిన పెసర, మినుము పంటలు నేలరాలాయి. కుంటాల, పొచ్చెర జలపాతాలు పరవళ్లు తొక్కుతున్నాయి. ఎస్సారెస్పీకి సోమవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు 9 టీఎంసీల నీరు వచ్చి చేరింది. మంగళవారం ఉదయం వరకు 20 టీఎంసీల వరకు నీరు వచ్చి చేరే అవకాశం ఉన్నట్లు ప్రాజెక్టు అధికారులు అంచనా వేస్తున్నారు.



సేవాదాస్‌నగర్‌లో ఎడ్ల బండిపై ఆడే లతను వాగు దాటిస్తున్న గ్రామస్థులు

రెండ్రోజుల్లో మరో అల్పపీడనం?

- నేడో రేపో బంగాళాఖాతంలో ఆవర్తనం
- 24 నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం

హైదరాబాద్/విశాఖపట్నం, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): రెండు రోజులుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాంతాల్లో వర్షాలు కురుస్తున్నాయి. అయితే, మరో రెండు రోజుల్లో మరో అల్పపీడనం ఏర్పడే అవకాశాలు కనిపిస్తున్నాయి. వాయవ్య బంగాళాఖాతంలో మంగళవారం లేదంటే బుధవారం ఉపరితల ఆవర్తనం ఏర్పడుతుందని విశాఖ వాతావరణ హెచ్చరికల కేంద్రం తెలిపింది. 24 నుంచి వర్షాలు మరింత పెరుగుతాయని, భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వెల్లడించింది. ఉపరితల ఆవర్తనం ఏర్పడుతుందని చెప్పిన వాతావరణ కేంద్రం.. అది అల్పపీడనంగా బలపడుతుందా..? లేదా..? అన్నదానిని మాత్రం నిర్ధారించలేదు. కాగా, తెలంగాణ నుంచి కోస్తా మీదుగా తమిళనాడు వరకు ద్రోణి ఆవరించి ఉంది. రుతుపవన ద్రోణి కళింగపట్నం మీదుగా తూర్పు బంగాళాఖాతం వరకు కొనసాగుతోంది. వీటి ప్రభావంతో రానున్న 24 గంటల్లోనూ కోస్తా, తెలంగాణల్లో పలుచోట్ల వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ తెలిపింది.

ఉష్ణోగ్రతలు

కేంద్రం	కనిష్ఠం	గరిష్ఠం
హైదరాబాద్	20.7	31.2
మహబూబ్‌నగర్	22.6	28.4
ఖమ్మం	24.0	32.0
నల్లగొండ	25.0	33.4
రామగుండం	26.8	28.6
వరంగల్	22.5	30.5



6 కిలోల బియ్యం కోసం..
50 కిలోమీటర్లు నడక

ఆమె పేరు బి.రాణి. రెండు కాళ్లు చచ్చుబడిపోయాయి. ఆమె స్వస్థలం మెదక్ జిల్లా కోహీర్ మండలం గుర్జువాడ. మెదక్ జిల్లా కలెక్టరేట్‌కు 50 కిలోమీటర్ల దూరం నుంచి తన మొర వినిపించేందుకు వచ్చింది. ఆమె వచ్చింది బతుకుదెరువు చూపించండనో లేదంటే పింఛను కోసమో కాదు. అంత్యోదయ బియ్యం కోసం. అంత్యోదయ పథకం కింద నెలనెలా తనకు రావాల్సిన 6 కిలోల బియ్యం.. రెండేళ్లుగా అందడం లేదని ఆమె ఆవేదన వ్యక్తం చేసింది. తన అన్న రమేశ్ సాయంతో కలెక్టరేట్‌కు వచ్చిన ఆమె నుంచి విన్నపం అందుకున్న జిల్లా జాయింట్ కలెక్టర్ వీ వెంకటేశ్వర్లు.. తగిన చర్యలు తీసుకోవాల్సిందిగా డీఎస్‌వోను ఆదేశించారు.



9 వేల యూరోలిస్తా..
బ్రిటన్ వదిలిపోండి!

"ద్వంద్వ పౌరసత్వంతో బ్రిటన్‌లో జీవిస్తున్న భారతీయులకు 9 వేల యూరోలిస్తా. మీరంతా బ్రిటన్ వదిలి మీ సొంత దేశాని వెళ్లండి"

- యూకే ఇండిపెండెన్స్ పార్టీ నేత జాన్ రీస్ ఎవాన్స్



ఇకపై ప్రభుత్వ స్కూళ్లలో
ఆనా.. ఖానా.. జానా.. కుదరదు

అందరికీ నాణ్యమైన విద్యను అందించాలన్నదే మోదీ సర్కారు ప్రధాన లక్ష్యం. పలు రాష్ట్రాల్లో ప్రభుత్వ స్కూళ్ల నిర్వహణ చాలా దారుణంగా ఉంది. కేవలం మధ్యాహ్న భోజన పథకం కోసం స్కూళ్లు నడుస్తున్న పరిస్థితి. ఇకపై ఆనా... ఖానా.. జానా (రావడం.. తినడం.. వెళ్లిపోవడం) కుదరదు.

- కేంద్ర మానవ వనరుల మంత్రి ప్రకాశ్ జావడేకర్

రాత్రి, పొద్దు.. ఆస్పత్రి బయటే గర్భిణి

- నిండు చూలాలిపై ప్రభుత్వాస్పత్రి వైద్యుల నిర్లక్ష్యం
- నొప్పులు తీవ్రమవడంతో సోమవారం సాయంత్రం ప్రసవం
- ఆడబిడ్డకు పురుడు.. బతికున్నా చనిపోయిందన్న నిర్లక్ష్య వైఖరి

సంగారెడ్డి అర్బన్, ఆగస్టు 21:ప్రసవం కోసమని ఆస్పత్రికి వచ్చిందా గర్భిణీ. కానీ, వైద్యులు ఆమెను ఆస్పత్రిలో చేర్పించుకోలేదు. ఫలితం ఆదివారం అర్ధ రాత్రి ఆసుపత్రికి వెళ్లిన ఆమె.. సోమవారం సాయంత్రం దాకా బయటే ఉండిపోయింది. పురుటి నొప్పులు తీవ్రమవడంతో అప్పుడు స్పందించిన వైద్యులు.. లోపలకు తీసుకెళ్లి ప్రసవం చేశారు. అది ఒకెత్తైతే పండంటి బిడ్డకు జన్మనిచ్చినా.. బిడ్డ చనిపోయిందంటూ చెప్పి నిర్లక్ష్యం ప్రదర్శించారు. సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం జుజ్జల్‌పూర్‌కు చెందిన లావణ్య అనే గర్భిణి.. సంగారెడ్డి ప్రభుత్వాస్పత్రికి ప్రసవం కోసం వెళ్లింది. ఆదివారం అర్ధరాత్రి వెళ్లిన ఆమెను వైద్యులు చేర్చుకోలేదు. దీంతో ఆమె బయటే ఉండిపోయింది. పురుటి నొప్పులు తీవ్రంగా రావడంతో సాయంత్రం 5 గంటల ప్రాంతంలో లావణ్యకు వైద్యులు ప్రసవం చేశారు. ఆమె పండంటి కూతురికి జన్మనిచ్చింది. అయితే, పాప మెడ చుట్టు పేగు చుట్టుకుని చనిపోయిందని, ఇంటికి తీసుకెళ్లాలని వైద్యులు కుటుంబ సభ్యులకు చెప్పారు. వారు ఆందోళనకు దిగడంతో పాప బతికే ఉందంటూ చెప్పి హైదరాబాద్ నిలోఫర్ ఆస్పత్రికి రిఫర్ చేశారు.

మునిపంపుల గ్రామ ముఖచిత్రం



ఊరికొక్కడే గణపయ్య

ఒక్కతాటిపైకి మునిపంపుల ఊరు.. ఒకే మట్టి గణేశుడు

రామన్నపేట, ఆగస్టు 21: గణేశ్ ఉత్సవాల్లో ట్రెండ్ మారినట్టు కనిపిస్తోంది. పలు గ్రామాలు ఊరికి ఒకే గణపయ్య అనే నినాదాన్ని అందుకుని పర్యావరణ హితంగా వినాయకుడికి నవరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం మునిపంపుల గ్రామంలోనూ ఒకే గణపయ్యను అది కూడా మట్టి ప్రతిమను నిలబెట్టాలని ప్రజలు నిర్ణయించారు. ఏటా వీధుల్లో వేల ఖర్చుతో పదుల సంఖ్యలో విగ్రహాలను నిలబెట్టే సంప్రదాయానికి చెక్ పెట్టి.. కులాలు, పార్టీలకు అతీతంగా ఒకేచోట విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రజలంతా నిర్ణయించారు. ఉత్సవాల పేరుతో తరచూ గ్రామంలో పార్టీలు, వ్యక్తిగత తగాదాలు జరుగుతుండడంతో ఈ ఏడాది ఊరి పెద్దలు ఈ నిర్ణయాన్ని తీసుకున్నారు. గ్రామంలోని ఉమామహేశ్వర గణపతి అభయాంజనేయ స్వామి ఆలయంలో విగ్రహాన్ని ఏర్పాటు చేయబోతున్నారు.

నేటి పెట్రో ధరలు (లీ.)

పెట్రోల్	డీజిల్
పాత ధర రూ.72.56	పాత ధర 61.93
కొత్త ధర రూ.72.70	కొత్త ధర 61.98
పెరుగుదల 14 పైసలు	పెరుగుదల 05 పైసలు



క్రీడా సామర్థ్యాన్ని
పెంచే బ్యాక్టీరియా!

బోస్టన్, ఆగస్టు 21: క్రీడల్లో బాగా రాణించేవారిలో ఒక ప్రత్యేకమైన బ్యాక్టీరియా ఉంటుందని మీకు తెలుసా? అవును. జీర్ణ వ్యవస్థలో ఉండే ఈ బ్యాక్టీరియా జీవక్రియపై ప్రభావం చూపి క్రీడాకారుల్లో క్రీడా సామర్థ్యం పెంచేలా చేస్తుందట. ఈ బ్యాక్టీరియా ప్రొబయాటిక్ పోషక ఔషధాలు తయారీలో ఉపయోగపడుతుందని అమెరికాలోని హార్వర్డ్ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు ఆశాభావం వ్యక్తం చేశారు. కడుపులోని పేగులో ఉండే ఈ బ్యాక్టీరియా కార్బోహైడ్రేట్లు, ప్రొటీన్లు, ఫైబర్‌ను విచ్ఛిన్నం చేస్తుందని తెలిపారు.

కలిసే పుట్టారు..
కలిసే చనిపోయారు

- రైలు ఢీకొని కవలల దుర్మరణం



కామారెడ్డి రూరల్, ఆగస్టు 21: ఆ ఇద్దరు చిన్నారులు భూమ్మీదకు కలిసే వచ్చారు. విధి వక్రించి కలిసే అనంతలోకాలకు వెళ్లిపోయారు. వేగంగా రైలు రూపంలో దూసుకొచ్చిన మృత్యువు కలిసి పుట్టిన ఆ ఇద్దరు చిన్నారులను బలితీసుకుంది. ఈ విషాద ఘటన కామారెడ్డి జిల్లా నర్సన్నపల్లి గ్రామంలో సోమవారం మధ్యాహ్నం సంభవించింది. గ్రామానికి చెందిన చంద్రం, ముక్తాభాయి అలియాస్ భానుశ్రీ దంపతులకు విఘ్నేశ్, విద్వేష్ (3) ఇద్దరు కవలలు. వారి ఇంటి వెనక నుంచే రైల్వే ట్రాక్ వెళుతుంది. మృత్యువు అంటే ఏంటో కూడా అర్థం తెలియని ఆ చిన్నారులు.. ఆడుకుంటూ మధ్యాహ్నం రైల్వే ట్రాక్‌పైకి వెళ్లారు. అదే సమయంలో సికింద్రాబాద్ నుంచి ముంబై వెళుతున్న దేవగిరి ఎక్స్‌ప్రెస్ అదే ట్రాక్‌పై దూసుకొస్తోంది. రైలు వస్తున్నట్టు తెలిసినా ఏమవుతుందో తెలియని ఆ అమాయకులను ఒక్కసారిగా ఢీకొట్టేసింది. ఈ ప్రమాదంలో ఇద్దరు కవలలు అక్కడికక్కడే చనిపోయారు. ఓ చిన్నారి దేహం తునాతునకలై ట్రాక్‌పై చెల్లాచెదురుగా పడిపోయింది. చిన్నారుల మృతదేహాలను చూసిన తల్లిదండ్రులు గుండెలవిసేలా రోదించారు. కామారెడ్డి, రైల్వే పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.



సదా మీ సేవలో..

విశ్రాంత కానిస్టేబుల్ స్వచ్ఛంద సేవలు

అమీర్‌పేట/హైదరాబాద్, ఆగస్టు 21: ఆయనో విశ్రాంత కానిస్టేబుల్. డ్యూటీలో ఉండగా ఆయన అందించిన సేవలకు ఎన్నో పతకాలు, పురస్కారాలు దక్కాయి. రిటైర్ అయినా సమాజ రక్షణకు ఏదో చేయాలనే తపనతో చిల్లిగవ్వ ఆశించకుండా మళ్లీ డ్యూటీ నిర్వహిస్తున్నారు. అంతేకాదు, తనకొచ్చే పింఛనుతో ఆకలితో అలమటించే అభాగ్యులకు బుక్కెడు అన్నం పెడుతున్నారు. ఆదరణ కరవైన పసి పిల్లలకు పాలు, బ్రెడ్డు అందిస్తున్నారు. ఆయన పేరు ఎల్లా వెంకటేశ్వరరావు. పశ్చిమగోదావరి జిల్లా భీమవరం మండలం పాలకోడేరుకు చెందిన ఆయన 1977లో హైదరాబాద్‌కు వచ్చారు. ఇక్కడే పదో తరగతి చదివి.. 1983లో కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారు. గోపాలపురం పోలీస్‌స్టేషన్‌లో డ్యూటీలో చేరి.. ఆరు నెలల తర్వాత సీఐడీకి బదిలీ అయ్యారు. 30 ఏళ్ల పాటు అందులో తన సేవలు అందించారు. మూడేళ్ల క్రితం ఎస్ఆర్ నగర్ పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. అక్కడే పదవీ విరమణ పొందారు. సీఐడీలో పనిచేస్తున్న కాలంలో.. ఆ ఆఫీసు నిర్మాణంలో పాలు పంచుకున్న కూలీలకు సొంత డబ్బులతో భోజన సదుపాయాలు కల్పించారాయన.



181లో తొలి కేసు

బాధితురాలికి కౌన్సెలింగ్ ఇస్తున్న ఖమ్మం ఐసీడీఎస్ కౌన్సిలర్

ప్రేమ పేరుతో మోసపోయిన బాధితురాలి ఫిర్యాదు

ఖమ్మం కమాన్‌బజార్, ఆగస్టు 21: మహిళల భద్రత, వారి సంక్షేమం కోసం ఆగస్టు 19న తెలంగాణ ప్రభుత్వం '181' అనే నంబరును అందుబాటులోకి తెచ్చింది. సోమవారం తొలి కేసు నమోదైంది. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలానికి చెందిన ఓ వివాహిత శనివారం 181కు ఫోన్ చేసింది. ప్రేమపేరుతో వంచించి పెళ్లి చేసుకున్న మూడు నెలలకే భర్త వదిలేశాడని ఫిర్యాదు చేసింది. బాధిత మహిళ నుంచి ఖమ్మం జిల్లా ఐసీడీఎస్ కౌన్సిలర్ స్వరూపరాణి వివరాలను సేకరించారు. తమ తండాకే చెందిన ఓ వ్యక్తి మూడేళ్లుగా తనను ప్రేమిస్తున్నాడని, పెద్దలను ఎదిరించి హైదరాబాద్‌లో పెళ్లి చేసుకున్నాడని, ఓ గది అద్దెకు తీసుకుని అందులో ఉంటున్నామని బాధితురాలు చెప్పింది. పెళ్లైన నాలుగు నెలలకే అతడు తనను వదిలేసి వెళ్లిపోయాడని వాపోయింది. అతడి మేనమామ ప్రోద్బలంతోనే వేరే చోట ఉంటున్నాడని తెలిపింది. ఆమెకు న్యాయం చేస్తామని కౌన్సిలర్ స్వరూపారాణి హామీ ఇచ్చారు.

పండ్లను తాజాగా ఉంచే
ప్యాకింగ్ పొర



లండన్, ఆగస్టు 21: పండ్లను, కూరగాయల్ని ఎక్కువ రోజుల పాటు తాజాగా, తొందరగా పండకుండా ఉంచే మట్టి ఆధారిత సూక్ష్మజీవినాశక ప్యాకేజింగ్ పొరను టర్కీలోని సబాన్కీ యూనివర్సిటీ శాస్త్రవేత్తలు అభివృద్ధి చేశారు. ఆహారాన్ని కుళ్లిపోకుండా, సూక్ష్మజీవులు ఆహారంపై చేరకుండా ఈ పొర అడ్డుకుంటుందట. కాగా, ఆహార పదార్థాలు, కాస్మెటిక్ వస్తువులు ఎప్పుడు పాడవుతాయో చెప్పే చవకైన, పేపర్ ఆధారిత స్మార్ట్ లేబుల్‌ను అమెరికాలోని క్లార్క్‌సన్ యూనివర్సిటీ పరిశోధకులు రూపొందించారు.

కుడివైపున గుండె..జీవన్మరణ పోరాటం

- వైద్యం చేయించే దిక్కులేక అగచాట్లు



ఆసిఫాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): కుమరం భీం జిల్లా కాగజ్‌నగర్ డివిజన్ కేంద్రానికి చెందిన మహ్మద్ రషీద్ (43) అనే మాజీ హోంగార్డును ఓ అరుదైన వ్యాధి పీడిస్తోంది. గుండె కుడివైపున ఉండడంతో మందు బిళ్ల కడుపులో పడితే తప్ప కాళ్లు చేతులు కదపలేని దయనీయ స్థితిలో ఆయన కాలం వెళ్లదీస్తున్నారు. చిన్నప్పుడు బాగానే ఉన్నా, వయస్సు పెరిగిన తర్వాత రషీద్‌లో అనారోగ్య సమస్యలు తలెత్తడంతో భార్య వదిలేసింది. ముగ్గురు బిడ్డలతో సహా పుట్టింటికి చేరింది. పోలీసు శాఖ కూడా విధుల నుంచి తొలగించింది. క్రమంగా మరింత అనారోగ్యానికి గురైన రషీద్.. గుండ పిన్ను కూడా లేప లేని స్థితికి చేరాడు. అర్థరైటిస్ వల్ల కాళ్లు చేతుల ఎముకలు వంగి పోతున్నాయి. సోరియాసిస్ కూడా వ్యాపించడంతో పరిస్థితి దారుణంగా మారింది. ఓవైపు పని చేసేందుకు శక్తి లేక పోవడం, మరోవైపు వైద్యం కోసం డబ్బులు లేకపోవడంతో, రషీద్ ఆపన్న హస్తం కోసం ఎదురుచూస్తున్నారు. కొడుకు వేదన చూసి భరించలేని 80 ఏళ్ల వృద్ధురాలైన అతడి తల్లి ఫాతిమాబేగం చిన్న, చిన్న పనులు చేసుకుంటూ రషీద్‌కు వైద్యం చేయిస్తోంది.



www.andhrajyothy.com
నిజామాబాద్ సిటీ*

ఆంధ్రజ్యోతి

మంగళవారం | 22-8-2017





ఏదైనా 'అమ్మేజాన్'

లింక్ మాయం

'ఆంధ్రజ్యోతి' కథనం ఫలితం

వయాగ్రా అమ్మకాలపై నిఘా

వైద్యుల సిఫారసు లేకుండా అమ్మితే నేరమన్న ఔషధ శాఖ

క్యాంపులో ఉన్నతాధికారులు.. వారు వచ్చాక చర్యలు

2



భూపరీక్షల్లో

స్టార్టప్‌లు

స్థానిక మాండలికంలో భూసార కార్డులు

వ్యవసాయ అధికారులకు ప్రధాని మోదీ ఆదేశం

నిరుడు పంటల బీమాతో 90 లక్షల మందికి లబ్ధి

ఫసల్ బీమా కింద 7,700 కోట్లు చెల్లింపు

16 రాష్ట్రాల్లో భూసార కార్డుల పంపిణీ

16

ట్రిపుల్ తలాక్‌పై సుప్రీం

తీర్పు నేడే!



మరో అల్పపీడనం

రెండ్రోజుల్లో?

నేడు గానీ, రేపుగానీ బంగాళాఖాతంలో ఆవర్తనం

24 నుంచి భారీ వర్షాలు కురిసే అవకాశం

2

తెలుగే వెలుగు

తెలుగు భాషను తప్పనిసరి సబ్జెక్టు చేయాలి

ఉద్యోగానికి 'తెలుగు' నిబంధన విధించాలి

తెలుగు రాష్ట్రాల సీఎంలకు వెంకయ్య సూచన



ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడికి సన్మాన పత్రం సమర్పిస్తున్న ముఖ్యమంత్రి కేసీఆర్; చిత్రంలో గవర్నర్ నరసింహన్, కేంద్ర మంత్రి దత్తాత్రేయ, కడియం, మధుసూదనాచారి

తిలకం దిద్ది..
అత్తరు పూసి..
పన్నీరు చల్లి..

వెంకయ్యను ఘనంగా సన్మానించిన కేసీఆర్

తెలుగు జాతికి ఎన్టీఆర్‌తో గుర్తింపు.. వెంకయ్యతో గౌరవం

ఆయనను గౌరవించే చాన్స్ తొలిసారి తెలంగాణకే: కేసీఆర్

11

ప్రజలకు అర్థమయ్యే భాషలోనే పాలన

విడిపోయినా మనమంతా తెలుగువారమే

కేసీఆర్ భాష, మాట నచ్చింది: వెంకయ్య

రాజ్‌భవన్‌లో ఘనంగా పౌర సన్మానం

హైదరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): "కన్నతల్లి, జన్మభూమి, మాతృభాషను మరిచినవాడు మానవుడే కాదు. క్రమేపీ తెలుగు భాష కనుమరుగవుతోంది. తెలుగును ఒక తప్పనిసరి సబ్జక్టుగా బోధించాలి. ఉద్యోగం రావాలంటే తెలుగు వచ్చి ఉండాలనే నిబంధన విధించాలి. ఉద్యోగాలు వస్తాయనే అంతా ఇంగ్లీషులో చదువుతున్నారు. ఆ పరిస్థితి పోవాలి. తెలుగు భాషలో కేవలం గ్లామరే కాదు. గ్రామర్ ఉంది. నేను ఇద్దరు సీఎంలను కోరుకునేది రెండే కోరికలు. ఒకటి కలిసి పనిచేయండి. సమస్యలను

మిగతా 11వ పేజీలో...

• 'చేతులు కలిపిన' గవర్నర్



పన్నీర్ సెల్వం ప్రమాణ స్వీకారం అనంతరం పళని స్వామితో చేతులు కలిపించిన గవర్నర్ విద్యాసాగర్‌రావు

ఒక్కటైన రెండాకులు!

ముగిసిన అన్నాడీఎంకే వర్గాల విలీన ప్రక్రియ

కన్వీనర్‌గా ఓపీఎస్.. కో- కన్వీనర్‌గా ఈపీఎస్

డిప్యూటీ సీఎంగా ఓపీఎస్ ప్రమాణస్వీకారం

త్వరలో శశికళకు ఉద్వాసన: ఎంపీ వైద్యలింగం

చెన్నై, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): 'ఢిల్లీ పెద్దల' అభీష్టం నెరవేరింది. ఆరు నెలల హైడ్రామాకు తెరపడింది. తమిళనాట 'రెండాకుల' విలీన ప్రక్రియ ముగిసింది. అన్నాడీఎంకేలోని మాజీ సీఎం ఒ.పన్నీర్ సెల్వం (ఓపీఎస్) వర్గం, సీఎం ఎడప్పాడి పళనిస్వామి(ఈపీఎస్) వర్గం

మిగతా 14వ పేజీలో...

నేడు బ్యాంకు ఉద్యోగుల సమ్మె

10 లక్షల మంది విధులకు దూరం.. తెలంగాణ, ఏపీ నుంచి 80 వేల మంది

13

డిగ్రీలో 50 శాతం

ఉండాల్సిందే

టీచరు పోస్టుల భర్తీకి కొత్త నిబంధన

డైరెక్ట్ రిక్రూట్‌మెంట్‌తో 30% హెచ్‌ఎం పోస్టుల భర్తీ

ప్రధానోపాధ్యాయుడి పేరు ప్రిన్సిపాల్‌గా మార్పు

టీచర్ల సంఘాలతో పాఠశాల విద్యా కమిషనర్ చర్చలు



హైదరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ టీచర్ పోస్టుల భర్తీకి సంబంధించి అభ్యర్థులకు డిగ్రీలో 50 శాతం మార్కులు ఉండాలన్న నిబంధనను తప్పనిసరి చేయాలని విద్యా శాఖ భావిస్తోంది. ఎన్‌సీటీఈ నిబంధనల్లో 50 శాతం మార్కులు ఉండాలనే ఉందని స్పష్టం చేస్తోంది. ఈ మేరకు ప్రతిపాదనలు సిద్ధం చేసిన పాఠశాల విద్యా కమిషనర్ జి.కిషన్.. సోమవారం ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించారు. వారి అభిప్రాయాలు, అభ్యంతరాలను తెలుసుకున్నారు. వివిధ ఉపాధ్యాయ సంఘాలు ఏ అంశంపైనా ఏకాభిప్రాయం వెల్లడించలేదు. దాంతో, అంశాలవారీగా రాతపూర్వకంగా తమ తమ అభిప్రాయాలను వెల్లడించాలని కమిషనర్ సంఘ నేతలకు సూచించారు. ప్రభుత్వ, పంచాయతీరాజ్ స్కూళ్లలో కొత్తగా 8,792 టీచర్ పోస్టులను భర్తీ చేయనున్న విషయం తెలిసిందే. ఈ అభ్యర్థులకు ఉండాల్సిన విద్యార్హతలపై పాఠశాల విద్యా శాఖ కసరత్తు ప్రారంభించింది. ముఖ్యంగా ఆరు ప్రధాన ప్రతిపాదనలపై ఉపాధ్యాయ సంఘాలతో సమావేశం నిర్వహించి వారి అభిప్రాయాలు తీసుకుంది. ఈ చర్చల్లో నేతలు పి.సరోత్తంరెడ్డి, చెన్నకేశవ రెడ్డి, హెచ్‌ఎం అసోసియేషన్ అధ్యక్షులు

మిగతా 14వ పేజీలో...



పీవీఆర్‌కే ప్రసాద్

ఇక లేరు

గుండెపోటుతో మృతి.. ఐఏఎస్‌గా విశిష్ట సేవలు

కీలకమైన కేంద్ర, రాష్ట్ర సర్వీసుల్లో విధులు

పీవీకి మీడియా సలహాదారుగా సేవలు

గవర్నర్, తెలుగు రాష్ట్రాల సీఎంల నివాళులు

హైదరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): విశ్రాంత ఐఏఎస్ అధికారి, హిందు ధర్మ ప్రచార పరిషత్ సంస్థ చైర్మన్, తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన పత్రి వెంకట రామకృష్ణ ప్రసాద్ (పీవీఆర్‌కే ప్రసాద్, 77) ఇక లేరు. కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం

మిగతా 11వ పేజీలో...

విగ్రహం దొరికింది!



• బాసర ఆలయ ఉత్సవ విగ్రహంపై వీడిన ఉత్కంఠ...

• పండితుని బీరువాలోనే లభ్యం

11

గంట మోగింది

మళ్లీ తెరుచుకున్న బ్రాహ్మణపల్లి బడి.. విద్యార్థులు, టీచర్ల పోరాటం ఫలితం

'ఆంధ్రజ్యోతి' తన వంతు సహకారం.. గ్రామంలో ఆనందోత్సాహాలు

పెద్దపల్లిరూరల్, ఆగస్టు 21: బ్రాహ్మణపల్లి బడి గంట మళ్లీ మోగింది. తక్కువ మంది విద్యార్థులున్నారన్న కారణంతో బడి మూసేసిన అధికారులు.. సోమవారం పునఃప్రారంభించారు. బడిని బంద్ పెట్టడంతో విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు చేసిన పోరాటం, ఆ పోరాటానికి మద్దతునిస్తూ పదుల సంఖ్యలో ఫొటోలతో 'ఆంధ్రజ్యోతి' అందించిన తన వంతు సహకారంతో బడిలో మళ్లీ

మిగతా 14వ పేజీలో...



"బడి కోసం జడ్జికి లేఖలు రాశాం. కలెక్టరేట్ వద్దకు వెళ్లి ధర్నా చేశాం. డీఈవోను అడ్డుకున్నాం. 25 రోజుల తర్వాత బడి తెరవడంతో ఆనందంగా ఉంది."

– గాండ్ల అక్షయ, 8వ తరగతి

కరెంట్ చావులు

ప్రాణాలు తీస్తున్న సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లు

న్యూట్రల్లో కూడా ఫేజ్ సరఫరాతో సమస్య

లోపాలపై సకాలంలో స్పందించని సిబ్బంది

స్వయంగా మరమ్మతు చేస్తూ మృత్యువాత

అల్లాడుతున్న అనేక కుటుంబాలు

మరణాలను నమోదు చేయని అధికారులు

పశు సంపదకూ పెను నష్టం

బాధితులకు ఏళ్లుగా అందని పరిహారం



హైదరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): అది నిజామాబాద్ జిల్లాలోని నడిపల్లి. గ్రామంలోని ట్రాన్స్‌ఫార్మర్‌కు ఫ్యూజ్ పోయింది. అధికారులకు ఫిర్యాదు చేసినా స్పందించలేదు. తప్పనిసరి పరిస్థితుల్లో గ్రామానికే చెందిన బుద్దాల మోహన్ అనే వ్యక్తి ఫ్యూజ్ మార్చుతూ విద్యుదాఘాతానికి గురై ప్రాణాలు కోల్పోయాడు. ఈ జిల్లాలోని బాన్సువాడకు చెందిన షేక్ ముస్తాఫాదీ ఇదే విషాదం. గొర్రెల మంద ట్రాన్స్‌ఫార్మర్‌వైపు పరుగులు పెడుతుండటంతో కాపాడబోయి కరెంట్‌షాక్‌తో మరణించాడు. రెండేళ్లక్రితం సింగిల్ ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్ ఫ్యూజులు మార్చుతూ ప్రస్తుత యాదాద్రి జిల్లా భూదాన్‌పోచంపల్లిలో రైతు సుధాకర్‌రెడ్డి

మిగతా 14వ పేజీలో...



సింగరేణిలో ఎన్నికల సైరన్

అక్టోబరు 5న పోలింగ్

14 నుంచి నామినేషన్లు

మంచిర్యాల/కొత్తగూడెం/హైదరాబాద్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): సింగరేణి యూనియన్ గుర్తింపు ఎన్నికల సైరన్ మోగింది. అక్టోబరు 5వ తేదీన ఎన్నికలు జరగనున్నాయి. సోమవారం హైదరాబాద్‌లో 16 కార్మిక సంఘాలతో జరిగిన సమావేశంలో ఎన్నికల రిటర్నింగ్

మిగతా 6వ పేజీలో...

డ్రగ్స్ మసాజ్!

స్పాలకు గ్లామర్ టచ్.. సినీ పరిశ్రమలోని ఇద్దరితో లంకె

2 నెలలకో విదేశీ యాత్ర.. వెలుగుచూస్తున్న సిద్ధార్థ్ లీలలు

హైదరాబాద్, హైదరాబాద్ సిటీ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): తీవ్ర ఒత్తిడికి గురయ్యే వారికి మసాజ్ సెంటర్లు ఉల్లాసాన్ని మాత్రమే కాదు.. అంతకు మించిన ఆనందాన్ని అందిస్తున్నాయి. వాటిలో వ్యభిచారం ఒక్కటే కాదు.. డ్రగ్స్ వినియోగం కూడా జరుగుతోందని తాజాగా బయటపడింది. ఈ దందాలో కీలక పాత్రధారిగా పోలీసుల అదుపులో ఉన్న సిద్ధార్థ్‌కు సినీ రంగానికి చెందిన ఇద్దరితో సన్నిహిత భాగస్వామ్యం ఉందని కూడా పోలీసులు గుర్తించారు. వారిలో ఒకరు క్యారెక్టర్ ఆర్టిస్ట్ కాగా, మరొకరు వ్యాంప్ పాత్రలు చేసే నటి అని విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. ఓ రియాలిటీ షోలో నటించిన ఆ ఇద్దరూ.. తన కోసం, స్పాలకు వచ్చే సన్నిహితులు, వీఐపీ కస్టమర్ల కోసం వెండి తెర, బుల్లి తెరల నుంచి కొందరిని సరఫరా చేసేవారని అతను వెల్లడించినట్లు సమాచారం. వారిలో కొందరు టీవీ ఆర్టిస్టులు, సినిమాకు సంబంధించి వ్యాంప్ పాత్రలు చేసేవారితోపాటు కొందరు జూనియర్ ఆర్టిస్టులు కూడా ఉన్నారని తెలిపిన సిద్ధార్థ్.. కొంత మంది పేర్లు కూడా వెల్లడించినట్లు తెలిసింది. వారిలో ఒక సినీ నటి గతంలో వ్యభిచారం కేసులోనూ అరెస్టైనట్లు విచారణలో తేలింది. స్నేహితులతో కలిసి తరచూ గోవా పార్టీలు చేసుకునే వాళ్లమని, దానికి గ్లామర్ టచ్ తప్పనిసరిగా ఉండేదని వివరించినట్లు తెలిసింది. అమ్మాయిలను తీసుకుని విదేశాలకు వెళితే ఎవరో ఒకరికి తెలిసిపోతుంది. స్టార్ హోటళ్లలో బస చేసినా తెలిసిపోతుంది. కానీ, ఎవరికీ తెలియకుండా ఎంజాయ్ చేసే చోటు ఇప్పుడు స్పాలు, మసాజ్ సెంటర్లు అని సిద్ధార్థ్

మిగతా 11వ పేజీలో...







విలీనతంత్రం!

తమిళనాడుకు ముమ్మారు ముఖ్యమంత్రి అయిన పన్నీరుసెల్వం సోమవారం ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేయడంతో అన్నాడీఎంకే చీలిక వర్గాలు ఒక్కటయ్యే కార్యక్రమం పూర్తయింది. ఎన్నికల సంఘం నుంచి రెండాకుల గుర్తును సాధించడమే తమ తదుపరి లక్ష్యమని పళని, పన్నీరు ప్రకటించారు. చెన్నయ్‌లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో ఈ రెండు వర్గాలు చేసిన హడావుడి, సృష్టించిన నాటకీయత సామాన్యజనాన్ని పెద్దగా ఆకట్టుకోకపోయినా ఆశ్చర్యపోవాల్సిందేమీ లేదు. వీరిద్దరూ నిమిత్తమాత్రులనీ, నడిపించెడివారు వేరొకరని అందరికీ తెలిసిందే. అప్పుడు ముక్కలు కావడంలోనూ, ఇప్పుడు ఒక్కటి కావడంలోనూ వీరిద్దరి ఇష్టాయిష్టాలు, ప్రజాశ్రేయస్సు ముడిపడిలేవనీ తెలుసు. విడదీసినవాడే ఇప్పుడు కాలం కలిసిరాగానే మళ్ళీ మూడుముళ్ళు వేయించాడు అంతే.

ప్రధాని నరేంద్రమోదీ ట్విట్టర్ ఆశీస్సులతో పన్నీరును ప్రత్యేకంగా అభినందించారు. కేంద్రం సహకారం ఉంటుందన్నారు. జయ మరణం తరువాత అందించిన ఈ చేయూతతోనే చక్కగా చిక్కగా ఉన్న అమ్మ పార్టీ మూడు ముక్కలై, విషాదంలో ఉన్న రాష్ట్రం విషమ స్థితిలోకి జారిపోయిందని గిట్టనివారు ఎలాగూ అంటారు. ఆర్నెల్లుగా అతలాకుతలమైపోయిన అమ్మపార్టీ ఇప్పటికైనా ఒడ్డునపడినందుకు సంతోషించవలసిందే. ఆపద్ధర్మమే కావచ్చును కానీ, ముఖ్యమంత్రిగా మూడుసార్లు కుర్చీలో కూర్చున్న తాను ఇప్పుడు ఉపముఖ్యమంత్రిగా మారవలసి వచ్చినందుకు పన్నీరుసెల్వం బాధపడవలసిన పనిలేదు. పార్టీని చీల్చడానికి ఆరంభించిన జగన్నాటకాన్ని ఇప్పుడు సకాలంలో సరైనదిశగా రక్తికట్టించినందుకు ఆయనకు సీఎం కుర్చీ దక్కకున్నా, ఉపముఖ్యమంత్రి గౌరవంతోపాటు, అత్యంత కీలకమైన శాఖలు దక్కాయి. పార్టీని నడిపే సమన్వయ కమిటీ పేరుకొకటి ఏర్పడినా, దాని కన్వీనర్ హోదా దక్కడం కీలకమైనదే. ఒక్కటైన ఈ రెండువర్గాలు రేపోమాపో శశికళను పార్టీ ప్రధాన కార్యదర్శి పదవి నుంచి గెంటివేసిన తరువాత పూర్తి అజమాయిషీ పన్నీరుదే. పన్నీరుతో ఆలింగనానికి పళని పడుతున్న విరహవేదననూ, ఒత్తిడికి లొంగుతున్న తీరునూ చూసి కొందరు ఉత్తరాది పాత్రికేయులకు పన్నీరుకు ఎంత మంది ఎమ్మెల్యేల బలం ఉన్నదా అని సందేహం వచ్చిందట. వారు పన్నీరునే అడిగివుంటే ఆయన అదేదో హిందీ సినిమాలో డైలాగ్ మాదిరిగా 'మేరే పాస్ మోదీ హై' అని చెప్పేవారేమో! ఈ తుచ్ఛమైన లెక్కలకు మించిన అమిత బలవంతుడు ఆయన.

డిసెంబరులో జయలలిత మృతదేహం పక్కనే నిల్చుని కన్నీరు కారుస్తున్న శశికళ చెంతకు వెళ్ళి నరేంద్రమోదీ ఆప్యాయంగా ఆమె తలనిమిరిన దృశ్యాన్ని చూసినవారెవ్వరికీ ఈ ఆర్నెల్లకాలంలో తమిళనాడులో ఇంతటి నాటకీయ పరిణామాలు సంభవిస్తాయని ఊహకైనా తోచివుండవు. జయలలిత స్థానాన్ని భర్తీచేయడానికి ఆమె వేసిన ఎత్తులన్నీ బీజేపీ పెద్దలు పై ఎత్తులతో చిత్తుచేస్తూ వచ్చారు. పన్నీరును ఆపద్ధర్మంగా కొనసాగించి, శశికళ ముందుగా పార్టీ ప్రధాన కార్యదర్శి పదవిని చేజిక్కించుకున్నారు. ఆ తరువాత అమ్మ కుర్చీలో చిన్నమ్మే కూర్చోవాలని పార్టీ అంతా ముక్తకంఠంతో ప్రాధేయపడేట్టు చేసి మొన్న ఫిబ్రవరిలో కుర్చీ ఖాళీచేయమన్నారు. పన్నీరు కూడా రాజీనామా సమర్పిస్తూ అందరితోపాటే ఆ నాటకాన్ని రక్తికట్టించారు. పార్టీ అంతా వెంట ఉండగా ముఖ్యమంత్రి కాకుండా చివరిదశలో కేంద్రం మోకాలడ్డుతుందని శశికళ కూడా ఊహించి వుండరు. మూడేళ్ళుగా కదలని అక్రమ ఆస్తుల కేసులో తీర్పు ఎప్పుడంటూ కర్ణాటక న్యాయవాది వేసిన ప్రశ్నకు వచ్చే వారమే చెబుతానని సుప్రీంకోర్టు అనడంతో శశికళ హఠాత్తుగా పీఠానికి పనికిరానిదైపోయింది. తలవంచుకొని రాజీనామా చేసిన పన్నీరుకు తిరగబడాలనిపించింది. అమ్మసమాధిముందు కన్నీరు పెట్టుకోగానే ఆమె ఆత్మ ప్రత్యక్షమై జ్ఞానబోధ చేసింది. శశికళకు నాలుగేళ్ళ శిక్షపడటమూ, బెంగుళూరు పోయేముందు ఆమె జయ సమాధిమీద శపథం చేయడం అటుంచితే, పన్నీరు స్థానంలో పళనిని కూర్చోబెట్టిన ఆమె ఇప్పటివరకూ పార్టీమీద పట్టువదులుకోకుండా శతవిధాల ప్రయత్నిస్తూనే ఉన్నారు. రాష్ట్ర ప్రధానకార్యదర్శి ఇంట్లోకి ఐటీ, ఎన్‌ఫోర్స్‌మెంట్ వంటి సంస్థలు చొరబడిన అనూహ్య సంఘటనల నుంచి, ఆర్కేనగర్ ఎన్నికల సందర్భంగా జరిగిన ఐటీ దాడులు, ఎన్నికల సంఘం అధికారులకు లంచం ఇచ్చిన నేరంపై దినకరన్ జైలుకు పోవడంవరకూ సాగిన పరిణామాలన్నింటికీ ఎదురొడ్డే ప్రయత్నం చేస్తూనేఉన్నారు. కానీ, ఇప్పుడు గాలి పూర్తిగా ఆమెకు వ్యతిరేకంగా తిరిగిపోయింది. ఇటీవలే దినకరన్ డిప్యూటీ హోదా పీకేసిన పళనివర్గం ఆ తరువాత జయలలిత మరణంపై విచారణ కమిషన్‌ను ప్రకటించింది. జయ తరువాత శశికళ తన నివాసంగా మార్చుకున్న వేదనిలయాన్ని స్మారకకేంద్రంగా ప్రకటించింది. ఒకప్పుడు భయం చేతనో, భక్తి చేతనో శశికళను పార్టీకీ, ప్రభుత్వానికీ నాయకురాలిగా ప్రకటించినవారూ, ఎన్నికల సంఘం ముందు బల్లగుద్ది వాదించినవారూ ఆర్నెల్లు తిరిగేలోగా ఆమెను గెంటేయడానికి సిద్ధపడుతున్నారు. ఈ పని వారు చేస్తారా, ఎన్నికల సంఘంతో చేయిస్తారా అన్నది వేరే విషయం. కానీ, ఇటీవలి ఓ సభలో వేదికమీద 20 మంది ఎమ్మెల్యేలతో గర్జించిన దినకరన్, ఈ విలీనం ప్రకటన తరువాత 17 మందిని వెంటేసుకొని అమ్మ సమాధిని సందర్శించి వ్యూహాలకు పదునుపెడుతున్నారు. ఆయననుంచి అధికార పక్షానికి ప్రమాదం పొంచివున్నప్పటికీ విధానాలను, వ్యవస్థలను తారుమారుచేసైనా చక్రం అడ్డువేయడానికి గవర్నర్ నుంచి ప్రధానమంత్రి వరకూ అందరూ ఎలాగూ సిద్ధంగానే ఉన్నారు కనుక ఆయన ఎత్తులు చిత్తుకాక తప్పదు.

ఒక శక్తిమంతురాలైన నాయకురాలి అస్తమయంతో ఆమె పార్టీ, రాష్ట్రం అతలాకుతలమైపోయి ఉనికినీ, గుర్తింపునూ పోగొట్టుకున్న వైనం ఇది. రెండుశాతం ఓట్లు లేని, ఒక్క ఎమ్మెల్యేను కూడా గెలిపించుకోలేని ఒక జాతీయపార్టీ 35 శాతం ఓట్లున్న ఒక ప్రాంతీయ పార్టీనీ, దాని 130 మంది ఎమ్మెల్యేలను నడిపిస్తున్నది. నేడు మిత్రపక్షమనే మర్యాదతో కొద్దిగా ఇచ్చిపుచ్చుకొని, రేపటి సాధారణ ఎన్నికల్లో అసాధారణమైన వాటా కొట్టేసి అమ్మ బొమ్మను అడ్డుపెట్టుకొని రాష్ట్రాన్ని ఆక్రమించుకొనే వ్యూహం ఇది. వేలు కూడా దూర్చలేని చోట కాలుమోపడం ఎలాగో ఈ పరిణామాలను చూసి నేర్చుకోవాలి. ప్రత్యక్షయుద్ధం చేతకానప్పుడు కూడా నెగ్గుకురావడం ఎలాగూ పంచతంత్రం చెబుతూనే ఉన్నది.

కొత్త భూసంస్కరణలకు నాంది

తెలంగాణ రాష్ట్రంలోని వ్యవసాయ భూములన్నింటినీ సర్వే చేయించాలనీ, తద్వారా భూముల రికార్డులను సమూలంగా ప్రక్షాళన చేసి ఒక విప్లవాత్మక పాలనాసంస్కరణకు నాంది పలకాలనీ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు నిర్ణయించారు. దీనికొరకు సుమారు 3700 బృందాలను ఏర్పాటు చేయాలనీ, ఒక్కో బృందానికి 15 మంది చొప్పున సుమారు 55,000 మంది ప్రత్యేక సిబ్బందిని నియమించాలనీ, ఈ ప్రక్రియంతా మూడు-నాలుగు నెలల్లో పూర్తి చేయాలని ఆయన సంకల్పించారు. ఈ నేపథ్యంలో అనాదిగా తెలంగాణ గ్రామాల్లో అనుసరిస్తూ వస్తున్న గ్రామీణ వ్యవస్థ ఎలాంటిదో, ఆ అనుభవంతో భవిష్యత్‌లో ఏం చేయవచ్చో తెలుసుకోవడం ఎంతైనా అవసరం. 83 సంవత్సరాల ఆచార్య మారంరాజు సత్యనారాయణ రావు రచించిన అముద్రిత కరదీపిక "గ్రామాయణం" ఈ విషయాలకు సంబంధించిన ఎన్నో ఆసక్తికరమైన వివరాలను ఆవిష్కరిస్తుంది.


19వ శతాబ్దం మధ్యకాలం దాకా తెలంగాణ జిల్లాల్లో ఒక నిర్దుష్టమైన పాలనా వ్యవస్థ లేదనే అనాలి. గ్రామాల్లో మాత్రం అనాదిగా వస్తున్న సాంప్రదాయాలనే కొనసాగించేవారు. 'కరణం' భూమి లెక్కలు, 'మునసబు' శాంతిభద్రతలు చూసుకునేవారు. అలాగే గ్రామీణ జీవనంలో 'పటేలు' అని పిలిపించుకోవడం ఆనవాయితీ అయింది. దొరగారు, దొరవారు అన్న పదాలతో ప్రభుత్వ పక్షాన శిస్తు వసూలు చేసే అధికారులను సంబోధించేవారు. ఈ దొరలు క్రమేపీ తమ నివాసాన్ని హైదరాబాద్‌కు మార్చుకుని, ఉన్నతాధికారులతో స్నేహం చేస్తూ, తమ ఏజెంట్ల ద్వారా పెత్తందారీ పద్ధతిలో గ్రామాల్లో శిస్తులు వసూలు చేసేవారు. దొరకన్నా దొర తొత్తులకే అధిక ప్రాధాన్యం వుండేది.

1853లో మొదటి సాలార్జంగ్‌ను అప్పటి నిజాం తన ప్రధానిగా నియమించుకున్నాడు. ఆయన 30 సంవత్సరాల పాటు ముగ్గురు నిజాంల దగ్గర పనిచేశాడు. ఆయన చేపట్టిన పాలనా సంస్కరణలు నిజాం రాజ్యాన్ని అభివృద్ధి పథంలో నడిపించాయి. ఆయన ప్రారంభించిన 'జిల్లా బందీ' విధానం ఇప్పటికీ ఒక విధంగా కొనసాగుతున్నదనాలి. దీని ద్వారా సాలార్జంగ్ అప్పటిదాకా అధికారం చెలాయిస్తున్న జాగీర్దారుల, పాయగాల, మఖ్తేదారుల పెత్తనాన్ని క్రమబద్ధీకరించాడు. సమర్థులైన ఇద్దరు నిజాం ప్రభుత్వ రెవెన్యూ అధికారులను బొంబాయి పంపి, వారి అధ్యయనం ఆధారంగా, నిజాం రాజ్యంలోని గ్రామాల్లో వున్న భూములను సర్వే చేయించి, క్రమబద్ధమైన రికార్డులను మొదటిసారిగా రూపొందించాడు. తిరిగి 1936లో మూడవ సాలార్జంగ్ సర్వే చేయించేంత వరకు ఇవే లెక్కలుండేవి. ఇంతకు ముందు ఇలాంటి సర్వే ఎప్పుడూ చేయలేదు.

సర్వే చేయడానికి పూర్వం ఎవరు, ఎంత విస్తీర్ణంలో సాగు చేస్తున్నారన్న వివరాలు గ్రామాధికారికి తప్ప ఎవరికీ తెలియదు. రైతులు వ్యవసాయం చేసే భూములకు నిర్దుష్టమైన రికార్డులు, సరిహద్దులు లేవు. ఆ విధంగా 'పట్టాదారు' భూములు అనే పదం సాలార్జంగ్ సర్వే-సెటిల్మెంట్ ద్వారా స్థిరపడింది మొదటిసారి.

సాలార్జంగ్ సంస్కరణల్లో భాగంగా గ్రామాలకు సంబంధించి 'గిర్దావర్' అనే అధికారిని నియమించింది ప్రభుత్వం. అనాది కాలం నుండి గ్రామాల్లో ముగ్గురు అధికారులుండేవారు. ఒకరు 'పట్వారి', మరొకరు 'మాలీ పటేల్', ఇంకొకరు 'పోలీస్ పటేల్'. వీరికి సహాయం చేయడానికి 'షేఖ్ సింధీ' వుండేవాడు. చెరువుల్లో నీటిని నియంత్రించడానికి 'నీరడి' వుండేవాడు. వీరెవరికీ ప్రభుత్వ జీతాలుండేవి కాదు. అందుకే వీరిని 'నీం సర్కారీ' అని పిలిచేవారు. భూమి శిస్తు నుంచి 'స్కేల్' ప్రకారం కొంత పైకం లభించేది. ఈ వ్యవస్థ 1956లో ఉమ్మడి రాష్ట్రం ఏర్పాటయ్యే వరకు కొనసాగింది.

సాలార్జంగ్ చేయించిన సర్వే తరువాత, వ్యవసాయ భూముల సారాన్ని బట్టి అణాల లెక్కల్లో 'ఆనావారి' రిజిస్టర్లను ఏర్పాటు చేశారు. వీటినే 'సేత్వార్' అని కూడా పిలిచేవారు. గ్రామాల్లోని రైతుల భూముల కొరకు 'నక్షా' (పటం)ను శాశ్వత ప్రాతిపదికగా వుండే విధంగా సిల్కుగుడ్డ మీద నల్లసిరాతో గీసి ఏర్పాటు చేశారు. ఇవి ఈ నాటికీ చెక్కు చెదరకుండా వున్నాయి. వీటి ఆధారంగానే వివిధ సందర్భాలలో భూములను బేరీజు వేసుకునేవారు. ప్రతిగ్రామానికీ 'గ్రామ కంఠం' కింద కొంత భూమిని కేటాయించారు. పశువుల దాణా కోసం విస్తీర్ణంలో నాలుగో వంతు భూమిని 'బంచరాయి'గా ఏర్పాటుచేశారు. ఎందుకూ పనికిరాని భూములను 'పోరంబోకు' భూములన్నారు. రైతుల భూముల్లో వున్న రాళ్ళ, గుంటలు, వ్యవసాయానికి పనికి రాని స్థలాన్ని 'ఖరాబ్ పూట్' అని పేర్కొని దానికి శిస్తును రద్దు చేశారు. అయితే, అప్పట్లో రైతుల భూములకు మాత్రం రికార్డులను వుంచి, ప్రభుత్వ భూములకు ఎలాంటి రికార్డులను ప్రతిపాదించలేదు. హైదరాబాద్ నగరం చుట్టూ వున్న భూములను తనకే కేటాయించుకున్నాడు నిజాం. వీటినే 'సర్ఫేఖాస్' భూములని పిలుస్తారు. ఇవి 'జిల్లా అత్రాఫ్ బల్దా'గా రికార్డుల్లో నమోదైంది.



సర్వే-సెటిల్మెంట్ తర్వాత రికార్డులను కాపాడే బాధ్యత పట్వారీకి అప్పచెప్పారు. శిస్తు వసూలుకు మాలీ పటేల్, శాంతి భద్రతలకు పోలీస్ పటేల్‌ను ఏర్పాటు చేసింది ప్రభుత్వం. పోలీస్ పటేల్ ప్రతివారం సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు 'రోజునాంచా' సమర్పించేవాడు. గ్రామంలోని జనన మరణాల లెక్క, రహదారీ చిట్టీలు లాంటివి ఆయనే రాసేవాడు. శిస్తు వసూలు జాబితాను పట్వారీ తయారుచేసి, మాలీపటేల్‌కు ఇచ్చేవాడు. గ్రామ సేవకు ఉపయోగపడే షేఖ్ సింధీకి, నీరడికి ఇనాం భూములుండేవి. వాటికి శిస్తు కట్టక్కరలేదు. గ్రామాధికారులకు 'వతన్‌దార్లు' అనే పేరుండేది. వీరంతా గ్రామస్తులకు, ప్రభుత్వానికి మధ్యవర్తులుగా వుండేవారు.

గ్రామంలోని భూములను 'తరీ', 'ఖుష్కీ' అని పిలిచేవారు. వ్యవసాయం ఆరంభం కాగానే, తరీ-ఖుష్కీ భూముల్లో పంట వేసిందీ లేనిదీ రికార్డు చేయడానికి గ్రామ పట్వారీ, 'చారుమాహి', 'హస్త్ మాయి' తనఖీల పేరుతో భూముల చుట్టూ తిరిగి ప్రభుత్వ రికార్డుల్లో నమోదు చేసేవాడు. వ్యవసాయ భూముల యాజమాన్య వివరాలు, శిస్తు వివరాలు రికార్డు చేయడం పట్వారీ ప్రధాన బాధ్యత. ఆయన తయారుచేసిన రికార్డులే ప్రభుత్వానికి ఆధారం. సాలార్జంగ్ సంస్కరణల్లో భాగంగా భూములను కొలిపించి, ఒక విధంగా చెప్పాలంటే, ఈ నాటి కంప్యూటర్ వ్యవస్థకు అనుకూలంగా రికార్డులు తయారు చేయించారు. కాకపోతే అవిప్పుడు రకరకాల కారణాల వల్ల మరో సర్వే-సెటిల్మెంట్ చేయించాల్సిన పరిస్థితులకు దారితీశాయి. అలనాటి సర్వే నంబర్లు కూడా ఇప్పుడు పనికొచ్చే విధంగా లేవు.

అప్పట్లో సర్వే జరిగాక ప్రతీ రైతు వ్యవసాయం చేసుకునే భూమి వివరాలన్నీ ఒక శాశ్వత రిజిస్టర్‌గా వ్యవస్థీకరించారు. దాన్నే 'సేత్వార్' అని పిలుస్తున్నాం. ప్రతి భూ కమతానికి నంబర్లు ఇచ్చారు. వాటినే సర్వేనంబర్లు అంటున్నాం. వీటి ఆధారంగా ప్రతి సంవత్సరం పట్వారీ రెండు ముఖ్యమైన రిజిస్టర్లు రాసేవాడు. ఒకటి 'పహాణీ', మరొకటి 'చౌఫస్లా'. వీటిని రాసి ప్రతి పేజీమీద చివర్లో తహసీల్ ముద్ర వేయించేవాడు. పహణీలో ప్రతి పేజీకీ పది సర్వే నంబర్ల వివరాలు మాత్రమే రాయాలి. అందులో: సర్వే నంబర్, విస్తీర్ణం, వర్గీకరణ, దున్నేవారెవరు?, వేసిన పంట లాంటివి వుంటాయి. పంటల ఇన్స్పెక్షన్ వివరాలను పహాణీలోనే పట్వారీ, గిర్దావర్ రాసేవారు. వీటి ఆధారంగా జమాబందీలో శిస్తు నిర్ణయించేవారు. డిసెంబర్ నెల నుండి భూమి శిస్తు వసూలు మొదలయ్యేది. శిస్తు చెల్లించినందుకు రశీదుగా 'పావుతీ బహీ' అన్న అధికారిక పుస్తకంలో నమోదు చేసేవారు. దీన్ని రైతులు భద్రంగా దాచుకునేవారు. గ్రామంలోని రికార్డులు తయారు చేయడానికి ఆంగ్ల సంవత్సరం కానీ, తెలుగు పంచాంగ సంవత్సరం కానీ అనుసరించకుండా, పర్షియన్ సంవత్సరాన్ని 'ఫసలీ'గా ప్రాతిపదిక చేశారు. ఇప్పటికీ వీఆర్వోలు ఇస్తున్న శిస్తు రశీదుల్లో 'ఫసలీ' అనే వుండడం గమనించాల్సిన విషయం.


కాలక్రమంలో వతన్ దారీ వ్యవస్థ రద్దయింది. నూతన అధికారగణం ఏర్పాటైంది. గ్రామ రికార్డుల్లో అనేకమైన లోటుపాట్లు చోటు చేసుకోసాగాయి. రైతులకు- గ్రామాధికారులకు మధ్య అగాధం ఏర్పడింది. గ్రామాల్లో ఎవరి భూమి ఎంతో అనే వివరాలు సరిగ్గా చెప్పే నాథుడు లేడు.

ఈ నేపథ్యంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న చరిత్రాత్మక సర్వే-సెటిల్మెంట్ సాలార్జంగ్ సంస్కరణల కంటే మిన్నగా వుండాలి. గ్రామ వ్యవసాయ- వ్యవసాయేతర భూముల రికార్డులన్నీ పూర్తిగా ప్రక్షాళన జరిగి, శాశ్వతంగా, రైతు ప్రాతిపదికన సర్వే నంబర్లుండే విధానాన్ని రూపొందించడం ద్వారా భవిష్యత్‌లో ఏ విధమైన తగాదాలకు ఆస్కారం లేకుండా వుండాలి. వతన్ దారీ విధానం రద్దు దరిమిలా అస్తవ్యస్తమైన గ్రామీణ పాలనా వ్యవస్థ పటిష్ఠం కావాలి. కేసీఆర్ చేపడుతున్న సర్వే-సెటిల్మెంట్ మరో భూసంస్కరణలకు నాంది కావడంలో సందేహం లేదు.

■ వనం జ్వాలా నరసింహారావు

భూతాపంతో పెరుగుతున్న వరదలు

భరతవాక్యం



■ భరత్ ఝున్‌ఝున్‌వాలా

వానరాకడ తగ్గుదలకు భూతాపం దారితీస్తోంది. వర్షాగమనాన్ని పూర్తిగా నిరోధించలేక పోయినప్పటికీ వర్షం కురిసినప్పుడు అది అనూహ్య స్థాయిలో అతివృష్టిగా వుండేలా భూతాపం ప్రభావం చూపుతుంది. పర్యవసానంగా వరదల తీవ్రత విషమస్థాయిలో వుంటుంది. వరదల 'నియంత్రణ'కు సంబంధించి వాననీటిని స్టోరేజి డ్యామ్‌లలో నిల్వ చేయడం, నదికి అటు ఇటు కట్టలుకట్టడమే ప్రభుత్వ విధానంగా వున్నది. ఈ విధానం వల్ల సత్ఫలితాలు సమకూరడం లేదు.

గంగానది అరగాణి వైశాల్యం కొండ ప్రాంతాల్లో 2,39,000 చదరపు కిలోమీటర్లు కాగా మైదానప్రాంతాల్లో 8,52,000 చదరపు కిలోమీటర్లు. కొండ ప్రాంతాల నుంచి దిగువకు ప్రవహించే వర్షపు నీటిని డ్యామ్‌ల ద్వారా నిలిపివేసినా, మైదాన ప్రాంతాల్లో అంతకంటే భారీ స్థాయిలో వుండే వర్ష వాహినులు, వరద విపత్తులను సంభవింపచేస్తూనే వుంటాయి. ప్రవాహగతిలోని అవక్షేపాలు నదికి ఇరువైపులా వున్న కట్టల మధ్య నిక్షిప్తమవుతాయి. తత్ఫలితంగా కొద్ది సంవత్సరాలలోనే నదీ భూ తలం స్థాయి పెరుగుతుంది. తత్ఫలితంగా నది, క్షేత్ర ఉపరిభాగాన ప్రవహిస్తుంది. ఇరువైపులా వున్న కట్టలు వరదనీటిని ఆపలేవు. ఆ జలాల ఉధృతికి అవి తెగిపోతాయి.

నదిపై బ్యారేజీల నిర్మాణం వల్ల వరద ప్రవాహం పూర్తిగా తగ్గిపోతుంది. వరదల సమయంలో నదీ ప్రవాహం అవక్షేపాలను సముద్రంలోకి తీసుకెళ్ళుతుంది. బ్యారేజీల మూలంగా నదీజలాల గతి మార్పు వల్ల అవక్షేపాలు నదీతలంపైనే వుండిపోతాయి. దీనివల్ల నదీ భూగర్భతలం స్థాయి పెరుగుతుంది. ఫలితంగా వరద జలాలను తీసుకొనిపోయే సామర్థ్యం నదికి తగ్గిపోతుంది. పర్యవసానంగా వరదల ఉధృతి తీవ్రమవుతుంది. నదీ భూ తలాన అవక్షేపాలు మేట వేయడం వల్ల స్టోరేజీ డ్యామ్‌లు నిరుపయోగమవుతాయి. తెహ్రీ జలాశయం 140 నుంచి 170 సంవత్సరాలలోగా పూర్తిగా అవక్షేపాలతో నిండిపోగలదని తెహ్రీ హైడ్రో డెవలప్‌మెంట్ కార్పొరేషన్ నిర్వహించిన అధ్యయనాలు స్పష్టం చేశాయి.

నది నుంచి కాలువలకు నీటిని పంపింగ్ చేయడం ద్వారా సాగునీటి సదుపాయాలను మెరుగుపరచాలి. సౌరవిద్యుత్తు ఉత్పత్తి వ్యయం క్రమంగా తగ్గిపోతున్నందున ఇది ఇప్పుడు స్వల్ప వ్యయంతో సాధ్యమవుతుంది.

వరద జలాల విస్తరణ వల్ల భూగర్భ జలాలు పునరుద్ధరణ అవుతాయి. అంటే పరిమాణం పెరుగుతుంది. ఆనకట్టలు, కరకట్టల మూలంగా భూగర్భజలాల పునరుద్ధరణ తగ్గిపోతుంది. పర్యవసానంగా సాగు ప్రయోజనాలకు నీటి లభ్యత తగ్గిపోతుంది. డ్యామ్‌ల వల్ల పెరిగిన సాగు భూముల విస్తృతి, భూగర్భ జలాల స్వల్ప పునరుద్ధరణ వల్ల తగ్గిపోతుంది.

పర్యావరణ పరిస్థితులను భూతాపం మరింత విషమింపచేస్తోంది. వర్షపాతం ప్రస్తుతం వర్షరుతువు నాలుగు నెలలపాటూ సంభవిస్తోంది. క్రమబద్ధంగా కురిసే వాన నీటిని భూమి తనలోకి పీల్చుకోవడం వల్ల భూగర్భజలాలు పెరుగుతాయి. వ్యవసాయ అవసరాలకు నీటిని సమకూర్చడం సాధ్యమవుతుంది. అయితే క్రమబద్ధంగా గాక (వాతావరణ మార్పుల ఫలితంగా) హఠాత్తుగా కుంభవృష్టి సంభవిస్తోంది. ఇలా కురిసే వర్షాల ద్వారా అంతే పరిమాణంలో నీరు లభ్యమయినా ఆ నీటిని భూమి తనలోకి పూర్తిగా పీల్చుకోలేదు. దీని వల్ల భూగర్భ జలాల పునరుద్ధరణకు నష్టం జరుగుతోంది.

ప్రభుత్వం ఈ క్రింద సూచించిన విధానాలను తప్పక అనుసరించాలి. మైదాన ప్రాంతాల్లో వర్షపాతం వల్ల భూగర్భ జలాల పునరుద్ధరణకు భారీస్థాయిలో ఒక కార్యక్రమాన్ని చేపట్టాలి. ఉత్తరప్రదేశ్‌లో భూగర్భ జలాల సామర్థ్యం 7600 కోట్ల క్యూబిక్ మీటర్లు (బీసీఎమ్). ఈ సామర్థ్యం తెహ్రీలో కేవలం 2.6 బీసీఎమ్ మాత్రమేనని కేంద్ర భూగర్భ జలాల సంస్థ అధ్యయనంలో వెల్లడైంది. తమ పొలాల్లో వాన నీటిని నిల్వచేసుకొని, భూగర్భజలాలను అధికం చేసేందుకు రైతులను ప్రోత్సహించేందుకై ప్రభుత్వం వారికి ఆర్థిక సహాయం అందించాలి.

మరో వందేళ్ళలో ఎలాగూ సహజంగా అంతమైపోనున్న భాక్రా, తెహ్రీ మొదలైన స్టోరేజీ డ్యామ్‌లను ఇప్పుడే తొలగించాలి. ఈ చర్యతో వరద జలప్రవాహాలు పెరుగుతాయి. నదీ ప్రవాహాలు స్వేచ్ఛగా సాగి అవక్షేపాలు సముద్రానికి చేరతాయి. వరద నష్టాలు తగ్గిపోతాయి. బ్యారేజీలతో అవక్షేపాలను అడ్డుకోవడాన్ని ఆపివేయాలి. నది నుంచి కాలువలకు నీటిని పంపింగ్ చేయడం ద్వారా సాగునీటి సదుపాయాలను మెరుగుపరచాలి. సౌర విద్యుత్తు ఉత్పత్తి వ్యయం క్రమంగా తగ్గిపోతున్నందున ఇది ఇప్పుడు స్వల్ప వ్యయంతో సాధ్యమవుతుంది.

నదులకు ఇరువైపులా కట్టిన కట్టలను పూర్తిగా తొలగించాలి. వరదలతో సహజీవనం చేయాలి. స్థాయి పెరిగిన నదీ భూతలాలపై గ్రామాలు నిర్మించుకోవచ్చు. అయితే వరద నీరు సముద్రానికి పోవడానికి వీలయ్యే ఏర్పాట్ల విషయాన్ని విస్మరించకూడదు. ఈ విధానాలకు ప్రభుత్వాధికారుల, కార్పొరేట్ సంస్థల మద్దతు ఉండే అవకాశం లేదు. ఎందుకంటే అవి వారి స్వార్థప్రయోజనాలను నెరవేర్చలేవు కదా. ఈ పరిస్థితుల్లో మన ప్రభుత్వ విధానాలు వరదల ఉధృతి వినాశనకరంగా పరిణమించేందుకే దోహదం చేస్తాయి.

(వ్యాసకర్త ఆర్థికవేత్త, బెంగుళూరు ఐఐఎం రిటైర్డ్ ప్రొఫెసర్)

కరపత్రం

వ్యాసాలు, ఉత్తరాలు పంపవలసిన మెయిల్: editpage@andhrajyothy.com

మహిళల మహా నిరసనలు

మహిళలపై జరుగుతున్న హింస, దౌర్జన్యాలకు, అంతర్జాలంలోను, నిజ జీవితంలోనూ పెరుగుతున్న అశ్లీల సాంస్కృతిక దాడికి, మద్యం విధానం, మత్తు భూతాలకు, 498-ఏ గృహ హింస చట్టం నీరుగార్చడానికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా మహిళల నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి. పసిపిల్లలూ, యువతులూ, వివాహితులు, వృద్ధులు అనే విచక్షణ లేకుండా, కన్నూ, మిన్నూ కానరాకుండా మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నాయి.

ప్రభుత్వాలు విచ్చలవిడిగా మద్యం అమ్మకాలకు లైసెన్సులు మంజూరు చేయడం వల్ల అనేక మంది మద్యానికి బానిసలు మారడంతో వారి కుటుంబాలు సర్వనాశనం అయిపోతున్నాయి. కావున ప్రభుత్వాల వినాశకర మద్యం పాలసీ రద్దు చేయాలి. నేడు స్మార్ట్ ఫోన్స్, ఇంటర్నెట్ వచ్చిన తరువాత మంచికన్నా చెడే ఎక్కువ జరుగుతోంది. అశ్లీల చిత్రాలు, అసభ్య వెబ్ సైట్స్‌కు స్కూల్ పిల్లల నుంచి చాలామంది చిన్నా పెద్దా అలవాటు పడుతున్నారు. పర్యవసానంగా మహిళల్ని సెక్స్ అందించే బొమ్మలుగా పరిగణించే వికృత సంస్కృతి నేడు యువతను పెద్ద ఎత్తున చెడగొడుతోంది. పోర్న్, అశ్లీల, అసభ్య వెబ్‌సైట్స్‌ను ప్రభుత్వాలు నిషేధించాలి. దానికి తోడు డ్రగ్స్ మత్తు నేడు చిన్న, పెద్ద నగరాలలో విజృంభించడంతో పాటు, పల్లెల్లో సైతం విస్తరిస్తోంది. పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో ప్రజల్లో అత్యధిక సంఖ్యాకులు మత్తుకు బానిసలుగా మారారన్న మీడియా కథనాలు చూస్తే డ్రగ్స్ ఎంతటా మహమ్మారిగా తయారయిందో తెలుస్తుంది. ఇది ఎంతైనా ఆందోళన కలిగించే విషయం. డ్రగ్స్ బిజినెస్‌లో చాలామంది ప్రముఖులు ఉన్నారు. ఈ మధ్యకాలంలో కొద్దిమంది రాజకీయ నాయకులు, అధికారులు, ప్రముఖులు మహిళలపై చాలా నీచమైన కామెంట్స్ చేస్తున్నారు.

గృహ హింస, పని ప్రదేశాల్లోనూ, బహిరంగ ప్రదేశాల్లోనూ మహిళలపై సాగుతున్న అమానకర వ్యాఖ్యానాలు, హింస, దౌర్జన్యాలకు కోసం 498-ఏ నుంచి నిర్భయ చట్టం దాకా అనేక చట్టాలున్నప్పటికీ, అవి సవ్యంగా అమలుకు నోచుకోకుండా నీరుగార్చే విధంగా అధికారులు, ప్రభుత్వాలు వ్యవహరిస్తున్నాయి. ఈ నేపథ్యంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, హింసకు వ్యతిరేకంగా ఆగస్టు 22న దేశవ్యాప్తంగా నిరసన ప్రదర్శనలు జరుగుతున్నాయి.

- ఆల్‌ఇండియా మహిళా సాంస్కృతిక సంఘం (AIMSS)

నాహం కర్తా... హరిః కర్తా

పద్నాలుగేళ్ళ నాటి మాట. 2003, జూన్ మాసంలో ఒకరోజు... హైదరాబాదు జూబ్లీహిల్స్‌లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి చెందిన డాక్టర్ మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ పి.వి.ఆర్.కె. ప్రసాద్‌తో సమావేశమయ్యాను. అప్పటివరకు ఒక వారపత్రికలో 'సర్వసంభవామ్' శీర్షికన ప్రచురితమవుతున్న ప్రసాద్ గారి వ్యాసాల్ని ఒక పుస్తకంగా (నాహం కర్తా... హరిః కర్తా) ప్రచురించే విషయమై మాట్లాడుతున్నాం. అదే సంస్థలో జాయింట్ డైరెక్టర్ జనరల్‌గా ఉన్న ప్రముఖ రచయిత, ఐపీఎస్ అధికారి రావులపాటి సీతారాంరావు, ప్రసాద్ గారికి రచనా సహకారం అందించిన జి.వల్లీశ్వర్ కూడా ఉన్నారు.

ఆ వారపత్రికలో సీరియల్ ఆఖరి భాగం ఆ రోజు పోస్టుకు వెళ్లాలి. వల్లీశ్వర్ ఆ భాగం చదివి వినిపిస్తున్నారు. అందులో - ఇండియన్ అడ్మినిస్ట్రేటివ్ సర్వీస్‌లోకి వచ్చిన కొత్త రోజుల్లో పి.వి.ఆర్.కె. ప్రసాద్ 'సకల కళా వల్లభుడు'గా ఎలా పేరు పడ్డాడో వర్ణించే పేరాలు వచ్చినప్పుడు సీతారాంరావు అభ్యంతర పెట్టారు. "సర్, ఇంతకు ముందు అధ్యాయాలన్నిట్లోనూ మీరొక శ్రీనివాసుడి సేవలో తరించి పునీతుడైన వ్యక్తిగా కనిపించారు. ఇప్పుడు ఈ చివరి అధ్యాయంలో ఇలా 'ఒకప్పుడు నేను సకల కళా వల్లభుణ్ణి' అనిరాస్తే, పాఠకుల మనోభావాలు దెబ్బతింటాయేమో! ఇది రాయటం అవసరమా?" అని సందేహం వ్యక్తంచేశారు. నేను వింటున్నాను. అలా రాయటం, రాయకపోవటంలో ఉండే ప్రభావాన్ని గురించి ఒక ప్రచురణకర్తగా ఆలోచిస్తున్నాను.

ప్రసాద్ గారు తక్షణం స్పందించారు, "సీతారాంరావ్, 'నేను ఏమిటి' అని తీర్పు ఇచ్చేది పైవాడు (భగవంతుడు). పాఠకుల మనోభావాలు దెబ్బతింటాయన్న కారణంగా ఆ పైవాణ్ణి నేను మోసం చేయగలనా? నో... ఆ పేరాలు అలానే ఉండాలి."

ప్రసాద్ గారిలో నాకొక నిజాయితీ మూర్తీభవించిన రచయిత కనిపించాడు. ఆయన్ని అభినందించకుండా ఉండలేకపోయాను. అలాంటి అనేక సంఘటనలు ఆయన్ని ఎప్పటికప్పుడు ఒక విశిష్ట వ్యక్తిగా ఆవిష్కరిస్తూ వచ్చాయి.

ఒక అధికారిగా ఆయనలో ఉట్టిపడే సానుకూలతా దృక్పథాన్ని, పనిరాక్షసత్వాన్ని నేను అనేక సందర్భాల్లో దగ్గర నుండి చూడటం జరిగింది.

చాలామంది అధికారులు ఎవరికి సహాయం చేసినా, దానికి గుర్తింపు కోరుకునేవాళ్లే. సహాయం చేయలేకపోతే చేయలేమని చెప్పకుండా పదేపదే తిప్పుకునేవాళ్లు కొంత మంది. నాకు తెలిసి ప్రసాద్‌గారు తనను కలిసి సహాయం కోరిన ప్రతివాళ్లకీ సహాయం చేశారని చెప్పలేను. కానీ ఆయన సహాయం చేయలేకపోయినా ఆయన మాట్లాడే తీరు మనసుకి ఏమాత్రం కష్టం కలిగించదు. పని కాలేదన్న అసంతృప్తినీ మిగల్చదు.

తన దగ్గరికి సహాయం కోసం వచ్చిన వ్యక్తి తన దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి ఉన్నాడు అన్నట్లుగా ప్రవర్తించడంగానీ, అవసరం లేకపోయినా పదేపదే తిప్పించుకోవడంగానీ ప్రసాద్ గారి తత్త్వానికి సరిపడదు. ఒక వ్యక్తి తనదగ్గరికి ఓ సబబైన విషయంలో సహాయం కోసం వచ్చాడంటే అతనికి సహాయం చేసే అవకాశాన్ని భగవంతుడు తనకు కల్పించాడు అని విశ్వసించేవారు. అందుకేనేమో ఆయన సహాయం కోరి వెళ్లి, పని జరగనివాళ్లు కూడా ఆయనను ప్రేమిస్తారు.

నాకు తెలిసి ప్రసాద్ గారి మాట సాయం కోసం వెళ్లిన అనేకమందికి ప్రసాద్‌గారే తిరిగి ఫోన్ చేసి, పని అయిందీ, లేనిదీ, వచ్చిన వాళ్లు వెళ్లి ఎవరిని కలవాలి, ఎప్పుడు కలవాలి వగైరా... వివరాలు తనంత తానుగా చెప్పేవారు. చేస్తాను అని మాట ఇచ్చాక, చివరిదాకా ప్రయత్నం చేయటం ప్రసాద్ గారి తత్త్వం.

నా గత పదిహేనేళ్ల సాన్నిహిత్యంలో ఆయన ఏ వ్యక్తినీ ప్రత్యక్షంగా గానీ, పరోక్షంగా గానీ తూలనాడటం నేనెరగను. అనేక లోపాలు ఉన్న వ్యక్తిని గురించి ప్రస్తావన వచ్చిన సందర్భాల్లోనూ, తనని వ్యతిరేకించిన వాళ్లను గురించి ఎవరన్నా మాట్లాడిన సందర్భాల్లోనూ కూడా చతురోక్తులతో ఆ సంభాషణని మరోవైపు మళ్లించేవారు.

ఏదన్నా ఒక బృహత్కార్యానికి చేయూతనివ్వాలని ఏవన్నా సంస్థలు వచ్చి అడిగితే, అది చేయదగిన మంచికార్యం అని భావిస్తే, తనకి శక్తి లేకపోయినా ఏదో రకంగా పని జరిగే మార్గాన్ని ఎంచుకుని పని జరిపించేవారు.


"ఎందుకు సార్ అంత కష్టపడతారు" అని నేనెప్పుడన్నా అడిగితే, ఆయన చెప్పే మాట - "నో.. అని చెప్పడం ఎంతో సులభం విజయకుమార్. కానీ కార్యం మంచిదైతే చేయడానికి మార్గాన్నీ, శక్తినీ, యుక్తినీ ఆయనే (శ్రీనివాసుడు) కల్పిస్తాడయ్యా."

ప్రభుత్వంలో ఆయన ఉద్యోగం చేసినా అలానే చేశారు. మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డైరెక్టర్ జనరల్‌గా ఉన్నప్పుడు ఆయన తనకి తానుగా తలకెత్తుకున్న - 'ప్రభుత్వంలో అన్ని శాఖలలో అన్నిస్థాయిల ఉద్యోగాలకు మాన్యువల్స్ తయారుచేసే బృహత్కార్యం', 'సుపరిపాలన సంస్కరణలు' ఇందుకు ఉదాహరణలు.

ఇవ్వాళ విలువలు గురించి ప్రభుత్వంలో ఎక్కువగా ఎవరూ మాట్లాడరు. ఒకవేళ మాట్లాడినా అర్థం వేరేగా ఉంటుంది అని అర్థం చేసుకోవలసిన రోజులివి.

1987లో పి.వి.ఆర్.కె. ప్రసాద్ ఎక్సైజ్ కమిషనర్‌గా పనిచేస్తున్నారు. ఒకరోజు సాయంత్రం ప్రముఖ లిక్కర్ వ్యాపారి మాగుంట సుబ్బరామిరెడ్డి ప్రసాద్ గారింటికి వచ్చి, మర్యాదపూర్వకంగా మాట్లాడి, ఒక స్వీట్ ప్యాకెట్ ఇచ్చి వెళ్లిపోయారు. కొంతసేపటికి స్కూలు నుంచి వచ్చిన పిల్లలు స్వీట్స్ తిందామని ప్యాకెట్ ఓపెన్ చేస్తే, అందులో కరెన్సీ ఉంది. వెంటనే పిల్లల్ని ప్రసాద్ గారు ఆ కరెన్సీ ముట్టుకోనీకుండా ఆపేసి, అవినీతి నిరోధక శాఖకి ఫోన్ చేశారు. ఎయిర్‌పోర్టులో సుబ్బరామిరెడ్డి గారిని పోలీసులు అరెస్టు చేశారు. ఆ ప్యాకెట్‌లో ఉన్న కరెన్సీ విలువ లక్ష రూపాయలు!

నివాళి



పి.వి.ఆర్‌కె. ప్రసాద్ (1940-2017)

ప్రసాద్ గారి భౌతిక కాయానికి నమస్కారం పెట్టుకోవటానికి నేను వెళ్లినప్పుడు ప్రసాద్ గారి భార్య శ్రీమతి గోపిక గారు గద్గద స్వరంతో 'నాహంకర్తా హరిః కర్తా... ఇక లేరు' అన్నారు. నాహంకర్తా హరిః కర్తా ఆయన రాసిన పుస్తకం పేరు కాదు. ఆయన జీవితాన్ని నడిపించిన వాక్యం. అందుకే ప్రసాద్ ఒక వ్యక్తికాదు, నవతరం అధికారులందరికీ ఆదర్శప్రాయుడైన ఒక శక్తి.

1990లో... తిరుపతిలో పోర్టు ఛైర్మన్ ప్రసాద్ గారి కుమార్తె వివాహం జరిగినప్పుడు పెళ్లికి కార్లు సరఫరా చేసిన సంస్థకి 24 వేల రూపాయల బిల్లు ఒక గుర్తు తెలియని వ్యక్తి చెల్లించాడు. ఆ బిల్లు చెల్లించింది ఒక పోర్టులో ఒక కాంట్రాక్టరు అని తెలుసుకొని, ప్రసాద్ గారు ఆ కాంట్రాక్టరు 'ఎందుకు ఇలా చేశానా' అని పశ్చాత్తాపపడేలా చేసే దాకా వదలిపెట్టలేదు.

...ఇలాంటి విలువలున్న అధికారుల్ని ఇప్పుడు వెతికి వెతికి చూడాల్సి వస్తోంది. ఉన్నతమైన విలువలు, సేవాభావం, సానుకూలతా దృక్పథాలతో వ్యవహరించే గత తరం అధికారులకి ప్రతీక పి.వి.ఆర్.కె. ప్రసాద్.

ప్రసాద్ గారు భువనగిరి సబ్ కలెక్టరుగా పనిచేసింది 1960వ దశకం చివర్లో. కానీ భువనగిరి ప్రాంతం నుంచి లేదా ఆయన కలెక్టరుగా పనిచేసిన ఖమ్మం జిల్లా నుంచి... అవేకాదు, ఆయన గతంలో పనిచేసిన తిరుమల తిరుపతి దేవస్థానం, పంచాయతీ రాజ్, ఎక్సైజ్, వైజాగ్ పోర్టు వంటి సంస్థలు లేదా ప్రభుత్వశాఖల నుంచి ఎవరెవరో సిబ్బంది ఇప్పటికీ వస్తూనే ఉన్నారు, ఆయన్ని కలుస్తూనే ఉన్నారు.

నాకు ఆశ్చర్యం వేసేది. పదేళ్ల పక్కింట్లో ఉన్నవాళ్లే బయటికెళ్తే మనల్ని పలకరించరే! ఈయనకేమిటి ఇంత అభిమాన సందోహం!!

ఆ వచ్చినవాళ్లు ఆ మాటా ఈ మాటా మాట్లాడుతూ, "మీరున్నప్పుడు ఎంత బావుండేదండీ! ఇప్పుడు అలా లేదండీ" అని అర్థం వచ్చేలాగా ఏవో కొన్ని ప్రశంసావాక్యాలు వేస్తుంటారు. వెంటనే ప్రసాద్ గారు మాట మార్చేసి, "మీ పిల్లలెలా ఉన్నారు? ఏం చేస్తున్నారు? నీ వ్యాపారం/ఉద్యోగం ఎలా ఉంది?" అంటూ ఆ కుటుంబం పట్ల తన కుతూహలాన్ని చూపించేవారు.

మానవ సంబంధాల నిర్వహణలో ప్రసాద్ గారిది అందెవేసిన చేయి. పనిచేసిన ప్రతిచోటా తనదంటూ ఒక ముద్రవేయటం, ప్రత్యక్షంగా కానీ పరోక్షంగాకానీ తనతో సంబంధం ఉన్న ప్రతిఒక్కరినీ తన సానుకూలతా దృక్పథంతో ప్రభావితం చేయటం, ఎన్ని సంవత్సరాల తరువాతయినా ఆ ప్రతి ఒక్కరినీ గుర్తుంచుకొని పేరుతో సంబోధించడం, వాళ్లు బావుండాలన్న తన తపన వ్యక్తం చేయటం... ఇలాంటి అసాధారణమైన మానవతా విలువలు ప్రసాద్ గారి ప్రతి అడుగులోనూ కనిపిస్తాయి.

ఆయనతో కలసి పనిచేసిన ఏ స్థాయి ఉద్యోగిని ఇవాళ కదిలించినా, "ప్రసాద్ గారితో పనిచేశాక వేరే వాళ్లతో పనిచేయటం కష్టమండి" అంటారు.

మానవసంబంధాల నిర్వహణకి ఆయన ఒక నిలువెత్తు దర్పణం అని చెప్పడానికి ఇంతకన్నా పెద్ద దృష్టాంతాలున్నాయి. ఆయన 1978-82 లో టీటీడీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్‌గా పనిచేశారు. అప్పుడు దేశంలో కొంతమంది పీఠాధిపతులతో పరిచయాలేర్పడ్డాయి. 1993-94లో ప్రధానమంత్రి కార్యాలయంలో పనిచేస్తున్నప్పుడు, అయోధ్య రామాలయాన్ని రాజకీయాలకు అతీతంగా నిర్మించాలని పి.వి.నరసింహారావు గారు కోరుకుని ఆ బాధ్యతను తన మీడియా సలహాదారు ప్రసాద్‌కి అప్పగించారు. ఆయన దేశంలోని అన్ని పీఠాలు, మఠాలు, అఖాడాలు, గడీలు తదితర ఆధ్యాత్మిక కేంద్రాలన్నీ తిరిగి కీలకమైన హిందూ ధర్మాచార్యులందరితో అయోధ్య రామమందిర నిర్మాణానికి ఒక ట్రస్టును రిజిస్టరు చేయించారు. (ఈ విషయం ప్రసాద్ గారు 2012లో తన 'అసలేం జరిగిందంటే..' వ్యాసాల్లో రాసేదాకా ఎవరికీ తెలియదు).

2006-17 మధ్య కాలంలో హిందూధర్మ పరిరక్షణ ఉద్యమం కోసం సుమారు 60 మంది పీఠాధిపతులు, మఠాధిపతులతో తిరుమలలో నాలుగుసార్లు ధార్మిక సదస్సులను విజయవంతంగా నిర్వహించగలిగిన ఏకైకవ్యక్తి పి.వి.ఆర్.కె. ప్రసాద్. ఆయన ద్వైత శాఖకు చెందిన వ్యక్తి అయినా అన్ని శాఖల ధర్మాచార్యులు ఆయనని ప్రేమిస్తారు, గౌరవిస్తారు, అనుసరిస్తారు.

"ఎలా సాధ్యం?" అని అడిగితే, "ఆ మధ్య (1978-82) టీటీడీ ఈవోగా చేశాను కదా. అప్పటి పరిచయాలే!" అని చులాగ్గా అనేస్తారు. ఎంత దుస్సాధ్యం - ఇంతలా మానవ సంబంధాల్ని నిర్వహించడం!

ముఖ్యమంత్రులుగా పనిచేసిన పి.వి. నరసింహారావు, జలగం వెంగళరావు, టి. అంజయ్య, కోట్ల విజయభాస్కరరెడ్డి, ఎన్టీ రామారావు, ఎన్. జనార్దన రెడ్డి, చంద్రబాబు నాయుడు, మర్రి చెన్నారెడ్డి, వైఎస్ రాజశేఖర్ రెడ్డి, కె. రోశయ్యలతో సహా తనకు సంబంధించిన ప్రతి మంత్రితో కూడా సత్సంబంధాలు నెరపుతూనే, తన విశ్వాసం, విలువల విషయంలో రాజీ పడకుండా "అత్యంత సమర్థుడైన అధికారిగా పనిచేశాడు' ' అనిపించుకున్న ఏకైకవ్యక్తి కూడా పి.వి.ఆర్.కె. ప్రసాద్ గారే.

సోమవారం ఉదయం ప్రసాద్ గారి భౌతిక కాయానికి నమస్కారం పెట్టుకోవటానికి నేను వెళ్లినప్పుడు ప్రసాద్ గారి భార్య శ్రీమతి గోపిక గారు గద్గద స్వరంతో 'నాహంకర్తా హరిః కర్తా... ఇక లేరు' అన్నారు. నాహంకర్తా హరిః కర్తా ఆయన రాసిన పుస్తకం పేరు కాదు. ఆయన జీవితాన్ని నడిపించిన వాక్యం.

అందుకే ప్రసాద్ ఒక వ్యక్తి కాదు, నవతరం అధికారులందరికీ ఆదర్శప్రాయుడైన ఒక శక్తి.

■ ఎమెస్కో విజయకుమార్



వైభవంగా రామలింగేశుడి జాతర

బషీరాబాద్: అశేష జనవాహిని మధ్య రామలింగేశ్వరుడి జాతర కన్నుల పండువగా జరిగింది. భక్తుల జయ జయ ధ్వానాల మధ్యన వికారాబాద్ జిల్లా బషీరాబాద్ మండలం నీళ్ల పల్లి ఏకాంబర రామలింగేశ్వరస్వామి ప్రత్యేక పూజలందుకు న్నారు. శ్రావణమాసం చివరి సోమవారం, అమావాస్య ప్రత్యే కంగా కలిసి రావడంతో స్థానికులతో పాటు కర్ణాటకకు చెందిన భక్తులు వేలాదిగా ఉత్సవాలకు తరలివచ్చారు. ఆలయం చుట్టూ ఉన్న ప్రాంగణం, కొండగుట్ట చుట్టూ కనుమాపు మేర ఎక్కడచూసినా భక్తులు బారులుతీరి కనిపించారు. దేవాలయం లోని శివలింగాన్ని దర్శించుకోవడంతోపాటు పక్కన కోనేరులో ఏకాంబర రామలింగేశ్వరుడి పరమభక్తుడు యాకూబ్‌సాబ్ సమాధి(దర్గా)ని దర్శించుకున్నారు. గర్భగుడిలోని శివలింగాన్ని దర్శించుకునేందుకు గంటలతరబడి సమయం పట్టింది.

వేములవాడలో భక్తుల రద్దీ

ముగిసిన శ్రావణమాసం పూజలు



వేములవాడ, ఆగస్టు 21: శ్రావణ మాసం చివరి సోమవారం సందర్భంగా రాజన్న సిరిసిల్ల జిల్లాలోని వేములవాడ శ్రీరాజరాజేశ్వర క్షేత్రం భక్తులతో కిక్కిరిసి పోయింది. సోమవారం పోలాల అమా వాస్య కలిసి రావడంతో వివిధ ప్రాంతాల నుంచి పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. కోడెమొ క్కులు చెల్లించుకుని ప్రత్యేక పూజలలో పాల్గొన్నారు. స్వామివారికి ఉదయం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సాయంత్రం మహాలింగార్చన నిర్వహిం చారు. పరివార దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. రాజన్న క్షేత్రంలో శ్రావణ మాసం ప్రత్యేక పూజలు ముగిశాయి.

భయం పోయింది..
బాగా చదువుకుంటాం

- రామన్నపేట పాఠశాల విద్యార్థులు
- "ఆంధ్రజ్యోతి"కి కృతజ్ఞతలు: తల్లిదండ్రులు

మహబూబాబాద్ ఎడ్యుకేషన్: అన్ని వసతులతో కూడిన నూతన భవనంలోకి మార్చడంతో ఆరు బయటకు వెళ్లాల్సిన్నపుడు ఇక భయపడాల్సిన పనిలేకుండా పోయిందని రామన్నపేట పాఠశాల విద్యార్థులు పేర్కొంటున్నారు. మహబూబా బాద్ శివారులో ఉన్న రామన్నపేటలోని పాఠశాల విద్యార్థుల కష్టాలపై "భయం భయంగా ఆరుబయటకు" అనే శీర్షికన శనివారం "ఆంధ్రజ్యోతి" మెయిన్ ఎడిషన్‌లో వచ్చిన ఫొటో కథనానికి కలెక్టర్ స్పందించి శాశ్వత భవన నిర్మాణానికి రూ.9లక్షలు కేటాయించాలని మునిసిపల్ కమిషనర్ భాస్కర్‌రావును ఆదేశించారు. స్థానిక



పాఠశాల నూతన భవనంలో ప్రార్థన చేస్తున్న విద్యార్థులు

ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ రామన్నపేట పాఠశాల స్థితిగతులను పరిశీలించి రూ.5లక్షలు మంజూరు చేశారు. సోమవారం ఎంఈవో వివేకానంద, వార్డు కౌన్సిలర్ యాళ్ల పుష్పలతలు కొబ్బరికాయలు కొట్టి అన్ని వసతులు కల్గిన భవనంలోకి పాఠశాలను మార్చారు. ఈసందర్భంగా ఆంధ్రజ్యోతికి విద్యార్థులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలిపారు. ఇక తమ భయం పోయిందని చెప్పారు. బాగా చదువుకుంటామని చెప్పారు.

ఎంఆర్ వ్యాక్సిన్ వికటించి బాలుడికి అస్వస్థత

మానకొండూర్, ఆగస్టు 21 : ఎంఆర్ వ్యాక్సిన్ వికటించి కరీంనగర్ జిల్లా మానకొండూర్‌లోని వేద ఉన్నత పాఠశాలలో పొరగంటి రుషేశ్వర్ అనే పదో తరగతి విద్యార్థి సోమవారం అస్వస్థతకు గురయ్యాడు. సమాచారం అందుకున్న డాక్టర్ నిషాత్, సీహెచ్‌వో సయ్యద్ అఫ్జల్, సిబ్బంది బాలుడికి వైద్య పరీక్షలు నిర్వహించారు. కొద్ది సేపటికే బాలుడు కోలుకోవడంతో అంతా ఊపిరి పీల్చుకున్నారు.

కేసీఆర్ నుంచి తెలంగాణను కాపాడుదాం

- నీళ్లు, నిర్వాసితులకు న్యాయం కోసం ఉద్యమం
- డ్రైనేజీలు శుభ్రం చేసిన ఎమ్మెల్యే చిన్నారెడ్డి
- మంత్రి జూపల్లి కృష్ణారావు వేస్ట్: వంశీచంద్‌రెడ్డి



మురుగు కాల్వను శుభ్రం చేస్తున్న చిన్నారెడ్డి



వనపర్తిటౌన్/హైదరాబాద్: ముఖ్యమంత్రి కేసీఆర్ కబంధ హస్తాల నుంచి తెలంగాణను కాపాడటం కోసం మరో ఉద్యమం చేద్దామని, నీళ్లు, నిర్వాసితుల కోసం న్యాయ పోరాటం చేద్దామని వనపర్తి ఎమ్మెల్యే జిల్లెల చిన్నారెడ్డి పిలుపునిచ్చారు. వనపర్తిలో సోమవారం ఏర్పాటు చేసిన ప్రజా సంఘాలు, ప్రతిపక్షాల రౌండ్ టేబుల్ సమావేశంలో ఆయన మాట్లాడారు. కోటి ఎకరాలకు సాగు నీరందిస్తానని చెప్పిన కేసీఆర్ పాలమూరు ప్రాజెక్టులకు నిధులు మంజూరు చేయకుండా, ఉత్తర తెలంగాణ ప్రాజెక్టులకు కేటాయిస్తూ తేడా చూపిస్తున్నారని మండిపడ్డారు. తెలంగాణ ప్రభుత్వంపై ప్రజల్లో రోజురోజుకు వ్యతిరేకత పెరుగుతోంద న్నారు. తెలంగాణ ఏర్పడిన వెంటనే పాల మూరు ప్రాజెక్టుకు వెయ్యి కోట్లు కేటాయించి ఉంటే పూర్తిస్థాయి సాగు నీరందేదన్నారు. ఇది ప్రజాస్వామ్య ప్రభుత్వం కాదని, హిట్లర్ ప్రభుత్వమని విమర్శించారు. శ్రీశైలం ప్రాజెక్టు కింద ఇళ్లు భూములు కోల్పోయిన నిర్వాసితులకు 35 సంవత్సరాలు గడిచినా ఉద్యోగాలు ఇవ్వకుండా దగాచేస్తున్నారని ఆరోపించారు. వనపర్తి ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో పరిశుభ్రత కరువైంది. బస్టాండ్ ముందున్న కాలువ దుర్వాసన వెదజల్లుతోంది. దీంతో ఎమ్మెల్యే చిన్నారెడ్డి స్వయంగా రంగంలోకి దిగారు. మురుగుకాలువను శుభ్రం చేసి నిరసన తెలిపారు. బస్టాండ్ ఎదుట, ప్రజావ్యాఖ్యాల ముందున్న రహదారులపైనున్న గుంతలను గ్రానైట్ డస్టు వేసి పూడ్చి వేశారు. 'మంత్రి జూపల్లి కృష్ణారావు వేస్ట్. ఆయన మంత్రి పదవికి పనికిరాడు' అని కల్వకుర్తి కాంగ్రెస్ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి విమర్శించారు. అసెంబ్లీలోని మీడియాహాల్‌లో సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టు అవినీతిపై బహిరంగ చర్చకు రావాలని సవాల్ విసిరితే మంత్రి తోక ముడిచారని ఎద్దేవా చేశారు. కల్వకుర్తి ప్రాజెక్టు ఆయకట్టు పెంచామని చెప్పడం దారుణమని, వాస్తవానికి 62 వేల ఎకరాల ఆయకట్టును 37 వేలకు తగ్గించారని ఆరోపించారు.జీవోలో మార్పులు చేసి రేయిలేదని ఆర్డర్లు ఆడుతున్న జూపల్లి మంత్రిగా ఉండడం జిల్లా దురదృష్టమని అభివర్ణించారు. కల్వకుర్తి ప్రాజెక్టులో కాల్వలు, టన్నెల్ పైపుల కుంభకోణంలో జూపల్లి పాత్ర ఉందని పేర్కొన్నారు. ఈ ఆరోపణలపై జూపల్లి సమాధానం చెప్పాలని లేకుంటే పాలమూరు ప్రజలకు క్షమాపణ చెప్పిరాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.

కన్నుల పండువగా కాడెడ్ల పండగ



లింగాపూర్‌లో బసవన్నలను ప్రదర్శనగా తీసుకువస్తున్న రైతులు

ఆసిఫాబాద్/ఆదిలాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): భూమిపుత్రుల సంస్కృతి సంప్రదాయాలు ప్రతిబింబించే ఎడ్ల పొలాల అమావాస్య పర్వదినాన్ని సోమవారం కుమరం భీం జిల్లాలో ఘనంగా నిర్వహించారు. ఏడాదంతా కష్టపడి తమ సాగుకు సహకరించిన పశువులకు భక్తి శ్రద్ధలతో రుచికరమైన పిండివంటలు చేసి తినిపించారు. ఉదయం నుంచి బసవన్నలను శుభ్రంగా కడిగి కొమ్ములను రంగులతో అలంకరించారు. గ్రామస్థులంతా బసవన్నలతో ఒకే దగ్గరకు చేరి ఉత్సవాలు నిర్వహించారు. ఆదిలాబాద్ జిల్లాలోనూ రైతులు భక్తి శ్రద్ధలతో బసవన్నల పండుగను జరుపుకొన్నారు.

సాగర్ రైతుల ఆందోళన

- జాలకంటి రంగారెడ్డి

హైదరాబాద్: మహారాష్ట్ర, కర్ణాటక ప్రాజెక్టుల నుంచి కృష్ణా నదీ జలాలు రాక నాగార్జున సాగర్ ప్రాజెక్టు అడుగంటి పోతుండడంతో రైతుల్లో ఆందోళన నెలకొందని సీపీఎం మాజీ ఎమ్మెల్యే జూలకంటి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం, కృష్ణా బోర్డుపై ఒత్తిడి తెచ్చి దామాషా పద్ధతిలో నీటిని విడుదల చేయించాలని కోరారు.

<table>
<tr><td>

ఫారం - 6

(చట్టం-30/2013 లోని సెక్షన్ 11(1) లోని సబ్ రూల్-1 రూల్ 19 ప్రకారం)

తెలంగాణ ప్రభుత్వం

రెవిన్యూ (భూసేకరణ) శాఖ

కలెక్టర్ / సంయుక్త కలెక్టర్, / స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ (భూసేకరణ)

ప్రాథమిక నోటిఫికేషన్

జిల్లా కలెక్టర్ ఫైల్ నెం. బి1/1798/2017 తేది : 28.06.2017

ఫైల్ నెం.బి/337/2016 తేది : 24.06.2017

గెజిట్ నెం. 54/2017 తేది : 28.06.2017

తెలంగాణ ప్రభుత్వం / జిల్లా కలెక్టర్, యాదాద్రి-భువనగిరి జిల్లా గారి ఆదేశానుసారం యాదాద్రి-భువనగిరి జిల్లా, చౌటుప్పల్ మండలం, జైకేసారం గ్రామములో భూమి విస్తీర్ణం ఎ.7.21 1/2 గుంటల భూమి ప్రజా ప్రయోజనార్థం ... కొరకు అవసరమైనది. ...

జిల్లా : యాదాద్రి-భువనగిరి మండలం: చౌటుప్పల మండలం గ్రామం:జైకేసారం

సర్వే నెం. / భూమి, స్వభావము సర్వే స్వభావము విస్తీర్ణం (ఎ.గుం.)	భూసేకరణ విస్తీర్ణం (ఎ.గుం.)	పట్టాదారు (ప) / అనుభవదారు (అ) పేరు మరియు తండ్రి / భర్త పేరు	చెట్లు / కట్టడములు
1	2	3	4
143 ఖుష్కీస్థల 1.22 1/2	0.16 1/2	...	---
	0.16	...	---
	0.15	...	---
	0.15	...	---
144 ఖుష్కీస్థల 0.38	0.06	...	---
	0.04 1/2	...	---
	0.04 1/2	...	---
	0.23	...	---
145 ఖుష్కీస్థల 1.31	0.37	...	---
	0.09 1/2	...	---
	0.09 1/2	...	---
	0.05	...	---
	0.05	...	---
	0.05	...	---
146 ఖుష్కీస్థల 1.11	0.17	...	---
	0.17	...	---
	0.17	...	---
147 ఖుష్కీస్థల 1.35 1/2	0.25	...	---
	0.25	...	---
	0.25 1/2	...	---
నక్ష ప్రభుత్వ భూమి	0.03 1/2	బాట	
మొత్తం	7.21 1/2		

[illegible]

సం/- ప్రత్యేక ఉప కలెక్టర్ (భూ.సే.), యాదాద్రి-భువనగిరి జిల్లా — సం/- సంయుక్త కలెక్టర్, యాదాద్రి-భువనగిరి జిల్లా — సం/- జిల్లాకలెక్టర్, యాదాద్రి-భువనగిరి జిల్లా

</td></tr>
</table>

మాజీ మంత్రి
సమ్మయ్య కన్నుమూత

- నేడు అధికార లాంఛనాలతో అంత్యక్రియలు
- సీఎం కేసీఆర్, కాంగ్రెస్ నేతల సంతాపం



పరకాల (వరంగల్ రూరల్)/హైదరాబాద్: మాజీమంత్రి సీనియర్ కాంగ్రెస్ నాయకుడు బొచ్చు సమ్మయ్య (78) అనారోగ్యంతో చికిత్స పొందుతూ సోమవారం హైదరాబాద్‌లో మరణించారు. వరంగల్ రూరల్ జిల్లా పరకాల దళితవాడకు చెందిన ఆయన 1948లో పరకాలలో జన్మించారు. ప్రభుత్వ ఉద్యోగానికి రాజీనామా చేసి 1977లో కాంగ్రెస్‌లో చేరారు. 1978లో పరకాల నుంచి పోటీచేసి ఎమ్మెల్యేగా గెలుపొందారు. ముఖ్యమంత్రులు మర్రి చెన్నారెడ్డి, కోట్ల విజయభాస్కర్‌రెడ్డి, భవనం వెంకట్రామ్ క్యాబినెట్‌లో రెండుసార్లు మంత్రిగా పని చేశారు. తదనంతరం సమ్మయ్య టీఆర్ఎస్‌లో చేరారు. ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతున్నారు. కాగా, హన్మకొండలో 15 రోజుల క్రితం ఇంటిలో జారిపడ్డ సమ్మయ్య తలకు బలమైన గాయాలయ్యాయి. కోమాలోకి వెళ్లిన ఆయన నిమ్స్‌లో చికిత్స పొందుతూ కన్నుమూశారు. మంగళవారం ఉదయం పరకాలలో అంత్యక్రియలు జరుగనున్నాయి. కాగా, సమ్మయ్య మృతి పట్ల సీఎం కేసీఆర్ తీవ్ర విచారం వ్యక్తం చేశారు. ఆయన కుటుంబసభ్యులకు సానుభూతి తెలిపారు. అధికార లాంఛనాలతో అంత్యక్రియలు నిర్వహించాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఎస్పీ సింగ్‌ను ఆదేశించారు. టీపీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కార్యనిర్వాహక అధ్యక్షుడు భట్టి విక్రమార్క, పొన్నాల లక్ష్మయ్య, మాజీ డీసీసీ గండ్ర వెంకటరమణారెడ్డి తదితర నేతలు సమ్మయ్య మృతి పట్ల సంతాపం ప్రకటించారు.

ఓపెన్ స్కూల్ పరీక్షల ఫీజు చెల్లింపు గడువు పొడిగింపు

హైదరాబాద్: రాష్ట్ర ఓపెన్ స్కూల్ సొసైటీ పరిధిలో నిర్వహించనున్న టెన్త్, ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షల ఫీజు చెల్లింపు గడువు మరో 5 రోజులు పొడిగించారు. గతంలో ప్రకటించిన మేరకు రూ.1000 అపరాధ రుసుముతో పరీక్ష ఫీజు చెల్లింపు గడువు సోమవారంతో ముగిసింది. కాగా, వచ్చే అక్టోబరు 5 నుంచి వార్షిక పరీక్షలు నిర్వహించనున్నారు.

విద్యార్థులు గర్జిస్తే సర్కార్ పతనమే: చెరుకు

ఆమనగల్లు : విద్యార్థి లోకం గర్జిస్తే కేసీఆర్ సర్కార్ పతనం తప్పదని తెలంగాణ ఇంటి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు చెరుకు సుధాకర్ హెచ్చరించారు. వందలాది మంది విద్యార్థుల ఆత్మ బలిదానాలు, సకల జనుల ఉద్యమపోరాట ఫలితంగా సిద్ధించిన స్వరాష్ట్ర ఫలాలను కేవలం కేసీఆర్ కుటుంబం మాత్రమే అనుభవిస్తుందని ఆయన ధ్వజమెత్తారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లులో సోమవారం తెలంగాణ విద్యార్థి యూనియన్(టీవీఎస్‌యు) ఆధ్వర్యంలో విద్యార్థి పోరు గర్జన సభ నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన చెరుకు సుధాకర్ మాట్లాడుతూ స్వరాష్ట్రం వస్తే తమ కష్టాలు తొలగుతాయని భావించిన ప్రజలకు కేసీఆర్ నియంత పోకడలతో కష్టాలు తీవ్ర మయ్యాయని ఆయన విచారం వ్యక్తం చేశారు.

భూపాలపల్లి డీఈవోగా డి.వాసంతి

హైదరాబాద్: జయశంకర్ భూపాలపల్లి జిల్లా విద్యాధికారిగా డి.వాసంతిని నియమిస్తూ విద్యాశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి రంజీవ్ ఆర్.ఆచార్య సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. మహబూబాబాద్ డిప్యూటీ ఈవోగా పని చేసిన ఆమె గత ఏడాది నుంచి సెలవులో ఉన్నారు. సెలవు అనంతరం విధుల్లో చేరగానే భూపాలపల్లి డీఈవో స్థానం ఖాళీగా ఉండటంతో ఆర్టర్ టు సర్వ్ కింద పోస్టింగ్ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

మైనారిటీ విద్యా పర్యవేక్షక కమిటీలో తెలంగాణ వాసి

జాతీయ మైనారిటీ వర్గాల విద్యా పర్యవేక్షక కమిటీ సభ్యుడిగా జయశంకర్-భూపాలపల్లి జిల్లాకు చెందిన రాంనేని శ్రీకాంత్ నియమితులయ్యారు. కేంద్ర మానవ వనరుల అభివృద్ధి శాఖ మంత్రి ప్రకాశ్ జావడేకర్ చైర్మన్‌గా వ్యవహరించే ఈ కమిటీలో నాలుగు రాష్ట్రాల విద్యామంత్రులు, ఆ శాఖ కార్యదర్శులు, లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలు సభ్యులుగా ఉంటారు. మైనారిటీల విద్య కోసం కేంద్రం అమలు చేస్తున్న పథకాలను కమిటీ పర్యవేక్షిస్తుంది.

ఎస్సారెస్పీలోకి కొత్త నీరు.. 2 రోజుల్లో 10 టీఎంసీలు

శ్రీరాంసాగర్ ప్రాజెక్టు (ఎస్సారెస్పీ)లోకి రెండు రోజుల్లో 10 టీఎంసీల నీరు చేరింది. ఎగువన భారీ వర్షాలు కురవడంతో ప్రాజెక్టులోకి వరదనీరు వస్తోంది. 90 టీఎంసీల సామర్థ్యం ఉన్న ఎస్సారెస్పీలో రెండు రోజుల క్రితం దాదాపు 9 టీఎంసీల నీరు మాత్రమే ఉంది. కాగా, ఈ ఏడాది తొలిసారిగా ప్రాజెక్టులోకి నీరు వస్తోంది. రోజుకు దాదాపు లక్ష క్యూసెక్కుల నీరు ఎస్సారెస్పీలోకి చేరుతోంది. దీంతో సోమవారం సాయంత్రానికి ప్రాజెక్టులో నీరు 19 టీఎంసీలకు చేరింది.

'మత్స్య సహకార' ఎన్నికల్లో టీడీపీ జయభేరి

భూపాలపల్లి: జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని గణపురం మత్స్య సహకార ఎన్నికల్లో టీడీపీ జయభేరి మోగించింది. మొత్తం 9 డైరెక్టర్ స్థానాలకు గాను ఐదు స్థానాల్లో విజయం సాధించి టీఆర్ఎస్‌కు షాకిచ్చింది. సోమవారం సహకార సంఘానికి జరిగిన ఎన్నికల్లో మొత్తం 770 ఓట్లకు గాను 700 ఓట్లు పోలయ్యాయి. టీఆర్ఎస్‌తో పాటు టీడీపీ, బీజేపీ తమ అభ్యర్థులను ప్యానల్‌గా బరిలోకి దింపారు. ప్రధాన పార్టీలు ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవడంతో సహకార ఎన్నికలకు రాజకీయ రంగు పులుముకుంది. 9 డైరెక్టర్ స్థానాలకు గాను టీడీపీ ఐదు స్థానాల్లో విజయం సాధించి చైర్మన్ స్థానాన్ని చేజిక్కించుకుంది. ఇక స్పీకర్ ప్రాతినిధ్యం వహిస్తున్న భూపాలపల్లి నియోజకవర్గంలోని గణపసముద్రం మత్స్యసహకార ఎన్నికల్లో నాలుగు స్థానాలతో టీఆర్ఎస్ రెండో స్థానానికి పరిమితమైంది. బీజేపీ ఒక్క స్థానం కూడా దక్కలేదు. ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పాల్గొనకపోవడం గమనార్హం.

పాత పెన్షన్ విధానం సాధించి తీరుదాం

- సామూహిక సెలవులో ప్రతీ ఒక్కరు పాల్గొనాలి
- సీపీఎస్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ



సామూహిక సెలవు పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న దృశ్యం

కలెక్టరేట్(వరంగల్ అర్బన్): ప్రభుత్వ ఉద్యోగులను పెనుభూతమై భయపెడుతున్న కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్)ను తరిమికొట్టడానికి ప్రతీ ఒక్కరు కలిసి రావాలని తెలంగాణ స్టేట్ కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు స్థితప్రజ్ఞ పిలుపునిచ్చారు. సెప్టెంబర్ 1న సామూహిక సెలవులో ప్రతీ ఒక్కరు భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. సోమవారం హన్మకొండ జడ్పీ సమావేశ మందిరంలో సెప్టెంబర్ 1న సామూహిక సెలవు కార్యక్రమం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన స్థితప్రజ్ఞ మాట్లాడుతూ సీపీఎస్ నుంచి తప్పుకుంటామని రాష్ట్ర ప్రభుత్వం ఒక్క లేఖ కేంద్రానికి రాస్తే సరిపోతుందని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కేంద్రానికి రాసే ఒక్క లేఖ సీపీఎస్ ఉద్యోగుల బతుకుల్లో వెలుగు నింపుతుందన్నారు. తాము ప్రభుత్వానికి వ్యతిరేకం కాదని, ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకమని తేల్చి చెప్పారు.

ఆర్‌ఎస్‌ఎస్ నేత త్రివిక్రమరావు అస్తమయం


ఆర్‌ఎస్‌ఎస్ నేత త్రివిక్రమరావుకు నివాళులర్పిస్తున్న మోహన్ భగవత్

బర్కత్‌పుర/హైదరాబాద్: రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్‌ఎస్‌ఎస్) కార్యవర్గ సభ్యుడు అంగర త్రివిక్రమరావు (76) కన్నుమూశారు. కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఓ ఆస్పత్రిలో ఐదు రోజులుగా చికిత్స పొందుతూ ఆదివారం రాత్రి తుది శ్వాస విడిచారు. గుంటూరు జిల్లా నర్సరావుపేటకు చెందిన త్రివిక్రమరావు 1964లో ఆర్‌ఎస్‌ఎస్ ప్రచారక్‌గా జీవితాన్ని ప్రారంభించారు. చివరి వరకు ఆ బాధ్యతలు నిర్వర్తించారు. అంబర్‌పేట హిందూ స్మశానవాటికలో అంత్యక్రియలకు ముందు త్రివిక్రమరావు భౌతికకాయాన్ని అంతిమ దర్శనం కోసం బర్కత్‌పురలోని కేశవ నిలయానికి తీసుకువచ్చారు. ఆర్‌ఎస్‌ఎస్ కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో కేశవ నిలయానికి తరలివచ్చి ఆయనకు కడసారి వీడ్కోలు పలికారు. కేంద్ర మంత్రి దత్తాత్రేయ, ఆర్‌ఎస్‌ఎస్ చీఫ్ మోహన్‌భగవత్, కిషన్‌రెడ్డి, బాల్‌రెడ్డి తదితరులు నివాళులర్పించారు. ఈ సందర్భంగా మోహన్ భగవత్ మాట్లాడుతూ ఆర్‌ఎస్‌ఎస్ అభివృద్ధి కోసం జీవితాన్ని అంకితం చేసిన వ్యక్తి త్రివిక్రమరావు అని, కార్యకర్తలు ఆయన ఆశయాలు ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

నేడు రెడ్డి హాస్టల్‌కు సీఎం శంకుస్థాపన

- 10 ఎకరాల స్థలం, రూ.10 కోట్ల నిధులు
- 1917లో హైదరాబాద్‌లో రెడ్డి హాస్టల్ ఏర్పాటు
- నాడు కొత్వాల్ వెంకట్రామి రెడ్డి ఔదార్యం
- శతాబ్ది వేళ రెడ్డి విద్యార్థులకు ప్రభుత్వ వరం



హైదరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): సంక్షేమ యజ్ఞంలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం మరో భారీ కార్యక్రమానికి శ్రీకారం చుడుతోంది. శతాబ్ద కాలంగా రెడ్డి విద్యార్థుల విద్యాభివృద్ధికి పాటుపడుతున్న రెడ్డి హాస్టల్‌కు రాష్ట్ర ప్రభుత్వం వెన్నుదన్నుగా నిలిచింది. రంగారెడ్డి జిల్లా రాజేంద్రనగర్ మండలం బుద్వేల్‌లో 10 ఎకరాల స్థలంలో రెడ్డి హాస్టల్ (ఆర్‌బీవీఆర్‌ఆర్ ఎడ్యుకేషన్ సొసైటీ క్యాంపస్) భవన నిర్మాణానికి సీఎం కేసీఆర్ మంగళవారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ స్థలంతో పాటు రాష్ట్ర ప్రభుత్వం రూ.10 కోట్లు కేటాయించింది. రాజా బహదూర్ వెంకట్రామిరెడ్డి 1917లో రెడ్డి హాస్టల్‌ను స్థాపించారు. బాలుర, బాలికల హాస్టళ్లు, రెడ్డి కళాశాల ఎందరో విద్యార్థుల జీవితాల్లో వెలుగు నింపాయి. నిజాం హయాంలో 17 ఏళ్ల వయసులో అమీన్ (పోలీసు ఎస్సై) ఉద్యోగంలో చేరిన వెంకట్రామిరెడ్డి అంచెలంచెలుగా ఎదిగారు. 1920లో హైదరాబాద్ కొత్వాల్ (కమిషనర్)గా బాధ్యతలు చేపట్టారు. 1934లో పదవీ విరమణ చేశారు. అబిడ్స్‌లో బాలుర రెడ్డి హాస్టల్, నారాయణగూడలో బాలికల కళాశాలను, 1939లో బాలికల హాస్టల్ నెలకొల్పారు. 1953లో ఆయన కన్నుమూశారు. మంగళవారం ఆయన 148వ జయంతి. ఇదే రోజు రెడ్డి హాస్టల్ భవన నిర్మాణానికి సీఎం కేసీఆర్ శంకుస్థాపన చేయనున్నారు. హైదరాబాద్‌లో రెడ్డి సంక్షేమ భవన్ ఉన్నా అది సరిపోకపోవడంతో ఈ భవన నిర్మాణాన్ని ప్రభుత్వం చేపడుతోంది. రెడ్డి హాస్టల్ శతాబ్ది ఉత్సవాలను కూడా ప్రభుతం ఘనంగా నిర్వహించనుంది. రాష్ట ప్రభుత్వ్వం ఇప్పటికే పలు కులాల సంక్షేమానికి అనేక రకాలుగా ప్రోత్సాహం అందించింది. బ్రాహ్మణుల సంక్షేమానికి రూ.100 కోట్లు కేటాయించింది. యాదవులకు గొర్రెలు, మత్స్యకారులకు చేపల పంపిణీ చేపట్టింది.

బీసీలకూ నిధులు, స్థలాలు: కృష్ణయ్య

రాంనగర్/హైదరాబాద్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): రెడ్డి హాస్టల్‌కు ఇచ్చిన మాదిరిగానే 112 బీసీ కులాలకు కూడా నిధులు, స్థలం కేటాయించాలని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు కృష్ణయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. హైదరాబాద్‌లో సోమవారం జరిగిన బీసీ సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ మేరకు సీఎం కేసీఆర్‌కు ఒక లేఖ రాసినట్లు తెలిపారు. కాగా, బీసీ భవన్ నిర్మించాలని బీసీ సంక్షేమసంఘం నేత శ్రీనివాస్‌గౌడ్ నేతృత్వంలోని ప్రతినిధులు మంత్రి ఈటలకు వినతి పత్రం సమర్పించారు.

అక్టోబర్ 5న పోలింగ్

(మొదటిపేజీ తరువాయి)

అధికారి, డిప్యూటీ చీఫ్ లేబర్ కమిషనర్(సెంట్రల్) శ్యాంసుందర్ షెడ్యూల్‌ను ప్రకటించారు. ఈఎన్నికల్లో పోటీకి 17 కార్మిక సంఘాలు అర్హత పొందాయి. అయితే, కోడ్ ఆఫ్ డిసిప్లేన్‌ను మార్చనందున, డిపెండెంట్ ఎంప్లాయ్‌మెంట్‌ను అమలు చేయనందున ఎన్నికల సమావేశాన్ని బహిష్కరించామని సీఐటీయూ డిప్యూటీ ప్రధానకార్యదర్శి నాగరాజు గోపాల్ తెలిపారు. అయితే ఎన్నికల్లో మాత్రం పోటీ చేస్తామన్నారు. సింగరేణిలో యూనియన్ గుర్తింపు ఎన్నికలు జరగడం ఇది ఆరోసారి. ప్రస్తుత గుర్తింపు సంఘం పదవీకాలం ఏడాది క్రితమే పూర్తయింది.

సింగరేణి ఎన్నికల షెడ్యూల్

యూనియన్లకు ఓటర్ల లిస్టు అందజేత	ఆగస్టు 30
ఓటర్ల లిస్టుపై యూనియన్ల అభ్యంతరాలు	సెప్టెంబరు 6
అభ్యంతరాలపై రిటర్నింగ్ అధికారి నిర్ణయం	సెప్టెంబరు 9
ఓటర్ల లిస్టు తుది జాబితా	సెప్టెంబరు 13
నామినేషన్ల ప్రారంభ తేదీ	సెప్టెంబరు 14
నామినేషన్ల తుది గడువు	సెప్టెంబరు 16
నామినేషన్ల ఉపసంహరణ	సెప్టెంబరు 19
నామినేషన్ల స్క్రూటినీ	సెప్టెంబరు 20 (ఉ.10 -మ.1)
ఎన్నికల చిహ్నాల విడుదల	సెప్టెంబరు 20 (మ.2 -సా.5)
ఎన్నికల తేదీ	అక్టోబరు 5 (ఉ.7 -సా.5)
కౌంటింగ్	అక్టోబరు 5 (సా.7 తర్వాత)

సిరిసిల్ల ఎస్పీ విశ్వజిత్‌కు అరుదైన అవకాశం

- లద్దాఖ్‌లో జరిగే పోలీస్ సంస్మరణ వారోత్సవాలకు ఎంపిక



సిరిసిల్ల/హైదరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): జమ్మూకాశ్మీర్‌లోని లద్దాఖ్‌లో నిర్వహించే పోలీస్ సంస్మరణ ఉత్సవాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తరఫున పాల్గొనే అవకాశం రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ విశ్వజిత్ కంపాటికి దక్కింది. లద్దాఖ్‌లో జరిగే కార్యక్రమంలో పాల్గొనేందుకు ఒక్కో రాష్ట్రం నుంచి ఒక్కో అధికారికి కేంద్ర హోంశాఖ అవకాశం కల్పిస్తుంది. ఈ మేరకు రెండు నెలల క్రితం విశ్వజిత్ దరఖాస్తు చేసుకోగా కేంద్ర హోంశాఖ ఆయనను ఎంపిక చేసింది. దీంతో అక్కడికి ఆయన వెళ్లేందుకు అనుమతిస్తూ రాష్ట్రప్రభుత్వం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఇదే కార్యక్రమంలో పాల్గొనేందుకు డీఎస్పీ ఎ.రమణారెడ్డిని కూడా కేంద్ర హోంశాఖ ఎంపిక చేసింది. ఈ మేరకు ఎస్పీ విశ్వజిత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం తరఫున నివాళులర్పించడానికి ఎంపికవడం చాలా సంతోషంగా ఉందని పేర్కొన్నారు. అక్టోబర్‌లో పదిహేను రోజుల పాటు కార్యక్రమం జరుగుతుందని వివరించారు.

డిగ్రీ సీటు దక్కని వారికి మరో అవకాశం

హైదరాబాద్, అగస్టు 2(ఆంధ్రజ్యోతి): డిగ్రీప్రవేశాల ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో సీటు దక్కని విద్యార్థులకు మరో అవకాశం ఇవ్వాలని అధికారులు నిర్ణయించారు. ఆన్‌లైన్ కౌన్సెలింగ్‌లో తలెత్తిన సమస్యలపై సోమవారం రాష్ట్ర ఉన్నత విద్యామండలిలో ఉన్నత స్థాయి సమీక్షలో చర్చించారు. ముఖ్యంగా మూడో దశ కౌన్సెలింగ్‌లో ఎదురైన సమస్యతో విద్యార్థులు ఇబ్బందికి గురయ్యారు. మరో అవకాశంపై మంగళవారం విద్యా మంత్రి కడియంతో సమావేశంలో నిర్ణయిస్తారు.

223 వ్యవసాయ వర్సిటీ పోస్టులకు నోటిఫికేషన్

హైదరాబాద్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ వర్సిటీలో పోస్టుల భర్తీకి నోటిఫికేషన్ విడుదలైంది. 180 అసిస్టెంట్ ప్రొఫెసర్, 5 లైబ్రరీ సైన్సు, వ్యవసాయ ఇంజనీరింగ్ టెక్నాలజీకి సంబంధించి 22 అసిస్టెంట్ ప్రొఫెసర్ పోస్టులతో పాటు, హోం సైన్స్ కాలేజీలో 16 అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టుల భర్తీకి వర్సిటీ నోటిఫికేషన్ జారీ చేసింది. దరఖాస్తులు సెప్టెంబరు 20లోగా సమర్పించాలి. 18 అసిస్టెంట్ ప్రొఫెసర్ల బ్యాక్‌లాగ్ పోస్టుల భర్తీకి కూడా ఇప్పటికే నోటిఫికేషన్ జారీ చేశారు.

డిపార్ట్‌మెంటల్ టెస్టు తేదీల్లో మార్పులు

హైదరాబాద్: డిపార్ట్‌మెంటల్ టెస్టు-2017 పరీక్షలు 5 రోజులు వాయిదా వేస్తున్నట్లు టీఎస్‌పీఎస్సీ ప్రకటించింది. షెడ్యూల్ ప్రకారం సెప్టెంబరు 10 నుంచి పరీక్షలు జరగాల్సి ఉండగా, 15వ తేదీ నుంచి నిర్వహిస్తారు. గురుకుల విద్యాలయాల టీచర్ పోస్టుల భర్తీ ప్రక్రియ దృష్ట్యా వీటిని వాయిదా వేసినట్లు కమిషన్ కార్యదర్శి తెలిపారు.

25న ఐసీఎస్ఐ ప్రోగ్రామ్ ఫలితాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): 'ది ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా' (ఐసీఎస్ఐ) నిర్వహించిన ప్రొఫెషనల్ ప్రోగ్రామ్ ఫలితాలు ఈనెల 25న ఉదయం 11 గంటలకు వెలువడనున్నాయి. గత జూన్‌లో ఈ పరీక్ష నిర్వహించారు. సబ్జెక్టుల వారీగా మార్కులు వెల్లడించనున్నట్లు ఐసీఎస్ఐ ఒక ప్రకటనలో పేర్కొంది.

ఆర్‌ఎంపీలకు శిక్షణ: లక్ష్మారెడ్డి

హైదరాబాద్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): గ్రామాల్లో పనిచేస్తున్న ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యులకు రాష్ట్రవ్యాప్తంగా ఒకేసారి శిక్షణ ఇచ్చి, వారిలో వృత్తి నైపుణ్యాలు పెంచడానికి చర్యలు తీసుకుంటామని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి చెప్పారు. శిక్షణ పొందిన వారికి ప్రత్యేక సర్టిఫికెట్లు, గుర్తింపు కార్డులు ఇస్తామన్నారు. రాష్ట్ర ఆర్‌ఎంపీ, పీఎంపీ వైద్యుల జేఏసీ అధ్యక్షుడు బాలబ్రహ్మచారి, ప్రతినిధులు, ఎమ్మెల్యే శ్రీనివాసగౌడ్‌తో కలిసి సోమవారం మంత్రిని కలిశారు.

80% పోస్టులు ఖాళీ.. డేటా సేకరణ ఎలా?

హైదరాబాద్, ఆగస్ట్ 21(ఆంధ్రజ్యోతి): జీఎస్‌డీపీని అంచనా వేయడానికి వ్యవసాయం, విద్యుత్తు, రియల్ ఎస్టేట్ తదితర రంగాల డేటాను ప్రణాళికా విభాగం సేకరించాల్సి ఉంది. ఈ డేటా ప్రాతిపదికనే రాష్ట్రాల రుణ పరిమితులను కేంద్రం అంచనా వేస్తుంది. అయితే సిబ్బంది లేక రాష్ట్ర ప్రణాళికా విభాగం తల్లకిందులవుతోంది. రాష్ట్రంలో 584 మండలప్రణాళిక, గణాంకాధికారుల పోస్టులుండగా 462 ఖాళీగా ఉన్నాయి. ప్రణాళిక శాఖలో 34, జిల్లాల స్థాయిలో 8 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. భర్తీకి సంబంధించిన ఫైలు ముఖ్యమంత్రి ఆమోదం కోసం ఎదురుచూస్తోంది.

8 వరకు పోలీస్ శాఖలో పరస్పర బదిలీలు

హైదరాబాద్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): పోలీస్ శాఖలో పనిచేస్తున్న సిబ్బంది పరస్పర(మ్యూచువల్), స్పౌజ్ బదిలీలకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. ఆసక్తి, అర్హత గలవారు దరఖాస్తు చేసుకునేందుకు సెప్టెంబరు 8 వరకు గడువు విధించింది. ఆయా కమిషనరేట్లు, ఎస్పీ కార్యాలయాల పరిధిలో పనిచేసే సిబ్బంది కమిషనర్లు, ఎస్పీలకు దరఖాస్తు చేసుకోవాలి. రెండు రాష్ట్రాల్లో కానిస్టేబుల్ నుంచి పైస్థాయి వరకు 6 వందల మంది సిబ్బంది బదిలీలకు అర్హత కలిగి ఉన్నారు.

కొరత ఉన్న కూరగాయల సాగుపై దృష్టి

హైదరాబాద్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): మార్చి నుంచి ఆగస్టు వరకు కొరతగా ఉండే కూరగాయలను గుర్తించి వాటిని రైతులు నిరంతరం సాగుచేసే విధంగా చర్యలు చేపట్టాలని ఉద్యానవన శాఖ కమిషనర్‌ను ఆ శాఖ కార్యదర్శి పార్థసారథి ఆదేశించారు. రాష్ట్రంలో కూరగాయల ధరల పెరుగుదలపై సోమవారం నిర్వహించిన సమీక్షలో ఆయన మాట్లాడుతూ.. 'మన కూరగాయలు' పథకం కింద రంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, నల్లగొండ జిల్లాల్లో 128 గ్రామాలను గుర్తించి వాటికి అనుబంధంగా 48రకాల కూరగాయల సేకరణ కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమాన్ని బోయిన్‌పల్లి కూరగాయల మార్కెట్‌కు మార్కెటింగ్ శాఖ అనుసంధానం చేసి నిర్వహిస్తోందన్నారు. వచ్చే వేసవిలో కూరగాయల నిరంతర సరఫరాకు 400 ఎకరాల మేర షేడ్ నెట్ హౌస్‌ల నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు.

తెలంగాణ స్టాంపుల బకాయిలు 22 కోట్లు

హైదరాబాద్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): తెలంగాణ నాన్-జ్యూడీషియల్ స్టాంపుల బకాయిలు పెరిగిపోతున్నాయి. ఏడాది నుంచి ప్రభుత్వం బకాయిలు చెల్లించడం లేదని నాసిక్‌లోని ఇండియా సెక్యూరిటీ ప్రెస్ తెలిపింది. రూ.22,66,96,814 బిల్లు బకాయిలు పేరుకుపోయాయని, వెంటనే చెల్లించాలంటూ ఇండియా సెక్యూరిటీ ప్రెస్ జనరల్ మేనేజర్ సుధీర్ సాహూ ఈ నెల 14న స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి బీఆర్ మీనాకు లేఖ రాశారు. బకాయిలను కూడా క్లియర్ చేయకుంటే స్టాంపుల సరఫరాను నిలిపివేయక తప్పదని హెచ్చరించారు.

'డబుల్' ఇళ్లకు రూ.558.5 కోట్లు విడుదల

హైదరాబాద్: పీఎంఏవై కింద గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో డబుల్ బెడ్‌రూం ఇళ్లనిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రూ.558.5 కోట్లు విడుదల చేసింది. ఈ మేరకు ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి చిత్రారామచంద్రన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ఒక తల్లి వేదన



జీవితాన్ని గట్టిగా పట్టి ఊపేసే ఒక్క కుదుపు చాలు కుటుంబాల్ని శూన్యంలోకి నెట్టివేయడానికి.

అందుకు నిదర్శనం ఆయేషా మీరా కుటుంబమే.

సరిగ్గా పదేళ్ల క్రితం విజయవాడలో అత్యంత దారుణంగా హత్యకు గురైందా బంగారు తల్లి.

ఆ తరువాత మూడేళ్లకి కేసు క్లోజయి పోయింది కూడా.

నా కూతురి చావుకు న్యాయం జరగలేదంటూ ఆయేషా అమ్మానాన్నలు ఎక్కని గడప లేదు. కలవని మనుషులు లేరు.

ఎక్కడో ఉన్న న్యాయదేవత వాళ్ల గుండెగోస విన్నది కాబోలు. ముగిసి పోయిందనుకున్న కేసు మళ్లీ తెరమీదకి వచ్చింది.

మరో అమాయకుణ్ణి బలి చేయకండి!

తెనాలికి చెందిన ఆయేషా హత్య జరిగిన మూడేళ్లకి కేసు ముగిసిందన్నారు. కానీ 'మా కూతురి చావుకి న్యాయం జరగలేద'ని పదేళ్లుగా ఆయేషా అమ్మానాన్నలు శంషాద్ బేగం, సయ్యద్ ఇక్బాల్‌లు పోరాడుతూనే ఉన్నారు. కూతురికి జరిగిన అన్యాయం ఆ తండ్రిని మానసికంగా కోలుకోలేని దెబ్బతీసింది. కన్న పేగు బాధను కడుపులో దాచుకుని న్యాయం జరిగే వరకు వెనక్కి తగ్గేలేదని ఆయేషా తల్లి పోరాడుతోంది. "నా బంగారు తల్లి గురించి ఎంత చెప్పినా తక్కువే. 'నా పేరు ముందు డాక్టర్ అని రాసుకోవాల'ని ఉందమ్మా అనేది. ఆ కల తీరకముందే అతి దారుణంగా చంపేశారు" అంటూ కన్నీళ్లను తుడుచుకుంటూ ఆయేషా జ్ఞాపకాల్లోకి వెళ్లారామె.

❖ మరో లోకం తెలియదు

"మాకు ఇద్దరూ అమ్మాయిలే. పెద్దమ్మాయి పేరు ఆయేషా మీరా. చిన్నపాప పేరు ఆరోన్ మీరా. చదువుతో పాటు ఆత్మరక్షణ కూడా అవసరమని ఆయేషాకి కరాటే నేర్పించాం. మా పిల్లలిద్దరూ మంచి మార్కులు తెచ్చుకునేవారు. నేను రేపల్లెలోని డిగ్రీ కళాశాలలో కామర్స్ అధ్యాపకురాలిగా పనిచేస్తుంటే, నా భర్త సయ్యద్ ఇక్బాల్ బాషా తెనాలిలోని అరవింద విద్యానికేతన్‌లో టీచర్. ఆ పాఠశాల పద్ధతులు, విద్యా విధానం నచ్చి మా పిల్లలిద్దరినీ అక్కడే చదివించాం. మేం ముస్లింలమే అయినా అరవింద ఆశ్రమ విధానాలు నచ్చి భక్తులుగా మారిపోయాం. సెలవు దొరికితే పాండిచ్చేరిలోని అరవింద ఆశ్రమానికి వెళ్లొచ్చేవాళ్లం. లేదంటే స్కూల్లో ఉండే వాళ్లం. ఈ రెండే మా ప్రపంచం.

❖ డాక్టర్ కావాలనుకునేది

ఆయేషాకి డాక్టర్ కావాలని ఉండేది. మాకూ ఆమెను డాక్టర్‌గా చూడాలనేదే కోరిక. ఎంసెట్‌లో వచ్చిన ర్యాంక్ బట్టి నాలుగు చోట్ల సీటు వచ్చింది. కాని లక్షరూపాయల ఫీజు కట్టాల్సి వచ్చింది. అంత స్తోమత లేదని ఫార్మసీలో చేర్చి, ఎం. ఫార్మసీ చేశాక కూడా డాక్టర్ చదవొచ్చని నచ్చ చెప్పాం. అమెరికాలో ఉన్న మా వారి స్నేహితుడు 'చదువు పూర్తయ్యాక అమెరికా తీసుకెళతా, బాగా చదువుకోమ'ని ఆయేషాకి చెప్పారు. అలా ఫార్మసీ చదివేందుకు ఒప్పుకుంది. విజయవాడలోని కాలేజీలో సీటు వచ్చింది. అక్కడే ఓ హాస్టల్‌లో చేర్పించాం. ఆ హాస్టలే మా అమ్మాయిని మింగేస్తుందని ఊహించలేదప్పుడు.

❖ సంతోషంతో ఫోన్ ఎత్తితే...

2007, డిసెంబర్ 27వ తేదీ. ఆ రోజు నా పుట్టిన రోజు. తెల్లవారు జాము నుంచే మా అమ్మాయి ఫోన్ చేస్తుందని ఎదురు చూస్తున్నా. ఉదయం 6.30 గంటలకు ఫోన్ మోగింది. సంతోషంతో ఫోన్ రిసీవర్ ఎత్తాను. ఆ ఫోన్ హాస్టల్ నుండే వచ్చింది... కానీ, మాట్లాడింది మాత్రం హాస్టల్ వార్డెన్ భర్త ఐనంపూడి శివరామకృష్ణ. "మీ అమ్మాయికి సీరియస్‌గా ఉంది. వెంటనే రండి" అని ఫోన్ పెట్టేశారు. ఆ రాత్రే అమ్మాయిని తెనాలి నుంచి తీసుకెళ్లి హాస్టల్‌లో దింపి వచ్చాను. రాత్రి తొమ్మిది గంటల వరకు అమ్మాయితో హాస్టల్‌లోనే ఉన్నాను. తెల్లవారే ఈ కబురు. తిరిగి హాస్టల్‌కు ఫోన్‌చేసి 'ఏమైంద'ని ఎన్నిసార్లు అడిగినా సమాధానం లేదు. పైగా విసుక్కున్నారు. విజయవాడ వెళ్లి హాస్టల్‌లో చూశాం. గదిలో మా అమ్మాయి లేదు. అడిగితే అక్కడున్న సీఐ ఒకరు 'మీ అమ్మాయి ఆసుపత్రిలో ఉంద'ని చెప్పారు. కానీ ఆసుపత్రి పేరు చెప్పలేదు. గట్టిగా నిలదీస్తే గది పక్కనే ఉన్న సందులోకి తీసుకెళ్లారు. వంటినిండా గాయాలతో, నిర్జీవంగా నేలపై పడి ఉంది నా కూతురు. ఆ స్థితిలో కూతుర్ని చూసిన నా భర్త మానసికంగా దెబ్బతిన్నారు. శూన్యంలోకి చూస్తుండిపోయారు. పోలీసులను ఏమైందని అడిగితే వాళ్లూ సమాధానం చెప్పలేదు. 36 మంది విద్యార్థినులున్న ఆ హాస్టల్‌లో అందరూ బాధతో ఉంటే... ప్రీతి, సౌమ్య, కవిత అనే విద్యార్థినులు మాత్రం నవ్వుతూ కనిపించారు. హాస్టల్ వార్డెన్ కోనేరు పద్మ, ఆమె భర్త శివరామకృష్ణలు అక్కడ ఏమీ జరగనట్టే వ్యవహరించారు. పోలీసులు సాక్ష్యాలన్నీ మాఫీ చేసి చివరకు ప్రాణంలేని నా కూతురి దేహాన్ని అప్పగించారు.

❖ న్యాయం సమాధి చేసేందుకు..

మొదట్లో పోలీసులు చెప్పిందే మేమూ నమ్మాం. ఆ తరువాత ఆరా తీస్తే దారుణంగా మా అమ్మాయిని చంపేశారని తెలిసింది. ఈ కేసు విషయంలో వెనక్కు తగ్గకూడదని నిర్ణయించుకున్నాం.

> **అందుకే న్యాయ పోరాటం**
>
> న్యాయం జరిగేవరకు పోరాటాన్ని ఆపను. మా పాప కేసు ఒక పాఠం కావాలి. బెదిరింపులకు లొంగను. హైదరాబాద్‌లో న్యాయం కోసం తిరుగుతున్న సమయంలో చంపేస్తామన్నారు. పెద్దమ్మాయికి పట్టిన గతే చిన్నమ్మాయికి కూడా పడుతుందని బెదిరించారు. బెదిరింపులపై అప్పుడే పంజాగుట్ట పోలీస్ స్టేషన్‌లో కేసు పెట్టాం. కానీ వారిపై చర్యలు తీసుకోలేదు. వాళ్లెవరనే విషయం కూడా బయట పెట్టలేదు. మా కేసు విషయంలో పోలీసులకున్న తేలిక భావానికి ఇదో ఉదాహరణ మాత్రమే. ఆడపిల్లలు కన్నవారికి భవిష్యత్ బాగుంటుందనే ధైర్యాన్ని ఇవ్వాలనేదే నా పోరాట లక్ష్యం.

దీని వెనకున్న రాజకీయ పెద్దల మాటలు విని, వారికి అనుకూలంగానే కేసును మాఫీ చేసేందుకు ప్రయత్నిస్తూ వచ్చారు పోలీసులు. విజయవాడ పోలీసుల విచారణ తీరు చూస్తే మేము బాధితులమా, నేరస్తులమా అనే సందేహం కలిగింది. పోలీసు మార్క్ విచారణను కూడా చవి చూశాం. విచారణ జరిపిన పోలీసుల్లో ముస్లిం అధికారులూ ఉన్నారు. వాళ్లు కూడా కనికరం లేకుండా వ్యవహరించారు. అప్పట్లో ప్రతిపక్షంలో ఉన్న చంద్రబాబు, కమ్యూనిస్టు నాయకులు, మహిళా సంఘాల నాయకులు అండగా నిలిచారు. అప్పటి ఉప రాష్ట్రపతి హమీద్ అన్సారీని కలిశాం. ఆయన నుంచి అంతగా స్పందన రాలేదు. కేంద్రంలో ప్రతిపక్షంలో ఉన్న ప్రస్తుత ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడును కూడా కలిశాం. ఉమ్మడి రాష్ట్రంలో ఎంతమందిని కలిశామో లెక్కేలేదు. చివరకు మా ముస్లిం సంఘాలు కూడా కలసి రాలేదు.

❖ డబ్బు ఇప్పిస్తామని ఒకరు... చంపుతామని ఇంకొకరు...

న్యాయం కోసం మొదట కలిసింది అప్పటి ముఖ్యమంత్రి వై.ఎస్. రాజశేఖరరెడ్డినే. ఆయన కాళ్లు పట్టుకుని న్యాయం చేయమని ప్రాధేయపడ్డా. కానీ ఏ ఫలితం లేదు. కడుపు మంటతో తిడితే, డబ్బుకు అమ్ముడు పోయామన్నారు. డబ్బే తీసుకుని ఉంటే కేసు కోసం ఇంతగా ఎందుకు పాకులాడతామో విమర్శించిన వారే చెప్పాలి. 2008 జనవరి 8న ఎం.ఐ.ఎం నాయకుడు అసదుద్దీన్ ఒవైసీని కలసి న్యాయం జరిగేలా చూడాలని వేడుకున్నాం. 'జరిగిందేదో జరిగిపోయింది. డబ్బు ఇప్పిస్తా, మీ కుటుంబంలో ఒకరికి ఉద్యోగంకూడా వచ్చేలా చూస్తాన'న్నారు. న్యాయం జరిగేలా చూడండని కోరితే.. కోపంతో బయటకు గెంటించడానికి చూశారు. అప్పటి డీజీపీ దగ్గరకు మాజీ ఎమ్మెల్యే గోగినేని ఉమ తీసుకువెళ్లారు. 'మా పోలీసులనే తిడుతున్నావేంట'ని ప్రశ్నించి, చూస్తాంలే పొమ్మన్నారు. ఇటీవల ఇప్పటి డీజీపీనీ కలిశాం. ఆయన సానుకూలంగా స్పందించారు. న్యాయం చేస్తానన్నారు.

❖ సత్యంబాబు నిర్దోషని మొత్తుకున్నాం

మొదట మా బంధువుల అబ్బాయిని దోషిగా చూపాలని ప్రయత్నించారు. మధ్యలో 'లడ్డూ' అనే వ్యక్తిని దోషిగా చూపటానికి అనేక పరీక్షలు చేశారు. తర్వాత సత్యం బాబును దోషిగా నిలిపారు. 'సత్యంబాబు నిర్దోషి. అసలు దోషులు కోనేరు రంగారావు మనవడు, మరికొందర'ని మొత్తుకున్నా ఆ దిశగా విచారణ జరపకుండా కేసు మాఫీకి ప్రయత్నించారు. కోనేరు సతీష్, కోనేరు సురేష్, కోనేరు పద్మ, అబ్బూరి గణేష్, చింతా పవన్‌కుమార్, రాజేష్, ఐనంపూడి శివరామకృష్ణ, హాస్టల్ విద్యార్థినులు కవిత, సౌమ్య, ప్రీతిలను విచారిస్తే అసలు దోషులు బయటకు వస్తారని చెప్పినా పోలీసులు పట్టించుకోలేదు.

❖ మా ఆశలన్నీ న్యాయ వ్యవస్థపైనే

ఆయేషా కేసులో దోషులు ఎవరనేది అందరికీ తెలుసు. కానీ విజయవాడ పోలీసులకు మాత్రం తెలియటం లేదు. కోర్టు చివాట్లు పెట్టినా సత్యంబాబునే దోషిగా చూపటానికి సుప్రీం కోర్టుకు వెళతారట. పదేళ్ల తర్వాతైనా హైకోర్టు మా గోడు ఆలకించి కేసు తిరిగి విచారణ చేపట్టాలని తీర్పునివ్వటం మాకు కొంచెం ప్రాణం పోసింది. తాజాగా ప్రభుత్వం సిట్ విచారణకు ఆదేశించింది. దీనిలోనూ స్థానిక పోలీసులకు ప్రాధాన్యం ఇవ్వడం అనుమానాలు రేకెత్తిస్తోంది. అదీకాక మొదటి నుంచి కేసు విచారణలో ఉండి, తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించిన ముస్లిం మహిళా పోలీసు అధికారినే సిట్‌లోనూ వేశారు. విచారణ చేయకున్నా ఫర్వాలేదు. దోషుల పేరుతో మరో అమాయకుడిని బలిచేసేందుకు సిద్ధపడొద్దని కోరుకుంటున్నా. మా నమ్మకం న్యాయవ్యవస్థపైనే. కోర్టు పరిధిలోనే విచారణ జరపాలని కోరుకుంటున్నాం. సి.బి.ఐ విచారణ జరపాలని కోర్టులో రిట్ వేశాం."

● తిరుమలశెట్టి శేషగిరిరావు
ఫొటో: నటరాజు

హండ్రెడ్ పర్సెంట్ రికార్డ్!

జాతీయ అర్హత పరీక్షల్లో నూటికి నూరు మార్కులు సాధించాలంటే అంత సులువు కాదు. ఆ మాటకొస్తే అలా సాధించిన వారు కూడా లేరు. ఆ రికార్డును బద్దలు కొట్టాడు ఉదయపూర్‌కు చెందిన కల్పిత్ వీర్వల్. జెఈఈ-మెయిన్స్‌లో 360ల మార్కులకుగాను 360 మార్కులు సాధించి మొట్టమొదటి విద్యార్థిగా లిమ్కాబుక్ ఆఫ్ రికార్డుల్లో చోటు సంపాదించాడు. ప్రస్తుతం ముంబై ఐఐటీలో కంప్యూటర్ సైన్స్ చదువుతున్న కల్పిత్ విశేషాలు ఇవి...

నెలల తరబడి కోచింగ్‌లు తీసుకున్నా, నిపుణుల చేత పాఠాలు చెప్పించుకున్నా 100 శాతం మార్కులు సాధించడం చాలా కష్టం. కానీ ఉదయర్‌పూర్‌కు చెందిన కల్పిత్ ప్రముఖ సంస్థల్లో కోచింగ్ తీసుకోకుండానే జెఈఈ-మెయిన్స్‌లో 100 శాతం మార్కులు సాధించాడు. ఇండియాలో 'కోచింగ్ హబ్'గా పేరున్న కోట ప్రాంతం ఉదయపూర్‌కు 300 కిలోమీటర్ల దూరంలోనే ఉంటుంది. కల్పిత్ తల్లితండ్రులు అక్కడికి కోచింగ్‌కు వెళ్లమని సూచించారు. ఒకవేళ అక్కడ నచ్చకపోతే హైదరాబాద్‌కి వెళ్లమన్నారు. కానీ వాళ్ల ప్రతిపాదనను సున్నితంగా తిరస్కరించాడు. రోజూ ఒక క్రమపద్ధతిలో చదివే ఏ కోచింగ్ తీసుకోకుండానే మంచి మార్కులు సాధిస్తానన్న నమ్మకం ఉండేది. అందుకే తల్లితండ్రులు ఆఫర్ చేసినా కోచింగ్‌కు వెళ్లలేదు. ఉదయపూర్‌లో చిన్న సెంటర్‌లో కోచింగ్ తీసుకున్నాడు. "పరీక్షలో మంచి మార్కులు వస్తాయని నమ్మకంగా ఉన్నాను. కానీ 360కి 360 మార్కులు వస్తాయని మాత్రం అనుకోలేదు. లిమ్కాబుక్ ఆఫ్ రికార్డును కూడా ఊహించలేదు" అని కల్పిత్ తన మనసులో మాటను వెలిబుచ్చారు. నూటికి నూరు మార్కులు వచ్చాయంటే అతను రోజులో 20 గంటలు చదివి ఉంటాడని, నిద్రాహారాలు మానేసి ప్రిపేర్ అయి ఉంటాడని అందరూ అనుకుంటారు. కానీ కల్పిత్ అలా ఎప్పుడూ చదవలేదు. "రోజులో 15 గంటలు చదవను. రోజూ ఒక క్రమపద్ధతిలో చదవడం నాకు చాలా సహాయపడింది" అని తన ప్రిపరేషన్ రహస్యాన్ని పంచుకున్నారు కల్పిత్ వీర్వల్.

ప్రతిభ



అమ్మానాన్నలతో కల్పిత్

పేరెంట్స్ సహకారం

కల్పిత్ తండ్రి పుష్పేంద్ర వీర్వల్ ఒక సాధారణ ఉద్యోగి. మహారాణా భూపాల్ గవర్నమెంట్ హాస్పిటల్‌లో నర్స్‌గా పనిచేస్తున్నారు. తల్లి ప్రభుత్వ ఉపాధ్యాయురాలు. అన్నయ్య జోధ్‌పూర్ ఎయిమ్స్‌లో ఎంబిబిఎస్ చదువుతున్నారు. "మా అబ్బాయిని 'కోట' లేదా హైదరాబాద్‌కు కోచింగ్‌కు పంపించమని అందరూ సూచించారు. కానీ నాకు వాడిపై అదనపు ఒత్తిడి పెట్టడం ఇష్టం లేదు. అందుకే నిర్ణయాన్ని తనకే వదిలేశాను. ఎక్కడికీ వెళ్లకుండానే మేం ఊహించని రికార్డును నెలకొల్పాడు" అని తన సంతోషాన్ని పంచుకున్నారు కల్పిత్ తండ్రి పుష్పేంద్ర.

తొమ్మిదోతరగతి చదువుతున్నప్పుడు ఇండియన్ జూనియర్ సైన్స్ ఒలింపియాడ్‌లోనూ, పదోతరగతిలో నేషనల్ టాలెంట్ సెర్చ్ ఎగ్జామినేషన్‌లో ఈ కుర్రాడు టాపర్‌గా నిలిచాడు. తాజాగా ఈ రికార్డులో స్థానం సంపాదించడం వెనక చాలా శ్రమ దాగుంది. కల్పిత్ ఏడాదిలో ఒక్క రోజు కూడా క్లాసులను మిస్ చేసుకోలేదు. "మా అమ్మానాన్న నా ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకునే వారు. ఒక్కరోజు కూడా నేను జలుబు, దగ్గుతో బాధపడలేదు. స్కూల్‌కు, కోచింగ్‌కు వెళ్లిన సమయం పక్కన పెడితే ఇంట్లో 5-6 గంటలు చదువుకునేవాణ్ణి" అని తన జ్ఞాపకాలను పంచుకున్నాడు. కాలేజ్‌లో ఎక్స్‌ట్రా కరిక్యులర్ యాక్టివిటీస్‌లో చురుగ్గా పాల్గొనేవాడట. జాతీయస్థాయి పోటీల్లో స్కూల్ తరపున ప్రాతినిధ్యం వహించాడట.

భవిష్యత్తుపైనే దృష్టంతా...

గతంలో నేను పడిన శ్రమకు ఇప్పుడు గుర్తింపు వచ్చింది. ఇప్పుడు నా దృష్టంతా భవిష్యత్తుపైనే అంటున్నాడు కల్పిత్. "నా దృష్టంతా వర్తమానం, భవిష్యత్తుపైనే ఉంది. నా లేటెస్ట్ అఛీవ్‌మెంట్ గతానికి సంబంధించినది. లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్సు వారు గుర్తించడం చాలా సంతోషంగా ఉంది. రాబోయే పరీక్షల్లో ఇదే తరహా విజయాలను కొనసాగించడానికి అది నాకు అవసరమైన స్ఫూర్తినిస్తుంది" అని తన సంతోషాన్ని పంచుకున్నారు. "రికార్డ్సు ఉన్నవే చెరిపేయడానికి! రాబోయే రోజుల్లో నా రికార్డును సైతం బద్దలుకొట్టేది చూడాలని ఉంది" అంటున్నాడు కల్పిత్.

> జెఈఈ-అడ్వాన్స్‌డ్‌లో కల్పిత్ వీర్వల్ ర్యాంకు 109. దేశవ్యాప్తంగా ఉన్న ఐఐటీలు, ఇంజనీరింగ్ కాలేజీలో ప్రవేశాల కోసం దాదాపు 11.8 లక్షల మంది విద్యార్థులు పరీక్ష రాశారు. అందులో 2.2 లక్షల మంది ఫైనల్ పరీక్షకు ఎంపికయ్యారు. వీరిలో 109వ ర్యాంకు సాధించాడు కల్పిత్. మెయిన్స్‌లో ఒక్క మార్కు కూడా కోల్పోలేదు. అతను సాధించినది చిన్న విషయమేమీ కాదు. అందుకే 'ఎడ్యుకేషన్ అచీవ్‌మెంట్స్' కేటగిరీలో లిమ్కాబుక్ ఆఫ్ రికార్డ్సులో చోటు దక్కింది. అయితే 109వ ర్యాంకు రావడం కొంత అసంతృప్తికి గురి చేసినా, ముంబై ఐఐటీలో కంప్యూటర్‌సైన్స్ సీటు రావడం ఆనందాన్నిచ్చింది అంటాడు కల్పిత్.



స్మార్ట్‌గా ముంచుకొస్తోంది?



ఫోన్ స్విచాఫ్ కాగానే భయంభయంగా, ఆందోళనగా అనిపిస్తుంటే కచ్చితంగా అది 'నోమోఫోబియా'నే. ఒక్క మాటలో చెప్పాలంటే స్మార్ట్‌ఫోన్ దూరమవ్వడం వల్ల కలిగే ఆందోళన అన్నమాట. మొబైల్ ద్వారా అలవాటైన వర్చువల్ కమ్యూనికేషన్ దూరమైపోయిందనే విపరీతమైన బాధే ఇది అంటున్నారు పరిశోధకులు.



"ఇవ్వాళరేపు ప్రతి ఒక్కరూ మొబైల్‌ఫోన్ ద్వారానే గుర్తింపు పొందుతున్నాం అనుకుంటున్నారు. జీవితంలో స్మార్ట్‌ఫోన్‌లు పలు విధాలుగా, సానుకూలంగా ఉపయోగపడుతున్నప్పటికీ. టెక్నాలజీని అతిగా వాడడం, ఎక్కువగా ఆధారపడడం, దానికి బానిసలవడం వల్ల మాత్రం ప్రతికూల ప్రభావం పడుతోంది" అంటున్నారు సియోల్‌లోని సుంగ్‌క్యుక్వాన్ విశ్వవిద్యాలయంలో డాక్టోరల్ విద్యార్థి సేంఫీ హాన్.

ఈ స్టడీ కోసం వ్యక్తిగత జ్ఞాపకాలు, స్మార్ట్‌ఫోన్‌లతో వినియోగదారుల విపరీతమైన అనుబంధాలు అనుసంధానం చేసి గమనించారు. అప్పుడే ఈ నోమోఫోబియా అనేది బయటపడింది. దీన్నో సోషల్ డిజార్డర్‌గా లేదా వర్చువల్ ఎన్విరాన్‌మెంట్ కమ్యూనికేషన్ మీద ఎక్కువగా ఆధారపడే తత్వంగా పరిగణించాలని చెప్తున్నారు వాళ్లు. "నోమోఫోబియా, ఫియర్ ఆఫ్ మిస్సింగ్ అవుట్ (ఎఫ్ఒఎమ్ఒ), ఫియర్ ఆఫ్ బీయింగ్ ఆఫ్‌లైన్ (ఎఫ్ఒబిఒ) - ఇవన్నీ కూడా అధునాతన టెక్- లైఫ్‌స్టయిల్స్‌లో భాగంగా పుట్టుకొచ్చినవే. ఇతర ఫోబియాలకు ఎలాగైతే చికిత్స చేస్తారో ఆ పద్ధతిలోనే వీటికి కూడా ట్రీట్ చేయొచ్చు" అన్నారు కాలిఫోర్నియా, ఇంటరాక్టివ్ మీడియా ఇనిస్టిట్యూట్‌కి చెందిన బ్రెండా కె వైడర్ హోల్డ్.

"టెక్నాలజీని ఒక క్రమపద్ధతిలో ఆపేస్తే వ్యక్తుల్లో ఆందోళన తగ్గిపోతుంది. ఒకవేళ మధ్యలో డిస్‌కనెక్ట్ అయినా ఆందోళన చెందకుండా ఉంటార"ని చెప్తున్నారు హోల్డ్. టెక్నాలజీ అనేది పూర్తి వ్యక్తిగతంగా అయిపోయింది. దీని పై ఎక్కువగా ఆధారపడుతున్నారు. దానివల్లే స్మార్ట్‌ఫోన్ సెపరేషన్ యాంగ్జైటీ విస్తరిస్తోంది. భవిష్యత్తులో ఇది భారీ విపత్తులా మారినా ఆశ్చర్యపోనక్కర్లేదని హెచ్చరిస్తున్నారు పరిశోధకులు.

స్మార్ట్‌ఫోన్ మీద ఎక్కువగా ఆధారపడకుండా అవసరమైనంత మేరకు టెక్నాలజీని వాడుకోవడం వరకు ఓకే అంటున్నారు వాళ్లు.

టీనేజ్ ఫిట్‌నెస్

ఫిట్ మంత్ర



చదువు, కెరీర్ ముఖ్యమే గానీ, శరీరానికి కాస్తంత శ్రమ కలిగించకపోతే, స్థూలకాయం గ్యారెంటీ. స్కూలు, కాలేజ్ పిల్లల్లో కొందరు ఊబకాయంతో ఉండడం గమనించే ఉంటారు. గంటలు గంటలు మొబైల్ మీదో, నెట్ చాటింగ్ మీదో గడిపే సమయాన్ని వ్యాయామానికి కేటాయించాలి. సమస్య టైం లేకపోవడం కాదు. వ్యాయామం ప్రాధాన్యతను గుర్తించకపోవడమే. అలాగని ఈ వయసులో వెయిట్ లిఫ్టింగ్, హెవీ రన్నింగ్‌లు చేయకూడదు. ఎముకలు వంకర్లు పోయే ప్రమాదం ఉంది. అలాంటివి 18 ఏళ్లు దాటాకే చేయాలి. అప్పటిదాకా సాదాసీదా వ్యాయామాలు, స్కూల్లో చెప్పే డ్రిల్ చేస్తే చాలు. వీటితో పాటు కొన్ని యోగాసనాలు, ప్రాణాయామాలు మంచిది.

- వ్యాయామాలు స్థూలకాయం రాకుండా కాపాడటమే కాదు. శరీరాన్ని, రక్తాన్ని శుద్ధి చేస్తాయి. దాంతో గ్రహణ శక్తినీ, ఏకాగ్రతా బలాన్ని పెంచుతాయి.
- కండరాలు బలపడి, ఎముకలు ఏపుగా ఎదిగి, కావలసిన ఎత్తు పెరిగేలా చేస్తాయి.
- నిద్రలేమి, మలబద్ధకం వంటి సమస్యలనుంచి దూరంగా ఉంచుతాయి.
- శరీరాన్ని ఉత్సాహంగా, మనసును ఉల్లాసంగా చైతన్యవంతంగా ఉంచుతాయి.
- యోగా, వ్యాయామాలు ప్రత్యేకించి విద్యార్థులకు కావలసిన జ్ఞాపకశక్తిని పెంచుతాయి.

గుండె పోటు

'గుండెపోటు' అనగానే ఛాతీ పట్టుకుని కుంగిపోతున్న వృద్ధులు కళ్ల ముందు మెదులుతారు. కానీ ఇప్పుడు పరిస్థితి మారింది. 25 నుంచి 30 ఏళ్ల వయసువాళ్లూ గుండె జబ్బుల బారిన పడుతున్నారు. ఇందుకు కారణాలు మనలో, మన చుట్టూరానే ఉన్నాయి. వాటిని సరిదిద్దుకోగలిగితే యువత గుండె సమస్యల నుంచి తప్పించుకోవచ్చంటున్నారు వైద్యులు.

చిన్న వయసులో..

పిడుగు పోటు

గుండె పనితీరు మెరుగ్గా ఉండాలంటే జీవనశైలి, ఆహారపుటలవాట్లు సక్రమంగా, ఆరోగ్యకరంగా ఉండాలి. ఎప్పుడైతే ఈ రెండూ క్రమం తప్పుతాయో వాటి ప్రభావం శరీరం మీద పడి ఆరోగ్య వ్యవస్థ గాడి తప్పుతుంది. కాలంతోపాటు మన ఆహార వ్యవహారాల్లో, జీవన విధానంలో ఎన్నో మార్పులొచ్చాయి. వేళకు తిండి, నిద్ర కరువయ్యాయి. శారీరక శ్రమ తగ్గి, మానసిక ఒత్తిడి పెరిగింది. మద్యం, ధూమపానం లాంటి వ్యసనాలు పెరిగాయి. వీటన్నిటి ఫలితంగా శరీరం ఒడుదొడుకులకు గురవుతూ, క్రమేపీ ఆరోగ్య వ్యవస్థ నిర్వీర్యమైపోతోంది. ఈ పరిస్థితి గుండె జబ్బులకు దారి తీస్తోంది.

ధూమపానం వద్దే వద్దు!

గుండె జబ్బులకు కారణమయ్యే అంశాల్లో ప్రధానమైనది ధూమపానం! దూమపానం వల్ల రక్తం చిక్కబడుతుంది. రక్త నాళాల వైశాల్యం తగ్గి ఇరుకుగా మారి రక్త ప్రవాహం సాఫీగా జరగదు. ఫలితంగా గుండె కండరాలకు తగినంత ఆక్సిజన్ అందక అవి సామర్థ్యాన్ని కోల్పోతాయి. ధూమపానానికి మధుమేహం, స్థూలకాయం, హై కొలెస్ట్రాల్, వ్యాయామ లోపం, కుటుంబ చరిత్ర మొదలైనవి కూడా తోడైతే యుక్తవయసులోనే గుండె జబ్బుల బారిన పడే అవకాశాలు రెట్టింపవుతాయి. ఇంట్లో ఒకరు ధూమపానం చేస్తే మిగతా కుటుంబసభ్యులూ దాని ప్రభావానికి గురయ్యే ప్రమాదం ఉంది. వీళ్లనే 'ప్యాసివ్ స్మోకర్స్' అంటారు. వీళ్లు కూడా గుండె జబ్బులకు గురయ్యే అవకాశాలుంటాయి.

ఒత్తిడి చిత్తు

శారీరక, మానసిక, వృత్తిపరమైన ఒత్తిడి ఏదైనా గుండె మీద ప్రభావం చూపిస్తుంది. పట్టణ జీవితం, ఉద్యోగంలో కలిగే శారీరక, మానసిక ఒత్తిడి, వ్యక్తిగత జీవితంలోని ఎత్తుపల్లాలు.. వీటిలో దేని ప్రభావమైనా శరీరం మీద ఎక్కువే! వృత్తి వేళల్లో మార్పులు, ఆహార నియమాలు, సమయపాలన పాటించకపోవటం, రాత్రి పని చేయటం, ఉన్న చోటు వదిలేసి కొత్త ప్రదేశాలకు వలస వెళ్లటం... ఇలా ఒత్తిడికి కారణాలెన్నో! అలాగే వ్యక్తిగత అనుబంధాలు కూడా ఈమధ్య కాలంలో తారుమారు అవుతున్నాయి. ఉద్యోగ బాధ్యతల వల్ల జీవిత భాగస్వామికి తగినంత సమయాన్ని కేటాయించలేకపోవటం, దంపతుల మధ్య అనుబంధం బీటలుబారటం, విశ్రాంతి, రిలాక్సేషన్ లేకపోవటం... ఈ కారణాలన్నీ

... పోయాయి. పెద్దల సహాయ సహకారాలతో పని లేకుండా స్వతంత్రంగా జీవించాలనే నైజం నేటి యువతలో పెరిగిపోయింది. స్వతంత్రంగా నిర్ణయాలు తీసుకోవటం, వేరుగా ఉండటం.. వీటివల్ల కూడా ఒత్తిడి పెరుగుతోంది.

ఆహార నియమాలు, సమయాలు

వేళపట్టున తినే అలవాటు యువతలో లోపిస్తోంది. ఉదయం అల్పాహారం, మధ్యాహ్నం భోజనం, సాయంత్రం కొంత అల్పాహారం, రాత్రివేళ తేలికపాటి భోజనం... ఈ నియమాలు క్రమం తప్పాయి. ఆకలితో పనిలేకుండా చేతికందినది తినేయటం, ఆకలి వేసినప్పుడు పౌష్టిక ఆహారం తీసుకోకుండా కాఫీ, టీలు, కోలాలతో కడుపు నింపేయటం మొదలైన అలవాట్లు కూడా ప్రమాదమే! ఏం తినాలి? ఎప్పుడు తినాలి? ఎంత తినాలనే విషయాల మీద అవగాహన లేదు. తినకూడనివి తింటూ తినవలసిన వాటిని దూరం పెడుతున్నారు. ఆరోగ్యకరమైన ఇంటి భోజనానికి బదులుగా బయట దొరికే జంక్ ఫుడ్, వాటి తయారీలో వాడే కలరింగ్ ఏజెంట్స్, ప్రిజర్వేటివ్స్, కృత్రిమ చక్కెరలు, నూనెలు, కొవ్వులు ఆరోగ్యాన్ని హరిస్తున్నాయి. మధ్యాహ్నం వేళ బ్రేక్‌ఫాస్ట్ చేయటం, బ్రేక్‌ఫాస్ట్ మానేసి ఒకేసారి లంచ్ చేసేయటం, రాత్రి వేళ బాగా పొద్దుపోయాక భారీ భోజనం చేయటం మొదలైన అలవాట్లన్నీ అనారోగ్యకరమే!

నిద్ర ఎంతో అవసరం

మన బయలాజికల్ క్లాక్‌కి అనుగుణంగా నడుచుకోవాలి. అంటే నిద్ర వేళలను కచ్చితంగా పాటించాలి. నిద్ర సమయంలో మేల్కొని, మేల్కొని ఉండాల్సిన సమయంలో నిద్రపోవటం వల్ల బయలాజికల్ క్లాక్ అస్థవ్యస్థమవుతుంది. కొంతమంది రాత్రి నిద్ర తక్కువైన నిద్రను పగలు భర్తీ చేస్తే సరిపోతుందనుకుంటారు. కానీ ఇది సరైన పద్ధతి కాదు. ప్రతి వ్యక్తీ రోజూ కనీసం 7 నుంచి 8 గంటలపాటు నిద్రపోవాలి. నిద్రలో శరీరం సేద తీరటంతోపాటు, తనను తాను మరమ్మత్తు చేసుకుని మరుసటి రోజుకి కావలసిన శక్తిని సమకూర్చుకుంటుంది. ఎప్పుడైతే ఈ పనిలో లోటు పడుతుందో ఆ ప్రభావం ఆరోగ్య వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తుంది. ఇదే పరిస్థితి ఎక్కువ కాలంపాటు కొనసాగితే రక్తపోటుకు గురవక తప్పదు. ఈ రక్తపోటే క్రమేపీ గుండెను దెబ్బతీసి హృద్రోగాలను కలుగుజేస్తుంది.

వాతావరణ కాలుష్యమూ ప్రమాదమే!

గాలి కాలుష్యం ఆరోగ్యాన్ని దెబ్బ తీస్తుందనే విషయం అందరికీ తెలిసిందే! మరీ ముఖ్యంగా పట్టణాల్లో నివసించేవాళ్లు ఎలాంటి రక్షణ చర్యలూ పాటించకుండా ట్రాఫిక్ రద్దీలో తిరుగుతూ ఉంటే ఆ ప్రభావం అంతర్గత అవయవాలను దెబ్బతీస్తుంది. ఊపిరితిత్తుల్లో ఇన్‌ఫెక్షన్లు పెరిగి ఫలితంగా గుండె కవాటాలు, కండరాలు దెబ్బతింటాయి. అలాగే శబ్ద కాలుష్యం, నీటి ...

... రక్షణ మార్గాలను అనుసరించాలి. ముక్కుకు మాస్క్ ధరించటం, శుభ్రమైన నీటిని తాగటం, విపరీతమైన శబ్దాలకు దూరంగా ఉండటం చేయాలి.

వ్యాయామం కొరవడితే?

గంటల తరబడి కదలకుండా కంప్యూటర్ల ముందు పని చేయటం వల్ల శరీరంలో కొవ్వు పెరుగుతుందనే విషయం అందరికీ తెలిసిందే! శారీరక వ్యాయామంతో ఈ అదనపు కొవ్వును కరిగించుకోవచ్చు. అస్తవ్యస్త జీవనశైలి వల్ల రక్తంలో పెరిగే కొలెస్ట్రాల్‌ను కూడా వ్యాయా...

గుండె జబ్బులకు ...

- మద్యపా...
- ఆహార ... పాటించాలి.
- నిద్ర వేళ... అనుసరించాలి.
- జంక్ ఫు... తాజా కూరగాయ... రలు పళ్లు తినా...
- సమతులా...
- వ్యాయామం చేయాలి.
- శరీర బరువును అదుపులో ఉంచుకోవాలి.

గుండె

కవాటాలు, కండరాల సమస్యలు, పుట్టుకతో గుండెలో లోపాలు.. ఇలా యువతలో తలెత్తే గుండె సమస్యలకు మూలాలెన్నో ఉంటాయి. హృదయ కండరాలు బాగా లావుగా తయారై, భవిష్యత్తులో గుండెనొప్పులు, కార్డియాక్ డెత్, గుండె కొట్టుకునే వేగంలో అవకతవకలు లాంటి సమస్యలు కూడా రావొచ్చు. అలాగే అథెరోస్క్లిరోసిస్ వలన పెద్ద వయస్కుల్లో వచ్చే గుండె నొప్పి యుక్త వయస్కుల్లోనూ రావొచ్చు. పెద్ద వాళ్లలో గుండె నొప్పి, గుండెనొప్పితో కూడిన గుండె సమస్యలు కనిపిస్తే చిన్న వయస్కుల్లో రుమాటిక్ హార్ట్ డిసీజ్, కవాటాల సమస్యలు, వైరల్ ఇన్‌ఫెక్షన్లు, జన్యుపరంగా వచ్చే కార్డియోమయోపతి మొదలైన సమస్యలు కనిపిస్తూ ఉంటాయి.

గుండె సమస్య గుర్తించేదిలా!



సమస్య తలెత్తినప్పుడు సకాలంలో గుర్తించి చికిత్స చేసే వీలుంది. అయితే అసలు సమస్యే తలెత్తకుండా చూసుకోగలిగితే చికిత్సతో పని లేకుండానే ఆరోగ్యంగా జీవించవచ్చు. కాబట్టి గుండె సమస్యలకు కారణమయ్యే అంశాలను తెలుసుకుని వాటిని నియంత్రించాలి. ఒకవేళ గుండె సమస్య మొదలైనా దాన్ని ప్రారంభంలోనే గుర్తించగలిగితే గుండె కండరాలు మరింత దెబ్బతినకుండా చికిత్సతో నియంత్రించవచ్చు. కాబట్టి గుండె సమస్యకు సంబంధించిన లక్షణాలు కనిపించిన వెంటనే ఆలస్యం చేయకుండా వైద్యుల్ని సంప్రదించాలి. హృద్రోగ లక్షణాలు ఏవంటే....

- తేలికగా అలసిపోవటం
- బరువు పనులు చేసినా, మెట్లు ఎక్కుతున్నా, పరిగెత్తుతున్నా, వ్యాయామం చేస్తున్నా తేలికగా అలసట రావటం
- గుండె వేగంగా కొట్టుకోవటం
- పని చేస్తున్నప్పుడు వాంతి వచ్చినట్టు అనిపించటం, విపరీతంగా చమట పట్టడం.

ఆడవాళ్లు మినహాయింపు కాదు!

వరల్డ్ బ్యాంక్ ఇటీవల ఓ సర్వే చేపట్టింది. దాన్లో 'ఏ జబ్బు వల్ల స్త్రీలు ఎక్కువగా మరణిస్తున్నారనే ప్రశ్నకు 'రొమ్ము క్యాన్సర్, సర్వైకల్ క్యాన్సర్' అనే సమాధానమే వాళ్ల నుంచి వచ్చింది. కానీ నిజం ఇందుకు పూర్తిగా విరుద్ధం. రొమ్ము, సర్వైకల్ క్యాన్సర్‌ల వల్ల మరణించే స్త్రీల సంఖ్య 15 నుంచి 20% ఉంటే గుండె జబ్బులతో ప్రాణాలు కోల్పోయే స్త్రీల సంఖ్య 60- 80% ఉంటోంది. ఈ సర్వేను బట్టి మహిళల్లో గుండె సమస్యల గురించిన అవగాహన తక్కువని తెలుస్తోంది. గుండెనొప్పి స్త్రీలకు రావటం అరుదనే అపోహ అందర్లోనూ ఉంది. కానీ పురుషులతో సమానంగా స్త్రీలకూ గుండె సమస్యలు వచ్చే అవకాశాలున్నాయి. స్త్రీపురుషులిద్దరూ ఒకే రకమైన జీవనశైలులు, వృత్తులు, అలవాట్లు అనుసరిస్తున్నప్పుడు ఇద్దరికీ గుండె సమస్యలు సమానంగా వచ్చే అవకాశాలున్నాయి.



గుండెపోటుని కనిపెట్టే యాప్

రాబోయే పదేళ్లలో గుండె పోటు వచ్చే అవకాశాలను గుర్తించి అప్రమత్తం చేసే యాప్స్ కూడా అందుబాటులోకొచ్చాయి. హార్ట్ రిస్క్ స్కోర్ లేదా ఎథిరోస్క్లిరోటిక్ కార్డియో వాస్క్యులర్ అసెస్‌మెంట్ టెస్ట్ (ఎఎస్‌సివిడి) అనే ఈ యాప్స్‌ను ఉపయోగించి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు పూరించటం ద్వారా గుండె జబ్బు వచ్చే అవకాశాలను తెలుసుకోవచ్చు. ఈ యాప్‌లో శరీర బరువు, కొలెస్ట్రాల్ పరిమాణం, దురలవాట్లకు సంబంధించిన ప్రశ్నలుంటాయి. వీటికి మనమిచ్చే సమాధానాలనుబట్టి పదేళ్ల హార్ట్ రిస్క్ స్కోరు, ఐదేళ్ల హార్ట్ రిస్క్ స్కోరు ఫలితం వస్తుంది. ఆ ఫలితాన్ని అనుసరించి జీవనశైలిలో మార్పులు చేసుకోవటం ద్వారా గుండె పోటును నియంత్రించుకోవచ్చు.

డాక్టర్ మిరాజి రావు డండంగి,
సీనియర్ కన్సల్టెంట్ ఇంటర్‌వెన్షనల్ కార్డియాలజిస్ట్,
కాంటినెంటల్ హాస్పిటల్స్.

హాస్పిటల్ కేర్

కొండ నాలుకకు మందు వేస్తే ఉన్న నాలుక ఊడిపోయిందని సామెత. ఇన్‌ఫెక్షన్ల పట్ల ఆస్పత్రులు వ్యవహరిస్తున్న తీరు ఈ చందంగానే ఉంటోంది. వ్యాధుల్ని వదిలించుకోవటానికి ఆస్పత్రులకు వెళ్తే కొత్తవి తగులుకుంటున్నాయి. ఇందుకు కారణం చాలా ఆస్పత్రులు, వైద్యులు ఇన్‌ఫెక్షన్ల వ్యాప్తిని అరికట్టే జాగ్రత్తలు తీసుకోకపోవడమే! 'హాస్పిటల్ అక్వైర్డ్ ఇన్‌ఫెక్షన్స్', వాటి నివారణ చర్యల గురించి వైద్యులేమంటున్నారంటే...

ఆస్పత్రిలోనూ.. జరభద్రం

ఆస్పత్రులు సూక్ష్మక్రిములకు నిలయాలు. వివిధ రకాల వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లతో ఎంతోమంది రోగులు ఆస్పత్రులను సందర్శిస్తూ ఉంటారు. వాళ్లతోపాటు వ్యాధులను వ్యాప్తి చేసే క్రిములూ ఆస్పత్రుల్లో విస్తరిస్తాయి. వీటి వ్యాప్తిని అడ్డుకోగలిగే చర్యలు తీసుకోగలిగితే మార్బిలిటీ (వ్యాధిని ప్రబలకుండా చేయటం), మోర్టాలిటీ (మరణాల రేటు).. రెండింటినీ తగ్గించవచ్చు. ఈ విషయాన్ని మొట్టమొదట గ్రహించి ఆస్పత్రులు, వైద్యులు, నర్సులు పాటించవలసిన పరిశుభ్రత గురించి ఫ్లోరెన్స్ నైటింగేల్ కొన్ని మార్గదర్శకాలను సూచించారు. అలాగే ప్రపంచ ఆరోగ్య సంస్థ కూడా ఆస్పత్రులు పాటించవలసిన పరిశుభ్రతల గురించి కొన్ని సూచనలు చేసింది. కానీ వాటిని అనుసరిస్తున్న దాఖలాలు చాలా తక్కువ. ఆస్పత్రుల్లో ఇన్‌ఫెక్షన్లు ప్రబలే వీలుండే ప్రదేశాలు కొన్ని ఉన్నాయి. అవేంటంటే...

ఔట్ పేషెంట్లు: వైద్యులను కలవటానికి రోజూ ఎంతో మంది రోగులు ఆస్పత్రులకు వస్తూ ఉంటారు. వీళ్లందరికీ వ్యాప్తి చెందే వీలు లేని (నాన్ కమ్యూనికబుల్) మధుమేహం, హృద్రోగాలు మొదలైన వ్యాధులుండవచ్చు. స్వైన్ ఫ్లూ, క్షయ లాంటి అంటువ్యాధులూ (కమ్యూనికబుల్) ఉండవచ్చు. ఇలాంటప్పుడు అంటువ్యాధులున్న రోగులు, సాధారణ రోగులు అందరూ ఒకేచోట కలిసి కూర్చోవటం వల్ల గాలి, స్పర్శల ద్వారా క్రిములు ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే ప్రమాదముంది. ఇలా జరగకుండా ఉండాలంటే ఆస్పత్రుల్లో వైద్యుల్ని కలవటం కోసం రోగులు నిరీక్షించే హాల్‌లో గాలి, వెలుతురు ధారాళంగా ఉండేలా చూడాలి. అలాగే అంటువ్యాధులున్న రోగులను ఇతర రోగులతో కలవకుండా వేరుగా కూర్చోబెట్టే సౌలభ్యం కూడా ఆస్పత్రుల్లో ఉండాలి.

ఇన్‌పేషెంట్లు: ఆస్పత్రుల్లో చేరి చికిత్స తీసుకుంటున్న రోగుల నుంచి ఇతర రోగులకు ఇన్‌ఫెక్షన్లు వ్యాపిస్తూ ఉంటాయి. రోగులకు సేవలందించే నర్సుల ద్వారా, రోగకారక క్రిములు ఒకరి నుంచి మరొకరికి వ్యాపిస్తాయి. ఇలా జరగకుండా ఉండాలంటే ఒక రోగి నుంచి మరో రోగి దగ్గరికి వెళ్లే ప్రతిసారీ నర్సులు చేతులకు వేసుకునే గ్లౌజులను మార్చుకుంటూ ఉండాలి. శానిటైజర్‌ను వాడాలి. అలాగే చేతులను శుభ్రం చేసుకోవటానికి తగినన్ని టిష్యూలు కూడా అందుబాటులో ఉంచాలి.

హాస్పిటల్ వ్యర్థాలు: వాడిపారేసిన సిరంజిలు, దూది, మానవ వ్యర్థాల ద్వారా ఇన్‌ఫెక్షన్లు 20% ప్రబలే అవకాశం ఉంటుంది. సరైన జాగ్రత్తలు తీసుకోకపోతే ఆస్పత్రులకు వచ్చే రోగులతోపాటు వైద్య సిబ్బంది కూడా రోగాల బారిన పడే ప్రమాదం ఉంటుంది. కాబట్టే ఆస్పత్రి వ్యర్థాలను ఎలా డిస్పోజ్ చేయాలనే విషయం గురించి ప్రపంచ ఆరోగ్య సంస్థ కొన్ని మార్గదర్శకాలను సూచించింది. హాస్పిటల్ వేస్ట్ మేనేజ్‌మెంట్ వాటిని సక్రమంగా పాటించాలి. ప్రతి ఆస్పత్రిలోని వేస్ట్ మేనేజ్‌మెంట్ వ్యర్థాలను విడదీసి విడివిడిగా వాటిలోని క్రిములు నశించేలా తగిన పద్ధతులను అనుసరించాలి. ఈ విషయంలో వేస్ట్ మేనేజ్‌మెంట్ వ్యవస్థ నిర్లక్ష్యం వహిస్తే అంటువ్యాధులు కచ్చితంగా ప్రబలుతాయి.

కన్సల్టేషన్ గదిలో: వైద్యులు రోగుల్ని పరీక్షించే గది విశాలంగా ఉండి, వైద్యులకు, రోగులకు సౌకర్యంగా ఉండాలి. అలాగే నాన్‌కమ్యూనికబుల్ వ్యాధులైన మధుమేహం, హైపర్‌టెన్షన్ రోగులను ఒకరి తర్వాత ఒకరిని పరీక్షించేటప్పుడు పరికరాలను స్టెరిలైజ్ చేయకపోయినా సమస్య ఉండదు. కానీ అంటువ్యాధులున్న రోగుల విషయంలో రోగి రోగికీ పరికరాలను శుభ్రం చేసుకోవాలి. అలాగే చేతులకు గ్లౌజులు తొడుక్కుని తీసేసినా మళ్లీ నీళ్లతో శుభ్రంగా కడుక్కోవాలి లేదంటే హ్యాండ్ శానిటైజర్ వాడాలి.

ఇఎన్‌టి డిపార్ట్‌మెంట్: చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన డిపార్ట్‌మెంట్‌లో 'ఆఫీస్ ఎండోస్కోపీ' అనే పరికరం వాడకం ఇటీవలే కాలంలో ఎక్కువైంది. దీంతో చెవి, ముక్కు, గొంతు అంతర్భాగాలను స్క్రీన్ మీద స్పష్టంగా చూడగలిగే వెసులుబాటు వైద్యులకు కలుగుతోంది. అయితే అదే సమయంలో ఈ పరికరాన్ని స్టెరిలైజ్ చేయకపోవటం మూలంగా ఇన్‌ఫెక్షన్లు ఒకరి నుంచి మరొకరికి వ్యాపించే ప్రమాదం కూడా ఉంటుంది. 'ఆఫీస్ ఎండోస్కోపీ' పరికరాన్ని ఒకసారి వాడిన తర్వాత కడిగి, అరగంటపాటు గ్లుటరాల్డీహైడ్ అనే ద్రవంలో ముంచి, తర్వాత మళ్లీ కడిగి ఉపయోగించాలి. కానీ ఎక్కువశాతం ఆస్పత్రుల్లో ఇలా జరగట్లేదు. పరికరం అంచుల్ని గుడ్డతో తుడిచేసి, వేరొక రోగికి వాడుతూ ఉండటం వల్ల రోగకారక క్రిములు ప్రబలుతున్నాయి.

ఐసియు: ఐసియు అనగానే క్రిములే లేని ప్రదేశం అనుకుంటాం. కానీ ఐసియులో పరిశుభ్ర పరిసరాలే ఉన్నా నర్సుల ద్వారా ఒక రోగి నుంచి మరొకరికి వ్యాధికారక క్రిములు ప్రబలుతూ ఉంటాయి. కాబట్టి హ్యాండ్ వాష్, హ్యాండ్ శానిటైజర్, చేతి తొడుగులను నర్సులు, వైద్య సిబ్బంది తప్పక వాడాలి. అలాగే స్వైన్‌ఫ్లూ లాంటి అంటువ్యాధులున్న రోగులను మిగతా రోగులకు దూరంగా ఉంచి చికిత్స చేసే వీలుండాలి.

డయాగ్నొస్టిక్స్: వైద్య పరీక్షలు చేసే ల్యాబుల్లో కూడా క్రిములు వ్యాప్తి చెందే వీలుంటుంది. రోగులను పరీక్షించే పరికరాల ద్వారా ఒకరి నుంచి మరొకరికి క్రిములు సోకుతాయి. కాబట్టి ఈ పరికరాలను నిర్దేశించిన పద్ధతుల్లో స్టెరిలైజ్ చేస్తూ ఉపయోగిస్తూ ఉండాలి.

డెంటల్: తేలికగా వ్యాధులను వ్యాప్తి చేసే వీలున్న వైద్య విధానం దంత వైద్యం. చికిత్సలో భాగంగా నోట్లో ఉండే పరికరాలు ఎప్పటికప్పుడు స్టెరిలైజ్ చేయకపోతే పలు రకాల వ్యాధికారక క్రిములు విస్తరించే ప్రమాదం ఉంటుంది. కాబట్టి వైద్యులు క్రిముల వ్యాప్తిని నియంత్రించే జాగ్రత్తలు తప్పక పాటించాలి.

రోగులూ నిర్భయంగా అడగండి!

పరిశుభ్రతా నియమాలను, ప్రపంచ ఆరోగ్య సంస్థ సూచించిన మార్గదర్శకాలను ఏ ఆస్పత్రి అనుసరించకపోయినా సదరు ఆస్పత్రి యాజమాన్యాన్ని నిలదీసే హక్కు రోగులకు ఉంటుంది. చేసిన పరీక్షలు మొదలుకుని వైద్యులు రాసిన ప్రిస్క్రిప్షన్ వరకూ అన్ని అంశాలనూ వైద్యులను నిర్భయంగా అడగొచ్చు. ఏ పరీక్ష ఎందుకు రాశారు? మందు వల్ల ఒరిగే ప్రయోజనం ఏంటి? మందు మోతాదు అవసరం ఎంత? మొదలైన విషయాలను వైద్యులను అడిగే హక్కు రోగులకుంటే, రోగుల ప్రశ్నలకు సమాధానాలు చెప్పి, వారి సందేహాలను తీర్చవలసిన బాధ్యత వైద్యులకు ఉంటుంది. కాబట్టి ఎటువంటి సందేహాలకూ తావివ్వకుండా నిర్భయంగా అడగండి, నిలదీయండి!



ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ టీమ్

మందులకు లొంగని రెసిస్టెంట్ లేదా అలర్ట్ ఆర్గానిజమ్స్ అని వీటికి పేరు. మెథిసిలిన్ రెసిస్టెంట్ స్టెఫలోకోకస్ ఆరియస్, వ్యాంకోమైసిన్ రెసిస్టెంట్ ఎంటరోకోకస్, క్లాస్ట్రీడియం డిఫిసై, ఎసిటిమోఫ్యాక్టర్ బౌమాని, మల్టిపుల్ రెసిస్టెన్స్ ఆర్గానిజమ్స్, నైసీరియా మెనింగ్జటిడిస్, సూడోమోనాస్ మొదలైనవన్నీ మొండి క్రిములు. ఇవి సాధారణ యాంటీ బయాటిక్స్‌కు లొంగవు. ఒకరి నుంచి మరొకరికి ఈ క్రిములు సోకితే వ్యాధులు ప్రబలడం, మరణాలు.. రెండూ పెరుగుతాయి. కాబట్టి వీటిని ఎప్పటికప్పుడు గుర్తించి అంతమొందించటం కోసం ప్రతి ఆస్పత్రిలో ఇన్‌ఫెక్షన్ కంట్రోల్ టీమ్ ఉండాలి. ఆస్పత్రుల్లో ఇన్‌ఫెక్షన్లను కనిపెట్టడం ఈ బృందం విధి. ఈ బృందం ప్రతి రోజూ ఆస్పత్రుల్లోని ఔట్ పేషెంట్, ఇన్‌పేషెంట్ వార్డుల్లో, ఐసియుల్లో స్వాబ్స్ సేకరించి, వాటిలో ఈ మొండి క్రిములున్నాయేమో పరీక్షించి వాటిని అంతమొందించాలి.

డాక్టర్ వి. శాతవాహన చౌదరి,
అలర్జీ, తలతిరుగుడు, తలనొప్పి స్పెషలిస్ట్,
సీనియర్ కన్సల్టెంట్,
అపోలో హాస్పిటల్స్, జూబ్లీ హిల్స్, హైదరాబాద్.



ఆవిష్కరణ

అతిచిన్న సర్జికల్ రోబో

సర్జరీ అనగానే చాలా మందికి వణుకు పుడుతుంది. సమస్య తీవ్రత గురించి ఎంత వివరించినా, చాలా మంది ససేమిరా అంటారు. ఇలా పోయినా ఫరవాలేదు గానీ, సర్జరీకి మాత్రం ఒప్పుకునేది లేదని చెప్పేస్తారు. అయితే ఇప్పుడు కొత్తగా రాబోతున్న వెర్సైస్ అనే రోబో అలాంటి వాళ్ల భయాల్ని చాలా వరకు తొలగిస్తుంది. ఎందుకంటే ఇది ఎంత పెద్ద శస్త్ర చికిత్సనైనా చిన్న గాట్లతో పూర్తి చేస్తుంది. బ్రిటన్‌కి చెందిన శాస్త్రవేత్తలు ఇటీవల ఈ రోబోను రూపొందించారు. అంతరిక్ష కేంద్రంలో మొబైల్ ఫోన్లలో వాడే సాంకేతికతను ఈ రోబో తయారీలో ఉపయోగించారు. అంటే మొబైల్ ఫోన్లలో ఉపయోగించే ఎలక్ట్రానిక్స్‌ను ఉపయోగించి రోబో వీలైనంత స్వతంత్రంగా ఆలోచించేలా వీరు రూపొందించారు. దీనికి తోడు వాహనాల చలనానికి కారణమయ్యే గేర్‌బాక్స్ సాంతకేతికతను కూడా ఈ రోబో తయారీలో పరిశోధకులు ఉపయోగించుకున్నారు. శస్త్ర చికిత్స చేయగల ప్రపంచంలోనే అతి చిన్నదైన ఈ రోబో మనిషి చేతిని పోలి ఉంటుంది. ఇప్పటిదాకా జరుగుతున్న పెద్ద శస్త్ర చికిత్సలకు బదులుగా ఈ రోబోతో చిన్నచిన్న గాట్లతో శస్త్ర చికిత్స పూర్తి చేయవచ్చు. హెర్నియా సరిచేయడం, పురీషనాళం, పెద్దపేగు, ప్రోస్టేట్, చెవి, ముక్కు, గొంతు శస్త్ర చికిత్సలను సైతం ఈ రోబోతో సులువుగా చేయవచ్చు. సంప్రదాయ శస్త్ర చికిత్సతో పోలిస్తే ఈ రోబో సర్జరీతో రక్తస్రావం, బాధ చాలా తక్కువగా ఉండడంతో పాటు రోగి ఎంతో త్వరగా కోలుకుంటాడు. శస్త్ర చికిత్స సమయంలో వైద్యుడు ఈ రోబోను త్రీడీ తెర సాయంతో నియంత్రిస్తూ ఉంటాడు. వచ్చే ఏడాది ఈ రోబోను ప్రారంభించడానికి సన్నాహాలు జరుగుతున్నాయి. అయితే ఈ రోబోను ముందు లాప్రోస్కోపిక్ శస్త్ర చికిత్స చేసేలా రూపొందిస్తున్నామని చెబుతున్నారు శాస్త్రవేత్తలు.



హెల్దీ డైట్

మెదడుకు శక్తి ఇలా..

మొబైల్ ఫోన్‌నీ, పర్సనల్ డైరీనీ అలా వదిలేసి వెళ్లిపోవడం, బీరువా తాళాలు ఎక్కడ పెట్టామో గుర్తుకు రాక తలపట్టుకు కూర్చోవడం ఇవేమైనా మామూలు కష్టాలా? అలా అని ప్రతిదానికీ వార్ధక్యాన్నే తిట్టుకుంటే ఎలా? చాలా సార్లు ఈ మరిచిపోవడం వెనుక పోషకాహార లోపాలే కారణం. ఈ లోపాలు ఆలోచనల అస్పష్టతకు కారణమవుతాయి. ఏకాగ్రతా స్థాయిని, వివేకాన్నీ, స్పందించే వేగాన్నీ తగ్గిస్తాయి. వాస్తవానికి మెదడు చక్కగా పనిచేసేలా చేయడంలో ఇనుము పాత్ర చాలా కీలకం. మెదడుతో సహా ధాతువులన్నింటికీ ఆక్సిజన్‌ను కొనిపోయేది ఇనుమే. ఒకవేళ ఈ ఇనుమే సరిపడా అందకపోతే ధాతువులన్నీ ఆక్సిజన్ కోసం విలవిల్లాడతాయి. ఈ క్రమంలో నీరసం, మతిమరుపు, ఏకాగ్రతా లోపాలు, చైతన్యం తగ్గిపోవడం, ఏ విషయం మీదా ఎక్కువ సేపు మనసు నిలపలేకపోవడం దేని మీదా శ్రద్ధ లేకపోవడం, చంచలంగా ఉండడం, కార్యదక్షత తగ్గిపోవడం వంటి సమస్యలు తలెత్తుతాయి. అందువల్ల ఇనుము ఎక్కువగా లభించే ఆకుకూరల, ఎండు కర్జూర వంటివి తరుచూ తీసుకోవడం చాలా అవసరం. ఇనుప పాత్రల్లో వంట చేయడం వల్ల కూడా కొంత ప్రయోజనం ఉంటుంది. సి-విటమిన్ ఎక్కువగా ఉండే నిమ్మ, కమల, బత్తాయి, ద్రాక్షపండ్లను ప్రతిరోజూ తినడం కూడా చాలా అవసరం. వీటితో పాటు పాల ఉత్పత్తులు, అరటి పండ్లు కూడా తరుచూ తీసుకోవాలి.



నివేదన

తెలుసుకొని మసులుకో!

పూర్వం ఒక గ్రామంలో భార్యభర్తలు ఉండేవారు. భర్త చిరుద్యోగి. న్యాయంగా సంపాదించేవాడు. ఉన్నదాంట్లో తృప్తిగా బతకాలని అనుకునేవాడు. అతడి భార్య మాత్రం అందుకు విరుద్ధంగా వ్యవహరించేది. డబ్బును మంచినీళ్ల ప్రాయంగా ఖర్చు చేసేది. భర్త ఎంత నచ్చజెప్పినా ఆమెలో మార్పు రాలేదు. చివరికి తమ ఊరు శివారులో ఉంటున్న ఒక యోగి దగ్గరకు వెళ్లాడు భర్త. తన భార్య సంగతి చెప్పి ఎలాగైనా పరిష్కారం చూపాలని కోరాడు. మర్నాడు యోగి ఆ దంపతుల ఇంటికి వెళ్లాడు. ఇంటి యజమాని భార్యను పిలిచి.. "అమ్మా! నా పిడికిలి ఎప్పుడూ బిగించి ఉందనుకో..! నా గురించి నీవు ఏమనుకుంటావు?" అని ప్రశ్నించాడు. "స్వామి! బహుశా ఏదో లోపం ఉందనుకుంటాను" అని బదులిచ్చింది. "మరి నా పిడికిలి ఎప్పుడూ తెరిచే ఉందనుకో! అప్పుడేమనుకుంటావు" అని మళ్లీ అడిగాడు యోగి. "అది కూడా ఏదో లోపమనే భావిస్తాను" అని బదులిచ్చింది యజమాని భార్య. అప్పుడు యోగి నవ్వుతూ "తల్లీ! ఏ విషయంలోనైనా సమతౌల్యం పాటించాలి. లేకపోతే అది ఒక లోపంగా కనిపిస్తుంది. డబ్బు విషయంలోనూ అంతే! మితిమీరిన ఖర్చులు చేటు తెస్తాయి. ఆర్థిక పరిస్థితిని దెబ్బతీస్తాయి. డబ్బు ఎప్పుడు ఖర్చు చేయాలో.. ఎప్పుడు జాగ్రత్త చేయాలో తెలుసుకొని మసులుకోకపోతే.. సంసారం నరకంగా మారుతుంది. నీ భర్తను అర్థం చేసుకుంటావని ఆశిస్తున్నాను" అని చెప్పి యోగి అక్కడి నుంచి వెళ్లిపోయాడు.

యోగి మాటలు ఆమెకు కనువిప్పు కలిగించాయి. అప్పటి నుంచి ఖర్చులు తగ్గించి భర్తతో కలిసి సుఖంగా జీవనం సాగించింది.



డైలీ సుడోకు - 160

			8	6	5			4
	2			7		8	6	9
		2			1		8	
	1		5		8		3	
	9		6			4		
4	6	1		5			7	
7			2	1	6			

ఎలా పూరించాలి?


ప్రతి బాక్స్‌లోనూ 9 గళ్లు ఉంటాయి.

నిలువుగానూ, అడ్డంగానూ ప్రతీ లైనులోనూ 1 నుంచి 9 వరకు అంకెలను పూరించాలి.

ఒకసారి పూరించిన అంకెను తిరిగి వాడకూడదు.

నిన్నటి సుడోకు- 159 సమాధానం


[illegible]



'హలో!' అంటున్న అఖిల్

అఖిల్ కథానాయకుడిగా నటిస్తోన్న రెండో చిత్రానికి 'హలో!' అనే టైటిల్ ఖరారు చేశారు. 'మనం' ఫేమ్ విక్రమ్ కె. కుమార్ దర్శకత్వం వహిస్తోన్న ఈ చిత్రాన్ని అన్నపూర్ణ స్టూడియోస్ పతాకంపై అక్కినేని నాగార్జున నిర్మిస్తున్నారు. మలయాళ దర్శకుడు ప్రియదర్శన్ కుమార్తె కల్యాణి ప్రియదర్శన్ నాయికగా పరిచయమవుతోంది. సోమవారం ఈ సినిమా టైటిల్‌ను ప్రకటిస్తామంటూ రెండో రోజుల ముందుగానే చెప్పిన నాగార్జున.. ఆ టైటిల్‌కు సంబంధించి ఒక క్లూ కూడా ఇచ్చారు. తన 'నిర్ణయం' చిత్రంలోని 'హలో గురూ ప్రేమకోసమేరోయ్ జీవితం' పాటలో ఆ టైటిల్ దాగుందన్నారు. అప్పట్నించీ రకరకాల టైటిళ్లు ప్రచారంలోకి వచ్చాయి. వాటన్నింటికీ తెరదించుతూ పాటలోని తొలి రెండు అక్షరాలైన 'హలో!'యే సినిమా టైటిల్ అంటూ తన ట్విట్టర్ ఖాతా ద్వారా రాత్రి ఎనిమిది గంటలకు నాగార్జున ప్రకటించారు. పలువురు హీరో హీరోయిన్లతో 'హలో!' అని చెప్పించిన వీడియో క్లిప్పును పోస్ట్ చేశారు. మొదట మూడు అంకెలు లెక్కపెట్టి, 'హలో!' అని ఎన్టీఆర్ అనగా, తర్వాత వరుసగా కాజల్ అగర్వాల్, ప్రభాస్, శ్రుతి హాసన్, నాగచైతన్య, రామ్‌చరణ్, వరుణ్‌తేజ్, సమంత, సూర్య, నాని, వెంకటేశ్, రాజమౌళి, రకుల్‌ప్రీత్, రానా 'హలో!' అని చెప్పారు. తర్వాత నాగార్జున "ఆర్ యు రెడీ.. నాన్నా! మీరే చెప్పండి" అనగానే 'ఇద్దరు మిత్రులు' చిత్రంలో అక్కినేని నాగేశ్వరరావు 'హలో.. హలో..' అంటూ పాట పాడటాన్ని చూపించారు. గమనించాల్సిన విషయమేమంటే 'హలో!' అనే మాటతో హీరోయిన్ కల్యాణికి కూడా సంబంధం ఉండటం. 'నిర్ణయం'ను రూపొందించింది ఆమె తండ్రి ప్రియదర్శనే! 'హలో!'ను డిసెంబర్ 22న విడుదల చేయనున్నారు.

ఎన్‌బీకే 102 సెట్స్‌పై నయనతార



బాలకృష్ణ కథానాయకుడిగా నటిస్తోన్న 102వ చిత్రం షూటింగ్ రామోజీ ఫిల్మ్‌సిటీలో జరుగుతోంది. కె.ఎస్. రవికుమార్ దర్శకత్వంలో సి.కె. ఎంటర్‌టైన్‌మెంట్స్ ప్రై. లిమిటెడ్ పతాకంపై సి. కల్యాణ్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ సినిమా సెట్స్‌పై నాయిక నయనతార సోమవారం అడుగుపెట్టింది. బాలకృష్ణతో ఆమెకు ఇది మూడో చిత్రం. మాస్ యాక్షన్ ఎంటర్‌టైనర్‌గా రూపొందుతోన్న ఈ చిత్రం గురించి నిర్మాత కల్యాణ్ మాట్లాడుతూ "ఇంతకు ముందు చేసిన 'సింహా', 'శ్రీరామరాజ్యం' వంటి హిట్ సినిమాల తర్వాత బాలకృష్ణ, నయనతార కాంబినేషన్‌లో వస్తున్న సినిమా ఇది. ఆ సినిమాల స్థాయిలోనే ఇందులోనూ వాళ్ల మధ్య మంచి కెమిస్ట్రీ ఉంటుంది. నయనతార నటించే సన్నివేశాలు సోమవారం మొదలయ్యాయి" అని చెప్పారు.

విగ్రహం దొరికింది!

- బాసర ఆలయ ఉత్సవ విగ్రహంపై వీడిన ఉత్కంఠ... పండితుని బీరువాలోనే లభ్యం

బాసర, ఆగస్టు 21: బాసర సరస్వతీ దేవాలయంలో ఉత్సవ విగ్రహం మాయంపై ఉత్కంఠ వీడింది. ఆలయ ప్రధానార్చకుడి అధీనంలో ఉండే బీరువాలోనే లభ్యమైంది. అయితే, బీరువాలో లభించిన విగ్రహం.. నల్లగొండ జిల్లా దేవరకొండలో పూజకు తీసుకెళ్లిన విగ్రహం ఒకటేనా కాదా అనేది విచారణలో తేలనుంది. ఆలయ పండితులు దేవస్థానం నుంచి అమ్మవారి విగ్రహాన్ని గత నెల 28న దేవరకొండకు తీసుకెళ్లి అక్కడ ప్రైవేటుగా పూజలు నిర్వహించిన విషయం తెలిసిందే. దాంతో ఆలయ ప్రధాన అర్చకుడు సంజీవ్ కుమార్, రుత్వికుడు ప్రణవ్‌లను అధికారులు సస్పెండ్ చేశారు. పోలీస్ స్టేషన్‌లో కేసు కూడా నమోదైంది. ఘటన జరిగిన వెంటనే సంజీవ్‌కుమార్ అధీనంలోని రెండు బీరువాలను సీజ్‌చేశారు. అప్పటి నుంచీ ఆయన అజ్ఞాతంలో ఉండడంతో సీజ్ చేసిన రెండు బీరువాల తాళాలను తహసీల్దార్ వెంకటరమణ, ముథోల్ సీఐ రఘుపతి, ఆలయ ఈవో సుధాకర్‌రెడ్డిల సమక్షంలో సోమవారం పగులగొట్టారు. పంచనామా నిర్వహించి అందులో ఉన్న వస్తువులను నమోదు చేసుకున్నారు. స్టోరేజ్ గదిలోని బీరువాలో వెండిపాత్రలు, అమ్మవారికి అలంకరించే బంగారం, వెండి ఆభరణాలు, పూజకు వినియోగించే ఇతర వస్తువులు లభించాయి. ఇవన్నీ అమ్మవారి నిత్య పూజకు వినియోగించేవి కావడంతో పండితులఅధీనంలోనే ఉంటాయి. అర్చకుల విశ్రాంతి గదిలో ఉన్న మరో బీరువాలో కిలోకుపైగా బరువున్న అమ్మవారి పంచలోహ విగ్రహాన్ని కనుగొన్నారు. అలాగే, పలకలు, నోట్‌బుక్‌లు, వీఐపీలను సత్కరించే శాలువాలు, కొంత నగదు లభించాయి.



పూజ వద్ద అక్షరాభ్యాసం చేయిస్తున్న పండితుడు(ఫైల్)

విగ్రహం చుట్టూ అనుమానాలు

దేవస్థానంలో పరిపాలనలోపాలు, పండితుల ఇష్టారాజ్యం అధికారుల విచారణలో బయటపడింది. రికార్డుల ప్రకారం ఉండాల్సిన 8 విగ్రహాలూ ఉన్నాయని ఆలయ అధికారులు, పండితులు ప్రకటించారు. మరి, సోమవారం బీరువాలో దొరికిన విగ్రహం ఎక్కడిదనే వివరాలు ఆలయ అధికారుల వద్ద లేవు. స్టోర్ రూం బీరువాలో నుండి పండితుడు విగ్రహాన్ని తీసుకువెళ్లాడని దేవస్థాన స్వీపర్ ఆలయ అధికారులకు లిఖితపూర్వకంగా రాసిచ్చింది. సోమవారం మాత్రం ఆ విగ్రహం విశ్రాంతి గదిలోని బీరువాలో లభించింది. అమ్మవారి విగ్రహం విషయంలో ప్రతి అంశం పొంతన లేకుండా ఉందని, విగ్రహంపై దేవస్థాన అధికారులకే స్పష్టత లేదని విమర్శలొస్తున్నాయి.



పండితుడి బీరువాలో లభించిన విగ్రహం

వివాదం మళ్లీ మొదటికి!

- ప్రాజెక్టులపై 2 రాష్ట్రాల ఫిర్యాదు
- డీపీఆర్‌లను సమర్పించాలని కృష్ణా బోర్డు ఆదేశం.. నేడు భేటీ

హైదరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): కృష్ణా నదిపై నిర్మిస్తున్న ప్రాజెక్టులకు సంబంధించిన వివాదం మళ్లీ మెదటికొచ్చింది. కొత్త ప్రాజెక్టులపై రెండు తెలుగు రాష్ట్రాలు పరస్పర ఫిర్యాదులు చేయడంతో వీటికి సంబంధించిన సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్)ల సమాచారాన్ని సమర్పించాలని కృష్ణా బోర్డు ఆదేశించింది. ఈ ప్రాజెక్టుల వివాదంపై చర్చించనున్నట్టు ప్రకటించింది. కృష్ణా బోర్డు 6వ సమావేశం మంగళవారం ఉదయం విజయవాడలో నిర్వహించాలని నిర్ణయించారు. ఇందులో చర్చించే అంశాలకు సంబంధించిన సమాచారాన్ని ఇరు రాష్ట్రాలకు బోర్డు పంపించింది. సమాచారం అందించాల్సిన ప్రాజెక్టులకు సంబంధించిన పేర్లతో సహా వివరాలను కోరింది. తెలంగాణ ప్రభుత్వం వాటర్ గ్రిడ్ పేరిట మిషన్ భగీరథ ప్రాజెక్టును చేపట్టిన విషయం తెలిసిందే. ఈ ప్రాజెక్టు ద్వారా మంచినీటిని అందించడానికి కోసం కృష్ణా, గోదావరి నదుల నీటిని ఉపయోగించాలని నిర్ణయించారు. అయితే బోర్డు కోరిన సమాచారంలో వాటర్ గ్రిడ్ ప్రాజెక్టు అంశం కూడా ఉండడం విశేషం. దాంతో పాటు పాలమూరు రంగారెడ్డి డిండి, భక్తరామదాసు, తుమ్మిళ్ల వంటి ప్రాజెక్టులు, కల్వకుర్తి సామర్థ్యం పెంపు అంశానికి సంబందించిన డీపీఆర్‌లను సమర్పించాల్సిందిగా బోర్డు రాష్ట్రానికి సూచించింది. అలాగే ఏపీలో నిర్మిస్తున్న ముచ్చుమర్రి, గుండ్రెవుల, గాజుదిన్నె, గురురాఘవేంద్ర, పులికమ, సిద్ధపురం, శివభాష్యం, మున్నేరు, ఆర్‌డీఎస్ కుడి కాల్వ వంటి ప్రాజెక్టులకు సంబంధించిన డీపీఆర్‌లను సమర్పించాలని సూచించింది. ప్రాజెక్టులపై వివాదం ముగిసిందనుకుంటున్న సమయంలో మళ్లీ వీటికి సంబంధించి డీపీఆర్‌లను ఇవ్వాలని బోర్డు చెప్పడంతో పాటు, వీటిపై చర్చను చేపట్టడం ద్వారా వివాదం మరింత పెరిగే అవకాశం ఉందని భావిస్తున్నారు. అలాగే 2017-18 సంవత్సరంలో నీటి కేటాయింపు, వాడకం వంటి విషయాలపైనా బోర్డులో చర్చించనున్నారు. మైనర్ ఇరిగేషన్ రంగంలో ఉపయోగించిన నీటి లెక్కలను కూడా సమర్పించాలని సూచించింది. వీటితో పాటు టెలిమెట్రీ యంత్రాల ఏర్పాటు, బోర్డుకు బఫర్ నిధుల కోసం ఇరు రాష్ట్రాలు చెరో రూ. 5 కోట్ల డిపాజిట్ వంటి అంశాలపైనా సమావేశంలో చర్చించనున్నారు.







రాజ్‌భవన్‌లో ఉపరాష్ట్రపతి వెంకయ్యనాయుడుకు పౌరసన్మానం సందర్భంగా ఆయనకు బొట్టు పెట్టి, అత్తరు పూసి పన్నీరు చల్లుతున్న సీఎం కేసీఆర్

గంధము పూయరుగా..

ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడికి పౌర సన్మానాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. కవులు, పండితులు కవిత్వం, సాహిత్యంతో అలరించగా.. యాదాద్రి లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానం పూజారులు వెంకయ్యనాయుడికి వేద ఆశీర్వచనాలు అందించారు. వెంకయ్య నాయుడికి కేసీఆర్ గంధం పూశారు. బొట్టు పెట్టారు. సెంటు రాశారు. పన్నీరు చల్లారు. నెమలి జ్ఞాపిక తోపాటు ప్రశంసా పత్రాన్ని అందజేశారు. కాకతీయ తోరణంతో కూడిన జ్ఞాపికను గవర్నర్ బహూకరించారు. కార్యక్రమానికి కాంగ్రెస్, టీడీపీ దూరంగా ఉన్నాయి. మజ్లిస్ నుంచి మాత్రం ప్రతినిధులు హాజరయ్యారు.

తెలుగే వెలుగు

(మూడోపేజీ తరువాయి)

పరిష్కరించుకోండి. రెండోది తెలుగుకు ప్రాధాన్యం ఇవ్వండి. తెలుగు భాష ఔన్నత్యాన్ని కాపాడండి. ప్రజలకు అర్థమయ్యే భాషలో పాలన సాగించండి" అని ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులను కోరారు. తెలుగును పరిపాలన, వ్యవహారిక భాషగా అమలు చేయాలని సూచించారు. ఉప రాష్ట్రపతిగా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలి సారిగా రాష్ట్రానికి వచ్చిన ఆయనకు తెలంగాణ ప్రభుత్వం సాదరంగా స్వాగతం పలికి.. రాజ్ భవన్‌లో ఘనంగా పౌర సన్మానం చేసింది. అనంతరం వెంకయ్య మాట్లాడుతూ, సమస్యలను అర్థం చేసుకొని పరస్పరం ప్రయోజనం కలిగేలా రెండు రాష్ట్రాలు వ్యవహరించాలని అభిలషించారు. "కొన్ని తేడాలు, అభిప్రాయ భేదాలు ఉంటాయి. కూర్చుని వాటిని సామరస్యంగా పరిష్కరించుకోవాలి. రెండు రాష్ట్రాలు కలిసి పనిచేయాలి. దేశంలోనే మంచి రాష్ట్రాలుగా పేరు ప్రఖ్యాతులు తెచ్చుకోవాలి. రాష్ట్రం విడిపోయింది ఒకరికి వ్యతిరేకంగా కాదు. ఎవరి రాష్ట్రాన్ని వారు పరిపాలించుకోవడానికి! త్వరితగతిన అభివృద్ధి చెందడానికే! న్యాయమైన వాటా కోసం ఉద్యమించారు. కలిసి కలహించుకునే దానికన్నా విడిపోయి సహకరించుకోవడం మేలనే భావనతో తెలుగు ప్రజలు రెండు రాష్ట్రాలుగా విడిపోయినా ప్రపంచం దృష్టిలో మనమంతా తెలుగువారమే. తెలుగు వారమైనందుకు గర్వించాలి" అని హితవు పలికారు. తెలుగులో పద్యం, గద్యం వినే అవకాశం తగ్గిపోతోందని ఆవేదన వ్యక్తం చేసిన ఆయన.. ఈ సందర్భంగా సినారెను గుర్తు చేసుకున్నారు. "మహాకవి సినారె రాజు కాదు. సాహిత్య ప్రపంచంలో రారాజు. శ్రీనాథ సార్వభౌముడి సాహి త్యం ఆయనలో ఉంది. పాల్కురికి సోమనాథుడు, పోతన సినారెలో కనిపిస్తారు" అని చెప్పారు.

ఇబ్బందికరంగా ఉంది...

నిత్యం ప్రజలతో అనుబంధం మధ్య పెరిగిన తనకు కొత్త వాతావరణం(ఉప రాష్ట్రపతి) ఇబ్బందికరంగా ఉందని, దీనిని ఎలా అధిగమించాలో చూస్తున్నానని వెంకయ్య తెలిపారు. అసెంబ్లీ, లోక్‌సభ, రాజ్యసభలు జరుగుతున్న తీరు కొంత మందికి ఆందోళన, బాధ కలిగిస్తోందని, సభల పనితీరు మారాలని అన్నారు. ప్రణబ్ ముఖర్జీ చెప్పినట్లు.. డిస్కస్, డిబేట్, డిసైడ్ అన్న త్రీడీలకే సభలు పరిమితం కావాలని, నాలుగో 'డి' అయిన డిజాస్టర్ కాకూడదని అభిలషించారు.

సన్మానం.. షడ్రసోపేత భోజనం

కేసీఆర్ ప్రసంగం, కవులు, పండితుల సాహిత్యం విన్న తర్వాత తనకు నిజంగా షడ్రసోపేత భోజనం తిన్నంత సంతోషంగా ఉందని వెంకయ్య ఆనందం వ్యక్తం చేశారు. "మంచి భోజనం పెడతామని కేసీఆర్ అన్నారు. కానీ, కేసీఆర్ మాటలు, కవుల సాహిత్యంతో షడ్రసోపేత భోజనం చేసినట్లుంది. సన్మానం పేరుతో చక్కగా, సంప్రదాయబద్ధంగా, సాహిత్యపరంగా, సాంస్కృతికంగా ఏర్పాట్లు చేయడం సంతోషాన్ని కలిగించింది. కేసీఆర్ నా గురించి అన్న మాటలు కాదు. వాటిని నేను దేశమంతా వింటుంటాను. కానీ, కేసీఆర్ మాట్లాడిన భాష, దానిలోని మాధుర్యం, ఆ సాహిత్యం.. అది నేలతో, జనంతో, జన జీవితంతో ముడిపడిన విధానం, దానిని చక్కగా స్థానిక మాండలిక భాషలో మాట్లాడడం నాకు నచ్చింది. ఇలాంటి ప్రసంగాలు వింటే ఆనందంగా ఉంటుంది" అని సంతోషం వ్యక్తం చేశారు. కేసీఆర్ జనం భాషలో మాట్లాడతారని, జనంతోనే ఉంటారని కొనియాడారు. "తెలంగాణ నేల నేను పారాడింది. పుట్టింది నెల్లూరు. చదివింది విశాఖపట్నం. ఉద్యమాలు చేసింది విజయవాడలో. ఆ తర్వాత రాజకీయంగా పెరిగింది.. ఎదిగి.. ఒదిగింది హైదరాబాద్‌లోనే. 1978లో హైదరాబాద్‌కు వచ్చా. రాజకీయ కేంద్రం కొంతకాలం ఢిల్లీ అయినా నివాసం ఇక్కడే. తెలంగాణ ప్రాంతం అంటే ఎంతో ఇష్టం. నేను పర్యటించని మండలాలు, తాలూకాలు తెలంగాణలో లేవు" అని చెప్పా రు.



వెంకయ్యతో మాట్లాడుతున్న టీఎస్‌పీఎస్సీ చైర్మన్ ఘంటా చక్రపాణి

ఎన్టీఆర్‌తో గుర్తింపు.. వెంకయ్యతో గౌరవం

- వెంకయ్య ఉప రాష్ట్రపతి కావడం మనకు గర్వకారణం
- ఆయన ఆత్మీయత ఆనందపరిచింది: కేసీఆర్
- వెంకయ్య అద్భుతమైన వక్త: నరసింహన్

హైదరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): "ఢిల్లీకి తెలుగువారు వెళితే మదరాసీలు అని చెప్పుకొనేవారు. ఎన్టీఆర్ రాజకీయాల్లోకి వచ్చిన త ర్వాత తెలుగు వారనే ప్రత్యేకత, గుర్తింపు వచ్చిం ది. వెంకయ్య నాయుడుతో ఢిల్లీలో మన గౌరవం పెరిగింది" అని సీఎం కేసీఆర్ వ్యాఖ్యానించారు. వెంకయ్య మన తెలుగు బిడ్డ అని, తెలుగు వారికి ప్రత్యేకత నిలబెట్టడంలో దిట్ట అని కొనియాడారు. ఉప రాష్ట్రపతిగా ఎన్నికయ్యాక దేశంలోనే తొలి సారిగా ఆయనను గౌరవించుకునే అవకాశం తెలంగాణకు వచ్చిందని చెప్పారు. ఉప రాష్ట్రపతి గా బాధ్యతలు స్వీకరించిన అనంతరం తొలి సారిగా రాష్ట్రానికి వచ్చిన ఆయనకు తెలంగాణ ప్రభుత్వం సాదరంగా స్వాగతం పలికి.. రాజ్ భవన్‌లో ఘనంగా పౌర సన్మానం చేసింది. అనం తరం కేసీఆర్ మాట్లాడారు. "మన మధ్య ఉన్న వ్యక్తి.. ఎదుగుతూ, ఎదుగుతూ.. ఒదుగుతూ, ఒదుగుతూ అత్యున్నత శిఖరం ఎక్కడం మనందరికీ గర్వాన్ని కలిగించే అంశం. ఏదీ ఒక్క రోజులో సాధ్యం కాదు. పదవులు చాలా మందికి వస్తాయి. కానీ, ఆ పదవికి వన్నె తేవడం, వన్నె తెచ్చేలా మనల్ని మనం తీర్చిదిద్దుకోవడం చాలా కష్టం. ఊరికే తమాషాకు ఏదీ రాదు. నాలుగుసార్లు ఎంపీగా, కేం ద్రంలో మంచి పోర్ట్‌ఫోలియోలో, అద్భుతమైన మంత్రిగా, వీటన్నింటినీ మించి జాతీయ స్థాయిలో బీజేపీ అధ్యక్షుడిగా చేశారు. ఆరోజే మనకు గౌరవం పెరిగింది" అని కేసీఆర్ చెప్పారు.

వక్త కావాలంటే కృషి, అధ్యయనం ఉండాలి

"వెంకయ్య ఊరికే ఉప రాష్ట్రపతి కాలేదు. ఒక దీక్షతో వచ్చారు. అద్భుత వక్త మాట్లాడుతుంటే మనమందరం ఎంజాయ్ చేస్తుంటాం. వక్త ఉత్తగా ఎదగడు. దాని వెనుక చాలా కృషి ఉంటుంది. ఉపన్యాసంలో అద్భుతమైన పదాల కూర్పు, భాష.. ఆ భాషలో నుంచి ఉట్టిపడే భావం కలగలిస్తే తప్ప అది పండదు. దానిని పండించడంలో అద్భుతమైన వక్త వెంకయ్య" అని సీఎం కొనియాడారు. దక్షిణ భారతీయులకు హిందీ రాదనే వాదన ఉందని, తెలుగులోనే కాదు.. హిందీలో విలేకరుల సమావేశం పెట్టినా వెంకయ్య అద్భుత ఉపన్యాసం చెప్పేవారని గుర్తు చేసుకున్నారు. వెంకయ్య గొప్ప వక్త కావడం వెనక కృషి, అధ్యయనం, పరిశీలన ఉందన్నారు. "వెంకయ్య ప్రసంగం వినే భాగ్యం నాకు 1980లోనే కలిగింది. నేను పీజీ కంప్లీట్ చేసి, విద్యార్థి దశ నుంచి కొంచెం విప్లవ రాజకీయాలవైపు ఆలోచిస్తున్న సమయం. ఎమర్జెన్సీ తర్వాత జైలు నుంచి రిలీజై సుబ్రమణ్యస్వామితో కలిసి వెంకయ్య సిద్దిపేట వచ్చారు. ఆ రోజుల్లో వ్యంగ్యం ఆయన ప్రసంగంలో ఎక్కువగా ఉండేది. ఆ తర్వాత బాగా పరిపక్వత చెందారు. ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా మాట్లాడారు" అని చెప్పారు.

బడుగు వర్గాలకు ఆప్తుడు: దత్తాత్రేయ

వెంకయ్య బడుగు, బలహీనవర్గాలకు ఆత్మీయుడని కేంద్ర మంత్రి దత్తాత్రేయ అన్నారు. గ్రామీణాభివృద్ధి శాఖంటే ఎంతో ఇష్టమని, 5 లక్షల గ్రామాలకు సడక్ యోజన కింద రోడ్లు వేయించారని చెప్పారు.

వెంకయ్యకు రెండు పదవులు: గవర్నర్

తెలుగువారు అత్యున్నతమైన పదవిని చేపట్టడం గొప్పదినమని గవర్నర్ నరసింహన్ అన్నారు. 1972లో జై ఆంధ్ర ఉద్య మంలో వెంకయ్య ప్రసంగాలు విన్నానని, ఆయన అద్భుత వక్త అని కొనియాడారు. ఉషాపతిగా ఉంటా, ఉప రాష్ట్రపతిగా ఉండను అంటూ ఇప్పుడు రెండు పదవులూ చేపడుతున్నారని గవర్నర్ చమత్కరించారు.

త్వరలో టెక్స్‌టైల్ పార్కుకు శంకుస్థాపన

- వరంగల్ అభివృద్ధిపై ప్రత్యేకంగా సమీక్షిస్తా: కేటీఆర్



హైదరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): వరంగల్ జిల్లాలో టెక్స్‌టైల్ పార్కుతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలకు సీఎం కేసీఆర్ త్వరలో శంకుస్థాపన చేస్తారని మంత్రి కేటీఆర్ తెలిపారు. వరంగల్ పట్టణ అభివృద్ధి కార్యక్రమాలపై ఉప ముఖ్యమంత్రి కడియం ఆధ్వర్యంలో ఉమ్మడి వరంగల్ జిల్లా ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు సోమవారం క్యాంపు కార్యాలయంలో కేటీఆర్‌తో భేటీ అయ్యారు. వరంగల్‌లో అభివృద్ధి కార్యక్రమాలు, ప్రగతి, పెండింగ్ పనులను మంత్రి దృష్టికి తెచ్చారు. సీఎం కేసీఆర్ ఆశించిన మేరకు వరంగల్‌లో మార్పులు తేవాలని కేటీఆర్ సూచించారు. అందుకు తీసుకోవాల్సిన చర్యలు, ప్రణాళికలపై త్వరలో వరంగల్‌లో తాను ప్రత్యేకంగా సమీక్ష నిర్వహిస్తానన్నారు. వరంగల్‌నగరానికి ప్రభుత్వం ప్రత్యేక ప్రాధాన్యతనిస్తోందని, ప్రత్యేకనిధులు కూడా అందించిందన్నారు.

డ్రగ్స్ మసాజ్!

(మూడోపేజీ తరువాయి)

విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. థాయిలాండ్, మకావూ తదితర దేశాల్లో దొరికే ఎంజాయిమెంట్లన్నీ ఇప్పుడు హైదరాబాద్ నడిబొడ్డునే అందిస్తున్నామని తెలిపినట్లు సమాచారం. సిద్ధార్థ్ జీవితం గురించి తెలుసుకున్న పోలీసులు కూడా నివ్వెరపోయినట్లు తెలిసింది. సైబరాబాద్ పోలీసులు శని, ఆదివారాల్లో పెద్ద ఎత్తున స్పాలు, థాయ్ మసాజ్ కేంద్రాలపై దాడులు చేసిన సంగతి తెలిసిందే. పలు స్పాలు నిర్వహిస్తోన్న సిద్ధార్థ్‌తోపాటు మరికొందరిని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. స్పాల్లో వ్యభిచారం ఎలా నిర్వహిస్తున్నా రు? ఏయే సేవకు ఎంతెంత ఫీజులు? ఎలా వసూలు చేస్తున్నారు? రెగ్యులర్‌గా వచ్చే వారెవరు? కస్టమర్ల నిర్వహణ ఎలా ఉంటోంది? అన్న అంశాలపై ఆరా తీశారు. స్పాల నిర్వహణ, దాని పేరిట సాగుతోన్న చీకటి దందాకు సిద్ధార్థే కింగ్‌పిన్ అని ఇతర నిందితులు వాంగ్మూలం ఇచ్చినట్లు తెలిసింది. దీంతో పోలీసులు అతన్ని ప్రత్యేకంగా విచారిస్తున్నారు. తొలుత అతను సమాచారం ఇచ్చేందుకు బెట్టు చేశాడని, పోలీసులు తమదైన శైలిలో విచారణ మొదలుపెట్టేసరికి చీకటి కోణాలతో పాటు తన జీవితానికి సంబంధించిన అంశాలను వెల్లడించినట్లు తెలిసింది. స్పాల నిర్వహణలోకి రాకముందే బాగా జల్సా జీవితాన్ని గడిపానని, అప్పట్లోనే పలు వ్యసనాలకు బాగా డబ్బు ఖర్చు చేశానని తెలిపినట్లు తెలిసింది. ఇక స్వయంగా స్పాల వ్యాపారంలోకి వచ్చాక.. తనతోపాటు ఇతరుల తెరచాటు అవసరాలు తీర్చడానికే థాయ్ మసాజ్ నిర్వహించినట్లు అంగీకరించినట్లు సమాచారం. విశ్వసనీయ సమాచారం మేరకు.. బిజినెస్‌లో విపరీతంగా డబ్బు వస్తుండటంతో కొకైన్ వంటి డ్రగ్స్‌కు తాను అలవాటుపడ్డానని తెలిపినట్లు సమాచారం. ఇక, థాయ్ మహిళలను హైదరాబాద్‌కు రప్పించడం ఖరీదైన ప్రక్రియగా మారడంతో మన దేశంలోని ఈశాన్య ప్రాంతాలైన త్రిపుర, నాగాలాండ్, అసోం, మిజోరాం వంటి ప్రాంతాల నుంచి ఎంపిక చేసిన అమ్మాయిలను తీసుకొచ్చి శిక్షణ ఇప్పించినట్లు గుర్తించారు. బ్యాంకాక్, థాయ్‌లాండ్, మకావు, పటాయా తదితర క్యాసినో ఆటలు నిర్వహించే దీవులకు వెళ్లి వ చ్చేవాడినని పోలీసులకు సిద్ధార్థ్ వాంగ్మూలం ఇచ్చినట్లు సమాచారం. మకావు తరహాలో తన స్పా వ్యాపారాన్ని డెవలప్ చేయాలనుకున్నానని, అందుకే థాయ్ అమ్మాయిలను ఇక్కడకు తీసుకొచ్చానని చెప్పినట్లు సమాచారం.

నెల జీతాలకు థాయ్ అమ్మాయిలు

ప్రముఖ కాలేజీలో ఇంజనీరింగ్.. ఐర్లండ్‌లో ఉన్నత విద్యాభ్యాసం.. తండ్రి కేంద్ర ప్రభుత్వ విభాగంలో ఉద్యోగి. ఇది సిద్ధార్థ్ నేపథ్యం. జల్సాలకు అలవాటుపడే అతడు స్పా వ్యాపారంలోకి వచ్చాడు. తన అనుచరులు సర్ఫరాజ్ అలీ, వినయ్, అజయ్, మిగతా వారిని రంగంలోకి దిపాడు. స్పాలను విస్తరించాడు. ఓ ఈవెంట్లో అతనికి ముంబైలో ఉన్న థాయ్‌లాండ్ యువతి కేకా పరిచయమైంది. మసాజ్ సెంటర్లలో ఉద్యోగం పేరుతో థాయ్‌లాండ్, ఈశాన్య రాష్ట్రాల యువతులకు ఆమె వల వేసేది. నెలకు 50-90 వేల వరకు వేతనం ఆశ చూపేది. అందుకు అంగీకరించిన యువతులను సిద్ధార్థ్‌కు పరిచయం చేసేది. వారితో మొదట మసాజ్ చేయించిన సిద్ధార్థ్.. కస్టమర్ల కోరిక తీర్చితే వేతనంతోపాటు భారీగా కమీషన్ కూడా ఇస్తానని ఆశ చూపేవాడు. థాయిలాండ్‌లో వ్యభిచారం లీగలైజ్డ్ కావడంతో యువతులు అంగీకరించారు. ఇలా నెలకు కోటికిపైగా సంపాదించే వాడని పోలీసు అధికారి ఒకరు చెప్పారు. "మమ్మల్ని ఈ ఇరుకు గదుల్లో ఎందుకు ఉంచారు? వెంటనే పంపేయండి" అంటూ మసాజ్ సెంటర్లలో పట్టుబడిన థాయ్ యువతులు రెస్క్యూ హోం నిర్వాహకులతో వాగ్వాదానికి దిగారు. కాగా 34 మంది థాయిలాండ్ యువతులను స్వదేశానికి పంపడానికి సైబరాబాద్ పోలీసులు కసరత్తు చేస్తున్నారు.

పీవీఆర్‌కే ప్రసాద్ ఇక లేరు

(మూడోపేజీ తరువాయి)

తెల్లవారుజామున 2 గంటలకు గుండెపోటుతో తుది శ్వాస విడిచారు. ఐఏఎస్ అధికారిగానే కాక.. ఆధ్యాత్మికం, సాహిత్యం ఇలా పలు రంగాల్లో విశిష్టమైన సేవలు అందించి పేరుప్రఖ్యాతులు పొందారు. ఆయనకు భార్య గోపిక(67), కుమార్తె, కుమారుడు ఉన్నారు. 1941, ఆగస్టు 22న కాకినాడలో జన్మించిన ప్రసాద్.. 1966వ బ్యాచ్ ఐఏఎస్ అధికారిగా ఉమ్మడి ఏపీలో వివిధ జిల్లాల్లో సేవలందించారు. విశాఖ పోర్టు ట్రస్టు చైర్మన్‌గా, సమాచార శాఖ కమిషనర్‌గా, మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ డీజీగా విధులు నిర్వర్తించి మంచి పేరు తెచ్చుకున్నారు. సమాచార కమిషనర్‌గా ఉన్నప్పుడు తన మార్కు విధినిర్వహణతో ఒక వెలుగు వెలిగారు. ఆయన జీవితంలో తిరుమల తిరుపతి దేవస్థానానికి ప్రత్యేక స్థానం ఉంది. వెంకటేశ్వరస్వామి భక్తుడైన పీవీఆర్‌కే ప్రసాద్ ఐఏఎస్ అధికారిగానూ, పదవీ విరమణ చేశాకా టీటీడీ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారు. 1978-82 ప్రాంతంలో టీటీడీ ఈవోగా బాధ్యతలు నిర్వర్తించిన ఆయన తిరుమలలో విప్లవాత్మక సంస్కరణలను చేపట్టారు. రిటైర్ అయిన తర్వాతా.. టీటీడీ అభివృద్ధికి సంబంధించి ఏర్పాటైన పలు కీలక కమిటీలకు సారథ్యం వహించారు. టీటీడీ సలహాదారుగా నియమితులయ్యారు. ఆయన చనిపోయేనాటికి కూడా ఆ పదవిలో ఉన్నారు. తిరుమల ప్రాశస్త్యాన్ని తెలియజేస్తూ 'తిరుమల లీలామృతం', 'తిరుమల చరితామృతం', 'నాహం కర్తా, హరిః కర్తా' పేరుతో పుస్తకాలు రచించారు.

తెలుగు రాష్ట్రాలకు లోటు: తుమ్మల

రిటైర్డు ఐఏఎస్ అధికారి పీవీఆర్‌కే ప్రసాద్ మృతి తెలుగు రాష్ట్రాలకు తీరని లోటు అని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానం అభివృద్ధిలో ఆయన పాత్ర కీలకమైందని స్మరించారు. పీవీఆర్‌కే భౌతికకాయానికి సోమవారం నివాళులర్పించిన తుమ్మల, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.



పీవీఆర్‌కేకు నివాళి అర్పిస్తున్న బంధువులు

ప్రకంపనలు సృష్టించిన పుస్తకం..

రాష్ట్ర సర్వీసు నుంచి కేంద్ర సర్వీసులకు వెళ్లిన ఆయన నాటి ప్రధాని పీవీకి అదనపు కార్యదర్శిగా, మీడియా సలహాదారుగా సేవలందించారు. పీవీకి ఆయన మీడియా సలహాదారుగా ఉన్న సమయంలోనే.. దేశాన్ని కుదిపేసిన బాబ్రీ మసీదు ఘటన జరిగింది. నాడు జరిగిన సంఘటనలు, ఆ సమయంలో పీవీ ఏం చేశారనే విషయాలతోపాటు, ఐఏఎస్ అధికారిగా తాను విధులు నిర్వర్తించిన సమయంలో జరిగిన అనేకానేక రాజకీయ ఆసక్తిర విశేషాల సమాహారంగా 'అసలేం జరిగిందంటే' పేరుతో పీవీఆర్‌కే ప్ర సాద్ ఒక పుస్తకాన్ని రాశారు. 2010లో విడుదలైన ఆ పుస్తకం దేశవ్యాప్తంగా ప్రకంపనలు సృష్టించింది. అలాగే, 'పీఎంస్, సీఎంస్ అండ్ బియాండ్.. వీల్స్ బిహైండ్ ద వెయిల్' పేరు తో ఒక ఆంగ్ల పుస్తకాన్ని ప్రసాద్ రచించారు. కాగా.. పీవీఆర్కే ప్రసాద్ మృతి పట్ల గవర్నర్ నరసింహన్, ఏపీ సీఎం చంద్రబాబు, తెలంగాణ సీఎం కేసీఆర్, తెలంగాణ ఐఏఎస్ ఆఫీసర్ల సంఘం అధ్యక్షుడు బీపీ ఆచార్య సంతాపం ప్రకటించారు. ఏపీ ప్రభుత్వ మీడియా సలహాదారు పరకాల ప్రభాకర్, తెలంగాణ ప్రభుత్వ ప్రధాన సలహాదారు రాజీవ్ శర్మ, మాజీ ఎమ్మెల్యే జయప్రకాశ్ నారాయణ పీవీఆర్‌కే భౌతికకాయాన్ని సందర్శించి నివాళులర్పించారు. సోమవారం మధ్యాహ్నం పంజాగుట్ట శ్మశానవాటికలో ప్రసాద్ కుమారుడు సంజీవ ప్రసాద్ ఆయనకు అంత్యక్రియలు నిర్వహించారు.

రెండు కొత్త మెర్సిడెస్ బెంజ్ కార్లు



• ఒక్కోదాని ధర రూ.2 కోట్లకు పైనే

న్యూఢిల్లీ: జర్మన్ లగ్జరీ కార్ల దిగ్గజం మెర్సిడెస్ బెంజ్ సోమవారంనాడు దేశీయ మార్కెట్లోకి రెండు సరికొత్త కార్లను విడుదల చేసింది. ఎఎంజి జిటి ఆర్ పేరుతో తెచ్చిన కారు ప్రారంభ ధర 2.23 కోట్ల రూపాయలు దగా (ఎక్స్‌షోరూమ్).. ఎఎంజి జిటి రోడ్‌స్టర్ ప్రారంభ ధర 2.19 కోట్ల రూపాయలుగా ఉంది. 585 హెచ్‌పి శక్తి ఉన్న ఎఎంజి జిటి ఆర్ 3.6 సెకన్ల వ్యవధిలోనే 100 కిలోమీటర్ల వేగాన్ని అందుకుంటుంది. గంటకు 318 కిలో మీటర్ల టాప్ స్పీడ్‌తో ఈ కారు దూసుకుపోతుంది. 476 హెచ్‌పి శక్తి కలిగిన జిటి రోడ్‌స్టర్ గంటకు 302 కిలో మీటర్ల వేగంతో పరుగులు తీస్తుంది. భారత మార్కెట్‌కు ప్రాధాన్యం పెరుగుతున్న కారణంగానే వేగంగా దూసుకుపోయే ఈ కార్లను ఇక్కడికి తెచ్చినట్టు మెర్సిడెస్‌బెంజ్ ఇండియా ఎండి, సిఇఒ రోలాండ్ ఫోల్గర్ తెలిపారు. ఇక్కడ స్పోర్ట్స్ కార్లకు గిరాకీ అత్యధికంగా ఉందని చెప్పారు. ఈ రెండు కార్లతో ఎఎంజి మోడళ్ల సంఖ్య 12కు పెరిగిందన్నారు. వీటితో మరింత ఎక్కువ మంది కస్టమర్లను ఆకట్టుకునే అవకాశం ఉంటుందని కంపెనీ భావిస్తోంది.

టాటా మోటార్స్ రూ.4,000 కోట్ల పెట్టుబడి

ముంబై: టర్న్ ఎరౌండ్ వ్యూహంలో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 4,000 కోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టాలని టాటా మోటార్స్ నిర్ణయించింది. ఈ మొత్తంతో కొత్త ప్యాసెంజర్, వాణిజ్య వాహనాలను మార్కెట్లోకి తీసుకురావాలనుకుంటోంది. వ్యయ నియంత్రణ చర్యలు తీసుకుని 1,500 కోట్ల రూపాయల ఆదా చేయాలని కంపెనీ భావిస్తోంది. అంతేకాకుండా దేశీయ వ్యాపారంలో లాభాలను పెంచాలనుకుంటోంది. భవిష్యత్ లక్ష్యాలకు అనుగుణంగా రూపొందించిన కొత్త బ్రాండ్ ట్యాగ్‌లైన్ 'కనెక్టింగ్ యాస్పిరేషన్స్'ను టాటా మోటార్స్ మేనేజింగ్ డైరెక్టర్ గుంటెర్ బుట్‌స్‌క్ ఆవిష్కరించారు. టర్న్ ఎరౌండ్ ను సాధించే కార్యక్రమాన్ని కంపెనీ ప్రారంభించిందని, మరో ఆరు నుంచి తొమ్మిది నెలలు ఎంతో కీలకమైనవని ఆయన చెప్పారు. రెండుమూడేళ్లకాలంలో వ్యాపార పరివర్తనను సాధించే అవకాశం ఉంటుందని తెలిపారు. కాగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 1,500 కోట్ల రూపాయలు వాణిజ్య వాహనాల విభాగానికి కేటాయించామని, ఈ విభాగంలో పది కొత్త వాహనాలను తీసుకురానున్నామని ఆయన చెప్పారు. వీటిలో ఆరు మీడియం, హెవీ వాణిజ్య వాహనాలు కాగా నాలుగు ఇంటర్మీడియేట్ నివి కేటగిరీవని తెలిపారు.

రెండో రోజూ ఆగని నష్టాలు

• మార్కెట్‌ను దిగజార్చిన ఇన్ఫోసిస్

• సెన్సెక్స్ 266 పాయింట్లు డౌన్



ముంబై: ఇన్ఫోసిస్ ఇచ్చిన కుదుపు నుంచి బయటపడేందుకు ప్రారంభంలో మార్కెట్ ప్రయత్నించినా చివరికి లొంగిపోక తప్పలేదు. ఇన్ఫోసిస్ సిఇఒగా విశాల్ సిక్కా రాజీనామా ప్రభావం వల్ల ఆ కంపెనీ షేరు ఐదు శాతానికి పైగా క్షీణించడంతో పాటు ఐటి షేర్లు దిగజారడంతో మార్కెట్ భారీ నష్టాలతో ముగిసింది. దీనికి తోడు ఉత్తర కొరియాపై అమెరికా మరోసారి కఠినవైఖరి ప్రకటించడం అంతర్జాతీయ పరిణామాలు కూడా మార్కెట్‌పై ప్రభావం చూపాయి. సెన్సెక్స్ 266 పాయింట్లు నష్టపోగా నిఫ్టీ 9800 దిగువకు వచ్చింది. ఇన్ఫోసిస్ ప్రకటించిన 13 వేల కోట్ల రూపాయల విలువ గల షేర్ల బైబ్యాక్ ప్రణాళిక కూడా మార్కెట్ క్షీణతను నిలువరించలేకపోయింది. సెన్సెక్స్, నిఫ్టీ రెండింటిలోనూ నష్టాల్లో ఇన్ఫోసిస్ అగ్రస్థానంలో నిలిచింది. వరుసగా రెండో రోజు కూడా ఇన్ఫోసిస్ షేరు పతనమైంది. బిఎస్ఇలో ఈ షేరు ఒక దశలో 5.75 శాతం నష్టంతో 52 వారాల కనిష్ఠ స్థాయి 870 రూపాయలకు దిగజారినా చివరికి కొంత కోలుకుని 5.37 శాతం నష్టంతో 873.50 వద్ద ముగిసింది. వరుసగా రెండు సెషన్లలో కంపెనీ 33,911.93 కోట్ల రూపాయల మేరకు మార్కెట్ విలువను నష్టపోయి 2,00,640.07 కోట్ల రూపాయలకు దిగజారింది. ఇన్ఫోసిస్ ప్రభావంతో ఐటి ఇండెక్స్ 2.04 శాతం మేరకు నష్టపోయింది. ఫలితంగా సెన్సెక్స్ 265.83 పాయింట్ల నష్టంతో 31,258.85 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ 83.05 పాయింట్ల నష్టంతో 9754.35 పాయింట్ల వద్ద ముగిసింది. నష్టపోయిన షేర్లలో డాక్టర్ రెడ్డీస్, సన్ ఫార్మా, ఒఎన్‌జిసి ఉన్నాయి. ఇన్ఫోసిస్ బైబ్యాక్ ప్రకటన కూడా మార్కెట్‌ను మురిపించలేదని, ఫలితంగా ప్రారంభంలోని బలాన్ని నిలబెట్టుకోలేకపోయిందని జియోజిత్ ఫైనాన్షియల్ సర్వీసెస్ పరిశోధనా విభాగం హెడ్ వినోద్ నాయర్ అన్నారు.

ఐఇఎక్స్ ఇష్యూకి సెబి గ్రీన్‌సిగ్నల్

దేశంలో తొలి పవర్ ఎక్స్ఛేంజ్ ఐఇఎక్స్ పబ్లిక్ ఇష్యూ జారీకి సెబి అనుమతి మంజూరు చేసింది. ఇండియన్ ఎనర్జీ ఎక్స్ఛేంజ్ ఐపిఒకు అనుమతి కోరుతూ ఈ జూన్‌లో సెబికి దరఖాస్తు చేసింది. 60.65 లక్షల ఈక్విటీ షేర్ల విక్రయించాలన్నది లక్ష్యంగా తెలిపింది. షేర్లు బిఎస్ఇ, ఎన్ఎస్ఇ రెండింటిలోనూ లిస్టింగ్ చేయనున్నట్టు పేర్కొంది. ప్రస్తుత షేర్‌హోల్డర్లు టాటా పవర్, ఆదిత్య బిర్లా గ్రూప్‌నకు చెందిన పిఇ కంపెనీ మాడిసన్ ఇండియా క్యాపిటల్, రేణుకారామ్‌నాథ్ అనుబంధ మల్టిపుల్స్ ఆల్టర్నేట్ అసెట్ మేనేజ్‌మెంట్ సంస్థలు తమ వాటాలు విక్రయిస్తాయని తెలిపింది.

రాస్‌నెఫ్ట్ చేతికి ఎస్సార్ ఆయిల్

• డీల్ విలువ రూ.83,850 కోట్లు

• రిటైల్ మార్కెట్లోకి రష్యా కంపెనీ ప్రవేశం







ముంబై: దేశంలోని అతిపెద్ద పెట్రో రిఫైనరీ ప్రాజెక్టుల్లో ఒకటైన ఎస్సార్ ఆయిల్ కంపెనీ యాజమాన్యం చేతులు మారింది. రష్యాకు చెందిన అతి పెద్ద ఆయిల్ కంపెనీ రాస్‌నెఫ్ట్ ఈ ప్రాజెక్టు ఈక్విటీలో 49 శాతం వాటా కొనుగోలు చేసింది. మరో 49 శాతం వాటాను రష్యాకే చెందిన ఇన్వెస్ట్‌మెంట్ ఫండ్ 'యునైటెడ్ క్యాపిటల్ పార్ట్‌నర్స్', నెదర్లాండ్‌కు చెందిన ట్రాఫిగురా అనే కమోడిటీస్ కంపెనీలు చెరిసగం కొనుగోలు చేస్తాయి. ఈ మూడు కంపెనీలు ఇందుకోసం ఎస్సార్ గ్రూప్ ప్రమోటర్లకు 1,290 కోట్ల డాలర్లు (సుమారు రూ.83,850 కోట్లు) చెల్లిస్తాయి. ఈ డీల్‌తో ఎస్సార్ గ్రూప్ అప్పుల భారం సగానికి తగ్గుతుందని అంచనా. ఈ డీల్ ద్వారా రష్యా.. భారత్‌లో అతి పెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి (ఎఫ్‌డిఐ) పెడుతోంది. ఒక రష్యా కంపెనీ విదేశాల్లో ఇంత పెద్ద మొత్తంలో పెట్టుబడి పెట్టడం కూడా ఇదే మొదటిసారి.

ఇదీ చరిత్ర ..

సరళీకృత ఆర్థిక విధానాలతో 1995లో ఎస్సార్ గ్రూప్ గుజరాత్‌లోని వడినార్ దగ్గర ఈ రిఫైనరీ ఏర్పాటు చేసింది. మొదట్లో 30 లక్షల టన్నుల వార్షిక ఉత్పత్తి సామర్థ్యంతో ఏర్పాటు చేసిన ఈ ప్లాంట్ ఉత్పత్తి సామర్థ్యాన్ని ఆ తర్వాత రెండు కోట్ల టన్నులకు విస్తరించారు. ఆ తర్వాత ఈ రిఫైనరీ ద్వారా ఎస్సార్ గ్రూప్ పెట్రో ఉత్పత్తుల రిటైల్ అమ్మకాల రంగంలోకీ విస్తరించింది. ప్రస్తుతం కంపెనీకి దేశవ్యాప్తంగా 3,500 పెట్రోల్ బంకులు ఉన్నా యి. ఇంకా ఈ రిఫైనరీ నిర్వహణ కోసం వడినార్ సమీపంలోనే ఎస్సార్ గ్రూప్ 1,010 మెగావాట్ల విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్, ప్రత్యేకంగా ఓడ రేవును ఏర్పాటు చేసింది. ఇపుడు ఇవన్నీ రిఫైనరీతో పాటు రాస్‌నెఫ్ట్ పరం కానున్నాయి.

ఆలస్యం..

వాస్తవానికి గత ఏడాది గోవాలో జరిగిన బ్రిక్స్ సమావేశంలోనే ఎస్సార్-రాస్‌నెఫ్ట్ మధ్య ఈ డీల్ కుదిరింది. అయితే వడినార్ పోర్టుకు సమీపంలోనే కొన్ని రక్షణ స్థావరాలు ఉండడంతో రక్షణ మంత్రిత్వ శాఖ కొన్ని అభ్యంతరాలు వ్యక్తం చేసింది. ఎస్సార్ గ్రూప్‌లోని ఇతర కంపెనీలకు అప్పులిచ్చిన ఎల్ఐసి, బ్యాంకులు ఆ బకాయిలు కూడా ఈ అమ్మకం నిధులతో తీరిస్తేనే డీల్‌కు ఆమోదం తెలుపుతామని ప్రకటించడం కూడా డీల్‌ను ఆలస్యం చేసింది. ఇపుడు ఈ వివాదాలన్నీ సమసిపోవడంతో ఒప్పందం ఖారారైంది.

రాస్‌నెఫ్ట్‌కేంటి లాభం?

రష్యా ప్రభుత్వానికి మెజారిటీ వాటా ఉన్న రాస్‌నెఫ్ట్ కంపెనీకి రష్యాలో పెద్ద మొత్తంలో చమురు, గ్యాస్ నిక్షేపాలు ఉన్నాయి. ఇప్పటి వరకు ఐరోపా దేశాలు ఈ కంపెనీ నుంచి పెద్ద ఎత్తున చమురు, గ్యాస్ దిగుమతి చేసుకునేవి. ఉక్రెయిన్ సంక్షోభంతో ఈ దిగుమతులు తగ్గించేయడంతో రాస్‌నెఫ్ట్ చైనా, భారత్‌పై దృష్టి పెట్టింది. 2015 నుంచి ఎస్సార్ ఆయిల్ రిఫైనరీకి పెద్ద ఎత్తున ముడి చమురు సరఫరా చేస్తోంది. ఇపుడు ఈ కొనుగోలుతో తన ముడి చమురుకు ప్రధాన మార్కెట్‌తో పాటు భారత పెట్రో ఉత్పత్తుల రిటైల్ మార్కెట్లోకి ప్రవేశించే అవకాశం ఏర్పడుతోంది. దీంతో ప్రభుత్వ రంగంలోని ఆయిల్ కంపెనీలకు రిటైల్ మార్కెట్లో మరింత పోటీ ఎదురవనుంది.

కార్పొరేట్ల లాభాలకు జిఎస్‌టి గండి

ముంబై: ఈ ఏడాది జూలైలో జిఎస్‌టి ప్రవేశపెట్టడానికి ముందు నెలకొన్న అస్థిరత కారణంగా భారత కార్పొరేట్ రంగం లాభాలు మొదటి త్రైమాసికంలో 15.7 శాతం తగ్గాయి. జిఎస్‌టి ప్రవేశపెట్టడానికి ముందు మార్కెట్లో అప్పటికే ఉన్న నిల్వలన్నింటినీ క్లియర్ చేయడానికే కంపెనీలు ప్రాధాన్యం ఇచ్చినట్టు క్రెడిట్ రేటింగ్ సంస్థ కేర్... 2108 కంపెనీలను సర్వే చేసి రూపొందించిన నివేదికలో వెల్లడించింది. జూన్‌తో ముగిసిన మొదటి త్రైమాసికంలో కార్పొరేట్ కంపెనీల అమ్మకాలు కూడా 8.7 శాతం క్షీణించాయి. 2016-17 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో కార్పొరేట్ కంపెనీల లాభాలు 1.04 లక్షల కోట్ల రూపాయలున్నాయి. క్యు1 అమ్మకాల్లో 9.7 శాతం వృద్ధి నమోదైంది. జిఎస్‌టి ముందు నెలకొన్న అప్రమత్త స్థితి కారణంగా ఏడు పారిశ్రామిక విభాగాలు నష్టాలు ప్రకటించగా 33 విభాగాలు తక్కువ వృద్ధిని ప్రకటించాయి.

200 కంపెనీలపై బిఎస్ఇ డీలిస్టింగ్ వేటు


• డిసితో సహా ఆరు హైదరాబాద్ కంపెనీలు

ముంబై: చాలా కాలంగా ఏ మాత్రం ట్రేడింగ్ లేని 200 కంపెనీల షేర్లను బలవంతంగా డీలిస్ట్ చేయాలని బిఎస్ఇ నిర్ణయించింది. బుధవారం నుంచే ఈ నిర్ణయం అమలులోకి వస్తోంది. ఇందులో హైదరాబాద్‌కు చెందిన దక్కన్ క్రానికల్ హోల్డింగ్స్‌తో పాటు సిడిఆర్ మెడికల్ ఇండస్ట్రీస్, స్పాంకో లిమిటెడ్, చార్మినార్ గ్రానైట్స్ ఎక్స్‌పోర్ట్స్, జిడిఆర్ మీడియా, శ్రీ వాసవి ఇండస్ట్రీస్ వంటి కంపెనీలూ ఉన్నాయి. ఈ డీలిస్టింగ్‌తో ఈ కంపెనీల ప్రమోటర్లు, హోల్‌టైమ్ డైరెక్టర్లు, వారి నిర్వహణలోని కంపెనీలు పదేళ్ల వరకు స్టాక్ మార్కెట్‌లో ఎలాంటి లావాదేవీలు నిర్వహించకుండా వేటు పడుతుంది. ప్రస్తుతం బిఎస్ఇ డీలిస్ట్ వేసిన 200 కంపెనీల్లో అనేక కంపెనీల షేర్లలో దాదాపు పదేళ్ల నుంచి ఎలాంటి లావాదేవీలు లేవు. డీలిస్టింగ్ తర్వాత బిఎస్ఇ నియమించే ఇండిపెండెంట్ వాల్యూయర్ నిర్ణయించే ధరకు ప్రమోటర్లు ఈ షేర్లను వాటాదారుల నుంచి కొనుగోలు చేయాల్సి ఉంటుంది.

బులియన్

బంగారం (10 గ్రాములు)	హైదరాబాద్	విజయవాడ	ప్రొద్దుటూరు	ముంబై	చెన్నై
24 క్యారెట్లు	30,030	--	29,850	29,125	--
క్రితం ముగింపు	30,110	30,100	29,850	29,285	--
22 క్యారెట్లు	29,430	--	27,110	28,975	27,580
క్రితం ముగింపు	29,510	27,900	27,730	29,135	27,950
వెండి (కిలో)	39,900	--	39,800	38,945	--
క్రితం ముగింపు	40,250	40,200	40,000	39,300	--

రిటైల్ (ఒక గుడ్డు) ధర రూ. 4.15 — నెక్ (100 గుడ్లు)



హైదరాబాద్	355.00	వరంగల్	357.00
విజయవాడ	359.00	చెన్నై	397.00
గోదావరి	359.00	నమక్కల్	387.00
బెంగళూరు	382.00	చిత్తూరు	390.00
విశాఖపట్నం	362.00	ముంబై	400.00

ఫామ్‌గేట్ ధర (కిలో) రూ. — వెన్‌కాబ్ బ్రాయిలర్ చికెన్



హైదరాబాద్	86.00	గోదావరి	88.00
కరీంనగర్	87.00	విజయవాడ	88.00
వరంగల్	86.00	గుంటూరు	88.00
మహబూబ్‌నగర్	86.00	ఒంగోలు	90.00
కర్నూలు	86.00	చిత్తూరు	86.00
విశాఖపట్నం	79.00	నెల్లూరు	86.00

ఫారెక్స్ (థామస్‌కుక్ రేట్లు) (రూపాయల్లో...)

కరెన్సీ	కొనుగోలు	అమ్మకం
యుఎస్ డాలర్	58.29	67.59
పౌండ్	75.05	87.05
యూరో	68.50	79.45
ఆస్ట్రేలియా డాలర్	46.20	53.49
బహ్రెయిన్ దినార్	157.95	180.91
కువైట్ దినార్	175.40	218.42
ఒమని రియాల్	154.55	176.86
సౌదీ రియాల్	15.50	18.37
సింగపూర్ డాలర్	42.77	50.68
యుఎఇ దిరామ్	15.86	18.59

మిడ్‌సెషన్ నిస్తేజం

తిథి: భాద్రపద శుద్ధ పాడ్యమి **నక్షత్రం:** మఖ, పుబ్బ

రోహిణి, హస్త, శ్రవణ నక్షత్ర జాతకులు, కన్య, మకర రాశుల వారు అప్రమత్తంగా ఉండాలి.

నిఫ్టీ: 9754.35 (-83.05)

ట్రెండ్ మార్పు వేళలు: 2.40

ఆస్ట్రో వ్యూ

ధోరణి: గ్రహగతులను బట్టి నిలకడ/నిస్తేజంగా ప్రారంభమై 11.30 నుంచి 1.40 మధ్యలో నిస్తేజం/బలహీనంగా ట్రేడయి ఆ తర్వాత 2.40 వరకు మెరుగ్గా ఉంటూ చివరిలో మరోసారి నిస్తేజంగా ట్రేడ్ కావచ్చు.

ట్రేడింగ్ వ్యూహం...

నిఫ్టీ ఫ్యూచర్స్ 11.30 సమయానికి ప్రారంభ స్థాయి/సగటు (ఎటిపి) కన్నా దిగువన ట్రేడవుతుంటే తగు స్టాప్ లాస్‌తో షార్ట్ పొజిషన్లు తీసుకుని 1.30 సమయానికి క్లోజ్ చేసుకోవాలి. 1.45 తర్వాత ఎటిపి కన్నా పైకి వస్తే లాంగ్ పొజిషన్లు తీసుకుని 2.30 సమయానికి క్లోజ్ చేసుకోవాలి.

ఇంట్రాడే ట్రేడింగ్‌కు ప్రారంభ స్థాయి కీలకం. అంతకన్నా దిగువన మాత్రమే షార్ట్ పొజిషన్లు శ్రేయస్కరం.

నిరోధ స్థాయిలు: 9795, 9830

మద్దతు స్థాయిలు: 9715 9680

గమనిక: ఇది పూర్తిగా ఆస్ట్రోటెక్నికల్ అంశాల ఆధారంగా ఇచ్చిన సూచన. మార్కెట్ వాస్తవిక కదలికల ఆధారంగా నిర్ణయాలు తీసుకోవాలి.

■ డా.భువనగిరి అమరనాథశాస్త్రి
www.thefinancialastrologer.blogspot.in

కొనసాగిన కరెక్షన్

టెక్ వ్యూ

నిఫ్టీ 9800 పైన ప్రారంభమై మరింత రికవరీలో నడిచి 9850 వరకు వెళ్లినా నిలదొక్కుకోలేకపోయింది. చివరికి 83 పాయింట్ల నష్టంతో డే కనిష్ఠ స్థాయిలో బలహీనంగా ముగియడం అమ్మకాల వత్తిడికి సంకేతం. 50 డిఎంఏ వద్ద ఇప్పుడు పరీక్షకు సమాయత్తం అవుతోంది.

మంగళవారం స్థాయిలివే...

నిరోధం: 9800 మద్దతు: 9700

- ఇంట్రాడే మద్దతు స్థాయి 9740 కన్నా దిగజారితే మైనర్ కరెక్షన్ సంకేతం ఇస్తుంది. ప్రధాన మద్దతు స్థాయి 9700. ఇదే ఇటీవల ఏర్పడిన కనిష్ఠ స్థాయి. ఇక్కడ రికవరీ ఏర్పడవచ్చు. అంతకన్నా దిగజారితే మరింత కరెక్షన్ ఉంటుంది.
- ప్రధాన నిరోధం 9800. ట్రెండ్‌లో సానుకూలత కోసం ఈ స్థాయి కన్నా పైన బలంగా క్లోజ్ కావాలి.
- బ్యాంక్ నిఫ్టీ ప్రధాన మద్దతు స్థాయి 24000 కన్నా దిగువనే బలహీనంగా క్లోజయింది. మరో ప్రధాన మద్దతు స్థాయి 23800. ఈ స్థాయిలో రికవరీకి ఆస్కారం ఉంది.

■ వి.సుందర్ రాజా

ఎన్ఎస్ఇ-500

షేర్ల ప్రస్తుత, క్రితం ముగింపు ధరలు, వాణిజ్య పరిమాణం వరుసగా..

AARTIDRUGS 517.65(509.5)27436
AARTIIND 864.7(862.7)30166
ABAN 176.45(177.1)1534933
ABB 1356.1(1372.5)35376
ABFRL 170(170.9)180921
ABGSHIP 11.5(12.05)11181
ACC 1792.6(1794.3)326985
ADANIENT 107.5(112.25)2773290
ADANIPORTS 375.95(386.2)1999552
ADANIPOWER 27.9(28.8)7101688
ADANITRANS 107(110.3)271255
AEGISCHEM 190.45(188.1)92934
AHLUCONT 284.25(277.2)16769
AIAENG 1415.6(1414.9)7890
AJANTPHARM 1154.25(1205.6)336659
AKZOINDIA 1745.65(1767.1)3326
ALBK 64.2(66.15)1998616
ALLCARGO 160.4(165.2)103459
ALOKTEXT 3.1(3.25)2416481
AMARAJABAT 759.75(796.55)810424
AMBUJACEM 274.4(274.95)1420376
AMTEKAUTO 25.2(26)712126
ANANTRAJ 55.75(54.9)1418218
ANDHRABANK 49.8(50.9)1691516
APARINDS 773.7(765.6)51214
APLLTD 517.8(517.95)51244
APOLLOHOSP 1051.3(1068.25)629596
APOLLOTYRE 268.9(270.15)2921377
ARVIND 365.2(370)813588
ASHIANA 169.5(170.9)17245
ASHOKA 183.7(189.95)141310
ASHOKLEY 102.25(103.65)5274904
ASIANPAINT 1134.45(1140)456594
ASTRAL 659.6(660.3)16801
ASTRAZEN 895.55(910.35)1994
ATUL 1994.65(2070.65)13329
AUROPHARMA 696.1(704.75)1463279
AVANTIFEED 1933.4(1920.75)97302
AXISBANK 494.8(490.4)17884400
BAJAJ-AUTO 2766.5(2811.35)77884
BAJAJCORP 399.05(397.35)28068
BAJAJELEC 327.55(329.6)117727
BAJAJFINSV 5216.85(5309.5)164539
BAJAJHIND 14.55(14.8)2608212
BAJAJHLDNG 2622(2636.35)12748
BALKRISIND 1471.1(1488.8)118469
BALLARPUR 14.05(14.2)434781
BALMLAWRIE 239.4(238.45)57984
BALRAMCHIN 165.55(166.95)959538
BANKBARODA 142.1(147.2)11173367
BANKINDIA 139.5(143.35)3331293
BASF 1436.7(1458)5394
BATAINDIA 669.4(679.65)821531
BBTC 895.35(895.75)49565
BEML 1832.75(1884.65)1761729
BERGEPAINT 238.85(240.55)467657
BFUTILITIE 321.4(331.65)195843
BGRENERGY 129.05(131.35)41110
BHARATFIN 867.55(876.6)3220147
BHARATFORG 1135.85(1169.95)853355
BHARTIARTL 419.15(421)1870782
BHEL 124.6(129.9)5148814
BHUSANSTL 68.2(68.4)499680
BIOCON 327.35(328.95)1651928
BIRLACORPN 949.8(944.4)48221
BLISSGVS 169.9(166.55)235884
BLUEDART 4090.25(4070.5)9254
BLUESTARCO 730.15(712.75)217046
BOMDYEING 75.85(77.85)631357
BOSCHLTD 21969.5(22034)9562
BPCL 497.75(503.3)4359678
BRFL 139.85(139.75)47160
BRIGADE 266.35(263.9)24001
BRITANNIA 4229.8(4251.45)96344
CADILAHC 473.25(473.4)1141690
CANBK 326.75(332.7)1425228
CANFINHOME 2793.55(2898.1)80958
CAPF 707.45(729.95)273529
CARERATING 1543.75(1575)22521
CASTEXTECH 6(6.1)235289
CASTROLIND 386.35(387.65)567809
CCL 277.55(276.7)13185
CEATLTD 1675.65(1704.2)532482
CENTRALBK 73.85(74.45)672531
CENTURYPLY 253.1(248.9)233949
CENTURYTEX 1223.6(1189.85)983828
CERA 2790.85(2831.4)4808
CESC 941.1(940.9)537397
CHAMBLFERT 140.15(140.3)566833
CHENNPETRO 402(398.75)3153018
CHOLAFIN 1150.55(1157.4)162833
CIPLA 561.75(565.3)1222907
CLNINDIA 588.55(584.9)6970
COALINDIA 238.45(243.35)6555861
COLPAL 1080.45(1074.2)278475
CONCOR 1221.95(1254.15)775918
COROMANDEL 437.75(442.8)73826
CORPBANK 45.15(45.55)130792
COX&KINGS 265.1(273.4)113913
CRISIL 1843(1829.75)4307
CUB 155.6(154.1)234873
CUMMINSIND 881.5(899)137990
CYIENT 505.85(510)14333
DABUR 304.25(310.05)575264
DALMIABHA 2583(2606.65)27175
DBCORP 379.05(376.5)12012
DBREALTY 36.1(36.7)314388
DCBBANK 178.75(183.1)1952801
DCMSHRIRAM 383.1(388.75)57417
DEEPAKFERT 376.9(388.05)371190
DELTACORP 171.3(169.9)5246824
DEN 82.3(83.45)138665
DENABANK 30.95(31.45)391904
DHANUKA 726.4(733.6)14637
DHFL 448.75(450.35)5630103
DISHTV 76.25(78.15)3839274
DIVISLAB 622.15(635.2)310755
DLF 180.4(183.45)7554907
DREDGECORP 599.75(609.95)83602
DRREDDY 1931.1(1982)418295
DYNAMATECH 2156.05(2111.8)1469
ECLERX 1277.85(1275.15)8358
EDELWEISS 245(252.25)1663679
EICHERMOT 31634.25(31511.45)44213
EIDPARRY 323.9(324.85)149119
EIHOTEL 138.15(135.2)96235
ELECTCAST 28.9(29.15)372710
ELGIEQUIP 217.15(216.5)3429
EMAMILTD 1110.05(1101.65)47669
ENGINERSIN 148.6(153.1)2232463
EROSMEDIA 180.15(191.35)1283160
ESCORTS 601.15(626.8)1046873
ESSDEE 33.1(33.8)12488
ESSELPACK 259.75(259.8)109353
EVEREADY 301.5(304.65)48948
EXIDEIND 201.35(208.95)1268006
FCONSUMER 41.8(42.45)3461822
FDC 169.65(173.15)9586
FEDERALBNK 106(108.55)3826756
FINCABLES 530.3(524.9)122636
FINPIPE 590.35(590)59097
FLFL 357.35(358.95)452810
FORTIS 143.7(145.15)3042225
FSL 33.75(34.1)743495
GAIL 374.2(381.25)3318044
GATI 108.05(109.9)234229
GDL 236.1(243.7)146245
GEPIL 663.5(662)12818
GESHIP 390.55(385.85)44246
GET&D 375.6(380.05)35074
GILLETTE 5304.6(5345.3)2276
GLAXO 2385.5(2395.8)5204
GLENMARK 595.8(610.9)661451
GLOBOFFS 34.95(35.75)18650
GMDCLTD 135.9(138.2)318802
GMRINFRA 17.5(18.25)25971372
GODFRYPHLP 1069.35(1086.65)201926
GODREJCP 903.6(918.4)307145
GODREJIND 582.9(598)258981
GODREJPROP 510.05(510.7)47528
GPPL 136.65(138.4)106333
GRANULES 126(126.95)1219200
GREAVESCOT 145.55(144.35)152304
GREENPLY 270(274)50705
GRINDWELL 390.55(394.65)7957
GRUH 498.25(483.55)262936
GSFC 134.15(137.95)1256551
GSKCONS 5382.2(5357)2161
GSPL 187.3(184.35)1253732
GUJFLUORO 736.55(747.55)73543
GUJGASLTD 766.6(770)31937
GULFOILLUB 816(814.45)2261
GVKPIL 12.75(13.5)11078008
HATHWAY 33(32.3)162312
HAVELLS 474.45(478.25)671549
HCC 33.6(34.95)3402194
HCL-INSYS 42.9(43.7)588734
HCLTECH 874.05(876.25)669837
HDFC 1738.15(1735.05)1685595
HDFCBANK 1743.2(1752.15)1002431
HDIL 58.2(59.7)14743927
HEIDELBERG 122.6(121)59274
HEROMOTOCO 3972.05(3986.7)246195
HEXAWARE 265.65(273.75)805392
HFCL 15.85(16.45)2024136
HIMATSEIDE 316.75(327.15)56863
HINDALCO 224.9(230.05)7018024
HINDCOPPER 61.55(62.4)646000
HINDPETRO 433.8(442.4)4348880
HINDUNILVR 1191.45(1202.2)965962
HINDZINC 290.9(294.5)1493473
HMT 31.95(33)2864
HMVL 269.7(269.35)18877
HONAUT 13252.55(12975.6)922
HOTELEELA 20.3(20.75)549136
HSIL 355.6(353)48630
HTMEDIA 91.5(87.05)1185816
IBREALEST 222.5(229.55)7266341
IBULHSGFIN 1198.7(1202.4)673167
ICICIBANK 293.5(293.15)10623264
ICRA 3902.1(3871.2)1389
IDBI 54.1(54.3)3102663
IDEA 89.25(90.3)4120928
IDFC 54.3(55.85)3575892
IFBIND 691.35(677.25)6341
IFCI 22.9(23.1)3243336
IGARASHI 974.9(994.8)12299
IGL 1256.25(1277.5)513825
IIFL 577.2(584.95)72816
IL&FSTRANS 78.2(78)146610
INDHOTEL 119.9(123.95)316935
INDIACEM 177.65(182.75)3134657
INDIANB 296.9(304.1)446851
INDOCO 194.2(194.85)20288
INDUSINDBK 1616.1(1621.05)484815
INEOSSTYRO 909(877.85)21813
INFRATEL 386.6(395.3)1956668
INFY 873.4(923.25)45203588
INGERRAND 790.5(805.45)6785
INOXLEISUR 232(239.65)147139
INOXWIND 123.1(128.6)1054405
INTELLECT 108.5(111.85)297424
IOB 22.55(22.6)396215
IOC 413.2(427.35)5343565
IPAPPM 297.2(294.25)18770
IPCALAB 409.7(416.65)597583
IRB 206.45(213.4)878187
ITC 281.6(281.85)13088154
J&KBANK 80.85(81.8)402382
JAGRAN 173.4(172.6)31779
JAICORPLTD 78.25(81.5)712168
JBCHEPHARM 284.95(289.35)22845
JBFIND 158.3(160)60759
JCHAC 2028.45(2036.35)3161
JETAIRWAYS 559.85(580.25)1699952
JINDALPOLY 357.35(365.3)70740
JINDALSTEL 131.7(136.3)6302704
JISLJALEQS 95.9(98.05)2362991
JKCEMENT 1001.15(999.35)25400
JKIL 196.05(208.55)331300
JKLAKSHMI 413.3(416.85)28643
JKTYRE 143.1(151.7)1922888
JMFINANCIL 121.25(125.7)809247
JPASSOCIAT 21.85(22.8)66434486
JPINFRATEC 15.45(16.25)1980680
JPPOWER 5.95(5.95)4149229
JSWENERGY 62.8(63.95)6686128
JSWHL 1742.45(1752.25)4324
JUBILANT 697.2(703.4)369093
JUBLFOOD 1383.6(1394.55)1008859
JUSTDIAL 361.9(363.7)1820751
JYOTHYLAB 375.6(375.15)9624
KALPATPOWR 353.5(351.75)30849
KANSAINER 456.35(460.65)38092
KEC 297.45(294.65)353354
KESORAMIND 128.55(130)165506
KIRLOSENG 380.85(385.4)1843
KITEX 230.35(236.9)37310
KOLTEPATIL 164.4(165.5)66677
KOTAKBANK 969.55(983.55)845249
KPIT 110.9(113.45)509341
KRBL 457.7(467.95)33925
KSCL 543.6(560.4)767804
KSK 7.05(7.35)200365
KTKBANK 141.8(146.3)1355371
KWALITY 141.5(135.6)1445516
L&TFH 171.9(175.8)3005800
LAKSHVILAS 177.8(178.7)524279
LAOPALA 478.4(462.45)11537
LAXMIMACH 6058.25(6129.5)4618
LICHSGFIN 648.4(658.1)796523
LITL .9(.95)5829201
LT 1127.1(1130.6)1651344
LUPIN 923.4(938.35)1160593
M&M 1378.65(1370)702542
M&MFIN 403.95(415.55)1982255
MAGMA 177.85(180)124795
MAHINDCIE 234.05(236.05)39494
MAHLIFE 407.7(404.3)19093
MANAPPURAM 94.6(84.8)65453622
MANPASAND 812.5(819.8)40906
MARICO 317.85(319.9)947075
MARKSANS 37.4(38)851845
MARUTI 7501.9(7598.8)277519
MAYURUNIQ 346.25(350.85)300758
MCDOWELL-N 2532.6(2601.9)223696
MCLEODRUSS 175.95(175.2)234911
MERCK 1153(1139.1)9673
MHRIL 359.85(367.3)47923
MINDACORP 110.7(109.8)347632
MINDTREE 461.4(466.2)103305
MMTC 55.75(56.3)430175
MOIL 358.05(359.1)182774
MONSANTO 2442.55(2444.8)2724
MOTHERSUMI 320.4(325.5)2479407
MOTILALOFS 1163.15(1180.4)105460
MPHASIS 592.3(591.15)18667
MRF 63419.8(63684.15)8783
MRPL 123.4(124.55)3661159
MTNL 17.7(18.1)479898
MUTHOOTFIN 454.65(464)341119
NATCOPHARM 722.5(755.85)295997
NATIONALUM 69.5(69.95)2691206
NAUKRI 936.6(952.35)62905
NAVKARCORP 187.05(188.9)50653
NCC 85.05(87.15)2141119
NETWORK18 50.35(51.55)229697
NHPC 29.85(30.15)1551574
NIITTECH 483.55(496.65)95434
NITINFIRE 4.55(4.65)377827
NLCINDIA 94.8(95.55)168020
NMDC 121.25(120.75)5583348
NTPC 172(173.4)4131886
OBEROIRLTY 369.1(369.9)60508
OFSS 3417.85(3432.5)11262
OIL 272.7(286.45)843293
OMAXE 201.15(201.35)673166
ONGC 157.15(160.9)11137965
ORIENTBANK 120(123.1)1897327
ORIENTCEM 151.15(155.05)51710
ORISSAMINE 1677.5(1705.45)1633
PAGEIND 17015.25(17110.2)6696
PARSVNATH 20.7(22.35)386952
PCJEWELLER 383.9(372.65)6476305
PEL 2617(2695)128862
PERSISTENT 628.15(623.3)49171
PETRONET 228.9(228.55)3858819
PFC 118.5(123.1)6041053
PFIZER 1779.7(1793.2)30937
PFS 36.2(36.7)1571692
PGHH 8179.15(8228.65)861
PHOENIXLTD 542.7(539.25)87253
PIDILITIND 816.5(821.55)555230
PIIND 751.4(763.9)167375
PNB 137.6(142.15)9064019
POLARIS 239.95(240.25)60500
POWERGRID 220.3(222.95)2926811
PRAJIND 67.5(68.5)301770
PRESTIGE 259.7(263.6)261333
PRISMCEM 111.3(112.25)32477
PTC 111(113.95)1288173
PUNJLLOYD 19(19.45)834791
PURVA 72.55(71.6)120666
PVR 1280.65(1321.75)160371
RADICO 160.9(166.55)406685
RAIN 139.9(138.15)4079328
RAJESHEXPO 720.35(719.45)865947
RALLIS 228.35(228.8)81028
RAMCOCEM 662.3(684.3)368276
RAMCOSYS 342.25(345.85)31511
RATNAMANI 807.15(831.15)12465
RAYMOND 744.9(774.35)476078
RCF 94.25(97.25)2970554
RCOM 23.4(24.15)16564924
RDEL 52.25(52.9)1009225
RECLTD 161.3(166.9)5626573
REDINGTON 148.7(148.55)203507
RELAXO 491.95(490.25)8113
RELCAPITAL 775.45(783.55)3189830
RELIANCE 1564.4(1575.4)1731188
RELINFRA 468.7(487.8)1862840
RENUKA 16.9(16.9)1716090
REPCOHOME 643.25(662.65)135313
RIIL 413.9(422.6)116976
RKFORGE 541.95(541.9)5026
ROLTA 53.15(53.75)295536
RPOWER 39.25(40.35)2423704
RTNPOWER 5.8(5.9)1085753
RUCHISOYA 21.9(22.4)280730
SADBHAV 266.7(268.7)136570
SADBHIN 102.75(101.55)4940
SAIL 59.45(59.7)6574776
SANOFI 3979.5(4028.25)5202
SBIN 274.65(278.7)9247153
SCHAEFFLER 4317.7(4355.7)1715
SCHNEIDER 118.35(118.95)36041
SCI 89.5(90.75)1449523
SHARDACROP 439.3(440.8)5849
SHILPAMED 552.3(560.85)17253
SHK 249.9(252.35)63063
SHOPERSTOP 334.9(331.25)15749
SHREECEM 17128.8(17347.95)7609
SHRIRAMCIT 2182.95(2153.8)8471
SIEMENS 1280.7(1308.75)81288
SIMPLEXINF 496.35(487.35)13474
SINTEX 31.5(33.3)20723316
SITINET 25.2(25.05)139488
SJVN 30.35(30.9)1040895
SKFINDIA 1546.25(1538.5)186757
SMLISUZU 931.2(948.2)8304
SNOWMAN 48.7(49.75)225805
SOBHA 392.3(386.3)133174
SOMANYCERA 793.35(789.5)7397
SONATSOFTW 154.65(157.55)92380
SOUTHBANK 26.95(27.9)9900969
SPARC 406.2(398.65)1365966
SREINFRA 119.35(119.8)1238305
SRF 1480.55(1488.9)52706
SRTRANSFIN 959.55(972.35)525352
STAR 902.1(906.6)94847
STCINDIA 152.75(155.15)105575
SUNDARMFIN 1614.55(1642.1)9600
SUNDRMFAST 388.95(390.5)85849
SUNPHARMA 460.55(470.15)4215469
SUNTV 719.25(742.4)1144055
SUPREMEIND 1097.4(1065.8)78149
SUVEN 165.35(160.65)598623
SUZLON 16.15(16.95)39983196
SWANENERGY 115.65(118.5)137310
SYMPHONY 1223.2(1218.25)6081
SYNDIBANK 63(64.25)1128989
SYNGENE 443.35(452.85)27742
TAKE 132.35(135.25)217478
TATACHEM 586.5(592.7)422721
TATACOFFEE 137.35(135.1)1407541
TATACOMM 631(641.95)341724
TATAELXSI 1642(1680.9)190929
TATAGLOBAL 196.15(194.4)15744338
TATAMOTORS 374.35(380.4)5123101
TATAMTRDVR 222.85(226.95)757639
TATAPOWER 80.2(80.3)2749000
TATASPONGE 817.9(825.05)152865
TATASTEEL 621.55(625.65)4175647
TBZ 102.9(103.2)514650
TCS 2528.8(2513.8)1152417
TECHM 431.1(428.85)2657468
TECHNO 362.95(366.9)20522
TEXRAIL 88.6(89.2)136776
THERMAX 885.25(898)7865
THOMASCOOK 219.35(219.15)381653
TIDEWATER 5660.9(5702.85)1466
TIMKEN 720.65(712.3)15150
TITAN 615.5(623.5)1009586
TNPL 340.25(340.15)114056
TORNTPHARM 1249.1(1270.65)156779
TORNTPOWER 211.6(214.1)1373741
TREEHOUSE 14.75(15.05)103677
TRIDENT 78.95(81.55)423257
TRITURBINE 128(130.55)24564
TTKPRESTIG 6351.5(6160.8)10301
TTML 6.65(6.9)1610421
TUBEINVEST 807.85(826.1)96610
TV18BRDCST 35.9(36.4)2093821
TVSMOTOR 574.35(584.6)684100
TVSSRICHAK 3370.4(3392.55)3192
TVTODAY 244.45(240.05)80310
UBL 803.25(802.4)105028
UCOBANK 30.15(30.9)409229
UFLEX 416.5(406.95)152038
ULTRACEMCO 4007.9(4014.35)170312
UNICHEMLAB 244.8(248.8)13076
UNIONBANK 131(132.05)3517270
UNITECH 7.5(7.55)26628243
UPL 810.75(844.95)1405283
VAIBHAVGBL 524.1(518.9)3849
VAKRANGEE 450.1(449.6)708479
VEDL 293.8(298.4)8748518
VIDEOIND 19.2(19.65)738993
VIJAYABANK 62.9(64.6)752177
VINATIORGA 980.1(1022.5)30115
VIPIND 206.1(195.05)2604093
VOLTAS 532.6(537.7)686697
VRLLOG 331.6(332.45)63890
VSTIND 2759.7(2808.5)1520
VTL 1170.7(1178.55)70387
WABAG 614.25(630.1)44326
WABCOINDIA 5649.25(5521.15)4200
WELCORP 126.25(123.3)564001
WELSPUNIND 73.35(75.5)353190
WHIRLPOOL 1188.4(1173.15)27641
WIPRO 287.7(288.1)2855010
WOCKPHARMA 538.05(553.3)439555
WONDERLA 340.15(341.15)10017
YESBANK 1716.7(1720.75)1432922
ZEEL 509.3(511.6)2214978
ZEELEARN 41.85(42.6)171645
ZENSARTECH 791.2(795.65)5650
ZYDUSWELL 860.85(861.45)2852

బిఎస్ఇలో తెలుగు రాష్ట్రాల కంపెనీల షేర్లు

ACI INFOCOM 6.26(6.58)210
ADITYA SPIN. 8.5(8.51)840
AGRO TECH FO 507.15(516.1)1167
AISHWARYA TE 4.29(4.1)13629
ALPHAGEO (I) 767.75(788.05)4152
ALU FLUORIDE 57.5(55.75)9092
AMAR RAJA BA 759.95(796.5)54697
ANDHRA BANK 49.85(50.8)134974
ANDHRA CEMEN 8.74(8.96)19926
ANDHRA PETRO 28.85(27.05)128502
ANJANI PORTL 210.1(206.25)5225
ASTRA MICRO 122.1(122.8)8438
AUROB.PHARMA 695.5(704.5)191633
AVANTEL LTD 238.75(217.2)4729
AVANTI FEEDS 1929.95(1922.15)19112
B.N.RATHI SE 31.65(31.55)602
BALAJI AMINE 313.95(314.25)1819
BAMBINO AGRO 180(176.5)2686
BARTRONICSIN 14.15(14.05)31522
BHAGIRA.CHEM 191.15(199.35)7509
BHAGYA INL 21.6(23.1)9880
BHARATFIN 865.6(876.2)255066
BNR UDYOG 43.85(41.1)337381
CAMBRIDGE 72.1(70.7)6207
CCHHL 13.11(13.23)21368
CCL PRODUCTS 275.8(276.15)393
CELESTIAL 21.9(22.2)4510
CIL SECURITS 29.5(31.05)9082
COROM INTER 437(444.7)12009
CUBEX TUBING 16.85(16.15)1275
CYIENT 508.45(510.7)1125
DANLAW TECH. 48.75(48.9)676
DECAN CEMENT 1142.35(1142)195
DHAN ROTO SP 21.5(21.05)6040
DIAMONPOWER 21.6(22.9)16109
DIVI'S LAB. 622.45(634.1)32825
DIVYA.GRANIT 97.2(100.9)1347
DQ ENT 12.93(13.99)83303
DR.REDDY'S 1933.15(1982.9)452887
EMPEE SUGARS 5.17(5.4)5200
EVEREST ORG. 94.7(96.5)2573
FACOR ALLOYS 3.65(3.74)57440
FIRSTOBJ 14.5(14.6)6554
FOURTH GEN. 2.04(2.14)24
GATI LTD. 107.6(109.2)66090
GAYATRI BIO 9.78(10.29)776
GAYATRI PROJ 160(161.35)4468
GENNEX LAB 4.03(3.88)88166
GMR INFRASTR 17.5(18.3)1926862
GODAVARI DRU 36.15(36.4)826
GOLDST INFRA 136.85(130.35)159323
GOLDSTONE EN 12.05(12.05)13626
GRANULES (I) 126(126.75)135654
GVK POWERINF 12.77(13.48)2340503
HBL P SYS 44.7(44.5)32358
HERITGFOOD 1290.45(1302.3)894
HIND.FLUROCA 13.8(14.5)1194
I.C.S.A. IND 2.61(2.69)5793
INCAP LTD. 59(61)5015
IPAPPM 296.7(294.25)1469
IVRCL LTD 4.96(5.09)130925
KAKATIYA CEM 340.2(342.35)10165
KALLAM SPG. 34.9(33.5)609980
KAVERI SEED 542.15(560.8)96305
KCP LTD 103.1(102.9)42852
KERNEX MICRO 34.25(32.65)10491
KNR CONST 218.6(218.4)6237
KREBS BIOCHM 92(92.35)1050
LANCO INFRA .9(.94)2811719
LOKESH MACH 78.05(79.65)16202
LOTUS CHOC 29.45(31)500
MADHUCON PRJ 29.2(29.5)10165
MOLD-TEK TEC 49.8(49.35)7312
MOSCHIP SEMI 45.6(45.7)32564
MSR INDIA 36.8(35.05)8284
N C L IND. 235.6(221.3)223665
NAGAR.AGRICH 35.3(35.9)40448
NATCO PHARM 723.7(752.8)32100
NCC 85.2(87.3)276740
NEHA INTER. 5.04(4.99)10192
NETTLINX LTD 93.9(98)12700
NEULAND LAB. 1264.65(1279)2160
NIHAR INFO 16.95(16.5)9761
NILE LTD. 607.5(616.6)3157
NTL 4.25(4.38)3810
OIL COUNTRY 43.35(42.6)459
PADMALAYA TE 7.46(7.85)11059
PALRED 101.5(85.35)7119
PANYAM CEMEN 60.8(59.1)3338
PENNAR STEEL 57.1(59.6)151058
PFL INFOTECH 5.77(5.76)730
PHYTOCHEM I. 47.8(47.15)528
PITTI LAMIN. 60.3(64.25)131468
POKARNA LTD 1179.8(1207.55)150
PRAJAY ENGS. 7.75(7.71)5401
PREMIER EXPL 452.95(481.35)4771
PRISM CEMENT 111.15(111.85)8784
RAIN 139.8(138)807195
RAJ PACKAGIN 57.9(55.15)9910
RAJVIR IND 40.45(40.45)79
REG.CERAMIC 5.35(5.4)3189
RESTILE CER. 5(4.73)761
SAGAR CEM. 810.35(810.7)400
SAMKRG PIST. 253.75(257.95)7939
SAMPRE NUTRI 39(41)1105
SANGHI IND. 82.05(81.6)66137
SATVAH.ISPAT 35.75(38)69448
SAVEN TECHNO 22.65(22.4)1196
SMPL 1.61(1.65)24641
SMS PHARMACE 71.2(73.6)1723
SREE RAYALA 122.95(125.3)857
STEEL EXCH 80.3(83.7)206972
SUJANA INDUS .95(.95)54819
SURANATP 4.61(4.65)2755
SURYACHAKRA 1.14(1.2)76654
SURYAMBA SP 63.45(59.65)3782
SURYAVA SPIN 9.57(9.24)70
SURYLAK.COTT 97.25(98.7)12025
SUVEN LIFE S 164.55(160.85)60675
TAJ GVK HOTL 156.8(160.95)2295
TANLA 33(33.6)86366
TRANSCORP IN 19.25(19.1)23618
TRANSGENE BI 2.26(2.31)54070
TRANSPORT CO 273.65(276.95)3860
USHER AGRO 6.71(6.76)12280
VICEROY HOTE 17(16.8)42353
VIJAY TEXTIL 59.5(59)17664
VIMTA LABS 129.5(130)7229
VIRAT CRANE 38(38.1)2342
VIRINCHI 77.4(77.85)38881
VISAKA IND. 520.55(496.55)18434
VISTA PHARMA 32.45(31.25)15614
VIVIMED LABS 104.25(106)52604
VST INDUS. 2751.25(2835.8)76
WATERBASE 121(118.25)483482
XLENERGY 1.8(1.85)13644
YBRANTDIGI 6.53(6.65)130756
ZEN TECH 51.15(51.05)9486
ZENOTECH 46.4(46)2454

▼ 265.83 సెన్సెక్స్ 31258.85	▼ 83.05 నిఫ్టీ 9754.35	▼ 160 బంగారం (ముంబై) 29,125 10 గ్రాములు (99.9 స్వచ్ఛత)	▼ 355 వెండి 38,945 కిలో (రూపాయల్లో)	▲ రూపాయి Vs డాలర్ 64.14	▼ ముడి చమురు 52.47 బ్యారెల్ ధర (డాలర్లలో..)



యమహా ఫేజర్ 25 వచ్చేసింది..

- ధర రూ.1.28 లక్షలు

ముంబై: యమహా కంపెనీ 250 సిసి ఇంజన్ కలిగిన ఫేజర్ 25 బైక్‌ను మార్కెట్లోకి విడుదల చేసింది. ఫోర్ స్ట్రోక్, సింగిల్ సిలిండర్ కలిగిన ఈ బైక్ ధర 1.28 లక్షల రూపాయలు (ఎక్స్‌షోరూమ్, ముంబై). ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో అమ్మకాల్లో 15 శాతం వృద్ధిని సాధించడంతోపాటు డీలర్‌షిప్ నెట్‌వర్క్‌ను 700కు పెంచుకోవాలని ఇండియా యమహా మోటార్ లక్ష్యంగా నిర్దేశించుకుంది. ఇందులో భాగంగానే కొత్త బైక్‌ను విడుదల చేసింది. ఈ ఏడాదిలో మార్కెట్లోకి వచ్చిన రెండో బైక్ ఫేజర్ 25 అని కంపెనీ మేనేజింగ్ డైరెక్టర్ మసకి అసనో తెలిపారు. గత ఏడాదిలో 7.50 లక్షల టూవీలర్లను కంపెనీ విక్రయించింది. ఈ ఏడాదిలో స్కూటర్లు, మోటార్‌సైకిళ్లు కలిపి 9 లక్షలు విక్రయించాలన్న లక్ష్యంతో ఉన్నట్టు కంపెనీ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సేల్స్, మార్కెటింగ్) రాయ్ కురియన్ తెలిపారు. ఈ ఏడాదిలో మరో 100 కొత్త ఔట్‌లెట్లను జత చేసుకోనున్నట్టు ఆయన చెప్పారు. కొత్త వాహనాలు విడుదల చేయడం పట్ల బుల్లిష్‌గా ఉన్నామని, ఫలితంగా మంచి వృద్ధిని సాధించే అవకాశం ఉంటుందని ఆశిస్తున్నట్టు ఆయన తెలిపారు.

60 లక్షల వాహనాల విక్రయ లక్ష్యం: హోండా

'క్లిక్' స్కూటర్ విడుదల

చెన్నై: ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 60 లక్షల టూవీలర్లను విక్రయించాలన్న లక్ష్యాన్ని నిర్దేశించుకున్నట్టు హోండా మోటార్‌సైకిల్ అండ్ స్కూటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ (సేల్స్, మార్కెటింగ్) యద్వీందర్ సింగ్ గులేరియా తెలిపారు. గత ఆర్థిక సంవత్సరంలో 50,08,230 వాహనాలను విక్రయించామని చెప్పారు. వార్షికంగా అమ్మకాల్లో 20 శాతం వృద్ధిని సాధిస్తున్నట్టు ఆయన తెలిపారు. డిమాండ్‌కు అనుగుణంగా వాహనాల ఉత్పత్తిని పెంచేందుకుగాను కర్ణాటకలోని నర్సాపూర్ ఫ్యాక్టరీ ఉత్పత్తి సామర్థ్యాన్ని 6 లక్షల యూనిట్ల మేరకు పెంచినట్టు చెప్పారు. పరిశ్రమకన్నా మెరుగైన వృద్ధిని సాధిస్తున్నామన్నారు. హోండాకు ఉత్తర ప్రదేశ్, మహారాష్ట్ర, తమిళనాడు రాష్ట్రాలు అతిపెద్ద మార్కెట్లుగా ఉన్నాయని తెలిపారు. తర్వాతి స్థానాల్లో కర్ణాటక, కేరళ, తెలంగాణ ఉన్నాయని చెప్పారు. తమిళనాడు మార్కెట్లో నెంబర్ వన్ స్థానాన్ని సొంతం చేసుకున్నట్టు ఆయన చెప్పారు. మొత్తం ద్విచక్ర వాహనాల పరిశ్రమలో ఐదు దక్షిణాది రాష్ట్రాల వాటా 28 శాతంగా ఉందని, ఈ మార్కెట్లో తమ కంపెనీకి 35 శాతం వాటా ఉందని ఆయన తెలిపారు.

సోమవారంనాడిక్కడ కంపెనీ ప్రెసిడెంట్, సిఇఒ మినోరు కటో 110 సిసి సామర్థ్యం కలిగిన స్కూటర్ క్లిక్‌ను మార్కెట్లోకి విడుదల చేశారు. దీని ధర 44,524 రూపాయలు (ఎక్స్‌షోరూమ్, చెన్నై). ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎలక్ట్రిక్ వాహనాల కోసం స్టేక్ హోల్డర్లందరితో చర్చలు జరుపుతున్నామని, ప్రభుత్వంతోనూ ఈ విషయమై చర్చిస్తున్నామని ఆయన చెప్పారు. అయితే ఇప్పటి వరకు ఎలాంటి ప్రణాళికలు ఖరారు కాలేదన్నారు. కాగా హోండా.. దేశీయ మార్కెట్లో అమ్మకాలను పెంచుకోవడమేకాకుండా లాటిన్ అమెరికా, సార్క్ దేశాలకు ఎగుమతులను మరింతగా పెంచుకుంటోంది.



క్లిక్‌ను విడుదల చేస్తున్న మినోరు కటో, యద్వీందర్ సింగ్‌గులేరియా

జియోనీ నుంచి ఎక్స్1 మొబైల్

జియోనీ మరో స్మార్ట్‌ఫోన్‌ను విడుదల చేసింది. జియోనీ ఎక్స్1 పేరుతో తెచ్చిన ఈ ఫోన్‌లో ఫింగర్‌ప్రింట్ సెన్సార్, 5అంగుళా హెచ్‌డి ఐపిఎస్ డిస్‌ప్లే, 8 మెగాపిక్సెల్ ఫుల్ హెచ్‌డి రికార్డింగ్ వెనుక కెమెరా, 8 మెగాపిక్సెల్ ముందు కెమెరా, 2జిబి రామ్, 16 జిబి ఇంటర్నల్ మెమరీ (256 జిబిలకు పెంచుకోవచ్చు), 3000 ఎంఎహెచ్ బ్యాటరీ, ఆండ్రాయిడ్ 7.0 ఒఎస్ వంటి ఫీచర్లు ఈ ఫోన్‌లో ఉన్నాయి. దీని ధర 8,999 రూపాయలు.



5000 ఎంఎహెచ్ బ్యాటరీతో ఐటెల్ మొబైల్

ఐటెల్ మొబైల్ ఇండియా 4జి వోల్టే, విఒఎల్‌టిఇ సర్వీసులకు సపోర్ట్ చేసే పవర్‌ప్రో పి41 స్మార్ట్‌ఫోన్‌ను మార్కెట్లోకి తెచ్చింది. దీని ధర 5,999 రూపాయలు. ఈ ఫోన్‌లో 5 అంగుళాల ఎఫ్‌డబ్ల్యువిజిఎ ఐపిఎస్ డిస్‌ప్లే, ఆండ్రాయిడ్ నౌగట్ ఒఎస్, 1.3గిగాహెట్జ్ క్వాడ్‌కోర్ ప్రాసెసర్, 8జిబి ఇంటర్నల్ మెమరీ, 5 ఎంపి వెనుక, 2ఎంపి ముందు కెమెరా, 5000 ఎంఎహెచ్ బ్యాటరీ తదితర ఫీచర్లు ఈ ఫోన్‌లో ఉన్నాయి. దీని ధర 5,999 రూపాయలు.



జిఎస్‌టి వసూళ్లు రూ.42,000 కోట్లు



న్యూఢిల్లీ: జిఎస్‌టి రూపంలో ప్రభుత్వ ఖజానాకు భారీ మొత్తమే చేరుతోంది. సోమవారం ఉదయానికి జిఎస్‌టి పోర్టల్ ద్వారా 10 లక్షల మంది పన్ను చెల్లిపుదారులు రూ.42,000 కోట్లు చెల్లించారు. ఇదంతా జూలై నెలకు సంబంధించిన జిఎస్‌టి. జూలై నెల జిఎస్‌టిని వ్యాపారులు, వ్యాపార సంస్థలు ఈ నెల 25 లోగా చెల్లించాలి. ఈ గడువు ముగిసేనాటికి జిఎస్‌టి వసూళ్లు మరింత పెరుగుతాయని అధికారవర్గాల అంచనా. సోమవారం ఉదయానికి వసూలైన రూ.42,000 కోట్ల జిఎస్‌టిలో రూ.15,000 కోట్లు అంతర్రాష్ట్ర సరుకుల బదిలీకి సంబంధించిన ఐజిఎస్‌టి ద్వారా వసూలైంది. రూ.5,000 కోట్లు మాత్రం కార్లు, పొగాకు ఉత్పత్తులు వంటి డిమెరిట్ వస్తువుల సెస్సు ద్వారా వసూలైంది. మిగతా రూ.22,000 కోట్లు కేంద్ర-రాష్ట్ర ప్రభుత్వాల జిఎస్‌టి ద్వారా వసూలైందని అధికార వర్గాలు చెప్పాయి.

బ్యాంకుల పసిడి దిగుమతులపైనా జిఎస్‌టి

బ్యాంకులు దిగుమతి చేసుకునే పసిడిపైనా మూడు శాతం జిఎస్‌టి చెల్లించాలని సెంట్రల్ బోర్డు ఆఫ్ ఎక్సైజ్ అండ్ కస్టమ్స్ (సిబిఇసి) స్పష్టం చేసింది. బేసిక్ కస్టమ్స్ డ్యూటీగా చెల్లించే 10 శాతానికి అదనంగా బ్యాంకులు ఈ మొత్తాన్ని ఐజిఎస్‌టి రూపంలో చెల్లించాలని తెలిపింది. అయితే ఈ మూడు శాతం ఐజిఎస్‌టిని బ్యాంకులు ఇన్‌పుట్ టాక్స్ క్రెడిట్ (ఐటిసి) రూపంలో క్లెయిమ్ చేసుకోవచ్చు. వెండి దిగుమతులకూ ఇవే నిబంధనలు వర్తిస్తాయి.

దేశ ఆర్థిక పరిస్థితిపై సన్నగిల్లుతున్న నమ్మకం

భవిష్యత్‌పై వినియోగదారుల పెదవి విరుపు

న్యూఢిల్లీ: దేశ ఆర్థిక భవిష్యత్‌పై వినియోగదారుల్లో నమ్మకం సడలుతోంది. గత ఏడాది జూలై-డిసెంబర్‌తో పోలిస్తే ఈ సంవత్సరం జనవరి-జూన్ మధ్య కాలంలో ఈ విషయంలో వినియోగదారుల్లో నమ్మకం బాగా దెబ్బతింది. సోమవారం విడుదలైన 'మాస్టర్ కార్డు ఇండెక్స్ ఆఫ్ కన్స్యూమర్ కాన్ఫిడెన్స్' ఈ విషయం పేర్కొంది. ఆసియా, పసిఫిక్ ప్రాంతంలోని మొత్తం 18 దేశాల్లో 9,153 మందిని సర్వే చేసి ఈ నివేదిక రూపొందించారు. వీరందరినీ వచ్చే ఆరు నెలల్లో మీ దేశ ఆర్థిక వ్యవస్థ, ఉద్యోగ, ఆదాయ అవకాశాలు, స్టాక్ మార్కెట్, జీవన విధానాల నాణ్యత ఎలా ఉంటాయో చెప్పమని కోరారు. ఇందులో 11 దేశాల వినియోగదారులు తమ దేశ ఆర్థిక భవిష్యత్‌పై స్థిరమైన అభిప్రాయం వ్యక్తం చేశారు. భారతదేశానికి వచ్చే సరికి గత ఏడాది రెండో అర్థ భాగంలో 95.3గా ఉన్న ఇండెక్స్ ఈ సంవత్సరం తొలి అర్థ భాగంలో 86కి పడిపోయింది. భారత కన్జ్యుమర్ విశ్వాసం గతంలో ఎన్నడూ ఇంత భారీ స్థాయిలో పడిపోలేదు. ముఖ్యంగా వచ్చే ఆరు నెలల్లో భారత్‌లో జీవన విధానం నాణ్యత, ఆర్థిక వ్యవస్థ అంత ఆశాజనకంగా ఉండకపోవచ్చని సర్వేలో పాల్గొన్న వారిలో ఎక్కువ మంది అభిప్రాయం వ్యక్తం చేశారు.

చైనా మాత్రం 88.2 పాయింట్లతో ఈ ఇండెక్స్‌లో మన దేశాని కంటే మెరుగైన స్థానం సంపాదించింది.



డిసెంబర్‌లోనూ వడ్డీ రేట్లలో కోత : బొఫా

డిసెంబర్ 6న జరిగే పరపతి, ద్రవ్య సమీక్షలో ఆర్‌బిఐ రెపో రేటు మరో పావు శాతం తగ్గించే అవకాశం ఉందని బ్యాంక్ ఆఫ్ అమెరికా మెరిల్ లించ్ (బొఫా-ఎంఎల్) అంచనా వేసింది. వర్షాలు బాగా కురిసే అవకాశం ఉండటం, అంతర్జాతీయ మార్కెట్‌లో లోహాలు, ఇతర వస్తువుల ధరలు తగ్గడం, జిడిపి వృద్ధి రేటు పెద్దగా పుంజుకోక పోవడం ఇందుకు దోహదం చేస్తాయని పేర్కొంది. ఇదే కాలంలో దేశంలో ద్రవ్యోల్బణం కూడా ఆర్‌బిఐ లక్ష్యంగా పెట్టుకున్న 2-6 శాతం మించకపోవచ్చని తెలిపింది. ఈ నెలాఖరు నాటికి కూడా చాలినన్ని వర్షాలు పడకపోతే మాత్రం వచ్చే ఏడాది మార్చి నాటికి రిటైల్ ద్రవ్యోల్బణం ఐదు శాతానికి చేరే ప్రమాదం ఉందని హెచ్చరించింది. అదే జరిగితే వచ్చే ఏడాది ఫిబ్రవరి వరకు రెపో రేటు తగ్గింపు ఉండకపోవచ్చని అంచనా వేసింది.

కేశోరామ్ సిమెంట్‌కు 122 హెక్టార్ల స్థలం లీజు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి): పెద్దపల్లి జిల్లా రామగుండం మండలం తక్కళ్లపల్లిలో 122.28 ఎకరాల భూమిని కేశోరామ్ సిమెంట్ సంస్థకు కేటాయించింది. కేశోరామ్ సిమెంట్ సంస్థకు అవసరమైన సున్నపురాయి నిల్వలను తవ్వితీసుకునేందుకువీలుగా గనులు, భూగర్భ శాఖ సిఫారసుల మేరకు 2052 వరకుప్రభుత్వం లీజును పొడిగిస్తూ రాష్ట్ర పరిశ్రమల శాఖ ముఖ్యకార్యదర్శి జయేష్‌రంజన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు.

అరబిందో హెచ్‌ఐవి ఔషధానికి ఎఫ్‌డిఎ అనుమతి

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): హెచ్‌ఐవి చికిత్సలో వినియోగించే డొల్టేగ్రావిర్ లామివుడెన్, టెనోఫోవిర్ డిసోప్రోక్సిల్ ఫార్ములేట్ టాబ్లెట్లకు అమెరికా ఆహార, ఔషధ నియంత్రణ మండలి (యుఎస్‌ఎఫ్‌డిఎ) నుంచి ఆమోదం లభించిందని అరబిందో ఫార్మా వెల్లడించింది. ఈ ఔషధాల కోసం యుఎస్ ప్రెసిడెంట్స్ ఎమర్జెన్సీ ప్లాన్ ఫర్ ఎయిడ్స్ (పిఇఎఫ్‌ఎఆర్) కింద ఎఫ్‌డిఎ నుంచి ఈ మేరకు నుంచి తాత్కాలిక అనుమతులు లభించాయని తెలిపింది. 50ఎంజి/300 ఎంజి/300 ఎంజి సామర్థ్యాల్లో ఈ ఔషధానికి అనుమతి లభించిందని పేర్కొంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మూడో త్రైమాసికంలో సబ్ సహారన్ ఆఫ్రికాలో ఈ హెచ్‌ఐవి ఔషధాన్ని విడుదల చేయవచ్చని అంచనా వేస్తున్నట్లు అరబిందో ఫార్మా తెలిపింది.

సువెన్ మాలిక్యూల్‌కు జపాన్ పేటెంట్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): కేంద్ర నాడీ మండల వ్యాధుల చికిత్సలో వినియోగించే కొత్త కెమికల్ ఎంటైటిస్ (ఎన్‌సిఇ)కు జపాన్ నుంచి ప్రొడక్ట్ పేటెంట్ లభించిందని సువెన్ లైఫ్‌సైన్సెస్ తెలిపింది. 2034 వరకు ఈ పేటెంట్ చెల్లుబాటులో ఉంటుదని పేర్కొంది. కేంద్ర నాడీ మండల వ్యాధులైన అల్జీమర్స్, అటెన్షన్ డిఫిషియెంట్ హైపర్ యాక్టివిటీ డిజార్డర్ (ఎడిహెచ్‌డి), హంటిగ్టన్ డిసీజ్, పార్కిన్‌సన్, స్క్రిజోఫీనియా చికిత్స కోసం ఈ ఔషధం ఉపయోపడుతుందని సువెన్ తెలిపింది.

నేడు బ్యాంకు ఉద్యోగుల సమ్మె

- పాల్గొననున్న 10 లక్షల మంది ఉద్యోగులు

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): బ్యాంకు ఉద్యోగుల సమ్మెతో నేడు దేశవ్యాప్తంగా బ్యాంకింగ్ లావాదేవీలు స్తంభించనున్నాయి. ప్రభుత్వ, గ్రామీణ ప్రాంతీయ బ్యాంకులతోపాటు, ప్రైవేట్ రంగానికి చెందిన పాత తరం బ్యాంకులకు చెందిన దాదాపు 10 లక్షల మంది అధికారులు, ఉద్యోగులు ఈ సమ్మెల్లో పాల్గొంటున్నారు. ఎపి, తెలంగాణ నుంచి ఈ బ్యాంకులకు చెందిన 80,000 మంది సిబ్బంది ఈ సమ్మెలో పాల్గొంటున్నారు. దీంతో రెండు రాష్ట్రాల్లో ఈ బ్యాంకులకు చెందిన దాదాపు 5,000 శాఖల్లో లావాదేవీలు నిలిచిపోనున్నాయి. బ్యాంకింగ్ రంగంలో ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక సంస్కరణలకు వ్యతిరేకంగా ఈ సమ్మె చేపట్టినట్టు రెండు తెలుగు రాష్ట్రాల 'యునైటెడ్ ఫోరం ఆఫ్ బ్యాంక్ యూనియన్స్ (యుఎఫ్‌బియు) కన్వీనర్ వివిఎస్‌ఆర్ శర్మ సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో చెప్పారు. జీతాలు లేదా వేతనాల పెంపుకోసం కాకుండా కేవలం ప్రభుత్వ రంగ బ్యాంకుల ఉనికిని కాపాడేందుకే ఈ సమ్మెకు దిగుతున్నట్టు ఉద్యోగ సంఘాల నేతలు తెలిపారు. 'ప్రభుత్వ రంగ బ్యాంకు (పిఎస్‌బి)లను నిర్వీర్యం చేసి వాటిని ప్రైవేటీకరించేందుకే ప్రభుత్వం ఈ సంస్కరణలు చేపట్టింది. అందుకు నిరసనగానే ఈ సమ్మె చేపట్టాం' అని శర్మ చెప్పారు. పిఎస్‌బిల మొండి బకాయిల(ఎన్‌పిఎ)కు బ్యాంకుల అధికారులుగానీ, సిబ్బందిగానీ బాధ్యులుకారని ఉద్యోగ సంఘాల నేతలు చెప్పారు. కంపెనీల ఉద్దేశపూర్వక ఎగవేతలే కారణమన్నారు. కంపెనీల నుంచి రావలసిన మొండి బకాయిలను ముక్కు పిండి వసూలు చేయాల్సింది పోయి, గత ఐదేళ్లలో రూ.2.5 లక్షల కోట్ల బకాయిలు రద్దు చేయడాన్ని (యుఎఫ్‌బియు) కన్వీనర్ వివిఎస్‌ఆర్ శర్మ తప్పుబట్టారు.

ఉద్యోగాలకూ ఎసరు!

పటిష్టీకరణ పేరుతో పిఎస్‌బిల విలీన ప్రయత్నాలనూ ఉద్యోగ సంఘాలు వ్యతిరేకిస్తున్నాయి. దీంతో బ్యాంకుల శాఖలు తగ్గి ఉద్యోగుల అవసరమూ తగ్గుతుందని అఖిల భారత బ్యాంకింగ్ అధికారుల సంఘం నేత గిరి అన్నారు. అదే జరిగితే వేల మంది బ్యాంకింగ్ ఉద్యోగులను బలవంతంగా ఉద్యోగాల నుంచి సాగనంపే ప్రమాదం ఉందన్నారు. పిఎస్‌బిల లాభాలు పెంచేందుకు అహ్మదాబాద్ ఐఐఎంతో కలిసి ఒక నివేదిక రూపొందించినా ప్రభుత్వం ఆ నివేదికను పక్కన పడేసిందని అఖిల భారత బ్యాంకింగ్ అధికారుల సమాఖ్య (ఎఐబిఒసి) నేత హర్షవర్థన్ చెప్పారు. ప్రభుత్వ రంగ బ్యాంకుల నష్టాలకు పెరిగిపోతున్న మొండి బకాయిల కేటాయింపులే కారణం తప్ప, ఉద్యోగులు కాదన్నారు.

నిరుపేద యువతకు ఐసిఐసిఐ ఫౌండేషన్ చేయూత

- ఉచితంగా నైపుణ్యాల్లో ప్రత్యేక శిక్షణ, ప్లేస్‌మెంట్

హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): అల్పాదాయ వర్గాలకు చెందిన నిరుద్యోగ యువత ఉద్యోగ అవకాశాల కోసం ఐసిఐసిఐ బ్యాంక్‌కు చెందిన ఐసిఐసిఐ ఫౌండేషన్ ప్రత్యేక కార్యక్రమం చేపట్టింది. ఫౌండేషన్ నిర్వహణలోని ఐసిఐసిఐ అకాడమీ ఫర్ స్కిల్స్ ఇందుకోసం హైదరాబాద్‌లో ఉచితంగా ప్రత్యేక నైపుణ్య శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తోంది. ఇంజినీరింగ్ మినహా ఇంటర్మీడియట్, డిగ్రీ చదివి నిరుద్యోగులుగా ఉన్న 18-30 సంవత్సరాల యువతీ యువకులెవరైనా ఈ నైపుణ్య కార్యక్రమాల్లో శిక్షణ తీసుకోవచ్చు. హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన శిక్షణా కేంద్రంలో ఇప్పటి వరకు 7,313 మందికి అఫీసు నిర్వహణ, అమ్మకాలు, రిటైల్ రంగాల్లో శిక్షణతోపాటు అందరికీ ఉద్యోగాల ప్లేస్‌మెంటూ కల్పించింది. మూడు నెలల గడువు ఉండే ఈ శిక్షణా కార్యక్రమాలను పూర్తిగా ఉచితంగా అందిస్తున్నట్టు ఐసిఐసిఐ అకాడమీ ఫర్ స్కిల్స్ హైదరాబాద్ ప్రతినిధి చెప్పారు. ఐసిఐసిఐ అకాడమీ ఫర్ స్కిల్స్‌లో శిక్షణ తీసుకున్న వారు 512కు పైగా కంపెనీల్లో ఉద్యోగాలు పొందినట్టు తెలిపారు. వీరి ప్రారంభ జీతాలు రూ.8,500 నుంచి రూ.10,000 మధ్య ఉన్నాయి. హైదరాబాద్ వెలుపలి నుంచి వచ్చే అభ్యర్థులకు మెక్మా సాయంతో ఉచితంగా హాస్టల్ సదుపాయమూ కల్పిస్తున్నట్టు సంస్థ ప్రతినిధి చెప్పారు. ప్రస్తుతం హైదరాబాద్ కేంద్రంలో ప్రతి మూడు నెలలకు 650 మంది చొప్పున శిక్షణ ఇస్తున్నట్టు తెలిపారు.



హిందుస్తాన్ షిప్‌యార్డు ఆస్తుల జప్తు

- ఎస్సార్ ఆయిల్‌కు రూ.220 కోట్ల బకాయి

విశాఖపట్నం (ఆంధ్రజ్యోతి): హిందుస్తాన్ షిప్‌యార్డు లిమిటెడ్ (హెచ్‌ఎస్‌ఎల్)కు చెందిన పలు ఆస్తులను జప్తు చేస్తూ కోర్టు ఉత్తర్వులు జారీ చేసింది. ముంబైకి చెందిన ఎస్సార్ ఆయిల్ కంపెనీకి హెచ్‌ఎస్‌ఎల్ బకాయి పడిన రూ.220 కోట్లకు సంబంధించి ఈ ఉత్తర్వులు వెలువడ్డాయి. ఎస్సార్ ఆయిల్ కంపెనీ ప్రతినిధులు ఎంఎన్ ఆదిత్య, డి ఉమా రాజ్యలక్ష్మి సోమవారంనాడిక్కడ ఈ వివరాలు వెల్లడించారు. ఒఎన్‌జిసికి చెందిన పలు పనులను 20 ఏళ్ల క్రితం హెచ్‌ఎస్‌ఎల్ కాంట్రాక్టు తీసుకుని అందులో నాలుగింటిని ఎస్సార్ ఆయిల్‌కు అప్పగించింది. వాటిని పూర్తిచేసి వెంటనే అప్పగించగా హెచ్‌ఎస్‌ఎల్ రూ.40 కోట్లు బకాయి పెట్టింది. ఆ మొత్తం చెల్లించాలని ఎన్నిసార్లు కోరినా పట్టించుకోకపోవడంతో ఎస్సార్ ఆయిల్ ఆర్బిట్రేషన్‌కు వెళ్లింది. దీన్ని హెచ్‌ఎస్‌ఎల్ కోర్టులో సవాల్ చేయడంతో అక్కడ కూడా ఎస్సార్ ఆయిల్ వాదనే నెగ్గింది. బకాయిలు చెల్లించడానికి అంగీకరించిన హెచ్‌ఎస్‌ఎల్ కాంట్రాక్ట్ తేదీ నాటి అమెరికన్ డాలర్ రేటు ప్రకారం ఇస్తామని మరో వాదన చేసింది. దానిపైనా కేసులు నడవగా కోర్టు సూచన మేరకు 2001 అమెరికన్ డాలర్ రేటు ప్రకారం చెల్లిండానికి ఒప్పుకుంది. ఈ అప్పు వడ్డీతో కలుపుకొని ఇప్పుడు రూ.220 కోట్లకు చేరింది. వీటిని రికవరీ చేసుకోవడానికి కోర్టు విశాఖపట్నంలో హెచ్‌ఎస్‌ఎల్‌కు చెందిన పలు ఆస్తులను అటాచ్ చేసింది. ఇందులో మల్కాపురం సర్వే నంబరు 1లోని సుమారు 100 ఎకరాలు ఉంది. అందులో కార్యాలయం, ప్రాజెక్ట్ స్థలం తదితరాలు ఉన్నాయి. దాంతో పాటు ఆశీల్‌మెట్ట సమీపాన సిబ్బంది క్వార్టర్లు, సిరిపురంలోని ఉన్నతాధికారుల నివాసం ఉంటున్న 15 ఎకరాల స్థలం అటాచ్ చేసింది. అలాగే ఇండియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్, యూకో బ్యాంక్, సిండికేట్ బ్యాంక్, ఆంధ్రా బ్యాంక్, కెనరా బ్యాంకుల్లో టర్మ్ డిపాజిట్లు ఉంటే వాటి ద్వారా బకాయిలు వసూలు చేసుకునే అవకాశం కల్పించారని ప్రతినిధులు పేర్కొన్నారు.

కార్ల రుణాలపై ఎస్‌బిఐ ప్రాసెసింగ్ ఫీజు మినహాయింపు

న్యూఢిల్లీ: భారతీయ స్టేట్ బ్యాంక్ (ఎస్‌బిఐ) కారు, బంగారం, వ్యక్తిగత రుణాల ప్రాసెసింగ్ ఫీజులో 100 శాతం మినహాయింపు ఇస్తున్నట్లు ప్రకటించింది. గృహ రుణాలపై ఇస్తున్న ప్రాసెసింగ్ ఫీజు మినహాయింపునకు ఇది అదనమని తెలిపింది. ఈ ఏడాది డిసెంబరు 31 వరకు ప్రాసెసింగ్ ఫీజులో వంద శాతం మినహాయింపు అమల్లో ఉంటుందని తెలిపింది. కాగా వ్యక్తిగత బంగారం రుణాల ప్రాసెసింగ్ ఫీజులపై మాత్రం 50 శాతం మినహాయింపు ఇస్తున్నట్లు పేర్కొంది. ఇది అక్టోబరు 31 వరకు అందుబాటులో ఉంటుందని తెలిపింది. అలాగే వ్యక్తిగత రుణాలకు సంబంధించి ఎక్స్‌ప్రెస్ క్రెడిట్ ప్రాసెసింగ్ ఫీజులపై 50 శాతం మినహాయింపు పొందవచ్చని తెలిపింది. సెప్టెంబరు 30 వరకు వినియోగదారులు ఈ మినహాయింపును అందుకోవచ్చని ఎస్‌బిఐ తెలిపింది.

హెచ్‌పిసిఎల్ టేకోవర్‌కు లైన్ క్లియర్

న్యూఢిల్లీ: హెచ్‌పిసిఎల్ టేకోవర్‌కు ప్రభుత్వ రంగంలోని ఒఎన్‌జిసి డైరెక్టర్ల బోర్డు సూత్రప్రాయంగా ఆమోద ముద్ర వేసింది. దీంతో హెచ్‌పిసిఎల్ ఈక్విటీలో కేంద్ర ప్రభుత్వానికి ఉన్న 51.11 శాతం వాటా ఒఎన్‌జిసి పరం కానుంది. ఇందుకు అనుసరించాల్సిన విధి విధానాలను పరిశీలించి నివేదిక ఇచ్చేందుకు ఒక కమిటీని ఏర్పాటు చేయాలని నిర్ణయించినట్టు స్టాక్ ఎక్స్ఛేంజ్‌లకు తెలిపింది. తన వాటాను ఒఎన్‌జిసికి బదిలీ చేసేందుకు కేంద్ర కేబినెట్ జూలైలోనే ఆమోద ముద్ర వేసింది.

చిత్తూరులో ఇన్నోవేటివ్ ఫుడ్స్ ప్లాంట్

- రెండేళ్లలో రూ.200 కోట్ల టర్నోవర్ లక్ష్యం



హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి బిజినెస్): రెడీ టు ఈట్ ఆహార ఉత్పత్తులను అందిస్తున్న ఇన్నోవేటివ్ ఫుడ్స్ లిమిటెడ్ ఆంధ్రప్రదేశ్‌లోని చిత్తూరులో ఒక తయారీ యూనిట్‌ను ఏర్పాటు చేస్తోంది. ఇప్పటికే ఈ సంస్థకు కోచిలో ఒక యూనిట్ ఉంది. దక్షిణాది తదితర మార్కెట్లలో ఏర్పడుతున్న డిమాండ్‌ను దృష్టిలో ఉంచుకుని కొత్త యూనిట్‌ను ఏర్పాటు చేస్తున్నట్టు కంపెనీ వైస్ ప్రెసిడెంట్ (సేల్స్, మార్కెటింగ్) సౌరభ్‌కుమార్ సోమవారంనాడిక్కడ విలేకరుల సమావేశంలో తెలిపారు. ఐదారు నెలల్లో ఈ ప్లాంట్ ప్రారంభం అవుతుందన్నారు. సుమేరు బ్రాండ్ పేరుతో ఫ్రోజెన్ శాఖాహార, మాంసాహార ఉత్పత్తులను ఆధునిక స్టోర్ల ద్వారా విక్రయిస్తున్నామని చెప్పారు. తాజాగా పరోటాలో 4 రకాలను (బీట్‌రూట్, టర్మరిక్, మెంతి, మల్టీ గ్రేన్) తెచ్చామన్నారు. వీటి ధర 80 నుంచి వంద రూపాయల వరకు ఉంటుందని తెలిపారు. దేశీయంగా ఫ్రోజెన్ ఆహార ఉత్పత్తుల మార్కెట్ పరిమాణం 800-900 కోట్ల రూపాయలుండగా.. ఇందులో తమ కంపెనీ వాటా 10 శాతం ఉందని చెప్పారు. గత ఆర్థిక సంవత్సరంలో 100 కోట్ల రూపాయల టర్నోవర్ సాధించామని, వచ్చే రెండేళ్లలో దీన్ని 200 కోట్ల రూపాయలకు పెంచుకోవాలన్న లక్ష్యంతో ఉన్నామని తెలిపారు. కంపెనీ అమ్మకాల్లో ఎపి, తెలంగాణ వాటా 20-22 శాతంగా ఉందని తెలిపారు. ఫ్రోజెన్ ఆహార ఉత్పత్తుల మార్కెట్ అవకాశాలు విస్తరిస్తున్నాయని ఆయన చెప్పారు. భార్యాభర్త ఉద్యోగం చేస్తున్న పరిస్థితి ఉంటే వంట చేసుకోవడం ఇబ్బందికరంగా ఉంటుందని, ఇలాంటి వారు ఫ్రోజెన్ ఆహార ఉత్పత్తులను ఎక్కువగా ఎంచుకుంటున్నారని తెలిపారు.

చైనా మీడియా పాత పాట.. సరికొత్తగా!

- డోక్లాం తమదేనంటూ మరో వీడియో
- విడుదల చేసిన జిన్హువా న్యూస్

బీజింగ్, న్యూఢిల్లీ, ఆగస్టు 21: 'భారత్ ఏడు పాపాలు' పేరుతో గత వారం ఒక వీడియోను కూడా విడుదల చేసి విమర్శలపాలైన చైనా వార్తాసంస్థ జిన్హువా న్యూస్.. తాజాగా భారత్‌పై అక్కసును వెళ్లగక్కే మరో వీడియోను విడుదల చేసింది. భారతదేశానికి చైనాపై వ్యూహాత్మక నమ్మకం లేదని.. డోక్లాం సంఘర్షణే ఇందుకు రుజువని పేర్కొంది. ఒక చైనీస్‌కి సిక్కు వ్యక్తి వేషం వేసి గతవారం విడుదల చేసిన వీడియో జాతివిద్వేషంతో కూడి ఉందంటూ ప్రపంచవ్యాప్తంగా నిరసనలు వ్యక్తం కావడంతో ఈసారి కాస్తంత జాగ్రత్తగా.. ఒక నిమిషం ముప్పై ఐదు సెకన్ల నిడివిగల వీడియోను విడుదల చేసింది. అందులో హుందాగా దుస్తులు ధరించిన ఒక యాంకర్.. డోక్లాం చైనాదేనని, భారత సైన్యమే అక్రమంగా తమ భూభాగంలోకి ప్రవేశించిందని, ఇప్పటికైనా భారత సేనలు అక్కడి నుంచి వైదొలగాలని సూచించాడు. మరోవైపు.. ఆగస్టు 15న భారతదేశం స్వాతంత్ర్యదినోత్సవం జరుపుకొంటున్న వేళ లద్దాఖ్‌లో చైనా-భారత్ సేనల మధ్య జరిగిన ఘర్షణకు కారణం భారత జవాన్లేనని, తప్పు వారిదేనని చైనా విదేశాంగ శాఖ అధికార ప్రతినిధి హువా చున్ యింగ్ ఆరోపించారు. మరోవైపు.. భారత్-చైనా సరిహద్దుల్లో వ్యూహాత్మక రహదారుల నిర్మాణంపై సరిహద్దు రహదారుల సంస్థ (బీఆర్వో)కు మరిన్ని అధికారాలను కేంద్రం కట్టబెట్టింది. చైనా సరిహద్దుల్లో బీఆర్వో 3,409 కిలోమీటర్ల పొడవైన 61 కీలక రహదారులను నిర్మిస్తోంది.

డోక్లాం సమస్యకు త్వరలోనే పరిష్కారం: రాజ్‌నాథ్

న్యూఢిల్లీ: భారత్, చైనాల మధ్య ఉద్రిక్తతలను పెంచుతున్న డోక్లాం సమస్య త్వరలోనే పరిష్కారమవుతుందని కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్ సింగ్ ధీమా వ్యక్తం చేశారు. "మనమెప్పుడూ మన సరిహద్దులను విస్తరించాలని కోరుకోం. మన సరిహద్దులను కాపాడే శక్తిసామర్థ్యాలు మాత్రం మన సైనికులకు ఉన్నాయి." అని ఆయన స్పష్టం చేశారు. చైనా-భారత్ సరిహద్దులను కాపాడే 'ఇండో-టిబెటన్ బోర్డర్ పోలీసు (ఐటీబీపీ)'ల కార్యక్రమంలో ఆయన పాల్గొని ప్రసంగించారు.

సివిల్ సర్వెంట్లు ఏ రాష్ట్రాన్నైనా ఎంచుకోవచ్చు!

- నిబంధనలు సవరించే యోచనలో కేంద్రం

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): అఖిల భారత సర్వీసులకు వెళ్లే వారికి శుభవార్త. రాష్ట్రాలను ఎంచుకునే విషయంలో మరింత వెసులుబాటు కల్పించాలని కేంద్రం భావిస్తోంది. ఐఏఎస్, ఐపీఎస్‌ల వంటి అఖిల భారత సర్వీసులకు ఎంపికయ్యే వారు దేశంలోని ఏ రాష్ట్రాన్నైనా ఎంచుకునే వీలు కల్పించేలా కేడర్ కేటాయింపు నిబంధనలను సవరించనుంది. ప్రస్తుతం ఉన్న నిబంధనల ప్రకారం దేశం మొత్తాన్ని 6 గ్రూపులుగా విభజించారు. ఏ గ్రూపువారు ఆ గ్రూపులోని రాష్ట్రాన్ని ఎంపిక చేసుకోవాలి. ఇందులో సొంత రాష్ట్రం కూడా ఉండవచ్చు. అయితే, ఖాళీల సంఖ్య, రిజర్వేషన్లు తదితర అంశాలను పరిగణలోకి తీసుకుని కేటాయింపులు చేసినపుడు ఇతర రాష్ట్రాలకూ వెళ్లాల్సి వస్తుంది. ఇందులో అభ్యర్థికి స్వేచ్ఛ ఉండదు. ఇప్పుడు ఆ నిబంధనల్లో కొన్ని మార్పులు తీసుకురాబోతున్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలను 5 జోన్లులుగా విభజిస్తారు. యూపీఎస్సీకి ఎంపికైన అభ్యర్థి తన సొంత రాష్ట్రంతో పాటు ఇతర జోన్లలోని ఒక్కో రాష్ట్రాన్ని మొదటి ప్రాధాన్యతగా ఎంచుకోవచ్చు. అలాగే అన్ని జోన్లలోని మరో రాష్ట్రాన్ని కూడా రెండో ప్రాధాన్యతగా ఎంపిక చేసుకునే వీలు కల్పించనున్నారు. అంటే అఖిల భారత సివిల్ సర్వీసులకు ఎంపికైన అభ్యర్థులు ఏ రాష్ట్రానికైనా వెళ్లేందుకు మార్గం సుగమం కానుంది.

ఒక్కటైన రెండాకులు!

అన్నాడీఎంకే వర్గాల నడుమ ముగిసిన విలీనం.. పార్టీ నిర్వహణకు 11 మందితో మార్గదర్శక కమిటీ

(3వ పేజీ తరువాయి)

కలిసిపోయాయి. సోమవారం మధ్యాహ్నం యమగండం ముగిసిన తర్వాత, అమావాస్య కాలంలో విలీనం కావాలని ముందుగానే ఓపీఎస్, ఈపీఎస్ నిర్ణయించుకున్నారు. అయితే శశికళను పార్టీ నుంచి బహిష్కరించినట్లు ప్రకటన వెలువడితేనే పార్టీ కార్యాలయానికి వస్తానని ఓపీఎస్ ఆఖరి నిమిషంలో మెలిక పెట్టారు. మరోవైపు కొత్త మంత్రులతో ప్రమాణస్వీకారం చేయించేందుకు ఇన్‌చార్జ్ గవర్నర్ విద్యాసాగర్‌రావు మధ్యాహ్నం ముంబై నుంచి చెన్నై చేరుకున్నారు. విలీనంపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. విలీన ప్రక్రియ ముగిసిన తర్వాత శశికళ సంగతి చూద్దామంటూ ఈపీఎస్ ఇద్దరు సీనియర్ మంత్రులతో ఓపీఎస్‌కు రాయబారం పంపారు. రాయబారం ఫలించింది. సోమవారం మధ్యాహ్నం సుమారు 3 గంటల ప్రాంతంలో ఓపీఎస్ అన్నాడీఎంకే పార్టీ ప్రధాన కార్యాలయానికి చేరుకున్నారు. అప్పటికే సీఎం ఈపీఎస్ అక్కడ వేచి ఉన్నారు. పార్టీ కార్యాలయాన్ని చూడగానే ఓపీఎస్ భావోద్వేగానికి గురయ్యారు. ఓపీఎస్‌కు ఎడప్పాడితోపాటు పలువురు సీనియర్ నేతలు ఎదురేగి స్వాగతం పలికారు. ఇద్దరు నేతలు చేతులు కలిపారు. పార్టీలోని రెండు వర్గాలు విలీనమవుతున్నట్లు ఓపీఎస్ ప్రకటించారు. ఓపీఎస్‌ను పార్టీ కన్వీనర్‌గా నియమిస్తున్నట్లు సీఎం ఎడప్పాడి పేర్కొన్నారు. విలీనం సందర్భంగా పార్టీ కార్యాలయం వద్ద పండుగ వాతావరణం నెలకొంది. అక్కడి నుంచి నేరుగా రాజ్‌భవన్‌కు చేరుకున్నారు. డిప్యూటీ సీఎంగా పన్నీర్‌సెల్వం, మంత్రిగా ఆయన అనుచరుడు మాఫోయ్ పాండ్యరాజన్ ప్రమాణస్వీకారం చేశారు. ఓపీఎస్‌కు కీలకమైన ఆర్థికశాఖతోపాటు వివిధ శాఖల్ని కట్టబెట్టారు. రాజ్‌భవన్ నుంచి నేరుగా సచివాలయానికి వచ్చి బాధ్యతలు స్వీకరించారు. సీఎం స్వయంగా దగ్గరుండి వారిని తమ స్థానాల్లో కూర్చోబెట్టారు.

పార్టీ పగ్గాలు ఓపీఎస్‌కే!

అన్నాడీఎంకే పార్టీ నిర్వహణ కోసం మార్గదర్శక కమిటీ ఏర్పాటైంది. ఈ కమిటీలో 11 మంది సభ్యులుండగా, ఈ కమిటీకి కన్వీనర్‌గా ఓపీఎస్, కో- కన్వీనర్‌గా ఈపీఎస్ ఉంటారు. మిగిలిన సభ్యులుగా ఇరువర్గాలకు చెందినవారుండేలా ఒప్పందం కుదిరింది. ఈ కమిటీ పార్టీ అభివృద్ధికి కృషి చేస్తుందని స్వయంగా ఎడప్పాడి ప్రకటించారు. అన్నాడీఎంకే పార్టీ కంచుకోటలాంటిదని, దీనిని కదిలించడం ఎవరితరం కాదని అన్నాడీఎంకే మార్గదర్శక కమిటీ కన్వీనర్‌గా నియమితులైన ఒ.పన్నీర్‌సెల్వం పేర్కొన్నారు. అన్నాడీఎంకే కుటుంబం నుంచి ఆరు నెలల పాటు విడిపోయిన సభ్యులు తిరిగి పార్టీలోకి రావడంతో పార్టీకి శుభదినాలు మొదలయ్యాయని ముఖ్యమంత్రి ఎడప్పాడి పళనిస్వామి పేర్కొన్నారు. ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన ఓపీఎస్‌కు, అన్నాడీఎంకేలోని రెండు వర్గాలు విలీనానికి చర్యలు తీసుకున్న సీఎం ఈపీఎస్‌కు ప్రధాని మోదీ శుభాకాంక్షలు తెలిపారు.



ఓపీఎస్, ఈపీఎస్‌ల చేతులు పట్టుకుని కలుపుతున్న గవర్నర్

చిన్నమ్మ పేరెత్తని నేతలు

శశికళపై ఆది నుంచి నిప్పులు చెరుగుతున్న ఓపీఎస్.. విలీనం సందర్భంగా మరోమారు ఆమెపై విమర్శనాస్త్రాలు ఎక్కుపెడతారని అందరూ భావించారు. అయితే ఓపీఎస్ కానీ, ఆయన అనుచరగణం కానీ, ఈపీఎస్ వర్గం కానీ ఎక్కడా శశికళ, దినకరన్ పేరెత్తలేదు. పార్టీ సీనియర్‌నేత, రాజ్యసభ సభ్యుడు ఆర్.వైద్యలింగం విలేకరులతో మాట్లాడుతూ.. శశికళను త్వరలోనే పార్టీ పదవి నుంచి తొలగిస్తామని ప్రకటించారు.

తమిళుల నెత్తిపై 'జోకర్' టోపీ!

- విలీనంపై కమల్ వివాదాస్పద వ్యాఖ్య

ఈపీఎస్, ఓపీఎస్ వర్గాల విలీనంపై నటుడు కమల్‌హాసన్ తనదైన శైలిలో స్పందించారు. 'గాంధీ టోపీ! ఖద్దరు టోపీ! కశ్మీర్ టోపీ! ఇప్పుడు జోకర్ టోపీ, తమిళుల నెత్తిమీద!! చాలా, ఇంకా కావాలా? ఇకనైనా మేలుకో తమిళుడా' అని ట్వీట్ చేశారు. ఇదంతా బీజేపీ స్క్రిప్ట్ అని, ఓపీఎస్, ఈపీఎస్‌లు మహానటులని డీఎంకే కార్యాచరణ అధ్యక్షుడు ఎంకే స్టాలిన్ విమర్శించారు.

నర్సుల్లో నైపుణ్యం నిల్!

- 'రోగి జాగ్రత్త' తెలియని 45% నర్సింగ్ గ్రాడ్యుయేట్లు
- 40% మందికి థర్మామీటర్ వాడడమూ రాదు
- ఆస్పైరింగ్ మైండ్స్ సర్వే నివేదిక వెల్లడి



న్యూఢిల్లీ, ఆగస్టు 21: దేశంలో ఏటా కొన్ని లక్షల మంది బీటెక్ పూర్తి చేస్తున్నారు. కానీ వారిలో ఉద్యోగాలకు పనికొచ్చే నైపుణ్యం ఉన్న వాళ్ల సంఖ్య వేలల్లో కూడా లేదని పలు సర్వేలు బల్లగుద్ది మరీ చెబుతున్నాయి!! ఆస్పత్రుల్లో వైద్య సేవలు అందించడంలో కీలక పాత్ర పోషించే నర్సుల పరిస్థితి కూడా అంతేనట! నర్సింగ్‌లో గ్రాడ్యుయేషన్ కోర్సులు పూర్తి చేసినా వారిలో కనీసం నైపుణ్యం ఉండడం లేదని తాజా సర్వే వెల్లడించింది. కోర్సు సమయంలో వారికి ప్రత్యేకంగా నైపుణ్య శిక్షణ అందించినా ఫలితం కనిపించడం లేదు. ఆస్పత్రుల్లో చికిత్స పొందే వారికి సేవలు అందించడంలో కీలకంగా వ్యవహరించే నర్సులకు కనీసం వైద్య పరిజ్ఞానం లేకపోవడం ఆందోళన కలిగిస్తోంది. ఉద్యోగానికి అవసరమైన నైపుణ్యాలను అంచనా వేసే ఆస్పైరింగ్ మైండ్స్ కంపెనీ దేశంలోని వివిధ ప్రాంతాల్లో నర్సింగ్ పూర్తి చేసుకున్న 3 వేల మందిపై సర్వే నిర్వహించింది. 2017 సంవత్సరంలో నర్సింగ్ ట్రైనింగ్ కూడా పొందిన వీరిలో దాదాపు 40 శాతం మందికి రోజువారీ వాడే వైద్య పరికరాలపై కనీస అవగాహన లేదని ఈ సర్వేలో తేలింది. జ్వరం చూడడానికి ఉపయోగించే థర్మామీటర్ వంటి చిన్న పరికరాల వినియోగం కూడా వీరికి తెలియదంటే పరిస్థితి ఎంత ఘోరంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. ఇక ఆస్పత్రుల్లో చేరి చికిత్స పొందే రోగుల పర్యవేక్షణలో వైద్యుల కన్నా నర్సులే ఎక్కువ సమయం గడుపుతారు. దాదాపు 20 శాతం మాత్రమే రోగులకు నేరుగా వైద్యులు చికిత్స చేస్తారు. మందులు ఇచ్చి, వాటి రోజువారీగా ఎలా వాడాలో నర్సులకు సూచనలిస్తారు. కానీ రోగులకు చిన్న చిన్న సేవలను కూడా సక్రమంగా అందించలేని స్థితిలో నర్సింగ్ గ్రాడ్యుయేట్లు ఉన్నారు. ఆఖరికి పక్షవాతం వంటి వ్యాధులతో బాధపడుతున్న రోగులను జాగ్రత్తగా మరో పడకపైకి మార్చడం, వారిని వీల్‌ఛైర్‌లో కూర్చోబెట్టడం వంటి పనులు కూడా 31-45 శాతం నర్సులకు తెలియదని ఆస్పైరింగ్ మైండ్స్ నివేదిక వెల్లడించింది. ఇదిలా ఉండగా, సర్వే ఫలితాల్లో ఆశ్చర్యకర విశేషమేంటంటే ఆస్పత్రుల్లో పనిచేసేటప్పుడు తమకు ఎటువంటి రోగాలు రాకుండా స్వీయ రక్షణ ఆరోగ్య విధానాలపై వీరికి పూర్తి అవగాహన ఉంది. తమ రక్షణకు వినియోగించాల్సిన పరికరాలు, సేఫ్టీ సింబల్స్‌పై మంచి పరిజ్ఞానం కలిగి ఉన్నారని ఆస్పైరింగ్ మైండ్స్ తెలిపింది.



సాధారణ దుస్తులలో, చేతిలో షాపింగ్ సంచితో జైలులో తిరుగుతున్న శశికళ

జైలులో శశి దర్జాలు

ఇలవరసితో కలిసి బయట షాపింగ్

- సాధారణ దుస్తులతో పచార్లు
- ఆధారాలు సమర్పించిన డీఐజీ రూప

బెంగళూరు, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): జైలులో సాధారణ దుస్తులతో అటూఇటూ పచార్లు! చేతిలో సంచితో... షాపింగ్ నుంచి అప్పుడే వచ్చిన సంకేతాలు! అదే చిత్రంలో... పురుష ఖైదీలు, పురుష వార్డర్లు! అక్రమాస్తుల కేసులో జైలు శిక్ష అనుభవిస్తున్న జయలలిత నెచ్చెలి... శశికళ వైభోగానికి నిదర్శనాలుగా మరిన్ని సాక్ష్యాలు బయటపడ్డాయి. తనపై బదిలీ వేటు వేసినా, కన్నెర్ర చేసినా ఎక్కడా వెనక్కి తగ్గని డీఐజీ రూప దీనిపై మరో నివేదిక సమర్పించారు. పరప్పన అగ్రహార జైలులో సాగుతున్న అక్రమాలు, శశికళ 'రాణిభోగాల'పై జూలై 31న ఏసీబీకి వీడియో దృశ్యాలతో సహా పలు ఆధారాలు ఇచ్చారు. ఈ వీడియోలో... శశికళ జైలు యూనిఫాంకు గుడ్‌బై చెప్పి సాధారణ వస్త్రాలు ధరించి జైలులో దర్జాగా తిరుగుతున్నారు. ఇదే కేసులో శిక్ష అనుభవిస్తున్న తన వదిన ఇలవరసితో కలిసి షాపింగ్ చేసుకుని జైల్లోకి ప్రవేశించారు. నిజానికి... మహిళల బ్యారక్‌లో పురుష వార్డర్లు ఉండరు. కానీ, ఈ దృశ్యాల్లో శశి వెంట జైలు సిబ్బంది కూడా ఉన్నారు. బెంగళూరు నగరంలోని వివిధ షాపింగ్‌మాల్స్‌కు శశికళ, ఇలవరసిలు బురఖాలు వేసుకుని వెళుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. వివిధ మాల్స్‌లో సీసీ ఫుటేజీలను ఏసీబీ సేకరిస్తున్నట్లు సమాచారం. పరప్పన జైలు అవినీతిపై ప్రత్యేకంగా విచారణ జరుపుతున్న వినయ్‌కుమార్ కమిషన్‌కు డీఐజీ రూప ఈ ఆధారాలు అందించినట్లు తెలిసింది. సీసీ కెమెరాల్లో నిక్షిప్తమైన దృశ్యాలు ఇప్పటికే సోషల్ మీడియాలో హల్‌చల్ చేస్తున్నాయి. వీటిని ఎవరు బహిర్గతం చేశారన్నది మాత్రం బయటికి తెలియడంలేదు.



డిగ్రీలో 50 % ఉండాల్సిందే

(3వ పేజీ తరువాయి)

మల్లికార్జున శర్మ, లక్ష్మారెడ్డి, యూటీఎఫ్ నేతలు నర్సిరెడ్డి, చావ రవి, పండిత పరిషత్తు సంఘ నేతలు జగదీశ్, టీటీఎఫ్ నేత రఘునందన్, మణిపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న హెచ్‌ఎం, ఎంఈవో, డైట్ లెక్చరర్ పోస్టులను 100% పదోన్నతుల ద్వారానే భర్తీ చేస్తున్నారు. ఎన్సీటీఈ నిబంధనల్లో 100% పదోన్నతుల ద్వారా భర్తీ చేయాలనే అంశం లేదు. అందుకే ఖాళీలను 70% పదోన్నతులు, 30% డైరెక్ట్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేయాలని విద్యా శాఖ ప్రతిపాదించింది. అలాగే, ముందస్తుగా బదిలీలు నిర్వహించి, అంగీకారం ఉండి అర్హతలు ఉన్న ప్రధానోపాధ్యాయులను ఎంఈవోలు, డైట్ లెక్చరర్లుగా పంపించాలని ప్రతిపాదించారు. ప్రస్తుతం ప్రభుత్వ స్కూళ్లలో ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్ పోస్టులను రెగ్యులర్ టీచర్లుగా నియమించాలని ప్రతిపాదించిన విద్యా శాఖ.. భర్తీలో ఉన్న అడ్డంకులపై చర్చించింది. విద్యా హక్కు చట్టంలో ఆర్ట్, క్రాఫ్ట్, మ్యూజిక్ టీచర్లను ఔట్ సోర్సింగ్ ద్వారా నియమించాలని ఉంది. వీటిని రెగ్యులర్ రిక్రూట్‌మెంట్ ద్వారా భర్తీ చేస్తే న్యాయపరమైన చిక్కులు వస్తాయా? అనే అంశంపై అభిప్రాయ సేకరణ చేస్తోంది. ఉపాధ్యాయ ఏకీకృత సర్వీసు రూల్స్‌పై కూడా ఉపాధ్యాయుల అభిప్రాయాలను తీసుకుంది. సెకండరీ గ్రేడ్ టీచర్‌ను ప్రైమరీ టీచర్‌గా, ఎల్ఎఫ్ఎల్ హెచ్ఎంను ప్రైమరీ స్కూల్ హెచ్‌ఎంగా పేరు మార్చాలనే యోచనలో ఉంది. అలాగే, ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో హెచ్‌ఎంను ప్రధానోపాధ్యాయులుగా పిలుస్తున్నారు. సెంట్రల్ స్కూల్స్, నవోదయ, మోడల్ స్కూళ్లతోపాటు ప్రైవేటు స్కూళ్లలో ప్రిన్సిపాల్‌గా పిలుస్తున్నారు. దాంతో, ప్రభుత్వ స్కూళ్లలో కూడా హెచ్‌ఎం పేరును ప్రిన్సిపాల్‌గా మార్చాలని విద్యాశాఖ సూత్రప్రాయంగా నిర్ణయించినట్లు తెలిసింది. భాషా పండితులను స్కూల్ అసిస్టెంట్లుగా అప్‌గ్రేడ్ చేసే సమయంలో వారికి అదనంగా విద్యార్హతలు ఉండేలా నిబంధన విధిస్తే ఎలా ఉంటుందనీ చర్చించారు.

కరెంట్ చావులు

(3వ పేజీ తరువాయి)

దుర్మరణం పాలయ్యాడు. నాలుగేళ్ల క్రితం ప్రస్తుత సూర్యాపేట జిల్లా మునగాల మండలం గుంపుల మాధవరం గ్రామానికి చెందిన తులసి శేషాచార్యులు, ఆండాలు వేంకటేశ్వర ఆలయంలోనే కరెంట్‌షాక్ గురై చనిపోయారు. అచ్చంగా ఇలాంటి విషాదమే నాలుగు నెలల క్రితం హైదరాబాద్‌లో రాజ్‌భవన్ ఎదురుగా ఎంఎస్ మక్తాలో జరిగింది. మిద్దెపై ఆరేసిన బట్టలు తేవడానికి వెళ్లి 10 ఏళ్ల బాలుడు మృతిచెందాడు. కరెంట్ సరఫరాలో అంతరాయాలపై ఫిర్యాదులు చేస్తున్నా సిబ్బంది స్పందించకపోవడం.. ప్రజలే స్వయంగా మరమ్మతులు చేసుకోవడం.. ఇళ్లను తగిలేలా వైర్లు ఉండడం ఈ తరహా మరణాలకు కారణం.

అన్నింటికి మించి న్యూట్రల్ ఫెయిల్యూర్!

పలు గ్రామాల్లో సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్లున్నాయి. నిబంధనల ప్రకారం వీటికి ఎర్తింగ్ కోసం న్యూట్రల్ వైరును సబ్‌స్టేషన్ల నుంచే ఇవ్వాలి. చాలా ట్రాన్స్‌ఫార్మర్ల పరిధిలో న్యూట్రల్ వైరు లేదు. దీంతో ఎర్తింగ్ కోసం ట్రాన్స్‌ఫార్మర్ వద్దే ప్రత్యేకంగా గుంతలు తవ్వి ఏర్పాట్లు చేసుకున్నారు. చాలా సందర్భాల్లో న్యూట్రల్ వైరులో కూడా ఫేజ్ సరఫరా అవుతుండడం ప్రాణాంతకంగా పరిణమిస్తోంది. సబ్‌స్టేషన్ల నుంచే న్యూట్రల్ వైరును వేయాలని తెలంగాణ విద్యుత్ నియంత్రణ మండలి(టీఎస్ఈఆర్సీ) ఆదేశాలు జారీ చేసినా అధికారులు పట్టించుకోకపోవడం లేదనే విమర్శలున్నాయి. గ్రామాల్లో చనిపోయేవారిలో ప్రతి వందమందిలో 60 మంది రైతులే ఉండడం గమనార్హం.

మృతుల కుటుంబాలకు ఏదీ సాయం?

అప్పట్లో విద్యుదాఘాతంతో చనిపోతే రూ.2 లక్షలు పరిహారంగా ఇచ్చేవారు. క్రమంగా ఇది రూ.4 లక్షలకు చేరింది. సూర్యాపేట జిల్లాలో మృత్యువాత పడిన పూజారి దంపతుల కుటుంబీకులకు ఇప్పటికీ పరిహారం దక్కలేదు. ఇదే పరిస్థితి చాలాచోట్ల ఉంది. వాస్తవానికి కరెంట్ షాక్‌తో ఎవరైనా చనిపోతే.. గ్రామంలోని విద్యుత్ సిబ్బంది ఉన్నతాధికారులకు సమాచారం అందించాలి. చాలా ప్రాంతాల్లో ఈ నిబంధనను పాటించడం లేదు. దీంతో మృతుల కుటుంబీకులకు సాయం అందడం లేదు. 2010 నుంచి 2016-17 దాకా ఎస్పీడీసీఎల్ పరిధిలో చనిపోయిన వారి సంఖ్య 932. పరిహారం ఇవ్వండి అంటూ దరఖాస్తు చేసుకోవడంతో తేలిన లెక్క ఇది. వీరిలో 500 మందికే సాయం అందింది. ఎస్పీడీసీఎల్ పరిధిలో 2015-16, 2016-17లో 94 మంది చనిపోతే 70 మందికే పరిహారం దక్కింది. కొన్ని బాధిత కుటుంబాలేమో అవగాహన లేక అసలు దరఖాస్తు చేసుకోవడం లేదు. విద్యుదాఘాతంతో బర్రెలు, ఆవులు, ఎడ్లు మరణించినా పరిహారం అందే అవకాశం ఉన్నా అవగాహన లేక చాలా మంది దరఖాస్తు చేసుకోవడం లేదు.

అవగాహన లేక సాయానికి దూరం

"కరెంట్ షాక్‌తో ఎవరైనా చనిపోతే.. ఆ వ్యక్తి కుటుంబీకులకు సరైన పరిహారం పొందడానికి చట్టం వీలు కల్పించింది. అవగాహన లేక చాలామంది దరఖాస్తు చేసుకోకపోవడంతో సాయం అందడం లేదు. ప్రధానంగా.. వేలాడే వైర్లు, న్యూట్రల్ ఫెయిల్ వంటివే ప్రమాదాలకు కారణమవుతున్నాయి. విద్యుత్‌శాఖలో అవినీతి కూడా దీనికి కారణం. అవసరమైన మేరకు స్తంభాలు వేయడంలో అధికారుల నిర్లక్ష్యం ప్రజల ప్రాణాలను హరిస్తోంది. సింగిల్‌ఫేజ్ ట్రాన్స్‌ఫార్మర్‌కు ఎర్తకిట్ అమర్చకపోవడం, న్యూట్రల్ ఫెయిల్యూర్‌తో ప్రమాదాలు జరుగుతున్నాయి.

-శ్రీధర్‌రెడ్డి, భారతీయ కిసాన్‌సంఘ్

కోదండరాం.. దొంగ రెడ్డి

- కాంగ్రెస్‌తో కలిసి అభివృద్ధిని అడ్డుకుంటున్నారు
- ప్రజలు ఆయనను ఛీ కొడుతున్నారు: నాయిని



హైదరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): టీజేఏసీ ఛైర్మన్ కోదండరాం.. దొంగ రెడ్డి అని హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి అన్నారు. కాంగ్రెస్ నేతలతో కలిసి రాష్ట్ర అభివృద్ధిని, ప్రాజెక్టులను అడ్డుకుంటున్నారని ఆరోపించారు. సోమవారం బాలానగర్ ఫ్లైఓవర్ పనుల శంకుస్థాపన సందర్భంగా నిర్వహించిన బహిరంగ సభలో నాయిని మాట్లాడుతూ.. కోదండరాంపై విరుచుకుపడ్డారు. కోదండరాం వెంట ప్రజలెవరూ లేరని, ఆయన ఎక్కడికి పోయినా ఛీ కొడుతున్నారని అన్నారు. రాజకీయ లబ్ధికోసం ఆయన ప్రభుత్వాన్ని విమర్శించడమే పనిగా పెట్టుకున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ నాయకులు గుడ్డివారని, రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమం వారికి కనిపించడం లేదని విమర్శించారు. ప్రజలంతా ప్రభుత్వం వెంటే ఉన్నారని, 2019 ఎన్నికల్లోనూ సీఎం కేసీఆర్ నాయకత్వమే గెలుస్తుందని అన్నారు.

సుప్రీం తీర్పు ప్రకారం జీతాలివ్వాలి: జీవన్

జగిత్యాల/హైదరాబాద్, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి) : సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని సీఎల్పీ ఉపనేత, జగిత్యాల ఎమ్మెల్యే జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. జగిత్యాలలో సోమవారం తెలంగాణ సర్వశిక్షా అభియాన్ కాంట్రాక్ట్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన ర్యాలీ, ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించాలన్నారు. అసెంబ్లీలోని మీడియాహాల్‌లో కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి మాట్లాడుతూ 'మంత్రి జూపల్లి కృష్ణారావు వేస్ట్.. ఆయన మంత్రి పదవికి పనికిరాడు' అని విమర్శించారు. గాంధీభవన్‌లో సోమవారం ఏఐసీసీ మైనార్టీ సెల్ ఛైర్మన్ ఖుర్షిద్ అహ్మద్ మాట్లాడుతూ దేశ ప్రజలను విభజించడమే లక్ష్యంగా ప్రధానమంత్రి నరేంద్రమోదీ పాలన ఉందని విమర్శించారు.

గంట మోగింది

(3వ పేజీ తరువాయి)

పాఠాలు వినపడుతున్నాయి. బడి తెరచుకోవడంతో విద్యార్థులు, గ్రామస్థులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు. పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణపల్లిలోని పాఠశాలలో 29 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారని, విద్యార్థులను, ఉపాధ్యాయులను వేరే పాఠశాలలకు పంపించారు అధికారులు. ఈ చర్యను నిరసిస్తూ నెల రోజులుగా పాఠశాల తెరవాలని విద్యార్థులు, విద్యార్థి సంఘాలు, గ్రామస్థులు భారీ నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఎంఈవోను నిర్బంధించారు. కలెక్టర్ ప్రభాకర్‌రెడ్డికి వినతిపత్రం అందించారు. గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలు చేపట్టినా అడ్డుకున్నారు. ఇతర గ్రామాల్లో కేటాయించిన పాఠశాలకు విద్యార్థులు వెళ్ళకుండా ఆందోళనలు చేశారు. పాఠశాల తెరువాలని హైకోర్టుకు పోస్టుకార్డులు పంపించారు. శనివారం న్యాయవిజ్ఞాన సదస్సుకు వచ్చిన న్యాయమూర్తులకు గోడు వెళ్లబోసుకున్నారు. ఇదే కార్యక్రమానికి వచ్చిన డీఈవో వెంకటేశ్వర్‌రావును అడ్డుకుని స్పష్టమైన హామీ ఇవ్వాలని ఆయన కారు ఎదుట బైఠాయించారు. సోమవారం తెరుస్తామని డీఈవో హామీ ఇవ్వడంతో నిరసన విరమించారు. ఇచ్చిన హామీ మేరకు సోమవారం పాఠశాలను మళ్లీ తెరిచారు. సోమవారం 20 మంది విద్యార్థులు హాజరు కాగా హెచ్‌ఎం సురేంద్రకుమార్, ఉపాధ్యాయుడు వెంకటేశ్వర్లు విద్యార్థులందరినీ ఒకే చోట కూర్చోబెట్టి తరగతులు నిర్వహించారు. కాగా, పాఠశాల తెరవడంపై విద్యార్థులు, ఉపాధ్యాయులు, గ్రామస్థులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

ఇంగ్లిష్ మీడియానికి అనుమతివ్వండి



మా ఊరు బడిని మూసి పిల్లలను వేరే పాఠశాలకు పంపించాలంటే షాక్‌కు గురయ్యాం. బడి తెరిపించే వరకు పోరాడాల్సి వచ్చింది. ఇప్పటికైనా బడిలో ఇంగ్లిష్ మీడియానికి అనుమతి ఇవ్వాలి.

- కాంపెల్లి రేణుక, విద్యార్థి తల్లి

మా చదువంతా ఇక్కడే



మా బడి మూసి వేస్తారని ఊహించలేదు. మా పాఠశాల మూసి వేయడంతో ఎంతో ఆందోళన చెందాం. టీసీలు తీసుకుని వేరే పాఠశాలకు వెళ్లమంటే వెళ్లలేదు. మేం మొదటి నుంచి ఇక్కడనే చదువుకుంటున్నాం. కాబట్టి చదువు పూర్తయ్యే వరకు ఇక్కడే చదవాలనుకున్నాం. పాఠశాల తెరిపించే వరకు ఆందోళన చేశాం. పూర్తి స్థాయిలో బడిని నడిపించాలి. మొత్తం టీచర్లను ఇక్కడికి రప్పించాలి.

- సోగాల విష్ణువర్దన్, 7వ తరగతి విద్యార్థి

ఇంకా టీచర్లను రప్పించలేదు



గత నెల24న మా పాఠశాలను మూసి వేశారు. అప్పటి నుంచి పాఠశాలను తిరిగి తెరిపించేందుకు దశల వారీగా మా పిల్లలు, గ్రామస్థులు కలిసి పోరాటం చేశారు. మాకు పత్రికలు, విద్యార్థి సంఘాలు అండగా నిలిచాయి. హైకోర్టును కూడా ఆశ్రయించాం. శనివారం డీఈవో ఇచ్చిన హామీ మేరకు ప్రస్తుతం బడి తెరిపించారు. కానీ ఇతర పాఠశాలలకు పంపించిన ఉపాధ్యాయులను రప్పించలేదు.

- రమేశ్, విద్యా కమిటీ ఛైర్మన్

- అమెరికాలో భారతీయం



న్యూయార్క్‌లో త్రివర్ణపతకాలు రెపరెపలాడాయి. భారత స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రతి ఏటా నిర్వహించే ఇండియాపెరేడ్‌లో భారీ సంఖ్యలో ప్రవాస భారతీయులు పాల్గొన్నారు. న్యూయార్క్ నగర వీధులు జైహింద్ నినాదాలతో మారుమోగాయి. కాగా బాహుబలి ఫేమ్ రానా, తమన్నా ఈ కార్యక్రమంలో పాల్గొని ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు.



విద్యా శాఖ కార్యాలయం ముట్టడి

ఖైరతాబాద్/హైదరాబాద్: దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉన్న సమస్యలు పరిష్కరించాలంటూ తెలంగాణ ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం సోమవారం పాఠశాల విద్యా శాఖ కార్యాలయం ముట్టడించింది. పలు జిల్లాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు సైఫాబాద్‌లోని కార్యాలయం వద్ద ఆందోళన నిర్వహించారు.

3 నెలల్లో రుణ విమోచన కమిషన్

- రాష్ట్ర సర్కారుకు హైకోర్టు ఆదేశాలు

హైదరాబాద్, ఆగస్టు 21(ఆంధ్రజ్యోతి): రైతులు, వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం రుణ విమోచన కమిషన్‌ను 3 నెలల్లో ఏర్పాటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. ఈ మేరకు ఏసీజే జస్టిస్ రమేశ్ రంగనాథన్ నేతృత్వంలోని ధర్మాసనం సోమవారం తీర్పునిచ్చింది. బీజేపీ నేత నల్లు ఇంద్రసేనారెడ్డి దాఖలు చేసిన పిల్‌ను ధర్మాసనం మరోసారి విచారించింది. తెలంగాణ రాష్ట్ర రుణ విమోచన చట్టం 2016లోని సెక్షన్3(1) ప్రకారం రైతులు, వ్యవసాయ కూలీల సంక్షేమం కోసం రుణ విమోచన కమిషన్ ఏర్పాటు చేయాల్సి ఉన్నా ప్రభుత్వం స్పందించడం లేదని పిటిషనర్ పేర్కొన్నారు. 3నెలల్లో కమిషన్ ఏర్పాటు చేస్తామని సీఎస్ సమాచారమిచ్చారని స్పెషల్ జీపీ శరత్‌కుమార్ నివేదించారు. స్పెషల్ జీపీ హామీని నమోదు చేసి తగిన ఆదేశాలు జారీచేయాలని పిటిషనర్ తరఫున బాలాజీ వదేరా విజ్ఞప్తి చేశారు.

హైకోర్టుకు నేరెళ్ల కేసు

- జస్టిస్ చంద్రకుమార్ లేఖ.. పిల్‌గా స్వీకరణ

సిరిసిల్ల జిల్లా నేరెళ్ల, జిల్లెల, రామచంద్రాపురం గ్రామాల దళితులపై దాడి చేసి చిత్రహింసలకు గురి చేసిన పోలీసులపై చట్టపరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ ఉమ్మడి హైకోర్టుకు తెలంగాణ రైతు సంక్షేమ సమితి అధ్యక్షుడు, మాజీ న్యాయమూర్తి జస్టిస్ బి.చంద్రకుమార్ లేఖ రాశారు. ఈ లేఖను ప్రజాప్రయోజన వ్యాజ్యంగా పరిగణించిన హైకోర్టు తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి నేతృత్వంలోని ధర్మాసనం విచారణకు స్వీకరించింది. మంగళవారం విచారించాలని నిర్ణయించింది.



ప్రొ కబడ్డీలో నేటి మ్యాచ్‌లు

maa movies	గుజరాత్ X పుణెరి రాత్రి 8.గం
STAR SPORTS 2	యోధా X బెంగాల్ రాత్రి 9.గం



శ్రీకాంత్ సులువుగా..

ఈసారి ఒకటి కాదు.. అంతకంటే ఎక్కువ పతకాలు సాధిస్తామని టోర్నీ ఆరంభానికి ముందు ధీమాగా చెప్పిన భారత్ ఆ దిశగా తొలి అడుగు వేసింది. వరల్డ్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణంపై గురిపెట్టిన కిడాంబి శ్రీకాంత్ మొదటి రౌండ్‌ను సులువుగా అధిగమించాడు. ప్రత్యర్థిని అరగంటలోనే చిత్తుచేసి రెండో రౌండ్‌కు దూసుకెళ్లాడు. టైటిల్ ఫేవరెట్లలో ఒకడినని చాటిచెప్పాడు. సమీర్ వర్మ, తన్వీ లాడ్ కూడా రెండో రౌండ్లో అడుగుపెట్టి ఆశలు రేకెత్తించారు. మిక్స్‌డ్‌లో సాయిరాజ్-మనీషా జోడీ బోణీ కొట్టగా.. పురుషుల డబుల్స్‌లో మను అత్రి-సుమీత్ రెడ్డి జోడీ తొలిరౌండ్లోనే ఇంటిదారి పట్టింది.

- తొలిరౌండ్లో కిడాంబి విజయం
- రెండో రౌండ్లో సమీర్, తన్వీ లాడ్
- మిక్స్‌డ్‌లోనూ భారత్ ముందంజ
- ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్

గ్లాస్గో: ప్రపంచ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో స్వర్ణమే లక్ష్యంగా బరిలోకి దిగిన తెలుగుతేజం కిడాంబి శ్రీకాంత్ తొలిరౌండ్లో అలవోక విజయంతో శుభారంభం చేశాడు. సోమవారమిక్కడ జరిగిన పురుషుల సింగిల్స్ మొదటి రౌండ్లో ఎనిమిదో సీడ్ శ్రీకాంత్ 21-13, 21-12తో వరుస గేముల్లో సెర్గీ సిరాంత్ (రష్యా)పై అద్భుత విజయం సాధించాడు. రెండో రౌండ్లో శ్రీకాంత్ ఫ్రాన్స్‌కు చెందిన లుకాస్ కోర్వీతో తలపడనున్నాడు. కాగా.. ఇండియన్ ఓపెన్ చాంపియన్ సమీర్ వర్మ కూడా తొలిరౌండ్‌ను అధిగమించాడు. అయితే మహిళల సింగిల్స్‌లో తన్వీ లాడ్ చెమటోడ్చి నెగ్గింది. మిక్స్‌డ్ డబుల్స్‌లో సాత్విక్ సాయిరాజ్-మీనాక్షి జోడీ తొలిరౌండ్లో బోణీ కొట్టగా.. మహిళల డబుల్స్‌లో సంజన-ఆర్తి జోడీ 21-15, 21-18తో నటాల్య-యెలిజవెతా (ఉక్రెయిన్) ద్వయంపై గెలిచింది. కాగా.. అత్రి-సుమీత్ జోడీ 20-22, 11-21తో కొరియా ద్వయం చెంగ్ సోక్-డుక్యుంగ్ చేతిలో ఓడింది.

30 నిమిషాల్లోనే..: ఈ ఏడాది వరుసగా రెండు సూపర్ సిరీస్ టైటిళ్లు గెలిచి ఫామ్‌లో ఉన్న శ్రీకాంత్ రష్యా ప్లేయర్ సిరాంత్‌పై అదే జోరు కొనసాగించాడు. పోరు ఆరంభం నుంచే పూర్తి ఆధిపత్యం ప్రదర్శించిన కిడాంబి మ్యాచ్‌ను 29 నిమిషాల్లోనే ముగించాడు. తొలి గేమ్ ఆరంభంలో ఇద్దరూ చెరో పాయింట్ సాధించి 1-1తో నిలిచారు. ఆ వెంటనే వరుసగా ఐదు పాయింట్లు నెగ్గి శ్రీకాంత్ 6-1తో ముందంజ వేశాడు. అయితే 8-3తో ఉన్న దశలో సిరాంత్ మూడు వరుస పాయింట్లతో కిడాంబిని అందుకునే ప్రయత్నం చేశాడు. కానీ.. బ్రేక్ సమయానికి 11-6తో నిలిచిన శ్రీకాంత్ ఆ తర్వాత మరింత విజృంభించాడు. వరుసగా నాలుగు పాయింట్లు.. ఆపై మరో మూడు పాయింట్లు నెగ్గి 15-7తో స్పష్టమైన ఆధిక్యంలో నిలిచాడు. అదే జోరులో తొలి గేమ్‌ను సొంతం చేసుకున్నాడు. రెండో గేమ్ ఆరంభంలో సిరాంత్ 2-1తో ఆధిక్యంలో నిలిచాడు. దీంతో మ్యాచ్ ఉత్కంఠగా సాగడం ఖాయం అనిపించింది. కానీ.. ఈ దశలో వరుసగా ఆరు పాయింట్లు సాధించిన శ్రీ.. 7-2తో తిరుగులేని ఆధిక్యంలోకి దూసుకెళ్లాడు. బ్రేక్ సమయానికి 11-5తో నిలిచాడు. సెకండాఫ్‌లో ఇరువురూ చెరో పాయింట్ సాధిస్తూ వెళ్లడంతో మ్యాచ్ ఆసక్తిగా సాగింది. అయితే స్కోరు 14-9తో ఉన్న దశలో నాలుగు పాయింట్లు నెగ్గిన శ్రీకాంత్ 18-9తో ముందంజ వేశాడు. చివర్లో సిరాంత్ చేసిన అనవసర తప్పిదంతో శ్రీకాంత్ మ్యాచ్ పాయింట్‌పై నిలిచాడు. ఆపై సిరాంత్ కొట్టిన రిటర్న్ షాట్ నెట్‌కు తగలడంతో మ్యాచ్ శ్రీకాంత్ వశమైంది. కాగా.. మరో భారత ఆటగాడు సమీర్ వర్మ తొలిరౌండ్ మ్యాచ్‌లో 21-8, 17-4తో ఆధిక్యంలో ఉన్న దశలో ప్రత్యర్థి పాబ్లో అబియాన్ (స్పెయిన్) గాయంతో వైదొలిగాడు. దీంతో సమీర్ రెండో రౌండ్ చేరుకున్నాడు. ఇక 56 నిమిషాలపాటు ఉత్కంఠగా సాగిన మహిళల సింగిల్స్ తొలి రౌండ్లో తన్వీ లాడ్ 17-21, 21-10, 21-19తో బిర్చ్ చోలె (ఇంగ్లండ్)పై మూడు గేములపాటు పోరాడి గెలిచింది.

మిక్స్‌డ్‌లోనూ శుభారంభం: మిక్స్‌డ్ డబుల్స్ విభాగంలోనూ భారత్ శుభారంభం చేసింది. తొలిరౌండ్లో సాత్విక్ సాయిరాజ్-మనీషా జోడీ 24-22, 21-17తో హాంకాంగ్ ద్వయం టామ్ చున్ హీ-ఎన్‌జీ యౌపై వరుస గేముల్లో గెలిచింది. మరో మ్యాచ్‌లో ప్రజక్తా-యోగేంద్రన్ జోడీ 21-15, 13-21, 21-18తో పోరాడి నెగ్గింది.



రఫా మళ్లీ నెం:1

మూడేళ్ల తర్వాత టాప్ ర్యాంక్

పారిస్: స్పెయిన్ బుల్ రఫెల్ నడాల్.. మూడేళ్ల తర్వాత మరోసారి టాప్ ర్యాంక్‌కు దూసుకెళ్లాడు. ఏటీపీ తాజా ర్యాంకింగ్స్‌లో రఫా నెం:1 స్థానానికి ఎగబాకాడు. మళ్లీ అగ్రస్థానానికి చేరుకోవడాన్ని నమ్మలేక పోతున్నానని నడాల్ అన్నాడు. చివరిసారిగా 2014, జూలైలో రఫా టాప్ ర్యాంక్ దక్కించుకున్నాడు. తర్వాత గాయాల బారిన పడిన ఈ స్పెయిన్ ప్లేయర్ ఇక తిరిగి కోర్టులోకి వస్తాడా? అనే అనుమానాలు కూడా వ్యక్తమయ్యాయి. అయితే ఈ ఏడాది ఫ్రెంచ్ ఓపెన్ టైటిల్ నెగ్గి మరోసారి సత్తా చాటాడు. బ్రిటన్ ప్లేయర్ ఆండీ మర్రే ఒక స్థానం దిగజారి రెండో ర్యాంక్‌లో నిలవగా.. వింబుల్డన్ విజేత రోజర్ ఫెడరర్ (స్విట్జర్లాండ్) మూడో ర్యాంక్‌లో కొనసాగుతున్నాడు. వావ్రింకా, నొవాక్ జొకోవిచ్ 4, 5 స్థానాల్లో ఉన్నారు.



'పతకం రంగు' మారుస్తా..!

గ్లాస్గో: వరల్డ్ చాంపియన్‌షిప్‌లో గతంలో కంటే మెరుగైన ప్రదర్శన కనబరుస్తానని రియో ఒలింపిక్స్ రజత పతక విజేత పీవీ సింధు చెప్పింది. వరల్డ్ చాంపియన్‌షిప్‌లో గతంలో సింధు రెండు కాంస్య పతకాలు సాధించింది. అయితే ఇటీవల మంచి ఫామ్‌లో ఉన్న ఆమె.. ఈసారి అంతకంటే మెరుగైన ఫలితాన్ని రాబట్టగలనన్న ధీమాను వ్యక్తంచేసింది. 'ఆస్ట్రేలియా ఓపెన్ తర్వాత ప్రాక్టీస్‌కు తగిన సమయం లభించింది. మంచి ఫామ్‌లో కూడా ఉన్నా. గొప్ప ప్రదర్శన చేస్తానన్న నమ్మకం ఉంద'ని చెప్పింది. తొలి రౌండ్‌లో బై లభించడంతో.. రెండో రౌండ్‌లో కిమ్ హయో మిన్ (కొరియా) లేదా హడియా హోస్నీ (ఈజిప్ట్)తో సింధు తలపడనుంది. విశ్వ క్రీడల్లో అదరగొట్టకముందే 2013, 2014 వరల్డ్ చాంపియన్‌షిప్స్‌లో వరుస కాంస్యాలతో బ్యాడ్మింటన్‌లో పీవీ ప్రకంపనలు సృష్టించింది. రియో ఒలింపిక్స్ ఫైనల్లో స్పెయిన్ ప్లేయర్ మారిన్ చేతిలో పరాజయంపాలైన సింధు.. ఇండియా ఓపెన్‌లో మారిన్‌ను ఓడించి బదులు తీర్చుకుంది. 'ఇండియా ఓపెన్ నెగ్గడం అప్పుడు నాకు ఎంతో అవసరమనిపించింది. సొంత ప్రేక్షకుల మధ్య గెలవడం బాగుంద'ని చెప్పింది.




వైఫల్యాలే పాఠాలు నేర్పాయి

దంబుల్లా: వైఫల్యాలే తనకు జీవితంలో మంచి పాఠాలు నేర్పాయని భారత ఓపెనర్ శిఖర్ ధవన్ అన్నాడు. శ్రీలంక పర్యటనలో ధవన్ అద్భుత ప్రదర్శన కనబరుస్తున్న సంగతి తెలిసిందే. టెస్ట్‌ల్లో 'మ్యాన్ ఆఫ్ ద సిరీస్'గా నిలిచిన శిఖర్.. లంకతో తొలి వన్డేలో సెంచరీతో మెరిశాడు. అయితే గతేడాది ఫామ్ కోల్పోవడంతో స్వదేశంలో న్యూజిలాండ్‌తో టెస్ట్ సిరీస్‌లో చోటు దక్కించుకోలేకపోయాడు. 'ఇదే ఫామ్‌ను వరల్డ్ కప్ వరకూ కొనసాగించాలని భావిస్తున్నా. నేను మెరుగ్గా ఆడకపోతే జట్టులో అవకాశం కోసం ఎదురుచూస్తున్న మంచి బ్యాట్స్‌మన్ నా స్థానంలోకి వస్తాడు. నేను చాలా అదృష్టవంతుడిని. ఎందుకంటే కష్టకాలంలో ఎన్నో విషయాలు నేర్చుకునే అవకాశం లభించింది. ప్రస్తుతం ఫిట్‌గా ఉండడం, మైదానంలో మెరుగ్గా ఆడడంపైనే నా దృష్టి ఉంద'ని చెప్పాడు.

వరల్డ్‌కప్ బరిలో ఆనంద్, హరి



చెన్నై: చెస్ వరల్డ్‌కప్‌లో మాజీ చాంపియన్ విశ్వనాథన్ ఆనంద్, తెలుగు గ్రాండ్ మాస్టర్ పెంటేల హరికృష్ణ సహా మొత్తం ఏడుగురు భారత ఆటగాళ్లు పాల్గొననున్నారు. జార్జియాలో వచ్చే నెల 2 నుంచి 27 వరకు వరల్డ్‌కప్ జరగనుంది. టోర్నీలో పాల్గొనే ఆటగాళ్ల జాబితాను ఫిడే విడుదల చేసింది. నాకౌట్ పద్ధతిలో సాగే పోటీల్లో 128 ప్లేయర్లు పాల్గొననున్నారు. రేటింగ్ ఆధారంగా ఆనంద్, హరికృష్ణ వరల్డ్‌కప్‌కు అర్హత సాధించారు. ఎస్పీ సేతురామన్, దీప్‌సేన్ గుప్తా, కార్తికేయన్ మురళి, విదిత్ గుజరాతి, భాస్కరన్ ఆదిబన్‌లు కూడా మెగా టోర్నీకి అర్హత సాధించారు.


హరికృష్ణ


ఆనంద్

రాజస్థాన్ పేరు మార్పు..?





న్యూఢిల్లీ: రెండేళ్ల సస్పెన్షన్ తర్వాత ఐపీఎల్-2018లో రీఎం ట్రీ ఇవ్వనున్న రాజస్థాన్ రాయల్స్ పేరు మార్చుకునే ప్రయత్నాల్లో ఉందని సమాచారం. ఫ్రాంచైజీ సహ యజమాని రాజ్‌కుంద్రా బెట్టింగ్ కార్యకలాపాల కారణంగా రాయల్స్‌పై వేటు పడింది. అయితే క్లీన్ ఇమేజ్‌తో పునరాగమనం చేయాలని భావిస్తున్న రాయల్స్ .. ఫ్రాంచైజీ పేరు మార్పు కోసం బీసీసీఐని సంప్రదించిందని తెలిసింది. టీమ్ మొత్తాన్ని ప్రక్షాళన చేసి.. జట్టు ప్రతిష్ఠను పెంచే వారిని నియమించుకునేందుకు రాయల్స్ కార్యాచరణ ఆరంభించిందని సమాచారం. అంతేకాకుండా సొంతగడ్డ జైపూర్ నుంచి తరలిపోవడానికి కూడా ఫ్రాంచైజీ ప్రయత్నాలు చేస్తున్నదని తెలిసింది. ఐపీఎల్ ఆరంభ టైటిల్‌ను ఆసీస్ మాజీ లెగ్‌స్పిన్నర్ షేన్ వార్న్ నేతృత్వంలో రాయల్స్ సొంతం చేసుకుంది. ఐపీఎల్ మరో టీమ్ కింగ్స్ లెవెన్ పంజాబ్ కూడా మొహాలీ నుంచి తరలిపోవడానికి ప్రయత్నాలు చేస్తున్నదనే వార్తలు వస్తున్నాయి. పంజాబ్ రాష్ట్ర సంఘం నుంచి తగిన సహకారం లేదని, స్థానిక సంస్థల నుంచి కూడా ఇబ్బందులు ఎదురవుతున్నాయనే కారణంతో మరో చోటికి మార్చాలని బీసీసీఐని కోరిందని తెలిసింది. గతంలో కూడా కింగ్స్ లెవెన్ ఇలాంటి ప్రతిపాదనే చేసినా.. బోర్డు తోసిపుచ్చింది. ఒకవేళ బేస్‌ను మార్చుకుంటే కొత్త వేదిక ప్రకారం టీమ్ పేరు కూడా మారే అవకాశం ఉంది.

హారికకు మరో ఓటమి

అబుదాబి: ద్రోణవల్లి హారిక.. అబుదాబి అంతర్జాతీయ చెస్ ఫెస్టివల్ టైటిల్ రేస్ నుంచి నిష్క్రమించింది. వరుస డ్రాల తర్వాత విజయంతో ఆశలు రేపిన హారిక.. తర్వాతి రౌండ్‌లోనే ఓటమితో నిరాశపరిచింది. సోమవారం జరిగిన ఎనిమిదో రౌండ్‌లో రష్యా గ్రాండ్ మాస్టర్ ఇవాన్ రోజమ్ చేతిలో హారిక పరాజయం పాలైంది. నల్లపావులతో ఆడిన హారిక 38 ఎత్తుల్లో ప్రత్యర్థికి తలవంచింది. ఈ టోర్నీలో ఇంకొక్క రౌండ్ మాత్రమే మిగిలుంది.

తరచూ ఫిట్‌నెస్ పరీక్షలు..!

- టీమిండియా కొత్త మంత్రం

దంబుల్లా: టీమిండియా ఇప్పుడు సరికొత్త ఫిట్‌నెస్ మంత్రాన్ని జపిస్తోంది. టీమ్ ట్రైనర్ శంకర్ బసు.. సిరీస్ ఆసాంతం ఆటగాళ్లకు ర్యాండమ్ ఫిట్‌నెస్ టెస్ట్‌లను తప్పనిసరి చేశాడు. ఫీల్డ్‌లో టీమ్ మొత్తం ఒకే తరహాలో చురుగ్గా ఉంచడం కోసం ఈ విధానాన్ని అమల్లోకి తెచ్చాడు. ప్రాక్టీస్ సెషన్ ముగిశాక భారత జట్టులోని కొందరు ఆటగాళ్లకు కఠినమైన ఫిట్‌నెస్ పరీక్షలు నిర్వహిస్తున్నాడు. యువరాజ్ సింగ్ 'యో-యో' ఎండ్యూరెన్స్ టెస్ట్‌లో విఫలమయ్యాడనే వార్తలు రావడంతో అసలు జట్టులో ఏం జరుగుతున్నదనేది అభిమానులకు ఆసక్తిగా మారింది.


మిథాలీరాజ్

నెటిజన్ నోర్మూయించిన మిథాలీ

బెంగళూరు: మిథాలీరాజ్..ఈ టీమిండియా కెప్టెన్ అటు మైదానంలో ఇటు బయటా ఎంతో ప్రశాంతంగా ఉంటుంది. ఒత్తిడి సమయాల్లోనూ ఆమె సంయమనం కోల్పోదు. అదీ ఆమె ప్రత్యేకత. మిథాలీరాజ్ ఓ ఫొటోపై అసభ్యంగా ట్వీట్ చేసిన ఓ నెటిజన్‌కు తనదైన శైలిలో సమాధానం చెప్పి నోర్మూయించింది. బెంగళూరులో ఆదివారం మిథాలీ ఓ క్రికెట్ అకాడమీని ప్రారంభించింది. ఆ సందర్భంగా సహచర క్రికెటర్లు మమతా మాబెన్, నూషిన్ అల్ ఖాదిర్, వేదా కృష్ణమూర్తితో కలిసిన ఓ ఫొటోను ట్విట్టర్‌లో రాజ్ షేర్ చేసుకోగా.. బాగానే కష్టపడుతున్నావంటూ ఆ ఫొటోను చూసి ఓ నెటిజన్ ఎద్దేవా చేశాడు. ఇందుకు మిథాలీ 'నేను గ్రౌండ్‌లో ఎంతో చెమటోడిస్తేకానీ ఈ స్థాయికి రాలేదు. అందువల్ల నేను సిగ్గు పడడంలేదు. ఈ అకాడమీ ప్రారంభించడానికి కూడా నేను గ్రౌండ్‌లోనే ఉన్నా' అని ఆ నెటిజన్ వ్యాఖ్యల్ని తిప్పికొట్టింది. అంతే..ఇక అతడు మళ్లీ నోరు మెదపలేదు. మిథాలీ స్పందించిన తీరును ఆమె అభిమానులు, నెటిజన్లు ప్రశంసించారు.

క్రీడా అవార్డుల ఎంపిక ప్రక్రియలో మార్పులు?



న్యూఢిల్లీ : క్రీడా అవార్డుల ఎంపిక విధానం లో మార్పులు చేయాలని కేంద్ర క్రీడా మంత్రిత్వ శాఖ భావిస్తోంది. అర్హత కలిగిన ఏ ఆటగాడూ అర్జున అవార్డు కోల్పోకుండా ఎంపిక విధానాన్ని మార్చనుంది. అంటే.. క్రీడా సమాఖ్యలు నామినేట్ చేయకపోయినా.. ఓ ఆటగాడు అవార్డు పొందేందుకు అర్హుడని భావిస్తే అతడి పేరును పరిగణనలోకి తీసుకొనేలా విధానంలో మార్పు చేయనున్నారు. ఈమేరకు క్రీడా మంత్రి విజయ్ గోయల్ ఇప్పటికే చర్చలు ప్రారంభించినట్టు తెలుస్తోంది. 'అవార్డుల ఎంపిక కమిటీ సభ్యుల పేరు ప్రతిష్ఠలను ఎవరూ ప్రశ్నించడంలేదు. అంతేకాదు ఎంపికను పూర్తి పారదర్శకంగా నిర్వహిస్తున్నారు. అయితే వచ్చే ఏడాది నుంచి ఎంపిక విధానాన్ని మార్చాలని భావిస్తున్నాం' అని క్రీడా మంత్రిత్వ శాఖ అధికారి ఒకరు వెల్లడించారు. 'ఆయా క్రీడా సమాఖ్యలు సిఫారసు చేయకపోయినా..సదరు అథ్లెట్‌కు అవార్డు సాధించే సత్తా ఉంటే అతడి పేరును ఎంపిక కమిటీ పరిశీలిస్తుంది' అని ఆయన వివరించారు. చక్కగా రాణిస్తున్నా..టెన్నిస్ ఆటగాడు రోహన్ బోపన్న పేరును తరచూ విస్మరిస్తుండడంతో ఏర్పడిన వివాదంతోనే ఎంపిక విధానాన్ని మార్చాలని నిర్ణయించారా..అన్న ప్రశ్నకు 'ఎవరో ఒక ఆటగాడి గురించి కాదు. ఎంపిక విధానాన్ని అప్‌గ్రేడ్ చేయాల్సి ఉంది. ఫలితంగా అర్హత ఉన్న క్రీడాకారుడి పేరును కమిటీయే సుమోటోగా అవార్డుకు పరిగణనలోకి తీసుకుంటుంది' అని బదులిచ్చారు. మహిళల వన్డే చరిత్రలో అత్యధిక పరుగులు సాధించిన బ్యాట్స్‌వుమన్ మిథాలీరాజ్‌ను ఈసారి రాజీవ్ ఖేల్‌రత్న అవార్డుకు ఎంపిక చేయకపోవడంపైనా విమర్శలు వినిపించాయి. కానీ ఆమె పేరును ఖేల్ రత్నకు బీసీసీఐ ప్రతిపాదించలేదు.

మ.3.30 స్టార్ స్పోర్ట్స్-1లో

పురుషుల సింగిల్స్

సాయి ప్రణీత్ x వీ నాన్ (హాంకాంగ్)
అజయ్ జయరాం x వ్రాబెర్ (ఆస్ట్రియా)

మహిళల డబుల్స్

అశ్విని-సిక్కిరెడ్డి x అమెలియా-చింగ్ చాంగ్
మేఘన-పూర్విషా x ముస్కెన్స్-సెలెనా పీక్


పురుషుల డబుల్స్

సాత్విక్ సాయిరాజ్-చిరాగ్ శెట్టి x హిరోయుకు-వాటనాబె
అర్జున్-రామచంద్రన్ x మిన్ చున్-హెంగ్ సు

మిక్స్‌డ డబుల్స్

సుమీత్ రెడ్డి-అశ్విని x వాంగ్ యిల్యు-డాంగ్‌పింగ్

'మొయినుద్దౌలా' నేటినుంచే




హైదరాబాద్ (ఆంధ్రజ్యోతి క్రీడా ప్రతినిధి) : మొయినుద్దౌలా గోల్డ్ కప్ క్రికెట్ టోర్నీ మంగళవారం ఇక్కడ ప్రారంభం కానుంది. మొత్తం పది జట్లు రెండు గ్రూపులుగా విడిపోయి తలపడే ఈ టోర్నీ హైదరాబాద్‌లోని ఐదు వేదికల్లో జరగనుంది. టోర్నీలో మూడో జట్టుగా కంబైన్డ్ డిస్ట్రిక్ట్స్ లెవెన్ టీమ్‌ను బరిలో దించుతున్నట్టు హైదరాబాద్ క్రికెట్ సంఘం (హెచ్‌సీఏ) అధ్యక్షుడు జి. వివేక్ తెలిపారు. హెచ్‌సీఏ లెవెన్, హెచ్‌సీఏ ప్రెసిడెంట్స్ లెవెన్ జట్లు టోర్నీలో తలపడుతున్న సంగతి తెలిసిందే. జిల్లాల్లో ప్రతిభ కలిగిన క్రికెటర్లను ప్రోత్సహించేందుకే కంబైన్డ్ జట్టును బరిలో దించుతున్నట్టు వివేక్ వివరించారు. ఫైనల్ ఉప్పల్ స్టేడియంలో నిర్వహించనున్నామన్నారు.

జట్లు : గ్రూప్ ఏ : హెచ్‌సీఏ లెవెన్, ఆంధ్ర కోల్ట్స్, కంప్ట్రోలర్ ఆడిటర్ జనరల్, గోవా సీఏ, విదర్భ సీఏ; **గ్రూప్ బీ :** హెచ్‌సీఏ ప్రెసిడెంట్స్ లెవెన్, బరోడా సీఏ, కేరళ సీఏ, ఎయిరిండియా, కంబైన్డ్ డిస్ట్రిక్ట్స్ లెవన్.

నేటి మ్యాచ్‌లు : హెచ్‌సీఏxఆంధ్ర (ఈసీఐఎల్), గోవాxవిదర్భ (ఏవోసీ), హెచ్‌సీఏ ప్రెసిడెంట్స్ లెవన్xకేరళ (జింఖానా), బరోడాxకంబైన్డ్ డిస్ట్రిక్ట్స్ (ఆర్ఆర్‌సీ).

మతం.. కాకూడదు భారం!

వివిధ సంస్కృతుల దేశంలో చదవడం మేలే.. ఇతర మతాలవారిపై అనుచిత వ్యాఖ్యలొద్దు

- మతపర అంశాలపై చర్చించడం మంచిదికాదు
- పేయింగ్ గెస్ట్ అవకాశం వస్తే వదులుకోవద్దు
- అమెరికా విద్యార్థులకు నిపుణుల సూచనలు

స్వదేశంలో ఉన్నప్పుడు చాలా మంది జీవితాల్లో మతం అనేది అంత ర్లీనంగా ఉంటుంది. కానీ, చదువు కోసమో, ఉద్యోగం కోసమో విదేశాలకు వెళ్లినప్పుడు ఇతర మతాచారాలు, సంస్కృతులను గమనిస్తారు. వివిధ సంస్కృతుల్లోని గొప్పతనాన్ని తెలుసుకునేందుకు మతం ఓ మంచి మార్గదర్శి. అనేక మత సంస్కృతులున్న దేశాల్లో చదువుకోవడం వల్ల విద్యార్థులకు మేలే జరుగుతుంది. అమెరికానే తీసుకుంటే అది అనేక మతాల సమ్మిళిత దేశం. అక్కడ చదువుకోవడానికి వెళ్లే విద్యార్థులకు వివిధ మతాల సహాధ్యాయులు పరిచయమవుతారు. అక్కడ ప్రధానమతం క్రైస్త వమే అయినా, 80 శాతం మంది క్రిస్టియానిటీనే పాటించినా అక్కడ మత స్వేచ్ఛ ఉంది. కాబట్టి అక్కడి పౌరులు ఏ మతాన్నైనా స్వీకరించే స్వేచ్ఛ ఉంది. కాబట్టి క్రైస్తవులతో పాటు హిందువులు, సిక్కులు, బౌద్ధులు, యూదులు తదితర మతాల వారిని మనం చూడొచ్చు. వాటికి తోడు ఆ దేశంలో సైన్సాలజీ అనే సరి కొత్త మతం వచ్చి చేరింది. అయితే, తమకు నచ్చిన మతాన్ని అనుసరించే హక్కున్నా.. కొన్నిరకాల మతాచారాలను అమెరికా చట్టాలు అంగీకరించవు. భజనలు చేయడం, అనుమతి లేకుండా బహిరంగ ప్రదేశాల్లో మతకార్యక్రమాలను నిర్వహించడం చట్టవిరుద్ధం. అపార్ట్‌మెంట్‌లలో చుట్టుపక్కల ఉన్న వారికి ఇబ్బంది కలిగించేలా గణగణ గంటలు మోగించడం, గట్టిగా మంత్రోచ్ఛారణ చేయడం వంటి చర్యలు మంచిదికాదు. అంతే కాదు, బహుభార్యత్వం, బాల్యవివాహాలూ అమెరికాలో నిషిద్ధం. అమెరికాలోని చాలా పట్టణాల్లో హిందూ దేవాలయాలుంటాయి. కొన్ని విశ్వవిద్యాలయాలు మత సంఘా లను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతిస్తాయి. అయితే, అవన్నీ కూడా విశ్వవిద్యా లయ చట్టాల పరిధిలోనే పనిచేయాల్సి ఉంటుంది. ఒరియెంటేషన్ సమయం లోనే ఈ విషయాలన్నింటినీ స్పష్టంగా చెబుతారు. విద్యార్థులు కూడా ఇలాంటి సున్నితమైన అంశాలపై కొన్ని జాగ్రత్తలు పాటించడం మంచిది.

– స్పెషల్ డెస్క్

విదేశీ... చదువులు

- యూనివర్సిటీల్లో ఇతర విద్యార్థులపై మతపర మైన వ్యాఖ్యలు చేయొద్దు. దీనివల్ల ఆ విద్యార్థు లకు జరిగే హానికన్నా వ్యాఖ్యలు చేసే వారి సంకు చిత మనస్తత్వం అందరికీ తెలుస్తుంది.
- మతపర అంశాలపై చర్చలకు దిగడం మంచిది కాదు. ఒకవేళ చర్చించాల్సిన అవసరమే వస్తే మతాచారాలపై పరస్పర విమర్శలు చేయడం కన్నా మతం ఏం చెబుతోందన్న విషయాల గురించి మాట్లాడడం మంచిది.
- ఇతర మతాలకు చెందిన ప్రార్థనామందిరాలను సందర్శించడం వల్ల వారు పాటించే ఆచారాలు తెలుస్తాయి. కొన్ని వర్సిటీల్లో చర్చిలు ఉంటాయి. కాబట్టి ఆదివారం తీరిక చేసుకుని అక్కడకు వెళితే వారి ఆచార వ్యవహారాలు తెలుస్తాయి.
- ఇతర మతాల పండుగల్లో చురుగ్గా పాల్గొంటే వారి మతంలోని విలువలు తెలుస్తాయి.
- కొన్నికొన్నిసార్లు ఇతర మతాలవారి ఇంట్లో పేయింగ్ గెస్ట్‌గా ఉండాల్సివచ్చే అవ కాశం రావొచ్చు. అలాంటి అవకాశాలను చేజా ర్చుకోవద్దు. వారి ఇళ్లలో ఉండడం వల్ల అనేక కొత్త విషయాలు తెలుస్తాయి.

ఒక్క సీటు కూడా తగ్గొద్దు

350కి పైనే సాధించాలి. కేంద్ర పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లండి

- బీజేపీ సీఎంలకు ప్రధాని మోదీ దిశా నిర్దేశం

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): '2019 ఎన్నికలు మన పార్టీకి ఎంతో కీలకం. 350కి పైగా ఎంపీ సీట్లు సాధిస్తే ఆ తర్వాత 20 ఏళ్లు రాజ్యం మనదే. దాని కోసం ఇప్పటి నుంచే కష్టపడాలి. కాంగ్రె స్‌తో పాటు ప్రాంతీయ పార్టీలను నామరూ పాల్లేకుండా చేయండి. అందుకు కేంద్రం నుంచి పూర్తి సహాయ సహకారాలు అందిస్తాం.' అని బీజేపీ ముఖ్యమంత్రులకు ప్రధాని మోదీ దిశానిర్దేశం చేశారు. ఢిల్లీ లోని పార్టీ ప్రధాన కార్యాలయంలో సోమ వారం బీజేపీ పాలిత రాష్ట్రాల సీఎంలు, ఉప ముఖ్యమంత్రులతో ప్రధాని మోదీ సుదీర్ఘంగా భేటీ అయ్యారు. రాష్ట్రాల వారీగా సమీక్షించిన మోదీ ఆయా రాష్ట్రాల్లో ఇప్పటికే తాను చేయించిన సర్వేను సీఎంల ముందు ఉంచి పార్టీ, నేతల బలాబలాలను పూసగుచ్చినట్లు చెప్పారు. ప్రస్తుతం ఎన్డీయే ప్రవేశపెట్టిన పథకాలు రాష్ట్రాల్లో ఏవిధంగా అమలు అవుతున్నాయో తెలుసుకున్న ప్రధాని.. కొన్ని రాష్ట్రాల్లో ఇంకా ముందుకు సాగడం లేదని, అందుకు గల కారణాలను వివరిం చాలని కోరారు. కాగా, గత ఎన్నికల్లో 282 లోక్‌సభ స్థానాలను బిజెపి గెలుచుకుందని, ఈసారి ఇందులో సుమారు 60 స్థానాలు మళ్లీ దక్కకపోవచ్చని, అందుకే ఇప్పటి వరకూ గెలవని 150 స్థానాలపైనే దృష్టి సారించాలని పార్టీ అధిష్ఠానం నిర్ణయించి నట్లు బీజేపీ జాతీయ అధ్యక్షుడు అమిత్‌షా నేతలకు చెప్పారు. ఉత్తరాది రాష్ట్రాల్లో గతంలో గెలుచుకున్న సీట్ల కంటే తక్కువ స్థానాలు వస్తే అసలుకే ముప్పు వస్తుందని, 350 స్థానాలే లక్ష్యంగా ఇప్పటి నుంచే పని చేస్తే మంచి ఫలితాలు వస్తాయని తెలి పారు. ఒక్క సీటు కూడా తగ్గవద్దని, అందుకు కేంద్ర ప్రభుత్వం నుంచి ఏమేం చర్యలు తీసుకోమంటారు? అని కూడా రాష్ట్రాల సీఎంలను ప్రధాని మోదీ, అమిత్ షాలు సూచనలు స్వీకరించారు. గత ఎన్ని కల్లో మధ్యప్రదేశ్, రాజస్థాన్‌లలోని పార్ల మెంటు స్థానాలన్నింటినీ గెలుచుకున్న బీజేపీ ఈసారీ అవే ఫలితాలు పునరా వృతం కావాలని, అందుకు కేంద్రం నుంచి ఏం కావాలో చెప్పాలని శివరాజ్‌సింగ్‌చౌ హాన్, వసుంధరరాజేలను అధిష్ఠానం కోరి నట్లు తెలిసింది. సుమారు నాలుగు గంటల పాటు 2019 ఎన్నికల విజయమే ప్రధాన అజెండాగా సాగిన ఈ భేటీలో కేంద్ర హోం మంత్రి రాజ్‌నాథ్, విదేశాంగ మంత్రి సుష్మాస్వరాజ్, బీజేపీ సీఎంలు, ఉపముఖ్య మంత్రులు పాల్గొన్నారు.



బీజేపీ ముఖ్యమంత్రుల భేటీలో ప్రధాని మోదీ, అమిత్ షా, రాజ్ నాథ్, సుష్మా స్వరాజ్

భూపరీక్షల్లో స్టార్టప్‌లు

- స్థానిక మాండలికంలో భూసార కార్డులు: ప్రధాని

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): భూసార పరీక్షల ప్రక్రియలో స్టార్టప్‌లు, ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను భాగస్వాము లను చేసే అవకాశాలను పరిశీలించాలని అధికారులకు ప్రధాని మోదీ సూచించారు. అలాగే ఈ పరీక్షలను ఒకే లేబొరేటరీలో గాకుండా వివిధ ప్రయోగశాలల్లో నిర్వహిం చాలని చెప్పారు. అలాగే భూసార కార్డులను స్థానిక మాండలికాల్లో ముద్రించాలని నొక్కిచె ప్పారు. దీనివల్ల రైతులు తేలిగ్గా అర్థం చేసు కోగలుగుతారని తెలిపారు. ఎప్పటికప్పుడు టెక్నాలజీని అందిపుచ్చుకోవాలని, క్రమేపీ చేతపట్టుకుని పరీక్షలు జరిపే పరికరాలను అందుబాటులోకి తేవాలని సూచించారు. ఆయన సోమవారమిక్కడ వ్యవసాయ శాఖ అధికారులతో భేటీ అయ్యారు. భూసార కార్డుల పంపిణీ, ఫసల్ బీమా యోజన పథ కాల పురోగతిపై సమీక్ష జరిపారు. కేంద్రం ప్రవేశపెట్టిన పంటల బీమా పథకంతో నిరుడు ఖరీఫ్, రబీ సీజన్లలో 90లక్షల మంది రైతులు ప్రయోజనం పొందారని అధికారులు తెలియజేశారు. ఈ సమీక్షలో నీతి ఆయోగ్ అధికారులు కూడా పాల్గొన్నారు.

కిల్లర్ రోబోలు!

- ప్రాణాంతక మారణాయుధాలను నిషేధించండి
- రాబోయే రోజుల్లో మనుషులనే దాటిపోయే ముప్పు
- ప్రజలను చంపేందుకు ఉగ్రవాదులు వాడే ప్రమాదం
- ఎక్కువ సమయం లేదు.. త్వరితగతిన స్పందించండి
- ఐరాసకు 116 కంపెనీల అధిపతుల లేఖ



శాన్‌ఫ్రాన్సిస్కో, ఆగస్టు 21: డైరెక్టర్ శంకర్ దర్శకత్వంలో వచ్చిన రోబో సినిమాను చూసే ఉంటారు కదా! ఆ సిని మాలో మంచి పని కోసం తయారు చేసిన ఓ రోబో.. రాక్షసు డిలా మారి సృష్టించే విధ్వంసం అంతా ఇంతాకాదు! కృత్రిమ మేధస్సు పెరిగినా కొద్దీ దాని తాలూకు విధ్వంసం ఎలా ఉంటుందో విడమరచి, వివరించి సొసైటీకి చూపించాడు డైరె క్టర్ శంకర్! ఇప్పుడు ప్రముఖ కంపెనీల అధిపతులూ ఇదే విషయం చెబుతున్నారు. త్వరితగతిన స్పందించకపోతే జరిగే అనర్థం అంతుబ ట్టదని అంటు న్నారు. 'కిల్లర్ రోబో' అనే స్వతంత్ర మారణాయుధాలపై వెనువెంటనే చర్యలు తీసుకో వాల్సిందిగా ఐక్యరాజ్యసమితికి ప్రపంచంలోనే అత్యంత ధన వంతుల్లో ఒకరైన ఎలాన్ మస్క్ సహా 116 రోబోటిక్స్, కృత్రిమ మేధ సంస్థల అధిపతులు లేఖ రాశారు. యుద్ధ తంత్రాల్లో ఈ ప్రాణాంతక స్వతంత్ర మారణాయుధాలు మూడో విప్లవానికి తెరదీసే ప్రమాదం ఎక్కువగా ఉందని లేఖలో హెచ్చరించారు. ఒక్కసారి వాటిని తయారు చేశాక పెద్ద సంఖ్యలో యుద్ధంలో వినియోగించుకునే ప్రమాదం ఉంటుందని, రాబోయే రోజుల్లో అవి మనుషులను దాటి పోయే ముప్పు ఎక్కువగా ఉంటుందని చెప్పారు. "ఉగ్రవాదా నికి ఆయుధాలుగా మారతాయి. అమాయకుల ప్రాణాలను హరిం చేలా ఉగ్రవాదులు వాటిని వాడు కునే అవకాశం ఉంది. అవాంఛ నీయ కార్యకలాపాల కోసం వాటిని దుండగులు హ్యాక్ చేయనూ వచ్చు" అని హెచ్చరించారు. దీనిపై ఎక్కువ ఆలస్యం చేయడానికి లేదని, ఒక్కసారి 'పాండోరా బాక్స్'ను తెరిచినట్టైతే దానిని మూసేయడం దాదాపు అసా ధ్యమేనని ఆందోళన వ్యక్తం చేశారు. వాస్తవానికి ఇలాంటి ఆయుధాలపై చర్చకు సోమవారమే ఐరాస సమావేశం కావాల్సి ఉంది. కానీ, కొన్ని అనివార్య కారణాల వల్ల ఆ సమావేశాన్ని నవంబరుకు వాయిదావేశారు. 'స్వతంత్ర మార ణాయుధాలను' నిషేధించాల్సిందిగా కోరుతూ వేలాది మంది పరిశోధకులు ఐరాసకు 2015లో నివేదించారు. ప్రఖ్యాత భౌతిక శాస్త్రవేత్త స్టీఫెన్ హాకింగ్.. కృత్రిమ మేధస్సు ఎంత ప్రమాదకరమో, దాని వల్ల కలిగే పరిణామాలేంటో ఎప్పటిక ప్పుడు హెచ్చరిస్తూనే ఉన్నారు.

వారంలోగా విస్తరణ!

- పునర్వ్యవస్థీకరణపై మోదీ-షా కసరత్తు

న్యూఢిల్లీ, ఆగస్టు 21 (ఆంధ్రజ్యోతి): కేంద్ర మంత్రివర్గ విస్తరణకు రంగం సిద్ధమైంది. కీలకమైన సమాచార ప్రసార, పట్టణాభివృద్ధి, గృహనిర్మాణ శాఖలు నిర్వహించిన వెంకయ్యనాయుడు ఉపరాష్ట్రపతి కావడం, అంతకుముందే మనోహర్ పర్రీకర్ గోవా ముఖ్యమంత్రిగా వెళ్లడం.. అటవీ పర్యావరణ మంత్రి అనిల్ మాధవ్ దవే మరణించ డంతో కీలక శాఖలను ఇతర మంత్రులకు అదనపు బాధ్యతలుగా అప్పగించాల్సి వచ్చింది. ఇంకోవైపు.. బిహార్ నుంచి జనతాదళ్ (యు) ఎన్‌డీఏలో చేరింది. తమిళనాట అన్నాడీఎంకే వర్గాలు విలీనం కావడం, రేపోమాపో ఆ పార్టీ కూడా ఎన్‌డీఏలో చేరనుండడంతో కేబి నెట్ పునర్వ్యవస్థీకరణ అనివార్యమైంది. మార్పులు, చేర్పులపై ప్రధాని మోదీతో కలిసి బీజేపీ జాతీయాధ్యక్షుడు అమిత్ షా కసరత్తు చేస్తు న్నారు. రాబోయే 2-3 రోజుల్లో ఢిల్లీలో కీలకమైన పనులు ఉన్నందున ఆయన మంగళవారం నుంచి తలపెట్టిన తమిళనాడు పర్యటనను వాయిదా వేసుకున్నట్లు బీజేపీ వర్గాలు తెలిపాయి. అమిత్‌షా ఇప్ప టికే బిహార్‌కు చెందిన మంత్రులు రాజీవ్ ప్రతాప్ రూఢీ, ఉపేంద్ర కుశ్వాహ, రవిశంకర్ ప్రసాద్‌లను తన నివాసానికి పిలిపించుకుని చర్చలు జరిపారు. పార్టీ సీనియర్ నాయకులతోనూ మంతనాలు జరి పారు. ఈ నేపథ్యంలో కేబినెట్ విస్తరణపై ఊహాగానాలు జోరందుకు న్నాయి. టార్గెట్-350లో భాగంగా బీజేపీ ఇప్పటివరకూ గెలవని 150 స్థానాల్లో ఎక్కువ దక్షిణాది రాష్ట్రాల్లో ఉన్నందున.. ఈసారి కేంద్రంలో దక్షిణ భారతానికి పెద్ద పీట వేయాలని ప్రధాని నిర్ణయించినట్లు సమాచారం. వచ్చే ఏడాది కర్ణాటకలో జరగనున్న అసెంబ్లీ ఎన్నిక లను కూడా దృష్టిలో ఉంచుకుని.. ఆ రాష్ట్రానికి అధిక ప్రాధాన్యమి వ్వాలనీ భావిస్తున్నారు. అన్నాడీఎంకే అండతో 2019 ఎన్నికల్లో తమి ళనాట ఎక్కువ లోక్‌సభ స్థానాలను గెలుచుకోవాలనుకుంటున్న బీజేపీ తదనుగుణంగా పావులు కదుపుతోంది. బిహార్‌లో బీజేపీతో జట్టుకట్టి.. మళ్లీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన జేడీయూ అధ్యక్షుడు నితీశ్‌కుమార్ ఎన్‌డీఏలో చేరుతున్నట్లు ప్రకటించారు. ఆ పార్టీకి ఒక కేబినెట్, ఒక సహాయమంత్రి పదవి ఇవ్వాలని మోదీ యోచిస్తు న్నారు. మంత్రి పదవులపై చర్చించడానికి ఢిల్లీ రావాలని నితీశ్‌ను అమిత్‌షా ఆహ్వానించడం గమనార్హం.



డ్రెస్ కోసం 'క్లాత్ క్యాప్' వర్చువల్ సిస్టం

బెర్లిన్, ఆగస్టు 21: ఎవరైనా సెలబ్రిటీ వేసుకున్న డ్రెస్ బాగుంటే.. అలాంటిదే మనమూ కొనుక్కోవాలి అనుకుంటాం. మరో క్షణంలో.. అసలు అది మనకు నప్పుతుందా? డ్రెస్ ఫిట్టింగ్ మనకు సౌకర్యంగా ఉంటుందా? ఆ కలర్ మనకు సెట్ అవుతుందా? అని ప్రశ్నించు కుంటాం. దానికోసం జర్మనీలోని మ్యాక్స్ ప్లాంక్ ఇనిస్టిట్యూట్ ఫర్ ఇంటెలిజెంట్ సిస్టమ్స్ పరిశోధకులు 66 కెమెరాలు, ప్రొజెక్టర్లతో 4డీ 'క్లాత్‌క్యాప్' వర్చువల్ సిస్టం స్కానర్‌ను రూపొందించారు. ఇది మన లాంటి 3డీ వాస్తవిక అవతారాన్ని తయారుచేసి సంబంధిత డ్రెస్ ఎలా ఉంటుందో మనకు చూపిస్తుంది.

ట్రిపుల్ తలాక్‌పై నేడు సుప్రీం తీర్పు!

న్యూఢిల్లీ, ఆగస్టు 21: వివాదాస్పద ట్రిపుల్ తలాక్ ఇస్లాం మతా నికి సంబంధించిన మౌలిక అంశమా? కాదా? అనే విషయంలో సుప్రీంకోర్టు మంగళవారం చరిత్రాత్మక తీర్పును వెలువరించనుంది. ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ఖేహర్ నేతృత్వంలోని ఐదుగురు సభ్యుల ధర్మాసనం వేసవి సెలవుల్లో వరుసగా 6రోజుల పాటు వాద నలు విన్న తర్వాత మే18న తీర్పును వాయిదావేసింది. బహు భార్యత్వం అంశం జోలికి పోయే అవకాశం లేదని సంకేతమిచ్చిన సుప్రీం.. ప్రాథమిక హక్కయిన మతస్వేచ్ఛలో 'ట్రిపుల్ తలాక్' భాగమా కాదా తేల్చడానికే పరిమితం కానున్నట్లు చెప్పింది.



కనువిందు చేసిన ఖగోళ అద్భుతం

- అమెరికాలో సంపూర్ణ సూర్యగ్రహణం..

వాషింగ్టన్, ఆగస్టు 21: అమెరికా పశ్చిమ తీరాన ఆరెగావ్ నుంచి తూర్పు తీరాన దక్షిణ కరోలినా దాకా.. 4000 కిలోమీటర్ల పొడవున.. 14 రాష్ట్రాల్లో 'ద గ్రేట్ అమెరికన్ ఎక్లిప్స్'గా వ్యవహరిస్తున్న సంపూర్ణ సూర్యగ్రహణం సంభవించింది. అమెరికాలోని మిగతా రాష్ట్రాల ప్రజ లకూ ఈ ఖగోళ అద్భుతం పాక్షికంగా కనువిందు చేసింది. భారత కాలమానం ప్రకారం సోమవారం రాత్రి 9.45 నుంచి (స్థానిక కాల మానం ప్రకారం సోమవారం ఉదయం దాదపుగా అదే సమయం) రాత్రి 12.28 గంటల దాకా గ్రహణం కనిపించింది. కాగా, కొన్ని చోట్ల పాక్షికంగానే అయినా అమెరికాలోని అన్ని రాష్ట్రాల్లోనూ కనిపించే సూర్యగ్రహణం రావడం 99 ఏళ్ల (1918) తర్వాత ఇదే మొదటిసారి. దీంతో అమెరికన్లంతా సోమవారం ఈ గ్రహణాన్ని చూసేందుకు వివిధ ప్రాంతాలకు తండోపతండాలుగా చేరుకున్నారు!



పురోహిత్‌కు బెయిలు

- మాలేగావ్ కేసులో 9 ఏళ్ల తర్వాత బయటకు

న్యూఢిల్లీ, ఆగస్టు 21: మాలేగావ్ వరుస పేలుళ్ల కేసులో తొమ్మిదే ళ్లుగా జైల్లో మగ్గుతున్న నిందితుడు లెఫ్టినెంట్ కల్నల్ శ్రీకాంత్ ప్రసాద్ పురోహిత్‌కు ఎట్టకేలకు బెయిల్ లభించింది. బెయిల్‌ను నిరాకరిస్తూ గతంలో బాంబే హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను సుప్రీంకోర్టు కొట్టివేసి షరతులతో కూడిన బెయిలును మంజూరుచేస్తూ జస్టిస్ ఆర్కే అగ ర్వాల్, జస్టిస్ ఏఎం సప్రేలతో కూడిన ధర్మాసనం సోమవారం ఉత్తర్వులు జారీ చేసింది. కాగా, సుప్రీం బెయిలు మంజూరు చేసిన నేపథ్యంలో పురోహిత్ జైలు నుంచి విడుదల కాగానే నేరుగా తన యూనిట్‌కు వెళతారని సైనిక వర్గాలు తెలిపాయి. ఆయనపై సైన్యం విధించిన సస్పెన్షన్‌పై పునః సమీక్ష జరుపుతారు. ఆయన్ను తాను విధులు నిర్వర్తించిన క్యాంపు లోనే ఓపెన్ అరెస్టు పద్ధతిలో ఇంట్లో నిర్బంధిస్తారు. సుప్రీం తీర్పును అధ్యయనం చేశాక పురో హిత్‌పై నిర్ణయం తీసుకుంటామని సైనిక వర్గాలు తెలిపాయి.

Printed and Published by Koganti Venkata Seshagiri Rao, on behalf of Aamoda Publications Pvt. Ltd., at the Aamoda press at Gollapalli road.,Dharmaram(B)Village,Dichpally Mandal, Nizamabad- 503230. Editor: K. Srinivas, Ph. Nos. 08461-245301, 245306. Fax 245307, RNI NO: AP TEL /2004/12975 .Managing Director : Vemuri Radha Krishna, Founder: K.L.N.Prasad.